పత్నీ హిమవతో, యస్యాః పుత్రో మైనాక ఉచ్యతే'

ఇతి బ్రహ్మాణ్డపురాణాత్.

కాలక్రమేణాథ తయోః ప్రవృత్తే స్వరూపయోగ్యే సురతప్రసఙ్గే [19
మనోరమం యౌవన ముద్వహన్త్యా గర్భోఽభవద్భూధర రాజపత్న్యాః.

టీక.—అథ = అనంతరము, కాలక్రమేణ=కాలము గడచుచుండఁగా, తయోః= ఆ మేనకా హిమవంతులకు, స్వ ..గ్యే - స్వరూప=సౌందర్యమునకు - యోగ్యే=అనుగుణమైన, సురత ప్రసఙ్గే = సురతవ్యాపారము, ప్రవృత్తే సతి = జరిగినది కాఁగా, మనోరమం = రమణీయమైన, యౌవనమ్ =జవ్వనమును, ఉద్వహన్త్యాః = తాల్చియున్న, భూధర రాజ పత్న్యాః=కొండల దొర పెండ్లామునకు, గర్భః = కడుపు, అభవత్ = ఆయెను.

తా. —అనంతరము ఆ దంపతులకు కాలక్రమమున సౌందర్యయోగ్యమయిన సురతము జరుగఁగా మనోహరమయిన యౌవనమందున్న యా పర్వతరాజుభార్యకు గర్భమాయెను.

వ్యా.— కాలక్రమేణేతి — అథ, కాలక్రమేణ గచ్ఛతా కాలేనేత్యర్థః, తయోర్మేనకాహిమవతోః, స్వరూపయోగ్యే సౌన్దర్యానుగుణే - యద్వా - రూప్యతే నిశ్చీయతేఽనేనేతి రూపం జ్ఞానం-తద్యోగ్యే శాస్త్రానుసారిణీత్యర్థః, సురతప్రసఙ్గే సురతకర్మణి, ప్రవృత్తే సతి, మనోరమం యౌవన ముద్వహన్త్యాః, భూధరరాజపత్న్యా మేనకాయాః, గర్భోఽభవత్.

అసూత సా నాగవధూపభోగ్యం మైనాక మమ్భోనిధిబద్ధసఖ్యమ్
క్రుద్ధేఽపి పక్షచ్ఛిది వృత్రశత్రా వవేదనాజ్ఞం కులిశక్షతానామ్. 20

టీక.—సా=ఆ మేనకాదేవి, నా...గ్యమ్ - నాగవధూ=నాగాంగనలకు-ఉపభోగ్యమ్ = అనుభవ యోగ్యుఁడును, అమ్భో...ఖ్యమ్ - అమ్భోనిధి = సముద్ర

నితౌ - బద్ధ = కట్టఁబడిన (దృఢముగా చేసికొనఁబడి) - సఖ్యమ్ = చెలిమిగలవాఁడును, పక్షచ్ఛిది - పక్ష = ఱెక్కలను - ఛిది = కోయువాఁడగు, వృత్రశత్రౌ = ఇంద్రుఁడు, క్రుద్ధే అపి = కోపగించినను, కులి... నామ్ - కులిశ = వజ్రాయుధము యొక్క - క్షతానామ్ = గాయములయొక్క, అవేదనాజ్ఞం = నొప్పిని ఎఱుఁగనివాఁడును, (అగు), మైనాకమ్ = మైనాకుని, అసూత = కనియెను.

తా —ఆమేనకాదేవికి మైనాకుఁడను సుతుఁడు జనించెను. పర్వతముల ఱెక్కలను వ్రక్కలించువాఁ డింద్రుఁడు కోపగించి వజ్రాయుధముం బ్రయోగించినను దాని దెబ్బను ఆ మైనాకుఁడు సముద్రమునం జొచ్చి తప్పించుకొని, సముద్రునికి నెచ్చెలియై, చిలువజవరాండ్రకు నాయకుఁడై, చెలువారుచున్నాఁడు.

వ్యా.— అసూ తేతి.—సా మేనా, నాగవధూపభోగ్యమ్ నాగకన్యాపరిణేతార మిత్యర్థః, అమ్భోనిధినా బద్ధసఖ్యం సముద్రకృతమైత్రీకమ్, సఖ్యమూలం సూచయతి - పక్షచ్ఛిది పక్షచ్ఛేత్తరి * 'సత్సూద్విష -' ఇత్యాదినా క్విప్ప్రత్యయః, వృత్రశత్రౌ, క్రుద్ధే కుపితే సత్యపి, కులిశక్షతానాం వజ్రప్రహారాణామ్ * సంబన్ధసామాన్యే షష్ఠీ, జానా తీతి జ్ఞః * 'ఇగుపధజ్ఞా-' ఇతి కప్రత్యయః, అవేదనానాం జ్ఞః- అథవా - వేదనాం జానా తీతి వేదనాజ్ఞః, * 'ఆతోఽనుపసర్గే కః' ఇతి కప్రత్యయః * 'ఉపపద మతిఙ్' ఇతి సమాసః - స న భవ తీ త్యవేదనాజ్ఞ - స్తమ్ కులిశక్షతవేదనానభిజ్ఞ మిత్యర్థః * సాపేక్షత్వేఽపి గమకత్వాత్ సమాసః, పక్షచ్ఛేదోద్యతశక్రాత్ త్రాణాయ శరణాగమన మనయోః సఖ్యమూల మితి భావః, మైనాకం పుత్ర మసూత, సర్వపర్వతపక్షచ్ఛేదేఽప్యయ మచ్ఛిన్నపక్ష - ఏ వేతి మైనాక స్యోత్కర్షః - తాదృక్పుత్రవత్వం హిమాద్రే రితి సార్థకం మైనాకస్య వర్ణనమ్ -

'పితా న జ్ఞాయతే యస్యా, భ్రాతా యది న విద్యతే,
నోపయచ్ఛేత్తు తాం కన్యాం ధర్మలోపభయాత్ సుధీః'

ఇత్యభ్రాతృకకన్యాపరిణయనిషేధాత్ - ప్రకృతే పార్వతీ భ్రాతృమ త్యే వేతి సూచనార్థం మైనాకవర్ణన మితి తాత్పర్యార్థః.

అ థావమానేన పితుః ప్రయుక్తా దక్షస్య కన్యా భవ పూర్వపత్నీ
సతీ సతీ యోగ విసృష్టదేహా తాం జన్మనే శైలవధూం ప్రపేదే. 21

టీక.—అథ = అనంతరము, దక్షస్య = దక్షప్రజాపతియొక్క, కన్యా = కూఁతురు, భ...త్నీ - భవ = శివునియొక్క - పూర్వ = తొంటి - పత్నీ = భార్య, సతీ = పతివ్రత, (అగు), సతీ = సతీదేవి, పితుః = తండ్రియొక్క (తండ్రిచేసిన), అవమానేన = (స్వభర్తృ) తిరస్కారముచేత, ప్రయుక్తా = ప్రేరింపఁబడినదై, యో

గేన = యోగమార్గమున, వి..హా - విసృష్ట = విడువఁబడిన - దేహా = ఒడలుకలదై, జన్మనే = (వెండియు) పుట్టువుకై, తాం = ఆ, శైలవధూం = కొండభార్యను (మేనకాదేవిని), ప్రపేదే = పొందెను

తా.—అనంతరము శివుని తొంటిభార్య యయిన పతివ్రత దక్షపుత్త్రి సతీదేవి, తనతండ్రి (దక్షుఁడు) తన భర్తకు చేసిన తిరస్కారముచేత ప్రేరితురాలయి యోగమార్గమున ఆదేహమును త్యజించి, మరల జన్మించుటకై ఆ మేనకాదేవిని చేరెను.

వ్యా.—అథేతి —అథ మైనాకజననానన్తరం, దక్షస్య ప్రజాపతేః, కన్యా, భవస్య హరస్య, పూర్వపత్నీ పూర్వభార్యా, సతీ పతివ్రతా - ని. 'సతీ సాధ్వీ పతివ్రతా' ఇత్యమరః, సతీ నామ దేవీ, పితుర్దక్షస్య * కర్తరి షష్ఠీ, అవమానేన స్వభర్త్రవజ్ఞయా, ప్రయుక్తా ప్రేరితా, యోగేన యోగమార్గేణ, విసృష్టదేహా త్యక్తదేహా సతీ, జన్మనే పునరుద్భవాయ, తాం శైలవధూం మేనకాం, ప్రపేదే అత్ర పురా కిల సతీదేవీ దక్షాధ్వరే తత్కృతాం స్వభర్త్రవజ్ఞా మసహమానా పితరం ప్రసూం చోపేక్ష్య మత్కర్తవ్యకార్యం త్వజ్జామాతైవ కరిష్య తీతి నిర్ధార్య దేవకార్యాణి సాధయితుం చ యోగాగ్నినా స్వశరీరం దదా హేతి పురావృత్తకథా ఽనుసంధేయా.

సా భూధరాణా మధిపేన తస్యాం సమాధిమత్యా ముదపాది భవ్యా
సమ్యక్ప్రయోగా దపరిక్షతాయాం నీతావి వోత్సాహగుణేన సంపత్.

టీక.—భవ్యా = కల్యాణియయిన, సా = ఆ సతీదేవి, భూధరాణాం = పర్వతములయొక్క - అధిపేన = దొరయయిన హిమవంతునిచేత, సమాధిమత్యాం = (సంతతికొఱకైన) నియమముగలదైన, తస్యాం=ఆమేనకాదేవియందు, సమ్యక్ ప్రయోగాత్ = చక్కఁగా నడిపించుటచేత, అపరిక్షతాయాం = చెడిపోని, నీతౌ = నయమునందు, ఉత్సాహగుణేన = ఉత్సాహశక్తిచేత, సంపత్ ఇవ = జయశ్రీయుం బోలె, ఉదపాది = జననమొందింపఁబడెను.

తా.—కొండలరాయనివలన మంచిసంతానముకై వ్రతములు చేయుచున్న యా మేనకాదేవియందు - ఉత్సాహశక్తివలన చక్కఁగా ప్రయోగింపఁబడినదగుటచేత చెడ్డవని నీతియందు సంపదయుంబోలె - ఆసతీదేవి జనన మొందెను.

వ్యా.— సేతి.— భవ్యా కల్యాణీ, సా సతీ, భూధరాణా మధిపేన హిమవతా, సమాధిమత్యాం నియమవత్యాం - సమాధిః సంతత్యర్థం నియమవిశేషః - తస్యాం త్తాయాం, తస్యాం మేనకాయాం, సమ్యక్ప్రయోగాత్ సాధ్వాచరణా ద్ధేతో. రపరిక్షతాయా మభ్రష్టాయాం, నీతౌ, వుత్సాహగుణే నోత్సాహశక్త్యా * కర్త్రా

ఉదపా ద్యత్పాదితా * ఉత్పద్యతే ణ్యన్తాత్ కర్మణి లుఙ్ * 'చిణ్ భావకర్మణోః' ఇతి చి ణ్ప్రత్యయః * 'చిణో లుక్' ఇతి తస్య లుక్.

ప్రసన్నదిక్ పాంసువివిక్తవాతం శఙ్ఖస్వనానన్తరపుష్పవృష్టి
శరీరిణాం స్థావరజఙ్గమానాం సుఖాయ తజ్జన్మదినం బభూవ. 23

టీక.—ప్ర...దిక్ - ప్రసన్న = నిర్మలమయిన - దిక్ = దెసలుగలదియు, పాం...తమ్ - పాంసు = ధూళిచేత - వివిక్త = రిక్తమయిన - వాతం = గాలిగలదియు, శ...ష్టి - శఙ్ఖ=చిందములయొక్క - స్వన=ధ్వనికి - అనన్తర=తర్వాతిదైన - పుష్పవృష్టి = విరుల వానగలదియు, త ..నమ్ - తత్ = ఆపార్వతియొక్క - జన్మదినం = పుట్టిన దినము, స్థా...నాం - స్థావర=అచరములును - జఙ్గమానాం = చరములును అగు, శరీరిణాం = ప్రాణులకు, సుఖాయ బభూవ = సుఖము నొసంగెను.

తా —పార్వతీదేవి జననమయిన దినమందు దిక్కులు నిర్మలము లయినవి, గాలిలో దుమారము పోయినది, దేవతలు శంఖము లూఁది పూలవానలు గురిసిరి, చరాచరము లగు ప్రాణుల కెల్ల సుఖము కలిగినది.

వ్యా.— ప్రస న్నేతి — ప్రసన్నా నిర్మలా - దిశో యస్మిం స్తత్ ప్రసన్నదిక్, పాంసువివిక్తా రజోరహితా - వాతా యస్మిం స్తత్ తథోక్తమ్, శఙ్ఖస్య స్వనాత్ స్వనస్య వాఽనన్తరం పుష్పవృష్టి ర్యస్మిం స్తత్ తథోక్తమ్, తస్యాః పార్వత్యాః, జన్మదినమ్, స్థితిశీలాః స్థావరాః - శైలవృక్షాదయః * 'స్థేశభాసపిసకసో వరచ్' ఇతి వరచ్ప్రత్యయః * జఙ్గమ్యన్తే భృశం గచ్ఛ న్తీతి జఙ్గమా - దేవతిర్యఙ్మనుష్యాదయః - స్థావరా శ్చ జఙ్గమా శ్చ తేషాం ద్వయానా మపి శరీరిణాం, సుఖా యానన్దాయ, బభూవ.

తయా దుహిత్రా సుతరాం చకాసే స్ఫురత్ప్రభామణ్డలయా సవిత్రీ
విదూరభూమి ర్నవమేఘశబ్దా దుద్భిన్నయా రత్నశలాక యేవ. 24

టీక.—స్ఫు ..యా - స్ఫురత్ = మెఱయుచున్న - ప్రభా = దీప్తియొక్క - మణ్డలయా = ఆవర్ణముకలిగినట్టి, తయా దుహిత్రా = ఆ కొమరితచేత, సవిత్రీ = తల్లి, విదూరభూమిః = విదూర (పర్వతమునకు చెంగటి) పుడమి, న. .త్ - నవ = క్రొత్త - మేఘ = మొగిలుయొక్క - శబ్దాత్ = ఉఱుమువలన, ఉద్భిన్నయా = మొలచిన, రత్నశలాకయా ఇవ=మణిమొలకచేతనుం బోలె, సుతరాం = మిక్కిలి, చకాసే = వెలింగెను.

తా.—మెఱయుచున్న దేహదీప్తిమండలముతోడి యా జనించిన కూఁతును ఒడిలో నిడుకొని యున్న మేనకాదేవి యెట్లు వెలింగె ననఁగా, విదూరపర్వతప్రాంతభూమి క్రొత్తమ

బ్బురొుక్క యుఱుమునకు । మొలచినదై జిగజిగమెఱయుచున్న పద్మరాగమణ్యంకుర ముచేత నెట్లువెలుంగునో అట్లు వెలింగెను

వ్యా.—తయేతి —స్ఫుర దుల్లసత్ - ప్రభామణ్డలం యస్యాః తయా, దుహిత్రా, సవిత్రీ జనయిత్రీ * 'స్వరతి సూతి సూయతి ధూ ఇూదితో వా' ఇ తీడాగమః, విదూర స్యాద్రేః ప్రాన్తభూమి ర్విదూరభూమిః -

వి. 'అవిదూరే విదూరస్య గిరే రత్నుజ్జరోధసః
కాకతాలీయ(?) సీమాన్తే మణీనా మాకరో భవేత్.' ఇతి బుద్ధః,

నవమేఘశబ్దా, దుద్భిన్నయా, రత్నశలాకయా రత్నాఙ్కురేణేవ, సుతరాం, చకాసే రరాజ

దినే దినే సా పరివర్ధమానా లబ్ధోదయా చాన్ద్రమసీవ లేఖా [25
పుపోష లావణ్యమయా న్విశేషాన్ జ్యోత్స్నాన్తరాణీవ కళాన్తరాణి.

టీక. —లబ్ధోదయా - లబ్ధ = పొందఁబడిన - ఉదయా=పుట్టుకకలదై (పొడిచిన అని చంద్రరేఖాపరము), దినేదినే పరివర్ధమానా=ప్రతిదినము ఎదుగుచున్నదై, సా = ఆ కుమారి, చాన్ద్రమసీ = చంద్రునిదైన, లేఖాఇవ = రేఖవలె, లావణ్య మయాన్= కాంతివిశేష ప్రచురములయిన, విశేషాన్ = అవయవములను, జ్యో ..ణి - జ్యోత్స్నా= వెన్నెలయందు - అన్తరాణి = దాఁగుటగలవైన (అనఁగా జ్యోత్స్నామయములయిన), కళాన్తరాణి ఇవ = వేఱుకళలనుం బోలె, పుపోష = పెంచెను

తా —ఏవిధముగా చంద్రరేఖ పొడిచి దినదినము పెరుఁగుచు వెన్నెలతో నిండిన వేఱువేఱు కళలచే పెంపొందు చుండునో, ఆ విధముగానే ఆ కుమారి జననమయి దినముల క్రమమున ఎదుగుచు క్రొత్తిక్రొత్త లావణ్యముతో నిండిన యవయవముల పెంపుచే శోభించుచుండెను.

వ్యా.—దిన ఇతి —లబ్ధ ఉదయో యయా సా లబ్ధోదయా - ఉత్పన్నే త్యర్థః- అభ్యుది తే త్యన్యత్ర, దినేదినే ప్రతిదినమ్ * 'నిత్యవీప్సయోః' ఇతి వీప్సాయాం ద్విరుక్తిః, పరివర్ధమానా - ఉభయత్ర సమాన మేతత్, సా బాలా, చన్ద్రమస ఇయం చాన్ద్రమసీ, లేఖేవ, లావణ్యం ప్రచురం యేషు తే లావణ్యమయాః - తాన్ లావణ్యమయాన్ కాన్తివిశేషప్రచురాన్ -

'ముక్తాఫలేషు చ్ఛాయాయా స్తరలత్వమి వాన్తరా
ప్రతిభాతి య దఙ్గేషు తల్లావణ్య మి హోచ్యతే.' ఇతి భూపాలః,

విశేషా నవయవాన్ - ని 'విశేషోఽవయవే వ్యక్తౌ' ఇ త్యుత్పలమాలాయామ్, జ్యోత్స్నయా మన్తరమ న్తర్ధానం యేషాం తాని జ్యోత్స్నాన్తరాణి జ్యోత్స్నయాఽ న్త

హీ౽తాని - తన్మయా నీతి యావత్, అన్యాః కలాః కలాన్తరాణీవ * సుప్సుపేతి సమాసః-ని 'స్థా నాత్మీ యాన్య తాదర్థ్యే రన్ధ్రాన్తర్ధిషు చాన్తరమ్' ఇతి శాశ్వతః, పుపోష ఉపచితవతీ

ఇయం వాక్యోపమే త్యాహ దణ్డీ, తల్లక్షణం తు -

'వాక్యార్థేనైవ వాక్యార్థః కోఽపి య ద్యుపమీయతే
ఏకానేకేవశబ్దత్వాత్ సా తు వాక్యోపమా ద్విధా'

తాం పార్వతీ త్యాభిజనేన నామ్నా బన్ధుప్రియాం బన్ధుజనో జుహావ,
ఉ మేతి మాత్రా తపసో నిషిద్ధా పశ్చా దుమాఖ్యాం సుముఖీ జగామ. 26

టీక.—బన్ధుప్రియాం = బంధువులకు ప్రియయయిన, తాం=ఆ కుమారిని, బన్ధుజనః = తండ్రి లోనగు బంధువర్గము, అభిజనేన = అభిజనమునుండి (అనఁగా పూర్వబాంధవులనుండి) వచ్చిన, నామ్నా = పేరితో, పార్వతీ ఇతి = పార్వతి అని, జుహావ = పేర్కొనెను, పశ్చాత్ = తర్వాత, మాత్రా = తల్లిచేత, ఉ = ఓసి, మా = వలదు, ఇతి = అని, తపసః = తపస్సునుండి, నిషిద్ధా = నివారింపఁబడినదై, సుముఖీ = శోభనమయిన ముఖము గల యాబాల, ఉ ..ఖ్యాం - ఉమా = ఉమ యనెడు - ఆఖ్యాం = నామధేయమును, జగామ = పొందెను.

తా.—పితృాదులకెల్ల అల్లారుముద్దుగా నుండుటంబట్టి తొలుత వారామెకు ఆ పితృాదులను తెలిపెడి పార్వతి యను నామము నిడిరి అనంతరము ఆమెను తల్లి (ఉ=) ఓపిల్లా (మా=) వలదు అని తపస్సునుండి మాన్పుటకై పలికినందున ఆమెకు ఉమ యని పేరు కలిగినది

వ్యా.—తా మితి.—బన్ధుప్రియాం, తాం బాలాం, బన్ధుజనః పిత్రాదిః, అభిజనాదాగతే నాభిజనేన - పిత్రాదిపూర్వసంబన్ధోపాధికే నే త్యర్థః * 'అభిజనాః పూర్వబాన్ధవాః' ఇతి కాశికా, నామ్నా, పర్వత స్యాపత్యం స్త్రీ పార్వతీ * 'త స్యాపత్యమ్' ఇ త్యణ్ప్రత్యయః, ఇతి, జుహావాహూతవా౯ * హ్వాయతే ర్లిటి రూపమ్-పర్వతజన్యత్వోపాధినా పార్వతీతి నామ్నా ప్రసిద్ధి రితి భావః, పశ్చా దభిజననామప్రవృత్త్యనన్తరం, మాత్రా జనన్యా, ఉ ఇతి సంబోధనే * 'ఉ ఇతి వితర్క సంబోధన పాదపూరణేషు' ఇతి గణవ్యాఖ్యానే - మాశబ్దో నిషేధే - ఉ హే వత్సే - మా మా కు, ర్వి త్యేవం రూపేణ, తపస స్తపశ్చర్యాయాః * 'వారణార్థానా మీప్సితః' ఇ త్యపాదానత్వాత్ పఞ్చమీ, నిషిద్ధా నివారితా, సతీ, సుముఖీ సా బాలా, ఉ మే త్యాఖ్యాం నామధేయ ముమాఖ్యాం, జగామ.

మహీభృతః పుత్త్రవతోఽపి దృష్టిస్తస్మిన్నపత్యే న జగామ తృప్తిమ్,
అనన్తపుష్పస్య మధోర్హి చూతే ద్విరేఫమాలా సవిశేషసఙ్గా. 27

టీక.—పుత్త్రవతః అపి=కూఁతులును కొడుకులును పలువురు గలవాఁడయినను, మహీభృతః = (ఆ) పర్వతునియొక్క (హిమవంతునియొక్క), దృష్టిః = చూపు, తస్యాం = ఆ పార్వతి యందు, తృప్తిం = తనివిని, న జగామ = పొంద దాయెను; హి = అది సరియేగదా, అ...స్య - అనన్త = లెక్కలేని - పుష్పస్య = పూవులు గలవాఁడయిన, మధోః = వసంతునియొక్క, ద్విరేఫ మాలా = తుమ్మెదల బారు, చూతే = మావిపువ్వుమీఁద, సవి...ఙ్గా - సవిశేష = అతిశయముతోఁ గూడుకొన్న - సఙ్గా = తగులము గలది.

తా.—కొమరులును కొమారితలును ఎంద ఉన్నను ఆ హిమవంతుని చూపు ఆ పార్వతియందు తనివి నొంద దాయెను. ఇది యెట్లున్న దనఁగా - వసంతునియొక్క తుమ్మెదలబారు నానాజాతుల పూవులు మితిలేక యుండఁగా మావిపూవుమీఁదనే ఎక్కువగా తగులుకొని యుండును గదా - అట్లున్నది.

వ్యా.— మహీభృత ఇతి — పుత్త్రాశ్చ దుహితరశ్చ పుత్త్రాః * 'భ్రాతృపుత్త్రౌ స్వసృదుహితృభ్యామ్' ఇత్యేకశేషః - తేఽస్య సన్తీతి పుత్త్రవాన్ * భూమార్థే మతుప్ - తస్య - పుత్త్రవతోఽపి బహ్వపత్యస్యాపీత్యర్థః, మహీభృతో హిమాద్రేః, దృష్టిశ్చక్షుః, తస్మిన్నపత్యే తోకే - ౨. 'అపత్యం తోకం తయోః సమే' ఇత్యమరః - తస్యాం పార్వత్యామిత్యర్థః, తృప్తిం న జగామ, తథా హి, అనన్తపుష్పస్య నానావిధకుసుమస్యాపి, మధోర్వసన్తస్య సంబన్ధినీ ద్విరేఫమాలా భృఙ్గపఙ్క్తిః, చూతస్య వికారే చూతే చూతకుసుమే * 'అవయవే చ ప్రాణ్యోషధివృక్షేభ్యః' ఇతి వికారార్థోత్పన్నస్యాణ్ప్రత్యయస్య లుక్ప్రకరణే * 'పుష్పఫలమూలేషు బహులమ్' ఇతి వచనాల్లుప్, సవిశేషః సాతిశయః - సఙ్గో యస్యాః సా తథోక్తా - అత్యాసక్తేత్యర్థః.

ప్రభామహత్యా శిఖయేవ దీపస్త్రిమార్గయేవ త్రిదివస్య మార్గః,
సంస్కారవత్యేవ గిరా మనీషీ, తయా స పూతశ్చ విభూషితశ్చ. 28

టీక.—ప్ర...త్యా - ప్రభా = వెలుతురుచేత - మహత్యా = ఎక్కువదైన, శిఖయా = జ్వాలచేత, దీప ఇవ = దీపియ యెట్లో అట్లును, త్రిమార్గయా = మూఁడు దారులగల యేటిచేత (మందాకినిచేత), త్రిదివస్య = స్వర్గముయొక్క, మార్గ ఇవ = త్రోవ యెట్లో అట్లును, సంస్కారవత్యా = వ్యాకరణజన్యమయిన శుద్ధిగలయట్టి, గిరా = వాక్కుచేత మనీషి = పండితుఁడు ఎట్లో అట్లును, తయా = ఆ పార్వతిచేత, సః =

హిమవంతుఁడు, పూత శ్చ = పవిత్రీకరింపఁబడినవాఁడు ను, విభూషిత శ్చ = అలంకరింపఁబడినవాఁడు ను, (ఆయెను).

తా.—ఎక్కువ వెలుతురుగల జ్వాల దీపమునకును, స్వర్గ మర్త్య పాతాళలోకములం బ్రవహించునదైన మిన్నేఱు స్వర్గమార్గమునకును, వ్యాకరణముచేత శుద్ధమయిన వాక్కు పండితునికిని, ఎట్లు పవిత్రతాకారణముగాను అలంకారముగాను ఉండునో, అట్లే పార్వతీదేవి హిమవంతునికి పవిత్రతాకారణముగాను అలంకారముగాను ఉండెను.

వ్యా.—ప్రభేతి.— ప్రభామహత్యా ప్రకాశాధికయా, శిఖయా జ్వాలయా, దీప ఇవ, శిఖాదీపయో రవయవావయవి భావా ద్భేదేన వ్యపదేశః, త్రయో మార్గా యస్యా స్తయా త్రిమార్గయా మన్దాకిన్యా, తృతీయా ద్యౌ ర్లోక ఇతి త్రిదివః స్వర్గః * వృత్తి విషయే త్రిశబ్దస్య త్రిభాగవత్ పూరణార్థత్వమ్-'దివ్యతే ర్ఘఞర్థే కవిధానం-దీవ్య న్త్యత్ర జనా ఇతి దివ' ఇతి క్షీరస్వామీ - తస్య మార్గ ఇవ, సంస్కారో వ్యాకరణజన్యా శుద్ధిః - తద్వత్యా, గిరా వాచా - ని. 'భ ర్త్రీహోం లక్ష్మీ ర్నిహితాఽధివాచి' ఇతి శ్రుతే రితి భావః, మనస ఈషా మనీషా - సాఽస్యా స్తీతి మనీషీ విద్వానివ * శకన్ధ్వాదిత్వాత్ సాధుః, తయా పార్వత్యా, స హిమవాన్, పూతః శోధిత శ్చ, విభూషిత శ్చ, అత్ర శిఖాగిరో రవిశిష్టయో రుపమానానర్హత్వా న్న విశేషణాధిక్యదోషః.

ఇయం మాలోపమా.

మన్దాకినీ సైకతవేదికాభి స్సా కన్దుకైః కృత్రిమపుత్త్రకై శ్చ
రేమే ముహు ర్మధ్యగతా సఖీనాం క్రీడారసం నిర్విశతీవ బాల్యే 29

టీక.—సా = పార్వతి, బాల్యే = పసితనమందు, క్రీ...సం - క్రీడా = ఆటలయొక్క - రసం = రుచిని, నిర్విశతీ ఇవ = అనుభవించునదియుం బోలె, సఖీనాం = చెలులయొక్క, మధ్యగతా = నడుమనున్నదై, మ . భిః - మన్దాకినీ = మిన్నేటి యొక్క - సైకత = ఇసుకబయళ్లయందలి - వేదికాభిః = అరఁగులతోను, కన్దుకైః = బంతులతోను, కృ...శ్చ - కృత్రిమ = కల్పితములయిన - పుత్త్రకై శ్చ = బొమ్మలతోను, ముహుః = తఱుచుగా, రేమే = ఆడుకొనుచుండెను

తా.—పార్వతి బాల్యమునందు ఆటలయొక్క రసమును అనుభవించునదియుం బోలె, తఱుచుగా చెలులం గూడి మిన్నేటి యిసుక బయళ్లలో అరఁగులు కట్టుచు, బంతులాడుచు, తాము చేసికొన్న బొమ్మలకు పెండిండ్లు లోనగు నుత్సవములు సేయుచు నుండెను.

వ్యా.—మన్దాకి నీతి.—సా పార్వతీ, బాల్యే వయసి, క్రీడానాం - రసః స్వాదః - [illegible] యావత్ - తం క్రీడారసమ్ - ని. 'రసో గన్ధే రసః స్వాదే' ఇతి విశ్వః,

నిర్విశతీవ భుఞ్జానేవ - ని 'నిర్వేశో భృతిభోగయోః' ఇతి విశ్వః * 'ఆచ్ఛీనద్యో ర్నుమ్' ఇతి వికల్పాన్నుమభావః, సఖీనాం మధ్యగతా సతీ, మన్దాకిన్యాః - సైకతేషు పులినేషు - వేదికాభిః, కన్దుకైః, క్రియయా నిర్వృత్తైః కృత్రిమైః * 'డ్వితః క్త్రిః' ఇతి క్త్రిప్రత్యయః * 'క్త్రేర్మమ్నిత్యమ్' ఇతి మబాగమశ్చ, పుత్త్రికైః పాఞ్చాలికాభిః- ని 'పాఞ్చాలికా పుత్త్రికా స్యాద్వస్త్రదన్తాదిభిః కృతా' ఇత్యమరః * 'సంజ్ఞాయాం కన్' ఇతి కన్ప్రత్యయః, ముహుః రేమే

తాం హంసమాలాః శ్శరదీవగఙ్గాం, మహౌషధీం నక్తమివాత్మభాసః,
స్థిరోపదేశా ముపదేశకాలే ప్రపేదిరే ప్రాక్తనజన్మవిద్యాః 30

టీక.—స్థి..శాం - స్థిర = తిరమయిన - ఉపదేశాం = (పూర్వ జన్మ సంబంధమయిన) శిక్షగలదైన, తామ్ = ఆ పార్వతిని, ఉపదేశ కాలే = శిక్షా సమయమందు, ప్రా.. ద్యాః - ప్రాక్తన = తొల్లిటి - జన్మ = పుట్టువుయొక్క - విద్యాః = విద్యలు, శరది = పంటకారున, గఙ్గామ్ = గంగానదిని, హంసమాలాః ఇవ = అంచలబారులుం బోలెను, నక్తం = రాత్రియందు, మహౌషధిం = ఒకానొక గొప్ప లతను, ఆత్మభాసః ఇవ = దాని వెలుంగులుం బోలెను, ప్రపేదిరే = పొందినవి.

తా.—స్థిరమయిన పూర్వ జన్మశిక్షగలదైన యాపార్వతికి విద్య నేర్చుకాలము రాఁగానే ఆపూర్వజన్మవిద్యలన్నియు, శరత్కాలము రాఁగానే గంగను హంసలబారులును, చీఁకటి పడఁగానే మహౌషధికి తన వెలుంగులును, ఎట్లు వచ్చునో అట్లు, స్వయముగానే వచ్చినవి

వ్యా.—తా మితి.— స్థిరః స్థేయా - నుపదేశః ప్రాగ్భవీయో యస్యా స్తాదృశీమ్ - మేధావినీ మిత్యర్థః, తాం పార్వతీ ముపదేశకాలే, ప్రాక్తనజన్మవిద్యాః పూర్వజన్మాభ్యస్తవిద్యా ఇత్యర్థః, శరది గఙ్గాం హంసమాలా ఇవ, నక్తం రాత్రౌ, మహౌషధీం తృణవిశేష, మాత్మభాసః స్వదీప్తయ ఇవ, ప్రపేదిరే; ఉపమానసామర్థ్యా దుపదేశ మన్తరేణైవేతి గమ్యతే.

అసంభృతం మణ్డన మఙ్గయష్టే రనాసవాఖ్యం కరణం మదస్య [31
కామస్య పుష్పవ్యతిరిక్త మస్త్రం బాల్యాత్పరం సాథ వయః ప్రపేదే.

టీక.—అథ=అనంతరము, సా=పార్వతి, అఙ్గయష్టేః=(చెతి) కఱ్ఱవంటి సన్నని దేహామునకు, అసంభృతం=పెట్టని, మణ్డనం=తొడవును, అనాసవాఖ్యం = ఆసవము (అనఁగా సుర) యను ఆఖ్య (అనఁగా పేరు) లేనిదైన, మదస్య=ఉల్లాసమునకు, కరణమ్=సాధనమును, కామస్య=మదనునికి, పు... క్తమ్ - పుష్ప=పువ్వులకంటె - వ్యతి

రిక్తమ్=వేఱయిన, అస్త్రమ్=బాణంబును, (అగునట్టిదానిని), బాల్యాత్=పసితనమున కన్న, పరం=తరువాతిదియగు, వయః=ప్రాయమును, ప్రపేదే=పొందెను.

తా.—అంతట, పార్వతీదేవికి, నెమ్మేనికి పెట్టనితొడవును, మద్యము కాని యుల్లాససాధనంబును, పూవుకాని మదనబాణంబును, అగునట్టి యౌవనము వచ్చెను

వ్యా —అసంభృత మితి —అథ సా పార్వతీ, అఙ్గయష్టేః, రసంభృత మయత్న సిద్ధం, మణ్డనం ప్రసాధన, మనాసవాఖ్య మాసవాఖ్యారహితం, మదస్య, కరణం సాధనం, కామస్య, పుష్పవ్యతిరిక్త, మస్త్ర మస్త్రభూతం, బాల్యా చ్ఛైశవాత్, పర మనన్తరభావి, వయో యౌవనం, ప్రపేదే ప్రాప; యౌవనే నైవ హి యువతయః ప్రసాధ్యన్తే మాద్యన్తే కామ్యన్తే చేతి భావః

అత్ర ద్వితీయపాద ఆసవరూపకారణాభావే ఽపి తత్కార్యమదోక్తే ర్విభావనాలంకారః, త దుక్తమ్ - 'కారణాభావే కార్యోత్పత్తి ర్విభావనా' ఇతి, ప్రథమతృతీయయో స్త్వారోప్యమాణయో ర్మణ్డనమదనాస్త్రత్వయోః ప్రకృతోపయోగాత్ పరిణామాలంకారః. తల్లక్షణం తూక్తమ్.

ఉన్మీలితం తూలికయేవ చిత్రం, సూర్యాంశుభి ర్భిన్నమి వారవిన్దం,
బభూవ తస్యా శ్చతురస్రశోభి వపు ర్విభక్తం నవయౌవనేన. 32

టీక —నవ యౌవనేన=ఎల జవ్వనముచేత (యౌవనారంభముచేత), విభక్తం=స్ఫుటముగా తెలుపఁబడిన (విశాల జఘనాద్యవయవములు గలదైన), తస్యాః వపుః=ఆమెయొక్క నెమ్మేను, తూలికయా=వ్రాఁతకోల, ఉన్మీలితమ్ = వన్నెయిడఁబడిన, చిత్రమివ=చిత్తరువువలెను, సూ...భిః—సూర్య=ప్రొద్దుయొక్క - అంశుభిః=వెలుఁగులచేత, భిన్నం=విప్పఁబడిన, అరవిన్దమివ=తామరవలెను, చ...భి—చతురస్ర=ఎక్కువ తక్కువలు లేకుండ - శోభి=ప్రకాశించునది, బభూవ=ఆయెను.

తా.—యౌవనము రాఁగానే పార్వతీదేవియొక్క నెమ్మేను స్ఫుటముగా నేర్పడిన యవయవములుగలదై, ఆయాతావుల వన్నెలు పెట్టఁబడిన చిత్తరువువలెను, సూర్యకిరణములకు వికసిల్లిన తామరవలెను, ఎక్కువతక్కువలు లేక శోభిల్లఁ దొడంగెను.

వ్యా.—ఉన్మీలిత మితి.— నవయౌవనేన ప్రథమయౌవనేన, విభక్త మభివ్యఞ్జిత పీనజఘనాదిసంస్థాన మి త్యర్థః, తస్యాః పార్వత్యా, వపు, స్తూలికయా కూర్చికయా శలాక యే త్యర్థః - వి. 'తూలికా కథితా లేఖ్యకూర్చికా తూలశయ్యయోః' ఇతి విశ్వః, ఉన్మీలితం రఞ్జనద్రవ్యే ణోద్భాసితం - సముత్కీర్ణరూప మితి యావత్, చిత్ర మాలేఖ్య మివ, సూర్యాంశుభి, ర్భిన్నం వికసిత, మరవిన్దం పద్మ మివ, చతస్రోఽస్రా యస్య త చ్చతురస్ర మన్యూనాతిరిక్తం - యథా తథా - శోభత ఇతి చతు

రక్తశోభి* తాచ్ఛీల్యే ణినిః, బభూవ, చిత్రారవిన్దయో స్తూలికాతరణికిరణసంబన్ధ ఇవ స్వతస్సిద్ధ స్సైవ వాఙ్గసౌష్ఠవస్య యౌవనప్రాదు ర్భావో ఽభివ్యఞ్జకో బభూవే త్యర్థః.

అభ్యున్నతాఙ్గుష్ఠనఖప్రభాభి ర్నిక్షేపణా ద్రాగమి వోద్గిరన్తౌ
ఆజహ్రతు స్తచ్చరణౌ పృథివ్యాం స్థలారవిన్ద శ్రియ మవ్యవస్థామ్. 33

ఇది మొదలు పదునేడు శ్లోకముల పార్వతీదేవి పాదాదికేశాంత వర్ణనము.

టీక.— అభ్యు...భిః - అభ్యున్నత = ఎత్తయిన - అఙ్గుష్ఠనఖ - బొట్టనవ్రేళ్లగోళ్లయొక్క - ప్రభాభిః = కాంతులమూలముగా, నిక్షేపణాత్ = నిబ్బరముగా (పెల్లుగా) ఉంచుట (మెట్టుట) చేత, రాగమ్=(లోపలి) యెఱుపును, ఉద్గిరన్తౌ ఇవ= వెడలఁగ్రక్కుచున్నవో యనునట్లున్నట్టి, తస్యాః చరణౌ = ఆమెయొక్కయడుగులు, పృథివ్యామ్ = భూమిమీఁద, అవ్యవస్థాం=నిలుకడలేని (అనఁగా సంచరించుచున్న), స్థ...యం - స్థల అరవిన్ద = నేల తామరయొక్క - శ్రియమ్=శోభను, ఆజహ్రతుః= వహించినవి.

తా.—పార్వతీదేవి సంచరించునప్పుడు ఎత్తయిన బొట్టనవ్రేళ్లగోళ్ల కాంతులమూలముగా,—నిబ్బరముగా మెట్టుటవలన లోనిరక్తిమను వెలికిఁ గ్రక్కుచున్నట్లు ఒప్పుచున్నయామెపాదములు, నేలమీఁద సంచరించుచున్న మెట్టతామరలో యనునట్లు శోభిల్లుచుండెను.

వ్యా.—దేవతానాం రూపం పాదాఙ్గుష్ఠప్రభృతి వర్ణ్యతే, మానుషాణాం కేశాదా రభ్యేతి ధార్మికాః.—సంప్రతి సప్తదశభిః శ్లోకైః పార్వత్యాః పాదాదికేశాన్తవర్ణన మారభతే - అభ్యున్నతేతి.—అభ్యున్నతయో రఙ్గుష్ఠనఖయోః-ప్రభాభి ర్నిమిత్తేన, నిక్షేపణా న్నిర్భరన్యాసా ద్ధేతోః, రాగ మన్తర్గతం లౌహిత్యమ్ - ని. 'రాగః క్లేశాదికే రక్తే మాత్సర్యే లోహితాదిషు' ఇతి శాశ్వతః, ఉద్గిరన్తౌ వమన్తౌ - బహి ర్నిస్సారయన్తా విన స్థితా - వి త్యర్థః, అత్రోద్గిరతే ర్గౌణార్థత్వా న్న గ్రామ్యతాదోషః - ప్రత్యుత గుణ ఏవ - యథాఽఽహ దణ్డీ -

'నిష్ఠ్యూతోద్గీర్ణవాన్తాది గౌణవృత్తివ్యపాశ్రయమ్
అతిసున్దర మన్యత్ర గ్రామ్యకక్ష్యాం విగాహతే.' ఇతి,

తస్యా శ్చరణౌ తచ్చరణౌ, పృథివ్యా, మవ్యవస్థాం వ్యవస్థారహితామ్ - ఏకత్రావస్థానరహితామ్ - సంచారిణీ మిత్యర్థః, స్థలారవిన్దశ్రియ మాజహ్రతుః; స్థల విశేషణా న్నియతలౌహిత్యలాభః - అత్ర సాముద్రికాః -

'యస్యా రక్తతలౌ పాదౌ పున్నతాగ్రౌ తలస్పృశౌ
నిగూఢగుల్ఫౌ నిహితౌ సా స్యా న్నృపతిసమ్మతా.' ఇతి.

అత్రోపమానధర్మస్యారవిన్దశ్రియ శ్చరణయో రుపమేయయో రసంభవా దరవిన్దశ్రియ మివ శ్రియ మితి ప్రతిబిమ్బాక్షేపా న్నిదర్శనాఽలంకారః, సా చ సంబన్ధేఽసంబన్ధలక్షణాతిశయో క్త్యనుప్రాణితా, అవ్యవస్థా మి త్యనేన స్థలారవిన్దస్య స్థైర్యసంబన్ధేఽప్యసంబన్ధాభిధానాత్; నిదర్శనాలక్షణం తు -

'అసంభవద్ధర్మయోగా దుపమానోపమేయయోః
ప్రతిబిమ్బక్రియా గమ్యా యత్ర సా స్యా న్నిదర్శనా.' ఇతి.

సా రాజహంసై రివ సన్నతాఙ్గీ గతేషు లీలాఞ్చితవిక్రమేషు
వ్యనీయత ప్రత్యుపదేశలుబ్ధై రాదిత్సుభి ర్నూపురశిఞ్జితాని. 34

టీక.—ప్రత్యు..బ్ధైః - ప్రత్యుపదేశ (తమచేయునుపదేశమునకు) బదులుగా (ఆమెసేయు) నొకయుపదేశమందు - లుబ్ధైః=కోరికకలవియు, నూ...ని - నూపుర = అందెలయొక్క - శిఞ్జితాని=(ఇంపైన) రవళిని, ఆదిత్సుభిః = గ్రహింపఁ గోరినవియు, (నగు), రాజహంసైః = రాయంచలచేత, సన్నతాఙ్గీ - సన్నత = (కుచభారముచేత) వంగిన - అఙ్గీ = దేహముగలదైన, సా = ఆపార్వతీదేవి, లీ...షు - లీలా = విలాసముచేత - అఞ్చిత = ఒప్పుచున్న - విక్రమేషు = మెట్టుటకలవైన, గతేషు = నడకల విషయమై, వ్యనీయత ఇవ = నేర్పఁబడెనా యేమి ?

తా — స్తనభారముచేత నించుకవంగిన యాపార్వతియొక్క యందెలఝుళంఝుళనాదముతోడి యొయ్యారపునడక యెట్లుండె ననఁగా — రాయంచ లే మయిన ఆమెకొక విద్యను తాము నేర్పి అందులకు బదులుగా ఆమెవలన తామొకవిద్యను నేర్చుకొందమని, ఆమెయందియలయొక్క యించురవళివంటికూఁతను తాము ఆమెవలన నేర్చుకొనుటకై యామెకు ఒయ్యారముచేత ఒప్పిద మగునట్లుగా మెట్టుచు నడువ నేర్పినవా యనునట్లుండెను.—ఆపార్వతియొక్క యొయ్యారపునడకలు హంసనడకలవలెనుండెననియు, అందెలరవళి ఆహంసల మంజుకూజితములకన్న మనోహరముగా నుండె ననియు, ఆమె నడచునప్పుడు ఆయందెలశబ్దము స్వజాతిపక్షిపిలుపని భ్రమపడి హంసలు కూడ వచ్చుచుండె ననియు భావము.

వ్యా.— సేతి.— ప్రత్యుపదేశలుబ్ధైః -

'గురుశుశ్రూషయా విద్యా పుష్కలేన ధనేన వా
అథవా విద్యయా విద్యా చతుర్థీ నోపపద్యతే.'

ఇతి న్యాయా దితి భావః - స్వవిద్యాదానేన పరవిద్యాగ్రహణ మితి ప్రత్యుపదేశః, తదేవ వ్యనక్తి - నూపురశిఞ్జితా న్యాదిత్సుభిః నూపురశిఞ్జిత మఞ్జుకూజితోపదేశ మిచ్ఛద్భి రిత్యర్థః, రాజహంసైః, సన్నతాఙ్గీ కుచభారా దితి భావః, సా పార్వతీ, లీలా

భి ర్లీలాసై రఞ్చితాః పూజితా - విక్రమాః పాదన్యాసా - యేషు తేషు * 'అఞ్చేః పూజాయామ్' ఇతీడాగమః - ని. 'లీలా విలాసక్రియయోః' ఇత్యమరః, గతేషు విషయే, వ్యనీయ తేవ వినీతా కిము, అన్యథా కథ మస్యా హంసగమన మిత్యుత్ప్రేక్షా.

వృత్తానుపూర్వే చ న చాతిదీర్ఘే జఙ్ఘే శుభే సృష్టవత స్తదీయే[35
శేషాఙ్గనిర్మాణవిధౌ విధాతు ర్లావణ్య ముత్పాద్య ఇ వాస యత్నః.

టీక.—వృ. .ర్వే చ - వృత్త = గుండ్రనివియు - అనుపూర్వే చ = ఆఁదోఁక లును, అతిదీర్ఘే చ = ఎక్కువనిడివికానివియు, శుభే = మంగళములును, (అగు), తదీయే = ఆమెవైన, జఙ్ఘే = క్రిఁగాళ్లను, సృష్టవతః = సృజించిన, విధాతుః = బ్రహ్మకు, శే...ధౌ - శేష=మిగిలిన - అఙ్గ = అవయముల - నిర్మాణవిధౌ = సృష్టిక్రియయందు, ఉత్పాద్యే = మరల సమకూర్చుకోనవలసిన, లావణ్యే = కాంతివిషయమై, యత్నః = ప్రయత్నము, అస ఇవ = కలిగెను గావలయు.

తా.—గుండ్రగాను ఆఁదోఁకగాను ఒప్పారుచున్న యామె క్రిఁగాళ్ల లావణ్య మెట్లుండె ననఁగా - వానిని బ్రహ్మదేవుఁడు సమస్త లావణ్యముతోను సృజించి, కడమ యవయవములను సృజించుటకై మరల లావణ్యసామగ్రిని కూర్చుకోవలసినవాఁ డాయె నో యను నట్లుండెను.—ఆ క్రిఁగాళ్లు అనంతలావణ్యవంతము లని భావము.

వ్యా — వృత్తే తి.— వృత్తే వర్తులే - పూర్వ మనుగతే ఽనుపూర్వే - గోపుచ్ఛాకార ఇ త్యర్థః - వృత్తే చ తేఽనుపూర్వే చ వృత్తానుపూర్వే, నాతిదీర్ఘే చ * మహావిభాషయా న సమాసః * నఞో విశేషణత్వం చ శబ్దప్రయోగా దేవ జ్ఞేయమ్, శుభే మఙ్గలే, తస్యా ఇమే తదీయే, జఙ్ఘే ప్రసృతే - ని. 'జఙ్ఘా తు ప్రసృతా' ఇ త్యమరః, సృష్టవతో నిర్మితవతో, విధాతుః స్రష్టుః, శేషాఙ్గ నిర్మాణ విధౌ జఙ్ఘావ్యతిరిక్తావయవ నిర్మాణార్థ మి త్యర్థః, ఉత్పాద్యే పునః సంపాద్యే, లావణ్యే కాన్తివిశేషవిషయే - లావణ్యలక్షణం తూక్తమ్, యత్న, ఆ సేవ బభూ వే త్యుత్ప్రేక్షా; ఉపాదాన మన్తరేణ కార్యస్య దుష్కరత్వాత్ తదఙ్గానాం చ లావణ్యోపాదానకత్వాత్ పూర్వసంపాదితస్య చ జఙ్ఘార్థ మేవ కార్త్స్న్యేన వినియోగాత్ పున ర్లావణ్యసంపాదనే యత్నః స్యా దే వే త్యేతావృక్సౌన్దర్యే తజ్జఙ్ఘే ఇతి భావః; * ఆ సేతి బభూవార్థే తిబన్త ప్రతిరూపక మవ్యయ మి త్యాహ శాకటాయనః, వల్లభ స్తు-న తిబ న్తప్రతిరూపక మవ్యయమ్ 'అ స్తే ర్భూః' ఇతి భ్వాదేశనియమాత్ తాదృ క్తిబ న్తస్యై వాభావాత్, కిం తు నవీనాం మయం ప్రమాదికః ప్రయోగః - ఇ త్యాహ; వామన స్తు - 'అస గతి దీప్త్యా

దాసే ష్విితి ధాతో ర్లిటి రూప మిదమ్' ఇ త్యాహ - అస ఇ త్యనుదాత్తే దీప్త్యర్థే - ఆస దిదీపే - ప్రవృత్త ఇ త్యర్థః.

నాగేన్ద్రహస్తా స్త్వచి కర్కశత్వా దేకాన్తశైత్యాత్ కదళీవిశేషాః [36
లబ్ధ్వాఽపి లోకే పరిణాహి రూపం జాతా స్తదూర్వో రుపమానబాహ్యాః.

టీక —నా...స్తాః - నాగేన్ద్ర= (ఐరావతాది) గజేంద్రములయొక్క - హస్తాః = తొండములు, త్వచి = చర్మమందు, కర్కశత్వాత్ = గఱుకు లగుటచేతను, కదళీ విశేషాః=(రాచయరఁటి మొదలయిన) విశేష మయిన యరఁటులు, ఏ ..త్యాత్-ఏకాన్త= కేవలమయిన-శైత్యాత్ చలువచేతను, లోకే = పుడమిలో, పరిణాహి = విశాలమయిన, రూపం = ఆకారమును, లబ్ధ్వా అపి=పొంది యు, తత్=ఆ పార్వతియొక్క-ఊర్వోః= తొడలయొక్క, ఉపమానబాహ్యాః ఉపమాన = సాటువకు - బాహ్యాః = వెలిఁబడి నవి (అనఁగా పనికిరానివి), జాతాః - అయినవి.

తా.—పార్వతీదేవియొక్క తొడలు విశాలములై గఱుకులుగాక, కేవలము చలువ లునుంగాక, యొప్పారుచుండెను, గఱుకుఁదనంపు దోషముచేత ఐరావతాది దిగ్గజముల తొండములును, చలువదోషముచేత రాచయరఁటిలోనగు గొప్పయరఁటులును, విశాలముల య్యును ఆతొడలకు సాటి కా వాయెను

వ్యా.— నాగే న్ద్రేతి.— నాగేన్ద్రాణా మైరావతాదీనాం - హస్తాః కరా, స్త్వచి చర్మణి, కర్కశత్వాత్, కదలీవిశేషా రాజరమ్భాదయ, ఏకాన్తశైత్యా న్నియత శైత్యా ద్ధేతోః, లోకే, పరిణాహి వైపుల్యయుక్తమ్ - ని 'పరిణాహో విశాలతా' ఇ త్యమరః, రూపం, లబ్ధ్వాఽపి - అపిశబ్దాత్ కరికరకదలీమాత్రస్య తాదృక్పరిణాహో నా స్తీతి భావః, తస్యా ఊర్వో స్తదూర్వో, రుపమానబాహ్యా జాతా ఉపమానక్రియానర్హా బభూవుః, తదూర్వో ర్న కార్కశ్యం నా ప్యేకాన్తశైత్య మితి భావః.

ఏతావతా న న్వనుమేయశోభి కాఞ్చీగుణస్థాన మనిన్దితాయాః
ఆరోపితం య ద్గిరిశేన పశ్చా దనన్యనారీకమనీయ మఙ్కమ్. 37

టీక —అనిన్దితాయాః=దోషరహిత(యయిన యాపార్వతీదేవి)యొక్క, కాఞ్చీ గుణస్థానమ్ = మొలనూలితావు (అనఁగా పిఱుందు), ఏతావతా నను = దీనిచేతనే, అను...భి = అనుమేయ = ఊహింపఁదగిన - శోభి = ఆవశ్యకమయిన శోభించుట కలది, యత్ = దేనిచేతననఁగా, పశ్చాత్ = తపశ్చర్యానంతరము, గిరిశేన = శివుని చేత, అన...యమ్ - అన్యనారీ = ఇతరస్త్రీలకు - అకమనీయమ్ = కోరశక్యముగాని దైన, అఙ్కమ్ = ఒడియందు, ఆరోపితమ్ = ఎక్కించుకొనఁబడినది.

తా.—మహేశ్వరుఁడు తపశ్చర్యానంతరమందు మఱి యెట్టిమహోత్తరాలును కోరశక్యముగాని తనయొడియందు మొలనూలిచే ప్రకాశించుచున్న యాపార్వతీదేవి యొక్క యావిశాలనితంబబింబమును ఉంచుకొన్నందుననే దాని యావశ్యకశోభను ఊహింప వచ్చును.

వ్యా.—ఏతావ తేతి.—అనిన్దితాయా అనవద్యాయాః పార్వత్యాః, కాఞ్చీగుణస్థానం నితమ్బబిమ్బం, మేతావతా నన్వేతావ తైవ - ని. 'ప్రశ్నావధారణానుజ్ఞాఽనునయామన్త్రణే నను' ఇ త్యమరః, శోభత ఇతి శోభి * ఆవశ్యకేణినిః * తత స్త్వప్రత్యయః - అనుమేయం శోభిత్వం శోభా యస్య త దనుమేయశోభి * 'త్వప్రత్యయ స్తు గతార్థత్వా న్న ప్రత్యుక్తః' ఇ త్యాహ వామనః, పశ్చా దాదౌ నైఃస్పృహ్యేఽపి పశ్చాత్ తపశ్చర్యానన్తర మి త్యర్థః, గిరౌ శేత ఇతి గిరిశః శివః * 'గిరౌ డ శ్ఛన్దసి' ఇతి డప్రత్యయః భాషాయా మపి క్వచి దిష్యతే - అథవా గిరిః కైలాసో ఽస్యాస్తి గిరిశః * లోమాదిత్వా చ్ఛప్రత్యయః - తేన గిరిశేన, అన్యాసాం నారీణాం కమనీయః కామయితుం శక్యో న భవ తీ త్యనన్యనారీకమనీయ స్త, మఙ్కం నిజోత్సఙ్గ, మారోపిత మధిరోపిత మితి యత్, ఏతావతా లిఙ్గే నేతి పూర్వే ణాన్వయః * రోహ తే ణ్యన్తాత్ కర్మణి క్తః * 'రుహః పోఽన్యతరస్యామ్' ఇతి హకారస్య పకారః * గత్యర్థవివక్షాయాం ద్వికర్మకత్వమ్ * ప్రధానే కర్మణి క్తః; గిరిజానితమ్బబిమ్బం విశ్వాతిశాయిసౌన్దర్యం గిరిశాఙ్కారూఢత్వా ద్వ్యతిరేకేణ నార్యన్తరనితమ్బబిమ్బవత్ - విపక్షే హేత్వనుక్తి రేవ బాధికా. దాక్షాయణీనితమ్బబిమ్బస్య తు పక్షసపక్షయో రన్యతరభావానతివృత్తే ర్నిష్కలఙ్క మనుమాన మి త్యల మస్థాన సంరమ్భేణ.

తస్యాః ప్రవిష్టా నతనాభిరన్ధ్రం రరాజ తన్వీ నవరోమరాజిః
నీవీ మతిక్రమ్య సితేతరస్య తన్మేఖలామధ్యమణే రి వార్చిః. 38

టీక.—తస్యాః = ఆపార్వతియొక్క, నీవీం = పోఁకముడిని, అతిక్రమ్య = దాఁటి, న... న్ధ్రం - నత = లోఁతయిన - నాభి = పొక్కిటియొక్క - రన్ధ్రం = పల్లమును, ప్రవిష్టా = చొచ్చినట్టి, తన్వీ = సన్నపాటిదైన, నవరోమరాజిః = క్రొత్తనూఁగారు, సితేతరస్య - సిత = తెల్లనిదానికి - ఇతరస్య = విపరీతమయిన - (అనఁగా నీలవర్ణమయిన), త...ణేః - తత్ = ఆపార్వతియొక్క - మేఖలా = ఒడ్డాణముయొక్క - మధ్య = నడిమి - మణేః = (ఇంద్రనీల) రత్నముయొక్క, అర్చిరివ = కిరణమోయనఁ, రరాజ = తేజరిల్లెను.

తా.—ఆపార్వతీదేవికి సన్నపాటి నూఁగారేర్పడి పోఁకముడిని దాఁటి లోఁతయిన పొక్కిటియందు చొచ్చినదై, ఆమెయొడ్డాణము నడిమి యింద్రనీలమణి యొక్క దీప్తిరేఖయో యన నొప్పారుచుండెను.

వ్యా.—తస్యా ఇతి—నీవీం వస్త్రగ్రన్థిమ్ - ని. 'స్త్రీకటీవస్త్రబన్ధేఽపి నీవీ పరిపణేఽపి చ' ఇత్యమరః, అతిక్రమ్యాతీత్య, నతం నిమ్నం - నాభిరన్ధ్రం, ప్రవిష్టా ప్రవిశన్తీ, తన్వీ సూక్ష్మా, తస్యాః పార్వత్యాః, నవరోమరాజిః, సితేతరః స్యాసితస్య - ఇన్ద్రనీల స్యే త్యర్థః, తస్యాః పార్వత్యా-మేఖలా తన్మేఖలా - తస్యా ఇ త్యనువృత్తౌ పున స్తచ్ఛబ్దోపాదానం వాక్యాన్తరత్వాత్ సోఢవ్యమ్ - యద్వా - తస్యా నీవ్యా మేఖలా తన్మేఖలా తత్ర తదవస్థానాత్, తస్యా - మధ్యమణేః రర్చిః ప్ర భేవ రరాజ - ని. 'జ్వాలాభాసో ర్న పుం స్యర్చిః' ఇ త్యమరః.

మధ్యేన సా వేదివిలగ్నమధ్యా వళిత్రయం చారు బభార బాలా,
ఆరోహణార్థం నవయౌవనేన కామస్య సోపాన మివ ప్రయుక్తమ్ 39

టీక.— వే...ధ్యా - వేది = యజ్ఞవేదియొక్క - విలగ్న=నడుమువంటి - మధ్యా = నడుముగలదైన, సా బాలా = ఆకన్య (అనఁగా పార్వతి), మధ్యేన = తన నడుముమీఁద, చారు = అందమయిన, వళిత్రయమ్ = ముత్తఱులను, కామస్య = మన్మథునికి, ఆరోహణార్థం = ఎక్కుటకై, నవయౌవనేన = క్రొత్తజవ్వనముచేత, ప్రయుక్తం = చేయఁబడిన, సోపానమ్ ఇవ = మెట్లవరుసవోయన, బభార = తాల్చెను

తా.—ఆపార్వతీదేవికి ఇపుడు నడుము యజ్ఞవేదికనడుమువోలె సన్నగిల్లినది, దానిమీఁద మూఁడుముడుఁతలు ఏర్పడి, కాముఁ డెక్కుటకై ఎలప్రాయము కట్టినట్టి మెట్లవరుసయో యన సొంపొందుచుండెను.

వ్యా.— మధ్యే నేతి — 'వేదిః పరిష్కృతా భూమిః' ఇ త్యమరః - వేది విలగ్న మధ్యా వేదివత్ కృశమధ్యా - తనుమ ధ్యేతి యావత్, సా బాలా పార్వతీ, మధ్యేన మధ్యభాగేన, చారు సున్దరం, వళిత్రయం, కామ, స్యారోహణార్థం, నవ యౌవనేన, ప్రయుక్తం రచితం, సోపాన మివ, బభా రే త్యుత్ప్రేక్షా.

అన్యోన్య ముత్పీడయ దుత్పలాక్ష్యాః స్తనద్వయం పాణ్డు తథా ప్రవృద్ధమ్
మధ్యే యథా శ్యామముఖస్య తస్య మృణాళసూత్రాన్తర మప్యలభ్యమ్.

టీక —అన్యోన్యమ్ = ఒకటినొకటి, ఉత్పీడయత్ =కడకొత్తుచు, పాణ్డు=పాండువర్ణముగలదై, ఉత్పలాక్ష్యాః = కలువలవంటి కన్నులుగలదైన పార్వతియొక్క, స్తనద్వయం = చనుగవ, తథా=ఆవిధముగా, ప్రవృద్ధమ్ = ఎదిగెను, యథా=ఏవిధముగా ననఁగా, శ్యా...స్య - శ్యామ = నల్లని - ముఖస్య = మొనలుగలిగినట్టి, తస్య= ఆచనుగవయొక్క, మధ్యే = నడుమను, మృ...పి - మృణాళ = తామరతూఁటి -

సూత్ర = దారముపాటి - అన్తర మపి = ఎడమేనియు, అలభ్యమ్ = పొందశక్యము గాకుండెను (లేదనుట).

తా.—పాండువర్ణములై ఒండొకటిని కడకొత్తుచు ఆకలువకంటియొక్క నల్లని మొనలతోడి స్తనములు, తమ నడుమ తామరతూఁటి దారమేనియు చొచ్చుట కెడములేని యట్లుగా ఎదిగినవి

వ్యా.—అన్యోన్యేతి.—అన్యోన్యం పరస్పరమ్ * 'కర్మవ్యతిహారే సర్వనామ్నో ద్వే వాచ్యే' ఇతి ద్విరుక్తిః * 'సమాసవచ్చ బహులమ్' ఇతి బహులవచనాదసమాసపక్షేఽపి పూర్వపదస్థస్య సుపః సుర్వక్తవ్యః, ఉత్పీడయ దుపరుద్ధత్, పాణ్డు గౌర, ముత్పలాక్ష్యాః స్తనద్వయం, తథా తేన ప్రకారేణ, ప్రవృద్ధమ్ * కర్తరి క్తః, శ్యామముఖస్య కృష్ణచూచుక స్యేతి స్వరూపవర్ణనం, తస్య స్తనద్వయస్య, మధ్యే, యథా యేన ప్రకారేణ, మృణాలసూత్రాన్తరం బిసతన్తుమాత్రావకాశోఽప్యలభ్యం లబ్ధు మశక్యమ్ - ని. 'అన్తర మవకాశావధిపరిధానాన్తర్ధిభేదతాదర్థ్యే' ఇత్యమరః.

అత్ర సంబన్ధేఽసంబన్ధరూపాతిశయోక్త్యలంకారః - కుచయోః పీవరత్వాతిశయార్థమవకాశసంబన్ధేఽప్యసంబన్ధాభిధానాదితి.

శిరీషపుష్పాధికసౌకుమార్యౌ బాహూ తదీయా వితి మే వితర్కః,
పరాజితే నాపి కృతౌ హరస్య యౌ కణ్ఠపాశౌ మకరధ్వజేన. 41

టీక.—తదీయౌ = పార్వతీసంబంధమయిన, బాహూ = భుజములు, శి...ర్యౌ - శిరీషపుష్ప=దిరిసెన పువ్వునకంటె - అధిక=ఎక్కుడయిన - సౌకుమార్యౌ=కోమలత్వముకలవి, ఇతి=అని, మే వితర్కః=నా యూహ, (ఏలయన), యౌ=ఆబాహువులు, పరాజితేన అపి=ఓడినవానిచేతనే, మకరధ్వజేన=మన్మథునిచేత, హరస్య=హరునికి, క...శౌ - కణ్ఠ = కుత్తుక(బిగించుట)కు - పాశౌ = త్రాళ్లుగా, కృతౌ = చేయఁబడినవి, (కంఠాశ్లేషము పొందింపఁబడిన వని భావము)

తా.—పార్వతియొక్క బాహువులు ఆనవయౌవనమందు దిరిసెనపువ్వులకన్న కోమలములుగా శోభించుచుండినవి. అది యెట్లన్న-దిరిసెనపూవుల దండచేతఁ గానికార్యమును ఈబాహువులచేత మన్మథుఁడు సాధించినాఁడు,—అందుఁబవివర మెట్లన్న - తాను హరునికి ఓడిపోయినవాఁడయ్యును మదనుఁడు త్రాళ్లతోఁగట్టి వంచినట్లు హరునికంఠమును ఈబాహువులతో కట్టి లాఁగఁ దివిసినాఁడు.—శిరీషపుష్పములను సరకు గొనని పరమశివుఁడు ఈబాహువులకంఠాశ్లేషము నాసించె నని భావము.

వ్యా.—లోకే సుకుమారత్వ మేవ కుసుమాస్త్రస్య సాధకత్వ మితి స్థితే సత్యాహ- శిరీషేతి —తస్యా ఇమౌ తదీయౌ, బాహూ, శిరీషపుష్పా దధికం సౌకు

మార్యం మార్గవం-యయో స్తథోక్తా వితి, మే, వితర్కః ఊహః, కుతః-యా బాహూ, పరాజితే నాపి పూర్వం నిర్జితే నాపి, మకరధ్వజేన కామేన, హరస్య, కణ్ఠపాశౌ కణ్ఠబన్ధనరజ్జూ, కృతౌ - కణ్ఠాలిఙ్గనం ప్రాపితా వి త్యర్థః - తదసాధ్యసాధనాత్ తత ఆధిక్య మితి భావః.

అత్ర బాహ్వో రారోపితకణ్ఠపాశత్వస్య ప్రకృతవైరనిర్యాతనోపయోగాత్ పరిణామాలంకారః

కణ్ఠస్య తస్యాః స్తనబన్ధురస్య ముక్తాకలాపస్య చ నిస్తలస్య
అన్యోన్యశోభాజననా ద్బభూవ సాధారణో భూషణభూష్యభావః. 42

టీక — స్త॰ ॰స్య - స్తన=పాలిండ్లచేత - బన్ధురస్య=నిగిడియున్న, తస్యాః= పార్వతీదేవియొక్క, కణ్ఠస్య = మెడకును, నిస్తలస్య = గుండ్రని, ముక్తాకలాపస్య చ = ముత్యాలసరమునకును, అన్యో...నాత్ - అన్యోన్య=ఒండొకటికి - శోభా=కాంతిని-జననాత్ = కలిగించుటవలన, భూషణభూష్యభావః = అలంకారాలంకార్యభావము (అనఁగా, అలంకారమగుటయు అలంకరింపఁబడుటయు), సాధారణః = సమానము (అనఁగా రెండిటియందును గల ధర్మముగా), బభూవ=అయెను.

తా —పార్వతీదేవి ఆ యౌవనమందు మెడలో ముత్యాలబన్నసరమును ధరించినప్పుడు, గుండ్రనిముత్యాలు గలదైన యీ బన్నసరము కంఠమునకు శోభ నొసంగినట్లే గుండ్రనికుచములచే నిగిడియున్న యాకంఠంబు ఆబన్నసరమునకు శోభ నొసంగెను. అందువలన ముత్యాలపేరును కంఠమును రెండును అలంకారములును అలంకరింపఁబడినవియును అయినవి ఆమెకంఠము ఆభరణముల కాభరణ మగు సహజసౌందర్యాతిశయము కలది యని భా.

వ్యా॰—కణ్ఠస్యేతి — స్తనాభ్యాం - బన్ధుర స్యోన్నతస్య, తస్యాః పార్వత్యాః, కణ్ఠస్య గళస్య, నిస్తలస్య వర్తులస్య, ముక్తాకలాపస్య ముక్తాభూషణస్య చ - ని. 'వర్తులం నిస్తలం వృత్తం బన్ధురం తూన్నతానతమ్'- 'కలాపో భూషణే బర్హే తూణీరే సంహతా వపి' ఇతి చామరః, అన్యోన్యశోభాజననా, ద్భూషణభూష్యభావో ఽ లంకారాలంకార్యభావః, సాధారణః సమానో, బభూవ - ఉభా వ ప్యన్యోన్యస్య భూష్యౌ భూషణే చ బభూవతు రి త్యర్థః -

అత్ర కణ్ఠముక్తాకలాపయోః శోభాక్రియాద్వారే ణాన్యోన్యభూషాజనకత్వా దన్యోన్యాలంకారః - త దుక్తమ్ - 'పరస్పరం క్రియాజనన మన్యోన్యమ్' ఇతి.

చన్ద్రం గతా పద్మగుణా న్న భుఙ్క్తే పద్మాశ్రితా చాన్ద్రమసీ మభిఖ్యామ్
ఉమాముఖం తు ప్రతిపద్య లోలా ద్విసంశ్రయాం ప్రీతి మవాప లక్ష్మీః 43

టీక.—లోలా = చపలురాలయిన, లక్ష్మీః = కాంత్యభిమానిదేవత, చన్ద్రం = చంద్రుని - గతా = పొందినదై (అనఁగా చంద్రునియందున్నప్పుడు), ప...ణాన్ - పద్మ = తామరయొక్క - గుణాన్ = పరిమళాదిగుణములను, న భుఙ్క్తే = అనుభవింపదు, ప...తా - పద్మ = తామరను - ఆశ్రితా = చేరినదై, చాన్ద్రమసీమ్ = చంద్రసంబంధమయిన, అభిఖ్యాం = శోభను, (న భుఙ్క్తే), ఉమాముఖం = పార్వతిముఖమును, ప్రతిపద్య తు = పొందిన చో, ద్వి...యాం - ద్వి = ఆరెండును (చంద్రపద్మములు)- సంశ్రయాం = కారణముగాఁగల, ప్రీతిమ్ = ఆనందమును, అవాప = పొందెను.

తా.—చంద్రునియందు అమృతమువలె ఆనందకరమయిన శోభకలదు, సౌగంధ్యాదికము లేదు; పద్మమందు సౌగంధ్యాదికము గలదుగాని అమృతమువలె నానందకరమయిన శోభ లేదు; పార్వతిముఖమునం దన్న చో అమృతమువలె నానందకరమయిన (చంద్ర) శోభయు (పద్మ)సౌగంధ్యాదికమును రెండునుం గలవు. కావున సిరి, చంద్రునియందు ఉండి తనియక పద్మమున కేఁగుచు, పద్మమునందు ఉండి తనియక చంద్రునికడ కేఁగుచు చాపల్యము నొందియున్నట్టిది, ఉమాముఖమును జొచ్చి అందు తనిసి నిలిచిపోయెను.— ఆరెంటికన్న గుణవత్తరము ఈ వదన మని భావము.

వ్యా.—ఇదానీం పార్వతీవదనం చన్ద్రకమలసదృశ మి త్యేత దేవ వచోభఙ్గ్యాహ - చన్ద్ర మితి.—లోలా చపలా - పరిభ్రమణశీ లే త్యర్థః, లక్ష్మీః కాన్త్యభిమానినీ దేవతా, చన్ద్రం, గతా ప్రాప్తా సతీ, పద్మ గుణాన్ సౌగన్ధ్యాదీన్, న భుఙ్క్తే నానుభవతి, పద్మాశ్రితా సతీ, చన్ద్రమస ఇమాం చాన్ద్రమసీ మభిఖ్యాం శోభామ్ - ని. 'అభిఖ్యా నామశోభయోః' ఇ త్యమరః - అమృతవ దానన్దినీం న భుఙ్క్తే, ఉమాముఖం ప్రతిపద్య తు, ద్వే చన్ద్రపద్మే - సంశ్రయః కారణం-యస్యా స్తాం ద్విసంశ్రయాం, ప్రీతి మానన్ద, మవాప - తత్రోభయగుణసంభవా దితి భావః

అ త్రోపమానభూతచన్ద్రపద్మాపేక్ష యోపమేయ స్యోమాముఖ స్యాధికగుణవత్త్వోక్త్యా వ్యతిరేకాలంకారః - త దుక్తమ్ - 'భేదప్రాధాన్యే నోపమానా దుపమేయ స్యాధిక్యే విపర్యయే వా వ్యతిరేకః' ఇతి.

పుష్పం ప్రవాలోపహితం యది స్యా న్ముక్తాఫలం వా స్ఫుటవిద్రుమస్థమ్
తతో ఽనుకుర్యా ద్విశదస్య తస్యా స్తామ్రోష్ఠపర్య స్తరుచః స్మితస్య. 44

టీక.—పుష్పం = (వెల్లదామర మొదలయిన) పువ్వు, ప్ర...తం - ప్రవాళ = లేఁత చిగురుచేత - ఉపహితం = ఉంపఁబడినది, స్యాత్ యది = అగునేని, ముక్తా ఫలం వా =

ముత్తెపుఁబూస యేని, స్ఫు...ష్ఠం - స్ఫుట = నిర్మలమయిన - విద్రుమ = పగడమందు - ష్ఠం = ఉన్నట్టిది, (స్యాద్యది), తతః = అపకృష్టమున, విశదస్య = శుభ్రమయిన, తా... వః - తామ్ర = ఎఱ్ఱని - ఓష్ఠ = పెదవియందు - పర్యస్త = వ్యాపించిన - రుచః = కాంతికలదైన, తస్యాః=ఆ పార్వతియొక్క, స్మితస్య = చిఱునవ్వును, అనుకుర్యాత్ = సరిపోలును.

తా.—ఎఱ్ఱనిమోవిపైఁ బర్విన కాంతిగలదైన యా పార్వతియొక్క తెల్లని చిఱునవ్వు లేఁతచిగురుపై నుంపఁబడిన పుండరీకాదిపుష్పముకన్నను, నిర్మలమయిన పగడమందుంపఁబడిన ముత్తెపుఁబూసకన్నను, శోభిల్లుచుండెను.

వ్యా.—పుష్ప మితి.—పుష్పం పుణ్డరీకాదికం, ప్రవాలే బాలపల్లవ - ఉపహితం నిహితం, స్యా ద్యది - ని 'ప్రవాలో వల్లకీదణ్డే విద్రుమే బాలపల్లవే' ఇతి విశ్వః, ముక్తాఫలం వా, స్ఫుటే నిర్మలే విద్రుమే తిష్ఠ తీతి స్ఫుటవిద్రుమస్థం స్యా ద్యది, తత స్తర్హి, విశదస్య శుభ్రస్య, తామ్రే అరుణే ఓష్ఠే - పర్యస్తా ప్రసృతా - రుక్ కాన్తి ర్యస్య తథోక్తస్య, తస్యాః పార్వత్యాః, స్మిత స్యానుకుర్యాత్ స్మిత మనుకుర్యా ది త్యర్థః * అత్ర 'మాషాణా మశ్నీయాత్' ఇతివత్ సంబన్ధమాత్రవివక్షయా షష్ఠీ.

అత్ర పుష్పప్రవాలయో ర్ముక్తావిద్రుమయో శ్చాసంబన్ధేఽపి సంబన్ధో క్త్యాఽతిశయోక్తిః - 'సా చ సంభావనా' ఇత్యలంకారసర్వస్వకారః, విశేషత స్తు పుష్పముక్తాఫలయో రుపమానయోః ప్రకృతోత్కర్షార్థ ముపమేయతాకల్పనాత్ ప్రతీ పాలంకారః-త దుక్తమ్ - 'ఉపమాన స్యాక్షేప ఉపమేయతాకల్పనం వా ప్రతీపః' ఇతి; స చ పూర్వోక్తాతిశయోక్త్యనుప్రాణిత ఇతి.

స్వరేణ తస్యా మమృతస్రుతేవ ప్రజల్పితాయా మభిజాతవాచి
అ ప్యన్యపుష్టా ప్రతికూలశబ్దా శ్రోతు ర్వితన్త్రీరివ తాడ్యమానా.45

టీక.—అ...చి - అభిజాత = మధురమయిన - వాచి = వాక్కుగలదైన యా పార్వతి, అ...వ - అమృత = అమృతమును - స్రుతా ఇవ = ఒలుకుచున్నదోయనునట్లున్న, స్వరేణ = వెలుఁగుతో, ప్రజల్పితాయామ్=పలుకుచుండఁగా, అన్యపుష్టా అపి = కోయిలసయితము, తాడ్యమానా = వాయింపఁబడుచున్న, వితన్త్రీః ఇవ = విషమముగా కట్టఁబడినతంతివలె, శ్రోతుః = వినువానికి, ప్ర...బ్దా - ప్రతికూల = అప్రియ మయిన (కర్ణకఠోరమయిన) - శబ్దా = నాదముకలది, (భవతి = అగును)

తా.—మధురభాషిణి యయిన యాపార్వతి అమృత మొలుకుస్వరముతో పలుకునప్పుడు, కోకిలకోమరాలి కూజితము సయితము వినంబడె నేని అకూజితము, విష్ణుము

ముగా కృట్టినతంత్రిని వాయించిన, దానినాద మెట్లుండునో, అట్లు వినువానికి కర్ణకఠో రముగా నుండును.

వ్యా.—స్వరే ణేతి.—అభిజాతవాచి మధురభాషిణ్యాం, తస్యాం పార్వత్యా, మమృతస్రుతాఽమృతస్రావి ణేవ * క్విప్, స్వరేణ నాదేన, ప్రజల్పితాయా మాలప న్త్యామ్ * కర్తరి క్తః, అన్యైః కాకాదిభిః - పుష్టాఽన్యపుష్టా కోకిలాఽపి * ముఖ్యయా వృత్త్యా జాతివచనత్వాభావాద్ జీబభావః, తాడ్యమానా వాద్యమానా, విషమబద్ధా తన్త్రీ ర్వీతన్త్రీరివ * 'అవి తృ స్తృ తన్త్రిభ్య ఈః' ఇతి తన్త్రిధాతో రౌణాదిక ఈప్రత్యయః * జీబభావా న్న 'హల్ఙ్యాభ్యః - ' ఇతి సులోపః - త దుక్తమ్ -

'అవీ లక్ష్మీ తరీ తన్త్రీ హ్రీ ధీ శ్రీణా ముణాదితః

స్త్రీలిఙ్గానా మమీషాం తు న సులోపః కదాచన ' ఇతి.

ఏతే జీబన్తా న భవ న్తీ త్యర్థః, శ్రోతు ర్జనస్య ప్రతికూలశబ్దా కర్ణకఠోరనాదా, భవ తీతి శేషః -

---

ప్రవాతనీలోత్పలనిర్విశేష మధీరవిప్రేక్షిత మాయతాక్ష్యా [46.

తయా గృహీతం ను మృగాఙ్గనాభ్య స్తతో గృహీతం ను మృగాఙ్గనాభిః.

టీక.—ప్ర...షమ్ - ప్రవాత = మెండుగాలిగలచోటి - నీలోత్పల = నల్లగలు వకంటె - నిర్విశేషమ్ = భేదములేనిదైన, అధీర విప్రేక్షితమ్ = బెదరుచూపు, ఆ... క్ష్యా - ఆయత = విశాలములయిన - అక్ష్యా = నేత్రములుంగలదైన, తయా = ఆపార్వతి చేత, మృగాఙ్గనాభ్యః = లేడికోమలులవలననుండి, గృహీతం ను = నేర్వఁబడినదా, (లేక), మృగాఙ్గనాభిః = లేడికోమలులచేత, తతః = ఆమెవలననుండి, గృహీతం ను= నేర్వఁబడినదా.

తా.—బిట్టు గాలిచేత కదలుచున్న నల్లగలువతో సమానమైన యాపార్వతీ దేవియొక్క బెదరుచూపు సాక్షాత్తుగా లేడిపెంటుల చూపువలె నుండెను. ఆసాదృశ్యము ఎంత మిక్కుటముగా నుండె ననఁగా,— ఆచూపును ఆమె లేడిపెంటులనుండి నేర్చు కొన్నదో, లేడిపెంటులు ఆమెవలననుండి నేర్చుకొన్నవో, యని చూచినవారికి సందేహ ము కలుగునంత మిక్కుటముగా నుండెను.

వ్యా.—ప్రవాతేతి.—ప్రవాతే ప్రభూతవాతస్థలే- యన్నీలోత్పలం తతో- నిర్వి శేషం నిర్భేదమ్ = తత్సదృశ మి త్యర్థః, అధీరవిప్రేక్షితం చకితవిలోకితం, మాయతాక్ష్యా విశాలనేత్రయా, తయా పార్వత్యా, మృగాఙ్గనాభ్యో హారిణీభ్యో, గృహీత మభ్యస్తం ను అథవా, మృగాఙ్గనాభి స్తత స్తస్యాః పార్వత్యాః * 'పఞ్చమ్యా స్తసిల్', గృహీతం వా.

అత్ర వివక్షితస్య పరస్పరగ్రహణ స్యోత్ప్రేక్షణా దుత్ప్రేక్షేతి కేచిత్, తదుపజీవి సందేహాలంకార ఇత్యన్యే, ఉభయోః సంకర ఇత్యపరే.

తస్యాశ్శలాకాఞ్జననిర్మితేవ కాన్తిర్భ్రువో రాయతలేఖయోర్యా
తాం వీక్ష్య లీలాచతురా మనఙ్గః స్వచాపసౌన్దర్యమదం ముమోచ 47

టీక —ఆ...యోః - ఆయత = వాలికలయిన - లేఖయోః = రేఖలు గలిగినట్టి, తస్యాః = ఆమెయొక్క, భ్రువోః = కనుబొమలది, శ. .వ - శలాకా = వాగఅతో, అఞ్జన = కాటుకతో, నిర్మితా ఇవ = వ్రాయఁబడినదోయనునట్లు ఒప్పుచున్న, కాన్తిః = జిగి, యా = ఏదికలదో, లీ. రాం - లీలా = విలాసముచేత - చతురాం = సొబగుగానున్న, తాం = ఆ కాంతిని, వీక్ష్య = చూచి, అనఙ్గః = మన్మథుఁడు, స్వ .. దమ్ - స్వ = తనయొక్క - చాప = వింటియొక్క - సౌన్దర్య= సొంపుచేతనయిన - మదం=గర్వమును, ముమోచ = వదలుకొనెను.

తా.—ఆమెయొక్కకనుబొమలు వాగఅతో కాటుకతో వ్రాయఁబడినవో యనునట్లుగా స్వాభావికముగా నే నల్లని నిడుపు రేఖలుగానున్నవి. విలాసముచే పొబగారుచున్న యాబొమలయొక్క సౌందర్యమును గని, మదనుఁడు తాను మిక్కిలి ప్రియముగానుంచుకొన్న తనవిల్లు మిక్కిలి సుందర మనెడు గర్వమును మానుకొనెను ఆ బొమలు కడునలుపులును నిడుదలును మదనచాపములకన్న సుందరములును విలాససుభగములును అని భా.

వ్యా —తస్యా ఇతి.—ఆయతలేఖయో ర్దీర్ఘరేఖయో, స్తస్యాః పార్వత్యా, భ్రువోః సంబన్ధినీ, శలాకయాఽఞ్జనేన నిర్మితేవ, స్థితా యా కాన్తి, ర్లీలాచతురాం విలాససుభగాం, తాం కాన్తిం, వీక్ష్యానఙ్గః, స్వచాపసౌన్దర్యేణ యో మద స్తం, ముమోచ, ఇతి సౌన్దర్యాతిశయోక్తిః.

లజ్జా తిరశ్చాం యది చేతసి స్యా దసంశయం పర్వతరాజపుత్ర్యాః [48
తం కేశపాశం ప్రసమీక్ష్య కుర్యు ర్వాలప్రియత్వం శిథిలం చమర్యః

టీక.—తిరశ్చాం = తిర్యగ్జంతువుల, చేతసి = మనస్సులో, లజ్జా = సిగ్గు, స్యాత్ యది = ఉండు నేని, అసంశయం = నిస్సందేహముగా, పర్వతరాజపుత్ర్యాః= కొండలరేని కుమారిత యగు పార్వతియొక్క, తం=ప్రసిద్ధమైన, కేశపాశం=తలకట్టును, ప్రసమీక్ష్య = చూచి, చమర్యః = ఆఁడు సవరపుమెకములు, వాలప్రియత్వం = ప్రియవాలత్వం = (తమకు) ప్రియమయిన తోఁకలు గలిగియుండుటను (అనఁగా తమ తోఁకలయందు తమకుం గల ప్రీతిని), శిథిలం = సడలినదానినిగా, కుర్యుః= చేయును.

తా.—తిర్యగ్జంతువులకు మనస్సులో అవమానము కలుగునేని, చమరీమృగములు, పార్వతియొక్క యాతలకట్టును గాంచినంత తమతోఁకలమీఁది ప్రేమను మానుకొనియుండును.

వ్యా—ల జ్జేతి.—తిరశ్చాం తిర్యగ్జాతీనాం, చేతసి లజ్జా స్యాద్యది, సంశయాభావోఽసంశయమ్ - సందేహో నాస్తీ త్యర్థః, పర్వతరాజపుత్ర్యాః * 'శార్ఙ్గరవాద్యఞో జీన్' ఇతి జీన్, తం ప్రసిద్ధం, కేశపాశం కేశకలాపమ్ - ని. 'పాశః పక్షశ్చ హస్తశ్చ కలాపార్థాః కచాత్ పరే' ఇ త్యమరః, ప్రసమీక్ష్య దృష్ట్వా, చమర్యో మృగీవిశేషా, వాలాః ప్రియా యాసా మితి విగ్రహే వాలప్రియా స్తాసాం భావో వాలప్రియత్వమ్ - ప్రియవాలత్వ మి త్యర్థః * ఆహితాగ్న్యాదిపాఠా ద్వా పరనిపాతః *'త్వతలో ర్గుణవచనస్య' ఇతి పుంవద్భావః - శిథిలం కుర్యుః, నిర్లజ్జత్వా న్న శిథిలయన్తీ త్యర్థః.

అత ఏ వాత్ర నిర్లజ్జత్వకరణహేతో రాద్యపాదే వాక్యార్థ త్వే నోక్త్యా కావ్యలిఙ్గాఖ్యోఽ లంకారః - త దుక్తమ్-'హేతో ర్వాక్యపదార్థ త్వే కావ్యలిఙ్గ ముదాహృతమ్' ఇతి.

సర్వోపమాద్రవ్యసముచ్చయేన యథాప్రదేశం వినివేశితేన
సా నిర్మితా విశ్వసృజా ప్రయత్నా దేకస్థసౌన్దర్య దిదృక్షయేవ. 49

టీక.—(పెక్కుమాటలేల!) సా = ఆపార్వతి, విశ్వసృజా = బ్రహ్మచేత, ఏ...వ - ఏక = ఒక్కచోట - స్థ = ఉండునట్టి-సౌన్దర్య = ఎల్లయందములయొక్క (ఎల్లయందములను)-దిదృక్షయా ఇవ = చూడఁగోరికచేతనుంబోలె, ప్రయత్నాత్ = పూనికతో, య...న - యథాప్రదేశం = ఆయాచోట - వినివేశితేన = పెట్టఁబడిన, స...న - సర్వ=సమస్తమయిన-ఉపమాద్రవ్య=సాటివస్తువులయొక్క - సముచ్చయేన=సమూహముతో, నిర్మితా = సృజింపఁబడెను.

తా.—పెక్కుమాటలేల! బ్రహ్మదేవుఁడు సౌందర్యము నెల్ల నొక్కచోటనే చూడవలయు నను కోరికచేతనుంబోలె పూనికతో ఉపమానద్రవ్యముల నన్నిటిని క్రమముగా ఆయాయవయవములుగా ఉంచి, యాపార్వతిని సృజించెను.

వ్యా.—సర్వోప మేతి.—కిం బహునా, సా పార్వతీ, విశ్వసృజా విధా, త్రైకత్ర తిష్ఠ తీ త్యేకస్థం - తస్య సౌన్దర్యస్య - సర్వవస్తుగత స్యే త్యర్థః - దిదృక్షయేవ, ప్రయత్నా ద్యథాప్రదేశం క్రమా, ద్వినివేశితేన స్థాపితేన, సర్వేషా ముపమాద్రవ్యాణాం చన్ద్రారవిన్దా ద్యుపమానవస్తూనాం - సముచ్చయేన సమాహారేణ, నిర్మితా.

దిదృక్షయా వేతి ఫలోత్ప్రేక్షాఽదర్శనార్థత్వా ద్విశ్వసృజ ఇతి.

తాం నారదః కామచరః కదాచిత్ కన్యాం కిల ప్రేక్ష్య పితుః సమీపే
సమాదిదేశైకవధూం భవిత్రీం ప్రేమ్ణా శరీరార్ధహరాం హరస్య 50

టీక.—కా...రః = కామ = కోరిక ప్రకారము - చరః = సంచరించువాఁడైన, నారదః = నారదమహాముని, కదాచిత్ = ఒకానొకప్పుడు, పితుః = తండ్రియైన హిమవంతునియొక్క, సమీపే = చెంతను, కన్యాం = అవివాహితను, తాం = ఆ పార్వతిని, వీక్ష్య = చూచి, ప్రేమ్ణా కిల = ప్రేమచేతను జుమా, హరస్య = శివుని యొక్క, శ...రాం - శరీర = దేహముయొక్క - అర్ధ హరామ్ = సగమును హరించు నదిగాను, ఏకవధూం = ఒక్కతెయే భార్యగా (సవతులులేని భార్యగా), భవిత్రీం = కాఁగలదానినిగాను, సమాదిదేశ = ఆనతిచ్చెను.

తా.—నారదమహాముని యదృచ్ఛగా లోకములం ద్రిమ్మరుచు, ఒకనాఁడు హిమవంతునిచెంతను అవివాహితను ఆపార్వతిని కాంచి, 'ఈమె ప్రేమచేత శివునియర్ధదేహమును హరించును జుమా, సవతులు లేనిదై ఆయనకు ఏకభార్యగా గాలుచుండును' అని యానతిచ్చెను — [కుడిసగము శివుఁడును ఎడమసగము పార్వతియుఁను గా పార్వతీపరమేశ్వరులు ఏకదేహముగా నుందురు.]

వ్యా.—తామితి.—కామేనేచ్ఛయా - చరతీతి కామచరో, నారదః కదాచిత్, పితు ర్హిమవతః, సమీపే, కన్యాం, తాం పార్వతీం ప్రేక్ష్య, కిల ప్రేమ్ణా నత్వన్యథా, హరస్య శివస్యార్ధం హరతీత్యర్ధహరా * 'హరతే రనుద్యమనేఽచ్' ఇత్యచ్ప్రత్యయః - శరీరస్యార్ధహరాం శరీరార్ధహరామ్ * కులధురన్ధరాదివ దవయవద్వారా సముదాయవిశేషకత్వాత్ సమాసః - అన్యథా త్వర్ధస్య సమప్రవిభాగవచనత్వా దర్ధశరీ రేతి స్యాత్, ఏకవధూ మసపత్నీకాం భార్యామ్ * 'పూర్వకాల - ' ఇత్యాదినా సమాసః, భవిత్రీం భావినీం, సమాదిదేశ, హరస్యార్ధాఙ్గహారిణ్యేకపత్నీ భవిష్యతీత్యాదిష్టవా నిత్యర్థః.

గురుః ప్రగల్భేఽపి వయస్యతోఽస్యాస్తస్థౌ నివృత్తాన్యవరాభిలాషః.[51
ఋతే కృశానోర్న హి మన్త్రపూతమర్హన్తి తేజాంస్యపరాణి హవ్యమ్.

టీక —గురుః = తండ్రి (హిమవంతుఁడు), అతః = ఇందువలన, అస్యాః = ఈమెకు, ప్రగల్భే వయసి అపి = నిండువయస్సునందు (అనఁగా యౌవనమందు) సయితము, ని..షః—నివృత్త = తొలఁగిన-అన్య = వేఱు-వర = అల్లునియందలి - అభిలాషః = కోరికగలవాఁడై, తస్థౌ = ఉండెను, (తథా) హి = అట్లేల యనఁగా, మన్త్రపూతం - మన్త్ర = మంత్రములచేత - పూతం = సంస్కరింపఁబడిన, హవ్యం = ఆహుతిని

కృశానోః ఋతే = అగ్ని తప్ప, అపరాణి = ఇతరములయిన, తేజాంసి = (బంగారము లోనగు) తేజః పదార్థములు, న అర్హన్తి = గ్రహింపఁదగవు.

తా.—నారదమహాముని యట్లు చెప్పినందువలన హిమవంతుఁడు పార్వతిని నిండు వయస్సు వచ్చినను మఱియొకని కీఁ దలంపక యూరకుండెను, ఏల యన, మంత్రసంస్కృతమయిన యాహుతిని పొందుటకు, అగ్నితప్ప కడమ తేజస్సులు ఎట్లు తగవో అట్లే ఆపార్వతిని స్వీకరించుటకు పరమశివుఁడు తప్ప మఱి యే వేల్పును తగఁడుగదా.

వ్యా.—గురు రితి.— గురుః పితా - ని 'గురూ గీష్పతిపిత్రాద్యోః' ఇత్యమరః, అతో నారదవచనా ద్ధేతో, రస్యాః పార్వత్యాః, ప్రగల్భే వయ స్యపి యౌవనే స త్యపి, నివృత్తో - ఽన్యస్మి న్ వరే జామాత - ర్యభిలాషో యస్య స తథోక్తః సన్ - ని 'వరో నా రూపజామాత్రోః' ఇతి వైజయన్తీ, తస్థౌ - వరాన్తరం నాన్విష్టవా నిత్యర్థః, నను కుతోఽసౌ నిర్బన్ధ ఇత్యత ఆహ—ఋత ఇతి తథా హి, మన్త్రైః పూతం సంస్కృతం, హూయత ఇతి హవ్య మాజ్యాదికం, కృశానోః పావకా దృతే కృశానుం వినా * 'అన్యారాదితర - ' ఇత్యాదినా పఞ్చమీ, అపరాణి తేజాంసి సువర్ణాదీని, నార్హన్తి న భజన్తీ త్యర్థః, ఈశ్వరా దన్యస్య తద్యోగ్య స్యాభావా దుపేక్షేతి భావః

తర్హి త మే వాహూయ దీయతా మి త్యాశఙ్క్యాహ

అయాచితారం న హి దేవ మద్రి స్సుతాం ప్రతిగ్రాహయితుం శశాక, [52
అభ్యర్థనా భఙ్గభయేన సాధు ర్మాధ్యస్థ్య మిష్టేఽప్యవలమ్బతేఽర్థే.

టీక.—అద్రిః = కొండ (హిమవంతుఁడు), అయాచితారం = అడుగనివాఁడైన, దేవం = దేవుని (శివుని), సుతాం = (తన) కుమారితను, గ్రాహయితుం = స్వీకరించునట్లు చేయుటకు, న శశాక = సమర్థుఁడుకాఁడాయెను, (ఏలయనఁగా), సాధుః = సజ్జనుఁడు, అ .న - అభ్యర్థనా = ప్రార్థనయొక్క - భఙ్గ=విఫలత్వమువలని-భయేన= వెఱపుచేత, ఇష్టే అపి అర్థే = ప్రియమయిన కార్యమందు సయితము, మాధ్యస్థ్యమ్ = ఔదాసీన్యమును, అవలమ్బతే = వహించును.

తా.—పరమశివుఁడు స్వయముగా అడుగనందున ఆయనచేత పార్వతిని గ్రహింపించుటకు హిమవంతుఁడు సమర్థుఁడుగాక యుండెను. పార్వతిని పెండ్లియాడు మని పరమశివుని తానే వేఁడరాదా యనిన, సజ్జనుఁడు తన వేఁడికోలు వ్యర్థమై పోవునేమో యనుజంకుచేత తన కిష్టమయిన ప్రయోజనమువిషయములో సయితము వేఁడక యూరకయే యుండును.

వ్యా.— అయాచితార మితి.— అద్రి ర్హిమవాన్, నయాచితార మయాచమానం, దేవదేవం మహాదేవం, సుతాం పార్వతీం, గ్రాహయితుం స్వయ మాహూయ పరిగ్రాహయితుం, న శశాక నోత్సేహే, తథా హి, సాధుః సజ్జనః - 'సాధు ర్వార్ధుషికే చారౌ సజ్జనే చాభిధేయవత్' ఇతి విశ్వః, అభ్యర్థనాభఙ్గభయేన యాచ్ఞావైఫల్యభీత్యా, ఇష్టేఽప్యర్థే విషయే, మాధ్యస్థ్య మౌదాసీన్య, మవలమ్బతే.

న చ తథైవ స్థితః - కిం తూపాయాన్తరం చిన్తితవా నితి వక్తుం ప్రస్తౌతి.—

యదైవ పూర్వే జననే శరీరం సా దక్షరోషా త్సుదతీ ససర్జ, [53
తదాప్రభృత్యేవ విముక్తసఙ్గః పతిః పశూనా మపరిగ్రహోఽభూత్.

మఱి హిమవంతుఁడు ఏమి యుపాయము చేసె ననఁగా —

టీక — సుదతీ = శోభనదంతములుగలదైన, సా = ఆ పార్వతి, పూర్వే జననే = తొంటి పుట్టువున [పూర్వం=దక్షసుతగా నున్నప్పుడు, జ్వలనే=యోగాగ్నియందు, అని పా.], యదా ఏవ = ఏ సమయమందు, దక్షరోషాత్ =(తండ్రి యగు) దక్షునియందు కోపముచేత, శరీరం= దేహమును, ససర్జ=వదలెనో, తదా ప్రభృత్యేవ = అది మొదలుగా నే, పశూనాం పతిః=శివుఁడు, వి...ఙ్గః—విముక్త=వదలఁబడిన - సఙ్గః=విషయాభిలాషకలవాఁడై, అపరిగ్రహః=భార్యలేనివాఁడుగా, అభూత్ =ఉండెను.

తా —ఎప్పుడు సతీదేవి దక్షునిమీఁదికోపముచేత నిజదేహమును యోగాగ్ని పాలు గావించెనో అప్పటినుండియు పరమశివుఁడు విషయాభిలాషలు మాని వేఱు స్త్రీని స్వీకరింపక యుండెను.

వ్యా.—య దేతి.—శోభనా దన్తా యస్యాః సా సుదతీ * 'వయసి దన్తస్య దతృ' ఇతి దత్రాదేశః * 'ఉగిత శ్చ' ఇతి ఙీప్ - సా పార్వతీ, పూర్వే జననే పూర్వస్మి ఞ్జన్మని * 'పూర్వాదిభ్యో నవభ్యో వా' ఇతి స్మిన్నాదేశవికల్పః - 'పూర్వం జ్వలనే' ఇతి పాఠే - పూర్వం దాక్షాయణీత్వే - జ్వలనే యోగాగ్నౌ, యదా యస్మి న్కాలే, దక్షరోషా, చ్ఛరీరం దేహం, ససర్జ తత్యాజ, తదాప్రభృత్యేవ తదా ద్యేవ యథా తథా, పశూనాం పతిః శివో, విముక్తసఙ్గ స్త్యక్తవిషయాసఙ్గః సన్, అపరిగ్రహోఽపత్నీకోఽభూత్ - స్త్ర్యన్తరం న పరిజగ్రా హే త్యర్థః - ని. 'పత్నీపరిజనాదానమూలశాపాః పరిగ్రహాః' ఇ త్యమరః.

స కృత్తివాసా స్తపసే యతాత్మా గఙ్గాప్రవాహోక్షితదేవదారు
ప్రస్థం హిమాద్రే ర్మృగనాభిగన్ధి కిఞ్చిత్క్వణత్కిన్నర మధ్యువాస. 54

టీక.—కృత్తివాసాః—కృత్తి=తోలు - వాసాః=వలువగాఁగలవాఁడైన, సః=ఆ శివుఁడు, యతాత్మా—యత=నియతమయిన - ఆత్మా=చిత్తముగలవాఁడై, తపసే=తపస్సుకై, గ...రు—గఙ్గా = మిన్నేటియొక్క - ప్రవాహ=పాఱుదలచేత - ఉక్షిత=తడుపఁబడిన - దేవదారు = దేవదారువృక్షములుకలదియు, మృ...న్ధి—మృగనాభి = కస్తూరియొక్క - గన్ధి=పరిమళముగలదియు, కి...రం—కిఞ్చిత్=ఇంచుక - క్వణత్=పాడుచున్న - కిన్నరం=కిన్నరులుగలదియు, (అగు), హిమాద్రేః=హిమవంతునియొక్క, ప్రస్థమ్=నెత్తమును, అధ్యువాస=ఆశ్రయించెను.

తా.—తోలుదాలు పయిన యాపరమశివుఁడు మనస్సును నిగ్రహించుకొని, తపస్సుచేయుటకై, గంగాప్రవాహముచే తడియుచున్న దేవదారువులును, కస్తూరీపరిమళమును, ఇంచుక పాడుచున్న కిన్నరులును, గలదైన హిమవంతునినెత్తమున నెలకొనియెను.

వ్యా.—స ఇతి.—కృత్తివాసాశ్చర్మామ్బరః - ని. 'అజినం చర్మ కృత్తిః స్త్రీ' ఇత్యమరః, యతాత్మా నియతచిత్తః, సః పశుపతి, స్తపసే తపోఽర్థం, గఙ్గాప్రవాహే - ణోక్షితాః సిక్తా - దేవదారవో యస్మిం స్త త్తథోక్తమ్, మృగనాభిగన్ధి కస్తూరీమృగసంచారా దితి భావః - ని. 'మృగనాభి ర్మృగమదః కస్తూరీ చాథ కోలకమ్' ఇత్యమరః, క్వణన్తో గాయన్తః - కిన్నరా యస్మిం స్తత్ తథోక్తమ్, కిఞ్చిత్కి మపి, హిమాద్రేః, ప్రస్థం సాను - మధ్యువాస - కుత్రచిత్ ప్రస్థ ఉవా సే త్యర్థః * 'ఉపాన్వధ్యాఙ్వసః' ఇ త్యాధారస్య కర్మత్వమ్-'ప్రస్థోఽస్త్రీ సానుమానయోః' ఇ త్యమరః.

గణా నమేరుప్రసవావతంసా భూర్జత్వచః స్పర్శవతీ ర్దధానాః
మనశ్శిలావిచ్ఛురితా నిషేదుః శైలేయనద్ధేషు శిలాతలేషు. 55

టీక—గణాః=ప్రమథులు, న...సాః—నమేరుప్రసవ = సురపొన్నపూవులు - అవతంసాః=శేఖరముగాఁగలవారును, స్పర్శవతీః=మంచితాఁకుడుగల (అనఁగా మృదువయిన), భూర్జత్వచః = భూర్జ వృక్షముల పట్టలను, దధానాః = తాల్చువారును, మ...తాః—మనఃశిలా=మణిశిలచేత - విచ్ఛురితాః = పూయఁబడినవారును, (అయి), శై...షు—శైలేయ=సిలాజిత్తుచేత - నద్ధేషు=వ్యాప్తము లయిన, శిలాతలేషు=ఱాలప్రదేశముల యందు, నిషేదుః=కూర్చుండిరి.

తా.—ప్రమథులు సిగలో సురపొన్నపువ్వులు పెట్టుకొని, మృదువు లయిన బుజపత్తిరిపట్టలను కట్టుకొని, ఒడలికి మనఃశిలను పూసికొని, శిలాజతువు కమ్ముకొనియుండు ఱాతిబండలపై కూర్చుండిరి

వ్యా.—గణా ఇతి.—గణాః ప్రమథగణాః - ని. 'గణాః ప్రమథసంఖ్యౌఘాః' ఇతి వైజయన్తీ, నమేరుప్రసవావతంసాః సురపున్నాగకుసుమశేఖరాః - ని. 'నమేరుః

సురపున్నాగః' ఇతి విశ్వః, స్పర్శవతీః సుఖస్పర్శాః - మృద్వీరి త్యర్థః * ప్రశంసాయాం మతుప్, భూర్జత్వచో భూర్జవల్కలాని, దధానాః వసానా ఇ త్యర్థః, మునిభిర్లాభి ర్ధాతువిశేషైః - ర్విచ్ఛురితా అనులిప్తా శ్చ సన్తః, శిలాయాం భవం శైలేయమ్ - గన్ధౌషధివిశేషః * శిలాయాః 'స్త్రీభ్యో ఢక్' ఇతి భవార్థే ఢక్ - ని. 'శిలాజతు చ శైలేయమ్' ఇతి యాదవః - తేన సద్గన్ధేషు వ్యాప్తేషు, శిలాతలేషు, నిషేదుః ఉపవివిశురి త్యర్థః

తుషారసంఘాతశిలాః ఖురాగ్రైస్సముల్లిఖన్ దర్పకలః కకుద్మాన్
దృష్టః కథఞ్చిద్గవయైర్వివిగ్నైరసోఢసింహధ్వనిరున్ననాద. 56

టీక.—తు...లాః—తుషార=మంచుయొక్క - సంఘాత = మొత్తములనెడు - శిలాః=ఱాలను, ఖురాగ్రైః—ఖుర=గొరిజలయొక్క-అగ్రైః=మొనలతో, సముల్లిఖన్=ఎగఁద్రవ్వుచు, దర్పకలః - దర్ప=మదముచే - కలః=మధురస్వరముకలదై, వివిగ్నైః=వెఱచిన, గవయైః=గురుపోతులచే, కథంచిత్=ఎట్టకేలకు, దృష్టః=చూడఁబడినదై, కకుద్మాన్=ఎద్దు (శివుని వాహనము), అ..నిః—అసోఢ=ఓర్వఁబడని - సింహధ్వనిః=సింహముల గర్జనకలదై, ఉన్ననాద=బిగ్గరగా అంకెవైచెను.

తా.—శివుని వాహనమయిన యెద్దు పేరినమంచుఱాలను గొరిజలతో ఎగఁద్రవ్వుచు మదముచే రమణీయమయిన స్వరముకలదై, తన్ను గురుపోతులు భయముతో ఎట్లో ప్రాణము బిగఁబట్టుకొని చూచుచుండఁగా, పర్వతమందలి సింహగర్జనల నోర్వక, బిగ్గరగా అంకెలు వైచుచుండెను.—ఎద్దు కాలుద్రవ్వుటయు అంకెవైచుటయు సింగములను పోరికి పిలుచుట. అంతబలము కలది యని గవయములు దానికి వెఱచుట.

వ్యా.—తుషా రేతి.— తుషారసంఘాతా హిమఘనా - స్త ఏవ శిలా స్తాః, ఖురాగ్రైః, సముల్లిఖన్ విదారయన్, దర్పేణ - కలో మధురధ్వని - ర్యస్య స దర్పకలః, వివిగ్నై ర్భీతై, ర్గవయై ర్గోసదృశమృగవిశేషైః, కథంచిత్ కృచ్ఛ్రేణ, దృష్టః, కకుద మస్యాస్తీతి కకుద్మాన్ వృషభో, ఽసోఢః - సింహానాం ధ్వని ర్యేన స సింహధ్వని మసహమానః సన్, ఉన్ననా దోచ్చై ర్ననాద - జగ ర్జే త్యర్థః.

స్వభావోక్తి రలంకారః. త దుక్తమ్-'స్వభావోక్తి రసౌ చారు యథావద్వస్తు వర్ణనమ్' ఇతి.

తత్రాగ్నిమాధాయ సమిత్సమృద్ధం స్వమేవ మూర్త్యన్తరమష్టమూర్తిః
స్వయం విధాతా తపసః ఫలానాం కేనాపి కామేన తపశ్చచార. 57

టీక.—తపసః=తపస్సుయొక్క, ఫలానాం=ఫలము లయిన యింద్రత్వాదులను, స్వయం=తానే, విధాతా = చేయు (ఇచ్చు) వాఁ డయిన, అష్ట మూర్తిః = ఎనిమిది స్వరూపములవాఁడు - అనఁగా - మహేశ్వరుఁడు, తత్ర=ఆ నెత్తమున, స్వమ్ ఏవ మూర్త్యన్తరమ్=తనదే యగు రూపాంతరమును, సం...ద్ధం —సమిత్=చిదుగులతో - సమిద్ధమ్=మంటపెట్టఁబడినట్టి, అగ్నిమ్=నిప్పును, ఆధాయ=ఉంచి, కేన అపి కామేన=ఏదో కోరికచేత, తపః=తపస్సును, చచార=కావించెను.

తా.—ఇతరులతపస్సులకు ఇంద్రత్వాదిఫలములను స్వయముగా ఇచ్చువాఁడయిన యామహేశ్వరుఁడు ఆ నెత్తమున తన యెనిమిదిమూర్తులలో నొక్కటి యగు నగ్నిని చిదుగులతో మంటపెట్టి ప్రతిష్ఠించి ఏకోరికచేతనో తపస్సు చేయుచుండెను.

వ్యా —త త్రేతి.—తపసః, ఫలానా మిన్ద్రత్వాదీనాం, స్వయం, విధాతా జనయితా - దా తే త్యర్థః, అష్టౌ మూర్తయో యస్య సోఽష్టమూర్తి రీశ్వరః - వి. 'భూతార్క-చన్ద్రయజ్వానో మూర్తయోఽష్టౌ ప్రకీర్తితాః' ఇతి, తత్ర ప్రస్థే, స్వం స్వకీయమేవ, మూర్త్యన్తరం మూర్తిభేదం, సమిద్భిః - సమిద్ధం దీపితం, మగ్నిం, మాధాయ ప్రతిష్ఠాప్య, కే నాపి కామేన క యాపి ఫలకామనయా-తప శ్చచార చక్రే - వి. 'ప్రయోజన మనుద్దిశ్య న మన్దోఽపి ప్రవర్తతే' ఇతి న్యాయాత్ కామే నే త్యుక్తమ్ - త స్యావాప్తసమస్తకామత్వాత్ కే నా పీ త్యుక్తమ్

అనర్ఘ్య మర్ఘ్యేణ త మద్రినాథః స్వర్గౌకసా మర్చిత మర్చయిత్వా [58
ఆరాధనా యాస్య సఖీసమేతాం సమాదిదేశ ప్రయతాం తనూజామ్.

టీక.—అద్రినాథః=కొండలఱేఁడు (హిమవంతుఁడు), అనర్ఘ్యం=వెలలేనివానిని (అనఁగా అనంతమహిమాన్వితుని), స్వర్గౌకసాం—స్వర్గ=స్వర్గము - ఓకసామ్=స్థానముగాఁగలవారయిన దేవతలచేత, అర్చితం=పూజింపఁబడుచున్న వానిని, తమ్=ఆ యీశ్వరుని, అర్ఘ్యేణ=పూజార్హమయిన జలముచేత, అర్చయిత్వా=పూజించినవాఁడై, అస్య=ఈశ్వరునియొక్క, ఆరాధనాయ=శుశ్రూషకొఱకు, స.. తాం—సఖీ=చెలులతో - సమేతాం=కూడుకొన్నదియు, ప్రయతాం=నియమవంతురాలును, (అగు), తనూజాం=(తన) కుమారితను, సమాదిదేశ=నియమించెను.

తా.—అనంతమహిమకలవాఁడును, దేవతలచేత పూజింపఁబడుచున్న వాఁడును, అయిన యా యీశ్వరుని తాను అర్ఘ్యోదకముతో పూజించినవాఁడై, హిమవంతుఁడు, నియమవంతురాలిని పార్వతిని, జయావిజయ లనునిరువురుసఖులు తోడుగా, ఈశ్వర శుశ్రూషార్థము నియమించెను.

వ్యా — అనర్ఘ్య మితి — అద్రీణాం నాథోఽద్రినాథో హిమవాన్, అర్ఘం మూల్య మర్హతీ త్యర్ఘ్యః-ని 'మూల్యే పూజావిధా వర్ఘః' ఇత్యమరః*'దణ్డాదిభ్యో యః' ఇతి యప్రత్యయః - అర్ఘ్యో న భవ తీ త్యనర్ఘ్య స్తమనర్ఘ్యమ్ - అమూల్య మిత్యర్థః, స్వర్గ-ఓకః స్థానం - యేషాం తేషాం-స్వర్గౌకసాం దేవానా - మర్చితమ్ దేవైః పూజ్య మాన మి త్యర్థః * 'మతిబుద్ధిపూజార్థేభ్య శ్చ' ఇతి వర్తమానే క్తః * 'క్తస్య చ వర్త మానే' ఇతి షష్ఠీ, త మీశ్వర, మర్ఘ్యేణ పూజార్థోదకేన * 'పాదార్ఘాభ్యాం చ' ఇతి యత్ప్రత్యయః-ని. 'షట్ తు త్రి ష్వర్ఘ్య మర్ఘార్థే పాద్యం పాదాయ వారిణి' ఇ త్య మరః, అర్చయిత్వా పూజయిత్వా, ఽస్యేశ్వరస్య ఆరాధనాయ, సఖీభ్యాం జయావిజ యాభ్యాం - సమేతాం, ప్రయతాం నియతాం, తనూజాం సుతాం, సమాదిదే శాజ్ఞా పయామాస.

ప్రత్యర్థిభూతా మపితాం సమాధే శ్శుశ్రూషమాణాం గిరిశోఽనుమేనే,
వికారహేతౌ సతి విక్రియన్తే యేషాం న చేతాంసి త ఏవధీరాః. 59

టీక — గిరిశః=శివుఁడు, సమాధేః=యోగమునకు, ప్రత్యర్థిభూతామ్ అపి=ప్రతి కూలురాలు అయినను, శుశ్రూషమాణాం=సేవించుచున్నట్టి, తామ్=ఆపార్వతిని, అను మేనే=అంగీకరించెను; వి...తౌ—వికార=మార్పునకు - హేతౌ=కారణము, సతి= ఉండఁగా, యేషాం చేతాంసి = ఎవరి మనస్సులు, న విక్రియన్తే=మాఱవో, త ఏవ = వారే, ధీరాః=దృఢచిత్తులు.

తా.—శివుఁడు యోగమునకు ప్రతికూలురా లయినను పార్వతి సేవించుచుండు టకు ఒప్పుకొనెను. ఏలనఁగా మనస్సు చెదరుటకు కారణ మున్నప్పటికిని ఎవరి మనస్సు చెదరదో వారే గదా ధీరులు

వ్యా.— ప్రత్యర్థీతి.— గిరిశః శివః, సమాధేః, ప్రత్యర్థిభూతాం ప్రతిపక్షు భూతా మపి * సుప్సుపేతి సమాసః, శ్రోతు మిచ్ఛన్తీం శుశ్రూషమాణాం - సేవమానాం సేవకా హి సేవ్యే దత్తకర్ణా భవన్తి * ఇచ్ఛార్థే సన్ప్రత్యయః * 'జ్ఞాశ్రుస్మృదృశాం సనః' ఇ త్యాత్మనేపదమ్, తాం పార్వతీ, మనుమేనేఽఙ్గీచకార - న ప్రతిషిద్ధవా ని త్యభిప్రాయః, న చైతావతా ధీరస్య కశ్చి ద్వికార ఇ త్యాశయః, ధీరత్వ మే వార్థా న్తరన్యాసే నాహ - వికా రేతి.—వికారస్య ప్రకృతే రన్యథాత్వస్య- హేతౌ స్త్రీసన్ని ధానాదికారణే, సతి విద్యమానేఽపి, యేషాం చేతాంసి, న విక్రియన్తే న వికృతిం నీ యన్తే, త ఏవ ధీరాః * 'విక్రియన్తే' ఇతి కర్మణి లట్.

శుశ్రూషాప్రకార మే వాహ.

అవచితబలిపుష్పా వేదిసమ్మార్గదక్షా
నియమవిధిజలానాం బర్హిషాం చోపనేత్రీ
గిరిశ ముపచచార ప్రత్యహం సా సుకేశీ
నియమితపరిఖేదా తచ్ఛిరశ్చన్ద్రపాదైః. 60

ఇతి శ్రీకాళిదాసకృతౌ కుమారసమ్భవే ప్రథమ స్సర్గః.

టీక.—శుశ్రూషాప్రకారమును చెప్పుచున్నాఁడు.—సుకేశీ=సొంపయిన తలవెంట్రుకలు గలదైన, సా = పార్వతి, అ...ష్పా—అవచిత=కోయఁబడిన - బలిపుష్పా=పూజార్థమయిన పువ్వులుగలదియు, వేది...క్షా— వేది = నియమవేదికను - సమ్మార్గ=ఊడ్పుటయందు - దక్షా= నేర్పరియు, నియ...నాం —నియమవిధి=నిత్యానుష్ఠానమునకైన - జలానాం=నీళ్లను, బర్హిషాం చ = దర్భలను, ఉపనేత్రీ = తెచ్చిపెట్టునదియు, (అయి), త...దైః—తత్ =గిరిశునియొక్క-శిరః=తలయందలి- చన్ద్ర=చంద్రునియొక్క-పాదైః=కిరణములచేత, ని...దా—నియమిత=అడంపఁబడిన - పరిఖేదా=అలపుగలదై, ప్రత్యహం=ప్రతిదినము, గిరిశమ్=శివుని, ఉపచచార=సేవించెను

తా.—సుకేశి యగు పార్వతి పూజకై పువ్వులు కోసితెచ్చుచు, నియమవేదికను చక్కఁగా శుభ్రముచేయుచు, నిత్యానుష్ఠానార్థము నీళ్లను దర్భలును తెచ్చిపెట్టుచు, ప్రతిదినమును శివుని కొలుచుచుండెను. ఆమెయొక్క యలఁతను శివశిరమునందలి చంద్రుని కిరణములు తీర్చుచుండినవి.

వ్యా.—అవచితే తి.—సుకేశీ శోభనమూర్ధజా * 'స్వాఙ్గా చ్చోపసర్జనా దసంయోగోపధాత్' ఇతి ఙీష్, సా పార్వ, త్యవచితాని లూనాని-బలిపుష్పాణి పూజాకుసుమాని - యయా సా, వేదే ర్నియమవేదికాయాః - సంమార్గే సంమార్జనే- దక్షా, నియమవిధే ర్నిత్యకర్మానుష్ఠానస్య - యాని జలాని తేషాం, బర్హిషాం కుశానాం, చోపనేత్ర్యానేత్రీ సతీ, తస్య గిరిశస్య - శిరసి-చన్ద్రస్య - పాదై రశ్మిభిః - ని. 'పాదా రశ్మ్యఙ్ఘ్రి తుర్యాంశాః' ఇ త్యమరః, నియమితపరిఖేదా నివర్తితపరిశ్రమా స, త్యహన్యహని ప్రత్యహమ్ * 'అవ్యయం విభక్తి సమీప సమృద్ధి-' ఇత్యాదినా యథార్థేఽవ్యయీభావః. * 'నపుంసకా దన్యతరస్యామ్' ఇ త్యచ్ప్రత్యయః, గిరిశ ముపచచార శుశ్రూషాఞ్చక్రే.

ఇతి శ్రీ మహామహోపాధ్యాయ కోలాచల మల్లినాథసూరి విరచితయా
సంజీవనీసమాఖ్యయా వ్యాఖ్యయా సమేతః శ్రీకాళిదాసకృతౌ
కుమారసంభవే మహాకావ్య ఉమోత్పత్తి ర్నామ
ప్రథమః సర్గః.

శ్రీ.

కుమారసంభవమ్.

ద్వితీయః సర్గః.

తస్మిన్ విప్రకృతాః కాలే తారకేణ దివౌకసః
తురాసాహం పురోధాయ ధామ స్వాయంభువం యయుః 1

టీక ---తస్మిన్ కాలే= పార్వతి సేయు నాశుశ్రూషాకాలమందు, తారకేణ= తారకాసురునిచేత, విప్రకృతాః=పీడితులయిన (జయింపఁబడిన), దివౌకసః = వేల్పులు, తురాసాహం = ఇంద్రుని, పురోధాయ = ముందుంచుకొని, స్వాయంభువం = బ్రహ్మదేవునిదైన, ధామ = స్థానమునకు (అనఁగా - సత్యలోకమునకు), యయుః = పోయిరి

తా.— పార్వతి పరమేశ్వరుని శుశ్రూషించుచున్న యాసమయమున, దేవతలు తారకాసురునికి ఓడినవారై వానిపెట్టు బాధల కోర్వలేక, ఆ కష్టములు తీర్పు మని బ్రహ్మదేవుని వేఁడుటకై బ్రహ్మలోకమునకు ఇంద్రునివెంట నరిగిరి

వ్యా.—తస్మి న్నితి.—తస్మిన్ కాలే పార్వతీశుశ్రూషాకాలే, తారకేణ తారకనామ్నా వజ్రాణఖపుత్రేణ కేనచి దసురేణ, విప్రకృతా ఉపప్లుతా, దివ మోకః స్థానం యేషాం తే దివౌకసో దేవాః - ని. 'దివం స్వర్గేఽన్తరిక్షే చ' ఇతి విశ్వః * ద్యౌరోక ఇతి పక్షే పృషోదరాదిత్వాత్ సాధుః, తురం త్వరితం సాహయ త్యభిభవ తీతి తురాషాట్ - సాహయతే శ్ఛ్వారాదికాత్ క్విప్ * 'నహివృతివృషి -' ఇత్యాదినా పూర్వపదస్య దీర్ఘః - ప్రకృతిగ్రహణే ప్రాతిపదిక స్యాపి గ్రహణాత్ - ముగ్ధబోధకార స్తు తురాశబ్ద ష్టాబన్త ఇ త్యాచష్టే - తం తురాసాహం దేవేన్ద్రమ్ * అజాదిషు సాడ్రూపత్వాభావాత్ * 'సహేః సాడః సః' ఇతి షత్వం న భవతి, పురోధాయ పురస్కృత్య, స్వయంభువో బ్రహ్మణ ఇదం స్వాయంభువమ్ * సంజ్ఞాపూర్వకవిధే రనిత్యత్వాత్ 'ఓ ర్గుణః' ఇతి గుణో న, ధామ స్థానం, యయుః బ్రహ్మలోకం జగ్ము రి త్యర్థః.

తేషా మావిరభూ ద్బ్రహ్మా పరిమ్లానముఖశ్రియాం,
సరసాం సుప్తపద్మానాం ప్రాత ర్దీధితిమా నివ 2

టీక.—అజ = పుట్టువులేనివాఁడా, అపామ్ = నీళ్లయొక్క, అన్తః = లోపల, త్వయా = నీచేత, అమోఘం = వ్యర్థముకాని, యత్ బీజమ్ = ఏ విత్తనము, ఉప్తం = నాటఁబడినదో, అతః = ఆబీజమునుండి, చ... రం-చర = జంగమమును (చరించునదియు) - అచరం = స్థావరమును (చరింపనిదియు), అగు, విశ్వం = ప్రపంచము, (ఉత్పన్నమ్ = పుట్టినది), తస్య = ఆవిశ్వమునకు, ప్రభవః = జన్మకారణముగా, గీయసే = కొనియాడఁబడుచున్నావు.

తా.—పుట్టుకలేని యోభగవంతుఁడా, నీళ్లలోపల నీవు రిత్త కానిదైన యే విత్తనము నాటితివో, దానినుండి స్థావరజంగమాత్మక మయిన యీ ప్రపంచము పుట్టినది. కావున నిన్ను ఈ ప్రపంచముయొక్క జన్మకారణ మని కొనియాడుదురు.

వ్యా.—య దితి.— న జాయత ఇ త్యజః - హే అజ, అపాం జలానా, మన్త స్త్వయా య, దమోఘ మవన్ధ్యం, బీజం వీర్య, ముప్తం నిక్షిప్తమ్ - 'ముక్తమ్' ఇతి పాఠే విసృష్ట మి త్యర్థః - ని 'శుక్రం తేజోరేతసీ చ బీజ వీర్యేన్ద్రియాణి చ' ఇ త్యమరః, అత స్తే బీజా, చ్చరాచరం స్థావర జఙ్గమాత్మకమ్ * సమాహారే ద్వన్ద్వైకవద్భావః, విశ్వం జగత్, ఉత్పన్న మితి శేషః, తస్య విశ్వస్య, ప్రభవ త్యస్మా దితి ప్రభవః కారణం, గీయసే-'అద శ్చరాచరం విశ్వం ప్రసవ స్తస్య గీయతే' ఇతి పాఠే - అద ఇదం - చరాచరం విశ్వం - తస్య బీజస్య - ప్రసవో గీయతే - లోకై రితి శేషః, అత్ర మనుః -

'అప ఏవ ససర్జాదౌ తాసు బీజ మవాసృజత్,
త దణ్డ మభవద్ హైమం సహస్రాంశుసమప్రభమ్' ఇతి.

తిసృభి స్త్వ మవస్థాభి ర్మహిమాన ముదీరయన్
ప్రళయస్థితిసర్గాణా మేకః కారణతాం గతః. 6

టీక.—ఏకః =(సృష్టికి ముందు) ఒక్కఁడవే యై యున్న, త్వం = నీవు, (తిసృభిః అవస్థాభిః = మూఁడు దశలచేత, మహిమానమ్ = (నీ) ప్రభావమును, ఉదీరయన్ = ప్రకటించుచు, ప్ర...ణాం - ప్రళయ - నాశమునకును - స్థితి = రక్షణమునకును - సర్గాణాం = సృష్టికిని, కారణతాం = హేతుత్వమును, గతః = పొందినవాఁడవు.

తా.—సృష్టికి ముందు ఒక్కఁడవ వై యున్న నీవు రజ స్సత్త్వ తమో మయము లగు బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపములై మూఁడుదశలచేత నీప్రభావమును ప్రకటించి సృష్టి స్థితి సంహారములకు మూఁటికిని కారణభూతుఁడ వై యున్నావు

వ్యా.—తిసృభిః రితి.— ఏకః సృష్టేః ప్రాక్కేవల, స్త్వం, తిసృభి రవస్థాభి స్త్రైగుణ్యమయీభి ర్హరిహరబ్రహ్మస్వరూపాభి, ర్మహిమానం నిజశక్తిం, ముదీరయన్ విజృ

మ్భయన్, ప్రలయస్థితిసర్గాణా మన్యస్థిత్యుత్పత్తీనాం, కారణతాం గతః, ఇదం 'పశ్చా ద్భేద మపేయుషే' ఇ త్యస్య వివరణ, మతో న గతార్థత్వదోషః.

భూతసృష్టికర్తృత్వ ముక్త్వా మిథునసృష్ట్యర్థం మూర్తిమతో బ్రహ్మణో భేద మాహ.

స్త్రీపుంసా వాత్మభాగా తే భిన్నమూర్తేః సిసృక్షయా,
ప్రసూతిభాజః సర్గస్య తా వేవ పితరా స్మృతా. 7

టీక.—స్త్రీపుంసా=స్త్రీపురుషులు, సిసృక్షయా = సృజించు నిచ్ఛచేత, భిన్నమూర్తేః—భిన్న=రెండుగాఁ జేయఁబడిన-మూర్తేః=స్వరూపము గలవాఁడవయిన, తే=నీయొక్క, ఆ...గా—ఆత్మ=దేహముయొక్క - భాగా=పాళ్లు, తా ఏవ = అపాళ్లే, ప్ర...జః—ప్రసూతి=ఉత్పత్తిని - భాజః=పొందియున్న, సర్గస్య=సృష్టికి, పితరా=తల్లిదండ్రులుగా, స్మృతా=చెప్పఁబడినవి.

తా.—మిథునసృష్టినిమిత్తము రెండుగా చీలిన నీదేహముయొక్క భాగముతే స్త్రీపురుషులు, ఆ రెండుభాగములనే పుట్టుక నొందుజంతువులకు తల్లిదండ్రు లని పెద్దలు వ్యవహరింతురు.

వ్యా —స్త్రీపుంసా వితి.—స్త్రీ చ పుమాం శ్చ స్త్రీపుంసా * 'అచతుర -' ఇత్యాదినాఽచ్ప్రత్యయాన్తో నిపాతః, సిసృక్షయా స్రష్టు మిచ్ఛయా, భిన్నమూర్తే ర్ద్విధాకృతవిగ్రహస్య, తే త, వాత్మనో దేహస్య - భాగా వాత్మభాగా - ని. 'ఆత్మా జీవే ధృతౌ దేహే స్వభావే పరమాత్మని' ఇతి విశ్వః, తా వేవ భాగా, ప్రసూతిభాజ ఉత్పత్తిభాజః, సృజ్యత ఇతి సర్గ - స్తస్య - నిజసృష్టే రి త్యర్థః, మాతా చ పితా చ పితరా* 'పితా మాత్రా' ఇ త్యేకశేషః, స్మృతా - వృద్ధై రితి శేషః, అత్ర మనుః -

'ద్విధా కృత్వాఽఽత్మనో దేహ మర్ధేన పురుషోఽభవత్,
అర్ధేన నారీ తస్యాం స విరాజ మసృజత్ ప్రభుః.' ఇతి.

స్వకాలపరిమాణేన వ్యస్తరాత్రిన్దివస్య తే
యౌ తు స్వప్నావబోధౌ తౌ భూతానాం ప్రళయోదయౌ. 8

టీక.—స్వ...న—స్వ=నీయొక్క - కాల = కాలముయొక్క - పరిమాణేన=కొలతప్రకారము, వ్య...స్య—వ్యస్త = విభజింపఁబడిన - రాత్రిన్దివస్య=రేయునుపవలును గలయట్టి, తే=నీకు, యౌ తు=ఏవి, స్వ...ధౌ—స్వప్న=నిద్రయు-అవబోధౌ=మేలఁకువయునో, తౌ ఏవ = అవి యే, భూతానాం = సృజింపఁబడినవానికి, ప్ర...యౌ —ప్రళయ=సంహారమును - ఉదయౌ=సృష్టియును, (అయియున్నవి).

తా.—నీవు నీకాలపరిమాణముప్రకారము నీకు రాత్రిని పగటిని ఏర్పఱుచుకొని యున్నావు. అందు నీవు నిద్రించుకాల మయినరాత్రి భూతములకు ప్రళయముగాను, నీ మేలుకొనుకాలమయిన పగలు భూతములకు సృష్టిగాను ఉన్నవి.

వ్యా.—స్వకాలేతి.—స్వకాలస్య - పరిమాణేన 'చతుర్యుగసహస్రాణి బ్రహ్మణో దిన ముచ్యతే' ఇత్యుక్తరూపేణ, వ్యస్తం విభక్తం - రాత్రిన్దివం రాత్ర్యహనీ - యస్య తస్య, * యద్యపి 'అచతుర -' ఆదిసూత్రేణ రాత్రౌ చ దివా చ రాత్రిన్దివ మితి సప్తమ్యర్థే వృత్తౌ ద్వన్ద్వ ఇత్యుక్తం - తథాఽపి 'దోషామన్య మహః' 'దివామన్యా రాత్రిః' ఇత్యాదౌ కర్మవ దత్రాపి ప్రాతిపదికార్థవృత్తిత్వం కథంచిత్ ప్రయోగబలా దాశ్రయణీయమ్, తే తవ, యౌ తు స్వప్నావబోధౌ తావేవ భూతానాం, ప్రలయోదయౌ సంహారసృష్టీ, య దాహుః -

'యదా స దేవో జాగర్తి త దైవ చేష్టతే జగత్,
యదా స్వపితి శాన్తాత్మా తదా సర్వం ప్రలీయతే' ఇతి,

ఏత చ్చ దైనన్దినసృష్టిప్రలయాభిప్రాయకం - మహాప్రలయస్య బ్రహ్మణో వర్షశతాన్తే భావిత్వాత్.

జగద్యోని రయోని స్త్వం, జగదన్తో నిరన్తకః,
జగదాది రనాది స్త్వం, జగదీశో నిరీశ్వరః. 9

టీక.—(హే భగవన్ = ఓ భగవంతుఁడా), త్వం = నీవు, జ...నిః—జగత్ = ప్రపంచమునకు - యోనిః = కారణమవు, (స్వయము), అయోనిః = కారణములేనివాఁడవు, (త్వం), జగత్ = లోకముయొక్క - అన్తః = సంహారకుఁడవు, (స్వయము), నిరన్తకః = సంహారకుఁడు లేనివాఁడవు, త్వం, జగత్ = లోకములకు - ఆదిః = ముందున్నవాఁడవు, (స్వయము), అనాదిః = ఆదిలేనివాఁడవు, త్వం, జగత్ = లోకములకు - ఈశః = దొరవు, (స్వయము), నిరీశ్వరః = దొరలేనివాఁడవు.

తా.—ఓ భగవంతుఁడా, నీవు ప్రపంచమునకు కారణభూతుఁడవు, నీకు కారణము లేదు, నీవు లోకములను సంహరించువాఁడవు, నిన్ను సంహరించువాఁడు లేఁడు, నీవు లోకసృష్టికి పూర్వ మున్నవాఁడవు, నీకు పూర్వ మెవ్వఁడును లేఁడు, నీవు జగత్తులకు ప్రభువవు, నీకు ప్రభు వెవ్వఁడును లేఁడు.

వ్యా.—జగదితి.—హే భగవన్, త్వం, జగద్యోని ర్జగత్కారణం, స్వయ మయోని రనాదిత్వా దకారణక స్త్వమ్, అన్తయతీ త్యన్తః * పచాద్యచ్ - జగతోఽన్తో జగత్సంహర్తా, స్వయం, నిరన్తకో నిత్యత్వా దన్తరహితః, త్వం, జగతా మాది ర్జగ

దాదిః - సృష్టేః ప్రాగపి సన్నిత్యర్థః, అత ఏవ త్వ, మనాది రాదిరహితః, త్వం, జగతా - మీశో నియన్తా, స్వయం, నిరీశ్వరః - అనియమ్య ఇత్యర్థ -వి 'యతో వా ఇమాని భూతాని జాయన్తే' ఇత్యాది శ్రుతి రే వాత్ర ప్రమాణమ్

* అత్రా యోని రిత్యాదౌ నఞ్తత్పురుషాశ్రయణే విరోధః - బహువ్రీహిణా తు తత్పరిహార ఇతి విరోధాభాసాలంకారః, యథాహుః-'విరోధాభాసత్వే విరోధః' ఇతి.

తవ తు న ప్రపఞ్చస్యేవ జన్మతిరోధానజ్ఞానేషు పరాపేక్షే త్యాహ.—

ఆత్మాన మాత్మనా వేత్సి, సృజ స్యాత్మాన మాత్మనా,
ఆత్మనా కృతినా చ త్వ, మాత్మ న్యేవ ప్రలీయసే 10

టీక.—(హేభగవన్), త్వమ్, ఆత్మానమ్=నిన్ను, ఆత్మనా = నీచేతనే, వేత్సి= ఎఱుంగుదువు, ఆత్మానమ్, ఆత్మనా, సృజసి = నిర్మింతువు, కృతినా = సమర్థుఁడవయిన, ఆత్మనా, ఆత్మన్యేవ = నీయందే, ప్రలీయసే = లయమొందెదవు

తా.—ఓభగవంతుఁడా, నిన్ను నీవు స్వయముగానే ఎఱుంగుదువు,నిన్ను నీయందే స్వయముగానే సృజించుకొందువు, నీవు నీయందే స్వయముగానే అడంగెదవు, ప్రపంచమునకుం బోలె నీకు జ్ఞానసృష్టిలయములవిషయమై ఒకరియపేక్ష లేదు.

వ్యా —ఆత్మాన మితి.—హే భగవన్, త్వ, మాత్మానం లోకానుగ్రహార్థం బ్రహ్మరూపే ణోత్పిపాదయిషితం స్వస్వరూప, మాత్మ నైవ, వేత్సి జానాసి - సర్వోఽపి క్రియా కర్తవ్యార్థజ్ఞానపూర్వి కేతి భావః, తథాఽఽత్మానమాత్మ నైవ - ఆత్మ న్యే వే త్యత్రాపి సంబధ్యతే - స్వస్మి న్నేవ సృజసి - అధిష్ఠాన మపి స్వయ మే వే త్యర్థః - వి. 'స్వే మహిమ్ని ప్రతిష్ఠితమ్' ఇతి శ్రుతేః, కృతినా సమర్థేన-ఇదం సర్వత్ర సంబధ్యతే, ఆత్మనా స్వే నై, వాత్మ న్యేవ ప్రలీయసే స్వస్మి న్నేవ ప్రలీనో భవసి * లీయతే ర్దైవాదికాత్ కర్తరి లట్ * 'ప్రకృత్యాదిభ్య ఉపసంఖ్యానమ్' ఇతి వార్తికాత్ సర్వత్రాత్మ నేతి తృతీయా, న హి తే ప్రపఞ్చస్యేవ జ్ఞానోత్పత్తిలయేషు పరాపేక్షేతి ఫలితార్థః

ద్రవ స్సంఘాతకఠినః, స్థూలః సూక్ష్మో, లఘు ర్గురుః,
వ్యక్తో వ్యక్తేతర శ్చాసి, ప్రాకామ్యం తే విభూతిషు 11

టీక.—(ఓభగవంతుఁడా నీవు), ద్రవః రసాత్మకుఁడవు, సం...నః—సంఘాత- దట్టంపుఁగూర్పుచేత - కఠినః = గట్టివాఁడవు, స్థూలః = లావయినవాఁడవు, సూక్ష్మః= ఇంద్రియములకు గోచరింపనివాఁడవు, లఘుః = తేలికవు, గురుః = బరువవు, వ్యక్తః=

కార్యరూపుఁడవు, వ్యక్తేతర శ్చ = వ్యక్తముకంటె వేఱగువాఁడవు ను - అనఁగా కారణ రూపుఁడవును గా, అసి = ఉన్నావు, (ఇట్లు), విభూతిషు = ఐశ్వర్యములయందు, తే = నీకు, ప్రాకామ్యమ్ = యథేచ్ఛత్వము, (కలదు).

తా — ఓభగవంతుఁడా, నీవు నదీసముద్రాదులవలె రసస్వరూపుఁడవు, కొండలు లోనగువానివలె చిక్కనికూర్పుచేత కఠినుఁడవు, కన్నులకగపడు ఘటాదులవలె లావయినవాఁడవు, పరమాణ్వాదులవలె ఇంద్రియాగోచరుఁడవు, దూది లోనగువానివలె తేలిక యైనవాఁడవు, బంగారు లోనగువానివలె బరువయినవాఁడవు, కార్యరూపుఁడవు, కారణరూపుఁడవును, ఇట్లు నీకు అణిమాద్యైశ్వర్యములు ఇచ్ఛానుసారులుగా నున్నవి.

వ్యా — ద్రవ ఇతి — త్వ మి త్యనుషజ్యతే - హే భగవన్, త్వం, ద్రవః సరిత్సముద్రాదివ ద్రసాత్మకోఽసి, సంఘాతేన నిబిడసంయోగేన-కఠినో మహీధరాదివత్, స్థూల ఇన్ద్రియగ్రహణయోగ్యో ఘటాదివత్, సూక్ష్మోఽతీన్ద్రియః పరమాణ్వాదివత్, లఘు రుత్పతనయోగ్య స్తూలాదివత్, గురు ర్హేమాద్రివ దచలనీయః, వ్యక్తః కార్యరూపోఽసి, వ్యక్తేతరః కారణారూప శ్చాసి, ఏవం విభూతి ష్వణిమాదిషు, తే తవ, ప్రకామస్య భావః ప్రాకామ్యం యదాకామత్వమ్.

ఉద్ఘాతః ప్రణవో యాసాం, న్యాయై స్త్రిభి రుదీరణమ్,
కర్మ యజ్ఞః, ఫలం స్వర్గ, స్తాసాం త్వం ప్రభవో గిరామ్. 12

టీక. — ఓభగవానుఁడా, యాసాం గిరాం = ఏ వాక్కులకు, ప్రణవః = ఓంకారము, ఉద్ఘాతః = ఆరంభమో, త్రిభిః న్యాయైః = మూఁడు స్వరములతో, ఉదీరణం = ఉచ్చారణమో, కర్మ = పని, యజ్ఞః = జన్నమో, ఫలం = ప్రయోజనము, స్వర్గః = స్వర్గమో, తాసాం (గిరాం) = ఆవాక్కులకు, త్వం = నీవు, ప్రభవః = కారణమవు.

తా. — ఏవాక్కులకు ఆరంభము ఓంకారమో, ఉదాత్తానుదాత్త స్వరితములనెడు మూఁడుస్వరములతో ఉచ్చారణమో, పని యజ్ఞమో, ఫలము స్వర్గమో, ఆవేద వాక్కులకు నీవే కారణమవు.

వ్యా. — ఉద్ఘాత ఇతి. — హే భగవన్, యాసాం, గిరాం వాచా, ముద్ఘాత ఉపక్రమః, ప్రణవ ఓంకారాత్మకః - ని. 'ఓంకారప్రణవౌ సమౌ' ఇతి - 'స్యా దభ్యాదాన ముద్ఘాత ఆరమ్భః' ఇతి చామరః - ఇద ముపసంహార స్యా ప్యుపలక్షణమ్ -

వి 'బ్రహ్మణః ప్రణవం కుర్యా దాదా వన్తే చ సర్వతః,
దహ త్యనః కృతం పూర్వం పరస్తా చ్చ విశీర్యతః' -

ఇతి నిరుక్తపరిశిష్టయో ర్న్యాసః, నీయన్త ఏభి రర్థవిశేషా ఇతి న్యాయాః స్వరాః - ఉక్తం చ - వి. 'స్వరవిశేషా దర్థప్రతిపత్తిః' - 'యథేన్ద్రశత్రుః స్వరతోఽపరాధాత్'

ఇతి - యాసాం గిరాం - త్రిభి ర్స్వరై రుదాత్తానుదాత్తస్వరితైః స్వరైః, రుదీరణ ముచ్చారణమ్, యాసాం, కర్మ ప్రతిపాద్య మి త్యర్థః, యజ్ఞో జ్యోతిష్టోమాదిః- న తు చైత్యవన్దనాది రితి భావః, ఫలం స్వర్గః - కర్మద్వా రేతి శేషః-కర్మస్వర్గౌ ప్రహ్లాప వర్గయో ర ప్యుపలక్షణే, త్వం, తాసాం గిరామ్-వేదానా మి త్యర్థః, ప్రభవ త్యస్మా దితి ప్రభవః కారణమ్ - ప్రణేతా స్మర్తా వా మతభేదేన

సాంఖ్యమతేన స్తువన్తి.—

త్వా మామనన్తి ప్రకృతిం పురుషార్థప్రవర్తినీం,
తద్దర్శిన ముదాసీనం త్వా మేవ పురుషం విదుః 13

టీక.—(ఓభగవంతుఁడా), త్వాం = నిన్ను, పు. నీం—పురుష = ఆత్మ యొక్క - అర్థ = ప్రయోజనమునకై - ప్రవర్తినీం = ప్రవర్తిల్లునట్టి, ప్రకృతిం=మూల కారణముగా, ఆమనన్తి = చెప్పుదురు, త్వామేవ = నిన్నే, త...నం—తత్ = ఆప్ర కృతిని - దర్శనం = చూచుచుండెడి, ఉదాసీనం = కూటస్థమయిన, పురుషం = ఆత్మ నుగా, విదుః = తలంతురు

తా.—ఓభగవంతుఁడా, నీవే సత్త్వ రజ స్తమో గుణాత్మికవై పురుషునికిభోగ మోక్షములు సమకూర్చుటకు ప్రవర్తిల్లుచుండు ప్రకృతివని చెప్పుదురు, నీవే ఆప్ర కృతిని సాక్షివలె నుదాసీనుఁడై చూచుచుండు నాత్మ వనియును భావింతురు

వ్యా.— త్వా మితి.— హే భగవన్ - త్వాం పురుష స్యార్థో భోగాపవర్గ రూప - స్తదర్థం ప్రవర్తత ఇతి పురుషార్థప్రవర్తినీ - తాం, ప్రకృతిం త్రైగుణ్యాత్మకం మూలకారణమ్ - ని. 'ప్రకృతిః పఞ్చభూతేషు ప్రధానే మూలకారణే' ఇతి యాదవః, ఆమనన్తి కథయన్తి * 'మ్నా అభ్యాసే' ఇతి ధాతో ర్లట్ *'పా ఘ్రా ధ్మా స్థా మ్నా' ఇత్యాదినా మనాదేశః - ప్రకృతిపురుషభేదాగ్రహణాత్ ప్రకృతిపురుష భేదవ్యపదేశః, త్వా మేవ, తాం ప్రకృతిం సాక్షిత్వేన పశ్య తీతి తద్దర్శిన, ముదాసీనం కూటస్థం, పురుషం, విదు ర్విదన్తి * 'విదో లటో వా' ఇతి ఝే ర్జుసాదేశః-వి. 'అజా మేకాం లోహిత శుక్లకృష్ణామ్' ఇతి శ్రుతి రత్ర ప్రమాణమ్

త్వం పితౄణా మపి పితా, దేవానా మపి దేవతా,
పరతోఽపి పర శ్చాసి, విధాతా వేధసా మపి 14

టీక.—(ఓ భగవానుఁడా), పితౄణామ్ అపి = పితృదేవతలకు కూడ, త్వం = నీవు, పితా = పితృదేవతవు, దేవానామ్ అపి = వేల్పులకు సయితము, దేవతా = వేల్పువు,

పరతః అపి = పైవానికంటె, పర శ్చ = పైవాఁడవును, అసి = అగుదువు, వేధసామ్ అపి = ప్రజాపతులకు సయితము, విధాతా = స్రష్టవు

తా.—ఓ భగవంతుఁడా, నీవు అగ్నిష్వాత్తాది పితృదేవతలకు సయితము తర్పణీయుఁడవు, ఇంద్రాదిదేవతలకు సయితము యజనీయుఁడవు, పయివానికెల్లను పయివాఁడవు, దక్షాది సృష్టికర్తలను సయితము సృజించినవాఁడవు.

వ్యా.—త్వ మితి.—హే భగవన్, త్వం, పితౄణా మగ్నిష్వాత్తాదీనా మపి, పితా తేషా మపి తర్పణీయ ఇత్యర్థః, దేవానా మిన్ద్రాదీనా, మపి దేవతా తేషా మపి యజనీయ ఇత్యర్థః, పరతోఽపి పర శ్చాఽసి సర్వోత్తరోఽసీ త్యర్థః,

'ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థా, అర్థేభ్య శ్చ పరం మనః,
మనస శ్చ పరా బుద్ధి, ర్బుద్ధే రాత్మా మహాం స్తతః,
మహతః పర మవ్యక్త, మవ్యక్తాత్ పురుషః పరః,
పురుషా న్న పరం కిఞ్చిత్, సా కాష్ఠా సా పరాగతిః.'

ఇతి సర్వోత్తరత్వాభిధానాత్, వేధసాం దక్షాదీనా, మపి, విధాతా స్రష్టాఽసి.

త్వ మేవ హవ్యం హోతా చ, భోజ్యం భోక్తా చ, శాశ్వతః,
వేద్యం చ వేదితా చాసి, ధ్యాతా ధ్యేయం చ యత్ పరమ్.15

టీక.—(ఓ భగవంతుఁడా), శాశ్వతః = సదా ఉండువాఁడవయిన, త్వమేవ = నీవే, హవ్యం = ఆహుతివి, హోతా చ = వేల్చువాఁడవు ను, భోజ్యం=ఆహారమవు, భోక్తా చ = భుజించువాఁడవు ను, వేద్యం=ఎఱుంగనగు వస్తువవు, వేదితా చ = ఎఱుంగువాఁడవు ను, అసి=అగుదువు, యత్ పరం ధ్యేయం=ఏ యుత్కృష్టమయిన వస్తువును ధ్యానింప వలయునో ఆ వస్తువవు, ధ్యాతా చ = ధ్యానించువాఁడవు ను

తా.—ఓ భగవంతుఁడా, సదా ఉండునట్టి నీవే, ఆహుతివియు వేల్చువాఁడవును, అన్నమవును భోక్తవును, ఎఱఁగనగు వస్తువవు ఎఱుఁగువాఁడవును, అన్నిటికంటెను పయి దగు ధ్యేయమవును ధ్యాతవును.

వ్యా.— త్వ మే వేతి.—శశ్వ త్సిద్ధః * శైషికోఽణ్ప్రత్యయః - య ద్యపి *'కాలాట్ఠఞ్' ఇతి ఠఞపవాదః - అత ఏవ సూత్రకార స్యాపి ప్రయోగః * 'యేషాం చ విరోధః శాశ్వతికః' ఇతి - తథాఽపి ప్రయోగవశాత్ సాధు రితి వామన ఇతి శాశ్వతః ప్రయుక్తః-శాశ్వత స్త్వ మేవ, హూయత ఇతి హవ్యం హవి రాజ్యాదికమ్, జుహో తీతి హోతా యజమాన శ్చాసి, భోజ్య మభ్యవహార్య మన్నమ్ * 'భోజ్యం భక్ష్యే' ఇతి నిపాతనాత్ కుత్వాభావః, భోక్తాఽన్నాద శ్చాసి, వేద్యం సాక్షాత్కా-

ర్యం వస్తు, వేదితా సాక్షాత్కర్తా చాసి, ధ్యాతా స్మర్తా చ, య త్పరం వస్తు ధ్యేయం త చ్చాసి, సాక్షాత్కారసాధనభూతప్రత్యయవిశేషప్రవాహో ధ్యానమ్.

ఇతి తేభ్యః స్తుతీః శ్రుత్వా యథార్థా హృదయఙ్గమాః,
ప్రసాదాభిముఖో వేధాః ప్రత్యువాచ దివౌకసః 16

టీక.—వేధాః = బ్రహ్మ, ఇతి = ఇట్లు, తేభ్యః = ఆవేల్పులవలన, యథార్థాః = సత్యములును, (అందువలననే), హృదయఙ్గమాః = మనోహరములును, (అగు), స్తుతీః = స్తోత్రములను, శ్రుత్వా=విని, ప్ర...ఖః—ప్రసాద = అనుగ్రహమునకు - అభిముఖః = పూనుకొన్నవాఁడయి, దివౌకసః = వేల్పులకు, ప్రత్యువాచ = ఉత్తరము పలికెను.

తా.—ఈతీరున దేవతలు సత్యములును మనోహరములును అయిన స్తోత్రములు చేయఁగా విని బ్రహ్మదేవుఁడు కరుణాపరాయణుఁడై వారికి ఇట్లు ఉత్తరము పలికెను.

వ్యా.—ఇతీ తి.—వేధా బ్రహ్మేతి, తేభ్యో దేవేభ్యః * 'ఆఖ్యాతోపయోగే' ఇ త్యపాదానత్వాత్ పఞ్చమీ, యథార్థాః సత్యా, అత ఏవ హృదయం గచ్ఛన్తీతి హృదయఙ్గమా మనోహరాః * ఖచ్ప్రకరణే 'గమేః సు ప్యుపసంఖ్యానమ్' ఇతి ఖచ్ప్రత్యయః * 'అరుర్ద్విషదజన్తస్య ముమ్' ఇతి ముమాగమః, స్తుతీః స్తోత్రాణి, శ్రుత్వా, ప్రసాదాభిముఖోఽనుగ్రహప్రవణః సన్, దివౌకసో దేవాన్ ప్రత్యువాచ.

పురాణస్య కవే స్తస్య చతుర్ముఖసమీరితా
ప్రవృత్తి రాసీ చ్ఛబ్దానాం చరితార్థా చతుష్టయీ. 17

టీక.—కవి చెప్పుచున్నాఁడు.—చతుష్టయీ = నాలుగు విధములదైన, శబ్దానాం ప్రవృత్తిః = మాటలయొక్క వ్యాపారము, పురాణస్య కవేః = పురాతన కవియయిన, తస్య = ఆబ్రహ్మయొక్క, చ...తా—చతుః = నాలుగు - ముఖ = నోరులతో - సమీరితా = ఉచ్చరింపఁబడినదై, చరితార్థా = సార్థకమయినది, ఆసీత్ = ఆయెను.

తా.—జాతి ద్రవ్య గుణ క్రియా భేదములచేతను పరా పశ్యన్తీ మధ్యమా వైఖరీ స్వరూపములచేతను నాలుగువిధముల వర్తిల్లుభాష పురాతనవాక్కు లగువేదములకు కవియైన యాబ్రహ్మయొక్క నాలుగుమోములచే నుచ్చరింపఁబడినదై సార్థకత్వమును పొందెను.

వ్యా.—అథ కవి రాహ - పురాణ స్యేతి.—ద్రవ్యగుణక్రియాజాతిభేదేన చత్వారోఽవయవా అస్యా ఇతి చతుష్టయీ చతుర్విధా * 'సంఖ్యాయా అవయవే తయప్' ఇతి తయప్ * 'టిడ్ఢాణఞ్ద్వయసచ్ -' ఇత్యాదినా జీప్, శబ్దానాం ప్రవృత్తి ర్వైఖరీ ప్రముఖా వాగ్వృత్తిః - ఉక్తం చ -

'వైఖరీ శబ్దనిష్పత్తి ర్మధ్యమా శ్రుతిగోచరా,
ద్యోతితార్థా చ పశ్యన్తీ, సూక్ష్మా వాగనపాయినీ' ఇతి,

పురాణస్య పురాతనస్య * పృషోదరాదిత్వాత్ సాధుః, కవేః కవయితు, స్తస్య బ్రహ్మణ, శ్చతుర్భి ర్ముఖైః సమీరితా సతీ * 'తద్ధితార్థ -' ఇత్యాది నోత్తరపదసమాసః - సమాహారే చతుర్ముఖీతి స్యాత్, చరితార్థా ఽన్వర్థాఽఽసీత్ - చతుర్ముఖోచ్చారణా చ్చాతుర్విధ్యం సఫల మాసీ దిత్యర్థః

స్వాగతం స్వా నధీకారాన్ ప్రభావై రవలమ్బ్య వః
యుగప ద్యుగబాహుభ్యః ప్రాప్తేభ్యః ప్రాజ్యవిక్రమాః. 18

టీక.—భగవద్వాక్యము —ప్రా...మాః - ప్రాజ్య = మిక్కుటమయిన - విక్రమాః = పరాక్రమముగల యోదేవతలారా, స్వాన్ = మీవయిన, అధీకారాన్ = నియోగములను, ప్రభావైః = సామర్థ్యములచేత, అవలమ్బ్య = వహించియు, యుగపత్ =ఒక్కుమ్మడిగా, ప్రాప్తేభ్యః = వచ్చినట్టివారికి, యు...భ్యః—యుగ = కాఁడివంటి - బాహుభ్యః = భుజములుగలవారికి, వః = మీకు, స్వాగతమ్ = మంచిరాకయా?

తా —పరాక్రమాధికుల రగు నోవేల్పులారా, మీమీ యధికారములను సామర్థ్యములచే నెఱవేర్చుచుండియు, ఒక్కుమ్మడి నిచ్చటి కేతెంచిన యాజానుబాహువులకు మీకు కుశలమా?

వ్యా —స్వాగత మితి.— హే ప్రాజ్యవిక్రమాః ప్రభూతపరాక్రమా దేవాః - ని. 'ప్రాజ్యం భూరి ప్రభూతం చ' ఇతి యాదవః, స్వాన్ స్వకీయా, నధీకారా న్నియోగాన్ * 'ఉపసర్గస్య ఘఞి-' ఇతి వా దీర్ఘః * ప్రభావైః సామర్థ్యై, రవల మ్బ్యస్థాయ - యథాధికారం స్థిత్వాఽపీ త్యర్థః, యుగప త్సమకాలం, ప్రాప్తేభ్యః యుగపత్ప్రాప్త్యా మహ దాశ్చర్య మనుమీయత ఇతి భావః, యుగబాహుభ్యః దీర్ఘబాహుభ్య ఇ త్యర్థః - ఆజానుబాహుత్వం భాగ్యలక్షణమ్, వో యుష్మభ్యమ్ * 'బహువచనస్య వస్నసౌ' ఇతి వసాదేశః * 'కర్మణా య మభిప్రైతి-' ఇత్యత్ర కర్మపదేన క్రియాగ్రహణాత్ సంప్రదానత్వమ్, స్వాగతం శోభమాన మాగమనమ్, కాకు రత్రానుసంధేయా.

కి మిదం ద్యుతి మాత్మీయాం న బిభ్రతి యథాపురా
హిమక్లిష్టప్రకాశాని జ్యోతీం షీవ ముఖాని వః? 19

టీక.—(హే వత్సాః = ఓ బిడ్డలారా), హి. .ని—హిమ=మంచుచేత - క్లిష్ట= మసటుపడిన - ప్రకాశాని = తేజముకలవైన, జ్యోతీంషిఇవ = నక్షత్రములవలె, వః=

మీయొక్క, ముఖాని ముఖములు, పురాయధా = మునుపటివలె, ఆత్మీయాం ద్యుతిం= తమతమ కాంతిని, న బిభ్రతి = తాల్పవు, ఇదం కిమ్ = ఇది యేమి

తా.—ఓబిడ్డలారా, మంచుచే మసటుపడిన నక్షత్రములుంబోలె, మీమొగములు తమతమ తేజమును మునుపటివలె దాల్పక యున్నవి, ఇది యేమి?

వ్యా.—కి మితి.—'వత్సాః' ఇ త్యుత్తర శ్లోకీయం సంబోధన మత్రాప్యను షఙ్గనీయమ్, హే వత్సాః పుత్త్రికాః, హిమేన నీహారేణ-క్లిష్టప్రకాశాని మన్దప్రభాణి, జ్యోతీంషి నక్షత్రాణీవ-ని. 'దీప్తితారాగ్నిభూతాశేషు జ్యోతిః' ఇతి శాశ్వతః, వో యుష్మాకం, ముఖాని, పురా యధా పూర్వ మి, వాత్మీయాం ద్యుతిం, న బిభ్రతి, ఇదం కిమ్ కిం నిబన్ధన మి త్యర్థః, కి మిద మి త్యనేన వాక్యార్థః పరామృశ్యతే

ఉక్త మేవ ప్రపఞ్చయతి సప్తభిః శ్లోకైః.—

ప్రశమా దర్చిషా మేత దనుద్గీర్ణసురాయుధం

వృత్రస్య హన్తుః కులిశం కుణ్ఠితాశ్రీవ లక్ష్యతే? 20

టీక.—అర్చిషాం = తేజస్సులయొక్క, ప్రశమాత్ = అణుటచేత, అనుద్గీర్ణసు రాయుధమ్ = చిత్రప్రభను వెలువరింపనిది, ఏతత్ = ఇది, వృత్రస్య హన్తుః = వృత్రుని సంహరించిన యింద్రునియొక్క, కులిశం = వజ్రాయుధము, కు...వ—కణ్ఠిత= మొక్కవోయిన - అశ్రి = మొనలు గలదియుంబోలె లక్ష్యతే = అగపడుచున్నది.

తా.—ఏలయిపుడు తేజమెడలినదై ఇంద్రధనుస్సువంటి చిత్రకాంతులను వెలువ రించుట మానినదై యింద్రుని యీవజ్రాయుధము, మొనలుమొక్కవోయెనో యను నట్లున్నది?

వ్యా.—ప్రశమా దితి—అర్చిషాం తేజసాం, ప్రశమా న్నిర్వాణా, దనుద్గీర్ణసురా యుధమ్ అనుదితచిత్రప్రభ మి త్యర్థః, ఏత, ద్వృత్త్రస్య హన్తు రిన్ద్రస్య, కులిశం వజ్రమ్, కుణ్ఠితా అశ్రయో యస్య తత్ కుణ్ఠితాశ్రి కుణ్ఠితకోటీవ, లక్ష్యతే దృశ్యతే

కిం చాయ మరిదుర్వారః పాణౌ పాశః ప్రచేతసః

మన్త్రేణ హతవీర్యస్య ఫణినో దైన్య మాశ్రితః? 21

టీక.—కిం = ఏమి, అయం చ = ఇది యు, అ...రః—అరి = శత్రువులకు - దుర్వారః = ఎదుర్కొనరానిది, ప్రచేతసః = వరుణినియొక్క, పాణౌ = చేతియం దలి, పాశః = త్రాడు, మన్త్రేణ = గారుడమంత్రముచేత, హ...స్య—హత = అణఁపఁబడిన - వీర్యస్య = శక్తిగలదైన, ఫణినః - పాముయొక్క, దైన్యం = డిల్లఁ దనమును, ఆశ్రితః = వహించియున్నది.

తా.—ఏమి యిదియును శత్రువులను తప్పించుకొన శక్యముకానిది వరుణునిచేతి యీపాశాయుధము గారుడమంత్రములచే శక్తియుడిగిన పామువలె డిల్లవోయి యున్నది?

వ్యా.—కిం చేతి.— కిం చాయం, మరిదుర్వారో రిపుదుష్ప్రధర్షః, ప్రచేతసో వరుణస్య - ని 'ప్రచేతా వరుణః పాశీ' ఇత్యమరః, పాణౌ, పాశో రజ్జు రాయుధ విశేషః, మన్త్రేణ గారుడేన, హతవీర్యస్య ప్రతిబద్ధశక్తేః, ఫణినః సర్పస్య, దైన్యం శోచ్యత్వ, మాశ్రితః.

అత్ర ఫణినిష్ఠదైన్యస్య పాశేఽసంభవాద్ దైన్య మివ దైన్య మితి కల్పనా దసంభవద్వస్తుసంబన్ధో నిదర్శనాలంకారః.

కుబేరస్య మనశ్శల్యం శంస తీవ పరాభవం
అపవిద్ధగదో బాహు ర్భగ్నశాఖ ఇవ ద్రుమః. 22

టీక.—అ...దః—ఽపవిద్ధ = పాఱవైవఁబడిన - గదః = గుదియగలది, (అందువలననే), భ...ఖః—భగ్న = విఱిగిన - శాఖః = కొమ్మగలదైన, ద్రుమఇవ = చెట్టువలె నున్నట్టిది, బాహుః = భుజము, కుబేరస్య = కుబేరునియొక్క, మనః శల్యం= హృదయములో బాణమువలెనున్న, పరాభవం = ఓటమిని, శంసతి ఇవ = చెప్పుచున్నట్లున్నది.

తా.—కుబేరునిబాహువు గదను దాల్పమిచే కొమ్మవిఱిగినచెట్టువలె నగపడుచున్నది. అదియే, అతఁడు శత్రువుల కోడినదుఃఖమును బాణమువలె నతనిహృదయములో తగుల్కొని బాధించుచున్నట్టి దానిని, తెలియఁజేయుచున్నది

వ్యా.—కుబేర స్యేతి.—అపవిద్ధా త్యక్తా - గదా యేన సోఽపవిద్ధగదః, అత ఏవ, భగ్నశాఖో ద్రుమ ఇవ స్థితః, కుబేరస్య బాహు, ర్మనఃశల్యమ్ - దుఃఖహేతుత్వాత్ మనసః శల్యప్రాయ మి త్యర్థః, పరాభవమ్, శత్రుకృత మితి శేషః, శంస తీవ కథయ తీవ లక్షణయాఽనుమాపయ తీ త్యర్థః - బాహోః ముఖ్యకథన స్యాసంభవాత్ - ఇవ శబ్దోఽప్యత ఏవ.

యమోఽపి విలిఖన్ భూమిం దణ్డే నాస్తమితత్విషా
కురుతేఽస్మి న్నమోఘేఽపి నిర్వాణాలాతలాఘవమ్. 23

టీక.—అ...షా—అస్తం = నాశమును - ఇత = పొందిన - త్విషా = తేజస్సుకలదైన, దణ్డేన = కఱ్ఱతో, యమః అపి = యముఁడును, భూమిం = నేలను, విలిఖన్ = గీఱుచు, అమోఘే అపి = వమ్ముగాని దైనను, అస్మిన్ = దీనియందు (దండమునకు), ని...మ్—నిర్వాణ = ఆఱిపోయిన - అలాత = కొఱవియొక్క (భూమిని గీఱెడు పుల్లయొక్క) - లాఘవమ్ = దైన్యమును, కురుతే = చేయుచున్నాఁడు.

తా.—యముఁడును మన్మెప్పుడును వమ్ముగానట్టి యీదండముతో ఇపుడు నేల గీఱుచు తేజోహీనమయిన దీనికి ఆటినకొఱవియొక్క (భూమిని గీఱెడు పుల్లయొక్క) దీనదశను కలిగించినాఁడు.

వ్యా.—యమ ఇతి.—అస్తం నాశ మితాః ప్రాప్తాః * అస్త మితి మకారాన్త మవ్యయమ్ - తస్య 'ద్వితీయా శ్రితాతీత పతిత గతాత్యస్త ప్రాప్తాపన్నైః' ఇతి సమాసః - అస్త మితా స్త్విషో యస్య తేన నిస్తేజస్కేన, దణ్డేన, యమోఽపి భూమిం, విలిఖ, న్నమోఘోఽపి ప్రాగితి భావః, అస్మిన్ దణ్డే, నిర్వాణాలాతస్య శాన్తోల్ముకస్య- అలాతం నామ భూలేఖనశలాకా తస్య - య ల్లాఘవం క్లైబ్యం, తత్ కురుతే - ని. 'అలాత ముల్ముకం జ్ఞేయమ్' ఇతి హలాయుధః * 'నిర్వాణోఽవాతే' ఇతి నిపాతనా న్నిష్ఠానత్వమ్. అత్రాపి లాఘవ మివ లాఘవ మితి కల్పనా న్నిదర్శనాలంకారః.

అమీ చ కథ మాదిత్యాః ప్రతాపక్షతిశీతలాః
చిత్రన్యస్తా ఇవ గతాః ప్రకామాలోకనీయతామ్ ? 24

టీక.—ప్ర...లాః—ప్రతాప = తేజస్సుయొక్క - క్షతి = నాశముచేత - శీతలాః = చల్లనయిన, అమీ ఆదిత్యాశ్చ = ఈసూర్యులును, కథం = ఏల, చి... ఇవ—చిత్ర = చిత్తరువున - న్యస్తా ఇవ = వ్రాయఁబడినవారివలె, ప్ర...తామ్—ప్రకామ = చక్కఁగా - ఆలోకనీయతాం=చూడశక్యులగుటను, గతాః=పొందినారు.

తా.—ఏమి, యీపండ్రెండుగురు సూర్యులును, తేజము కోల్పోయి చల్లనై చిత్తరుబొమ్మలో యన చక్కఁగా చూచుటకు శక్యు లయి యున్నారు ?

వ్యా—అమీ ఇతి.—ప్రతాప క్షత్యా తేజసాం క్షయేణ - శీతలా, అమీ ఆదిత్యాశ్చ - ద్వాదశేతి శేషః, కథమ్ కేన హేతు నే త్యర్థః, చిత్రన్యస్తా శ్చిత్రలిఖితా ఇవ, ప్రకామ మత్యన్త - మాలోకనీయతాం దృశ్యతాం, గతాః ప్రాప్తాః.

పర్యాకులత్వా న్మరుతాం వేగభఙ్గోఽనుమీయతే,
అమ్భసా మోఘసంరోధః ప్రతీపగమనా దివ. 25

టీక.—మరుతాం = వాయువులయొక్క, పర్యాకులత్వాత్ = తడఁబాటువలన, వే...ఙ్గః—వేగ = వడియొక్క - భఙ్గః = నాశము, అమ్భసామ్ = నీళ్లయొక్క, ప్ర...వ—ప్రతీప = వెనుకకు - గమనాత్ = తిరుగుటవలన, ఓ...ధః—ఓఘ = ప్రవాహమునకు - సంరోధః ఇవ = అడ్డపాటు వలె, అనుమీయతే = ఊహింపఁబడుచున్నది.

తా.—నీళ్లు వెనుకకు మరలుటచేత వానిప్రవాహమునకు అడ్డపాటు కలిగిన దని తెలియునట్లే, ఈ నలువదితొమ్మిదివాయువులకును ఇప్పుడు కలిగిన యీ తడఁబాటుచేత, వీరివడికి భంగము కలిగిన దని తెలియుచున్నది.

వ్యా.—పర్యాకు లేతి.—మరుతాం వాయూనామ్ - సప్తసప్తానా మితి శేషః, పర్యాకులత్వాత్ స్ఖలితగతిత్వా ద్ధేతో ర్వేగస్య భఙ్గో, ఒమ్భసాం జలానాం, ప్రతీప గమనాత్ ఉత్తానావరోహా దిత్యర్థః, ఓఘస్య సంరోధః ప్రవాహప్రతిబన్ధ, ఇ వాను మీయతే

ఆవర్జితజటామౌళివిలమ్బిశశికోటయః

రుద్రాణా మపి మూర్ధానః క్షతహుంకారశంసినః 26

టీక.—ఆ...యః—ఆవర్జిత = (ఓటమి దుఃఖముచేత) వాలియున్న - జటామౌళి = జడముడులయందు - విలమ్బి = వ్రేలఁబడియున్న - శశికోటయః = చంద్ర రేఖలుగలవై, రుద్రాణాం = రుద్రులయొక్క, మూర్ధానః అపి = శిరములు సయితము, క్ష...నః—క్షత = నశించిన - హుంకార హుంకారమును - శంసినః = చెప్పుచున్నవి.

తా.—ఏమీ పదునొకండుగురు రుద్రులును, తలలు వ్రేలవైచికొని, జటాజూటములు వాల, అందలిచంద్రరేఖలు దిగజాఱి వ్రేలుచుండ, హుంకారము మాని దీను లయి యున్నారు.

వ్యా.— ఆవర్జి తేతి.— ఆవర్జితేషు పరిభవదుఃఖావనమ్రేషు - జటానాం మౌలిషు జటాజూటేషు - విలమ్బిన్యః స్రంసిన్యః - శశికోటయ శ్చన్ద్రరేఖా యేషాం తే తథోక్తాః, రుద్రాణా మపి - ఏకాదశానా మితి శేషః, మూర్ధానః, క్షతం హుంకారం శంస న్తీతి తథోక్తాః - హుంకారకృత్యమపాపకా ఇ త్యర్థః, హుంకారశస్త్రా హి రుద్రా ఇతి భావః.

లబ్ధప్రతిష్ఠాః ప్రథమం యూయం కిం బలవత్తరైః

అపవాదై రి వోత్సర్గాః కృతవ్యావృత్తయః పరైః 27

టీక.—ప్రథమం = పూర్వము, ల...ష్ఠాః—లబ్ధ = పొందఁబడిన - ప్రతిష్ఠాః = ఉన్నికికలవారు, యూయం = మీరు, బలవత్తరైః = ఎక్కువబలముగలవారగు, పరైః = శత్రువులచేత, లబ్ధప్రతిష్ఠాః = పొందఁబడిన యవకాశము కలవైన, ఉత్సర్గాః = సామాన్యశాస్త్రములు బలవత్తరైః = నిరవకాశములయిన, అపవాదైః ఇవ = విశేష శాస్త్ర ములచేతనుం బోలె, కృ...యః—కృత = చేయఁబడిన - వ్యావృత్తయః = ప్రతిష్ఠా

భంగముకలవారలు (విషయసంకోచరూపబాధ కలవి అని శాస్త్రపర మయిన యర్థము), కిమ్ = అయితిరా యేమి?

తా — 'చంపఁగూడదు' అనునిత్యాది సామాన్యశాస్త్రములను, 'గోవును చంప వలసినది' అనునిత్యాది విశేషశాస్త్రములు (యజ్ఞాదివిషయములో) నివారించినట్లు, ఆది నుండి మీరు వహించియున్న మీయధికారములనుండి మిమ్ము ఇపుడు బలాధికు లయిన శత్రువు లెవరేని తొలఁగించినారా?

వ్యా.—లబ్ధే తి—ప్రథమం పూర్వం, లబ్ధప్రతిష్ఠా లబ్ధస్థితయః - లబ్ధావకాశా ఇ త్యన్యత్ర, యూయం, బలవత్తరైః పౌరుషాతిశేకాత్ ప్రబలతరైః - నిరవకాశై రి త్యప రత్ర, పరైః శత్రుభి, రుత్సర్గాః సామాన్యశాస్త్రాణి 'మా హింస్యాత్' ఇ త్యేవ మాదీని, అపోద్య స్త ఏభి రి త్యపవాదైః 'గా మాలభేత' ఇ త్యాదిభి ర్విశేషశాస్త్రై రివ, కిం, కృతవ్యావృత్తయః కృతప్రతిష్ఠాభఙ్గాః - కృత విషయసంకోచరూపబాధా ఇ త్యన్యత్ర, 'విషయసంకోచ ఏవ బాధః' ఇ త్యాచార్యాః - నిషేధశాస్త్రస్య వైదికహింసాపరిహా రేణ లౌకికమాత్రే వ్యవస్థాపనా ద్విషయసంకోచ ఇ త్యల మతిగహనావగాహనేన

త ద్బ్రూతవత్సాః కి మితః ప్రార్థయధ్వం సమాగతాః;
మయి సృష్టి ర్హి లోకానాం రక్షా యుష్మా స్వవస్థితా. 28

టీక.—తత్ = కావున, వత్సాః = బిడ్డలారా, సమాగతాః = కలసికొనివచ్చి నట్టిమీరు, ఇతః = ఇటనుండి (నావలన ననుట), కిం ప్రార్థయధ్వం = ఏమి వేఁడె దరు; హి = ఏలనఁగా, మయి = నాయందు, లోకానాం = లోకములయొక్క, సృష్టిః = నిర్మాణము, రక్షా = కాపు, యుష్మాసు = మీయందు, అవస్థితా = నెల కొనియున్నది.

తా — కావున ఓ బిడ్డలారా నావలన ఏమి కోరెదరో చెప్పుఁడు, లోకసృష్టి నా యందును, లోకరక్షణ మీయందునుం గదా ఉన్నవి

వ్యా.—త దితి. —త త్తస్మాత్ కారణాత్, హే వత్సాః పుత్రికాః - 'ని వత్స స్తర్ణకపుత్రాదో ర్వర్షే వత్సం తు వక్షసి' ఇతి విశ్వః - స్వయం పితామహత్వా ద్వత్సా ఇ త్యామన్త్రియతే, సంభూయాగతాః సమాగతా, ఇతో మత్తః, కిం ప్రార్థ యధ్వమ్ కి మిచ్ఛ తే త్యర్థః, బ్రూత, లోకరక్షణే యూయ మేవ కర్తార ఇ త్యా హ— మయి లోకానాం సృష్టిః, రక్షా యుష్మా స్వవస్థితా, అత స్తదర్థ మపి నాస్తి మదపేక్షే త్యర్థః.

తతో మన్దానిలోద్ధూత కమలాకర శోభినా
గురుం నేత్రసహస్రేణ చోదయామాస వాసవః. 29

టీక.—తతః = అంతట, వాసవః = ఇంద్రుఁడు, గురుం = బృహస్పతిని, మ... నా—మన్దానిల = పిల్లతెమ్మరచేత - ఉద్ధూత = ఎగఁజోపఁబడిన - కమలాకర = తామరకొలనివలె - శోభినా = ప్రకాశించెడు, నే..ణ—నేత్ర = కన్నులయొక్క - సహస్రేణ = వేయింటిచేతఁ (అఁగా వేయికన్నులతోను), నోదయామాస = ప్రేరణ చేసెను.

తా.—అంతట ఇంద్రుఁడు 'బ్రహ్మదేవునిప్రశ్నకు ఉత్తరము చెప్పుము' అనునర్థముగా, బృహస్పతిని, పిల్లతెమ్మెరకుం గదలు తామరతంపరంబోలిన తన వేయికన్నులతోను చూచి, హెచ్చరిక చేసెను

వ్యా.—తత ఇతి — తతో భగవత్ప్రశ్నానన్తరం, వాసవ ఇన్ద్రో, గురుం బృహస్పతిమ్ - ని 'గురూ గీష్పతిపిత్రాద్యౌ' ఇత్యమరః, మన్దానిలోద్ధూతో యః కమలాకరః స ఇవ శోభత ఇతి తేన తథోక్తేన, నేత్రాణాం సహస్రేణ, చోదయామాస ప్రేరయామాస; సహస్రగ్రహణ మాస్థాతిశయార్థమ్ - అనిమేషాణా మపి ప్రయత్నవశా దక్షిస్పన్దో న విరుధ్యతే

———

స ద్వినేత్రం హరే శ్చక్షు స్సహస్రనయనాధికం
వాచస్పతి రువా చేదం ప్రాఞ్జలి ర్జలజాసనమ్. 30

టీక—హరేః = ఇంద్రునికి, స...కమ్ - సహస్ర = వేయి - నయన = కన్నులకంటె - అధికం = ఎక్కువదైన, ద్వినేత్రం = (స్వయము) రెండుకన్నులుగలదైన, చక్షుః = కన్నుగా నున్నట్టి, సః = ఆ బృహస్పతి, ప్రాఞ్జలిః సన్ = చక్కని కేల్మోడ్పు గలవాఁడయి, జలజాసనం = బ్రహ్మనుగూర్చి, ప్రాహ = పలికెను.

తా.—వేయికన్నులు కనలేనివిషయములను బుద్ధి ప్రభావముచేత నింద్రునికై కనువాఁడగుటచేత ఆ వేయికన్నులకంటె నుత్కృష్టమయిన కంటివంటివాఁడై ఆ కన్నులకంటె విలక్షణముగా స్వయము రెండుకన్నులుగలవాఁడైన యా బృహస్పతి, కేలు మోడ్చి బ్రహ్మదేవునికి ఇట్లు విన్నవించెను.

వ్యా.—స ఇతి.—హరే రిన్ద్రస్య - ని. 'ఇన్ద్రో దుశ్చ్యవనో హరిః' ఇతి హలాయుధః, సహస్రా న్నయనేభ్యోఽధికం సహస్రనయనాధికమ్ - తదగోచరదర్శిత్వా దితి భావః - ద్వే నేత్రే యస్య త ద్వినేత్రమ్ - ప్రసిద్ధా చ్చాక్షుషోఽయం విశేష ఇత్యర్థః, చక్షు శ్చక్షురూపభూతః, చక్షుస్త్వారోపస్య ప్రకృతోపయోగాత్ పరిణామః

లంకారః, స వాచస్పతిః * కస్కాదిత్వా దలుక్సత్వే * 'షష్ఠ్యాః పతిపుత్ర -' ఇత్యాదినా సత్వ మితి స్వామీ - త న్న - ఛన్దోవిషయత్వాత్, ప్రాఞ్జలిః సన్, జలజాసనం బ్రహ్మాణ, మిద మువాచ.

ఏవం య దాత్థ భగవ న్నామృష్టం నః పరైః పదం,
ప్రత్యేకం వినియుక్తాత్మా కథం న జ్ఞాస్యసి ప్రభో? 31

టీక.—(హే) భగవన్ = ఓ షడ్గుణైశ్వర్యసంపన్నుఁడా, యత్ ఆత్థ = ఏమి చెప్పుచున్నావో అది, ఏవం = నిజమే, నః - మాయొక్క, పదం=అధికారము, పరైః= శత్రువులచేత, ఆమృష్టం = హరింపఁబడినది, (హే) ప్రభో = ఓ స్వామీ, ప్రత్యేకం= ఒక్కొక్క పురుషునియందును, వి..త్మా— వినియుక్త = ప్రవేశపెట్టఁబడిన - ఆత్మా= (నీ) స్వరూపముకలవాఁడవు-(సర్వాంతర్యామి వనుట), కథం న జ్ఞాస్యసి=ఎట్లెఱుంగవు.

తా.— ఓ షడ్గుణైశ్వర్యసంపన్నుఁడా, నీవు చెప్పినది వాస్తవమే, మాయధికారములను శత్రువులు ఆక్రమించినారు. మ మ్మడుగ నేల? సకలపురుషాంతర్యామికి నీకు ఈ విషయము తెలిసియే యున్నది.

వ్యా — ఏవ మితి.— హే భగవన్ షడ్గుణైశ్వర్యసంపన్న - య దాత్థ 'కృతవ్యావృత్తయః పరైః' ఇతి య ద్బ్రవీషి * 'బ్రువః పఞ్చానామ్ -' ఇత్యాదినాఽఽహాదేశః * 'వర్తమానసామీప్యే వర్తమానవ ద్వా' ఇతి వర్తమానప్రయోగః * వామనస్తు భ్రాన్తోఽయం ప్రయోగ ఇ త్యాహ 'ఆ హేతి భూతే ణల్ స్త్రభమవ ది' తి - ఆహేత్యుపలక్షణమ్, త, దేవం సత్యమ్, నోఽస్మాకం, పద మధికారః, పరైః శత్రుభి, రామృష్ట మాక్షిప్తమ్, హే ప్రభో, ప్రత్యేకం ప్రతిపురుషం, వినియుక్తాత్మా ప్రవేశితస్వరూపః - సర్వాన్తర్యామీ త్యర్థః, కథం, న జ్ఞాస్యసి న వేత్సి * వర్తమానేఽపి వచనభఙ్గ్యా భవిష్యన్నిర్దేశః ప్రసిద్ధః * 'అపహ్నవే జ్ఞః'*'అకర్మకా చ్చ' ఇత్యాత్మనేపదవికల్పః.

ఉక్త మేవ ప్రపఞ్చయతి.—

త్వత్తో లబ్ధవరోదీర్ణ స్తారకాఖ్యో మహాసురః
ఉపప్లవాయ లోకానాం ధూమకేతు రి వోత్థితః. 32

టీక —భ..ర్ణః—భవత్=నీవలననుండి - లబ్ధ = పొందఁబడిన - వర=వరముచేత - ఉదీర్ణః = గర్వించినవాఁడై, తారకాఖ్యః = తారకుఁడను పేరుగల, మహాసురః= గొప్పయసురుఁడు, ధూమకేతురివ = తోఁకచుక్కవలె, లోకానామ్ = లోకములకు, ఉపప్లవాయ = కీడు(సేయుట)కై, ఉత్థితః = లేచియున్నాఁడు.

తా.—ఓ భగవంతుఁడా, నీవలనం బొందిన వరముచేత గర్వించి తారకుఁ డను మహాసురుఁడు తోఁకచుక్కవలె లోకములకు కీడుసేయుటకు కడంగి యున్నాఁడు

వ్యా — భవ దితి — భవత స్త్వత్తో - లబ్ధేన వరే - ణోదీర్ణ ఉద్ధతః, తారక ఇ త్యాఖ్యా నామధేయం యస్య స తారకాఖ్యః, మహా నసురో మహాసురః * 'సన్ మహత్పరమో త్తమోత్కృష్టాః పూజ్యమానైః' ఇతి తత్పురుషః, ధూమకేతు రుత్పాత విశేష ఇవ, లోకానా, ముపప్లవా యోపద్రవా, యోత్థిత ఉత్పన్నః

పురే తావ న్త మే వాస్య తనోతి రవి రాతపం
దీర్ఘికా కమలోన్మేషో యావన్మాత్రేణ సాధ్యతే. 33

టీక.—అస్య = ఈతారకునియొక్క, పురే = పట్టణమందు, రవిః = సూర్యుఁడు, యావన్మాత్రేణ = ఎంతమాత్రమునకు, దీ . షః - దీర్ఘికా = డిగ్గియలందలి - కమల = తామరలయొక్క - ఉన్మేషః = వికాసము, సాధ్యతే = చేయఁబడునో, తావ న్తమేవ = ఆపాటియే, ఆతపమ్ = ఎండను, తనోతి = నెఱపుచున్నాఁడు.

తా.—ఈ తారకాసురుని పట్టణమందు సూర్యుఁడు దిగుడుబావులలోని కమలములు ఏపాటి యెండకు వికసిల్లునో ఆపాటియే కాయును —మధ్యాహ్నమందు సయితము తేయెండయే కాయుచుండును అని భా.

వ్యా.—పుర ఇతి — అస్య తారకస్య, పురే, రవిః సూర్య, స్తావ న్తం తావ న్మాత్ర, మే వాతపం తనోతి, యావన్మాత్రేణ యావ తైవ-యావతీ మాత్రా మితి ర్యస్య యావన్మాత్రం - తేన వా - అల్పపరిమాణే నే త్యర్థః - ని. 'మాత్రా పరిచ్ఛదే - అల్పే చ పరిమాణే సా మాత్రం కార్త్స్న్యే౽వధారణే' ఇ త్యమరః, దీర్ఘికాసు క్రీడావాపీషు - కమలనా - మున్మేషో వికాసః, సాధ్యతే నిష్పాద్యతే, కఠోరకిరణో౽పి మన్దోష్ణః స న్నేవ తద్భీత్యా పురే ప్రకాశత ఇ త్యభిప్రాయః

సర్వాభిః సర్వదా చన్ద్రః తం కళాభి ర్నిషేవతే,
నాదత్తే కేవలాం లేఖాం హరచూడామణీకృతామ్. 34

టీక.—చన్ద్రః = చంద్రుఁడు, తం = ఆతారకుని, సర్వదా = ఎల్లకాలములందును, సర్వాభిః కళాభిః=అన్ని కళలతోను, నిషేవతే = కొలుచుచున్నాఁడు, హ... తాం—హర = శివునిచేత - చూడామణీకృతాం = శిరోరత్నముగాఁ జేసికొనఁబడిన, కళాం కేవలాం = కళను మాత్రము, న ఆదత్తే = కైకొనఁడు.

తా.—చంద్రుఁడు ఇరుపక్షములందును శివశిరస్సునందలి యొక్క కళను మాత్రము మాని కడమపదునేను కళలతోను నిండుకొని యాతారకాసురుని కొలుచుచున్నాఁడు.

వ్యా.—సర్వాభి రితి — చన్ద్రి, స్తం తారకం, సర్వదా కృష్ణపక్షేఽపీ త్యర్థః, సర్వాభిః కలాభి ర్నిషేవతే - ని. 'కలా తు షోడశో భాగః' ఇ త్యమరః, కేవలాం, హరచూడామణీకృతాం శివశిరోమణీకృతాం లేఖాం, నాద త్తే న గృహ్ణాతి.

వ్యావృత్తగతి రుద్యానే కుసుమ స్తేయసాధ్వసాత్
న వాతి వాయు స్తత్పార్శ్వే తాళవృన్తానిలాధికమ్. 35

టీక —వాయుః = (ఈ) గాలిదేవుఁడు, కు...త్—కుసుమ=పువ్వులయొక్క - స్తేయ=ముచ్చిమివలని - సాధ్వసాత్ = భయమువలన, ఉద్యానే = విహారవనమందు వ్యా...తిః—వ్యావృత్త = మానిన - గతిః = సంచారము కలవాఁడై, తత్పార్శ్వే = ఆతారకాసురునిపజ్జను, తా...కం—తాలవృ స్త=సురటీయొక్క - అనిల=గాలికంటె- అధికమ్ = ఎక్కువగా, న వాతి = వీవఁడు.

తా.—ఈవాయుదేవుఁడు తనమీఁద పువ్వులను దొంగిలించిన నేరము మోపఁబడు నో యనుభయముచేత ఉద్యానములో సంచారము మాని, ఆతారకునిచెంత సురటీగాలి యెంతకావలయునో అంతమాత్రమే వీచుచుండును.

వ్యా —వ్యావృ త్తేతి —వాయుః, స్తేనస్య భావః కర్మ వా స్తేయం చౌర్యమ్ * 'స్తేనా ద్య న్నలోప శ్చ' ఇతి య త్ప్రత్యయో నలోప శ్చ - కుసుమానాం స్తేయం- తస్మాత్ స్తేయాభియోగా ద్దణ్డా ద్వా - సాధ్వసం భయం - తస్మా ద్ధేతో, రుద్యానే, వ్యావృత్తగతిః నివృత్తోద్యానసంచారః స న్ని త్యర్థః * సాపేక్షత్వేఽపి గమకత్వాత్ సమాసః, తత్పార్శ్వే తత్సమీపే, తాలస్య వృన్తై రుద్గ్రియ్యతే - తాల స్యేవ వృన్త మ స్యేతి వా తాలవృన్తం - త స్యానిలా ద్వ్యజనసంచారపవనా - దధికం యథా తథా న వాతి - ని 'వ్యజనం తాలవృన్తకమ్' ఇ త్యమరః

పర్యాయసేవా ముత్సృజ్య పుష్పసంభారతత్పరాః
ఉద్యానపాలసామాన్య మృతవః ష ట్తు ముపాసతే. 36

టీక —షట్ ఋుతవః=ఆఱు ఋుతువులు, ప...వాం—పర్యాయ=క్రమముగా (ఒక దానితర్వాత నొకటిగా) - సేవాం = కొలుచుటను, ఉత్సృజ్య = మాని, పు... రాః—పుష్ప = పూవులయొక్క - సంభార = సేకరమునందు - తత్పరాః = ఆసక్తము లయి, ఉ...న్యమ్—ఉద్యానపాలైః = తోఁటమాలీలతో - సామాన్యం = సమాన మగునట్లుగా, తమ్ ఉపాసతే = ఆతారకాసురుని కొలుచుచున్నవి.

తా.—ఆఱు ఋతువులును వరుస మాని అన్నియు నొక్కుమ్మడిగా, అన్నికాలముల పుష్పములను సమకూర్చుచు, అతనిని తోఁటమాలీలతోపాటు కొలుచుచున్నవి

వ్యా.—పర్యా యేతి.—ఋతవః షడ్వసన్తాదయః, పర్యాయసేవాం క్రమసేవా, ముత్సృజ్య, పుష్పాణాం - సంభారే సంగ్రహే - తత్పరాః ఆసక్తాః సన్త ఇత్యర్థః - ని. 'తత్పరే ప్రసితాసక్తా' ఇత్యమరః, ఉద్యానపాలై రుద్యానాధికృతైః - సామాన్యం సాధారణం యథా భవతి తథా, తం తారక ముపాసతే సేవన్తే, శీతోష్ణాది దోషప్రకాశనం తు దూరాపాస్త మిత్యర్థః

తస్యోపాయనయోగ్యాని రత్నాని సరితాం పతిః
కథ మప్యమ్భసా మన్త రానిష్పత్తేః ప్రతీక్షతే 37

టీక.—సరితాం పతిః = నదుల భర్త (సముద్రుఁడు), తస్య = ఆతారకునికి, ఉ... ని—ఉపాయన = కానుకకు - యోగ్యాని = తగినవైన, రత్నాని = మణులను, అమ్భసామ్ అన్తః = నీళ్ల లోపల, ఆనిష్పత్తేః = పరిణతినొందునందాఁక, కథ మపి = ఎట్టకేలకు, ప్రతీక్షతే = కనుపెట్టుకొని యుండును.

తా.—సముద్రుఁడు ఆతారకునికి కానికసేయఁదగిన రత్నములను నీళ్లలోపల సంపూర్ణముగా ఎదుగువఱకు మిక్కిలి మెలఁకువతో కాపు గాచుచుండును.

వ్యా.—త స్యేతి.—సరితాం పతిః సముద్ర, స్తస్య తారక, స్యోపాయనానాం ప్రాభృతానాం - యోగ్యాని - ని. 'ప్రాభృతం తు ప్రదేశనమ్ - ఉపాయనమ్' ఇత్యమరః, రత్నా, న్యమ్భసా మన్త, రా నిష్పత్తేః పరిపాకపర్యన్తమ్ * వికల్పా దసమాసః, కథ మపి మహతా యత్నేన, ప్రతీక్షతే కదా వా పరిపచ్యేర న్నిత్యైకాగ్ర్యేణ పాలయ తీ త్యర్థః.

జ్వలన్మణిశిఖా శ్చైనం వాసుకిప్రముఖా నిశి
స్థిరప్రదీపతా మేత్య భుజఙ్గాః పర్యుపాసతే 38

టీక.—(కిం)చ = మఱియు, జ్వ..ఖాః—జ్వలత్ = వెలుఁగుచున్న - మణిశిఖాః = రత్నజ్వాలలుగలవారై, వాసుకిప్రముఖాః = వాసుకిలోనుగాఁగల, భుజఙ్గాః = నాగులు, నిశి = రాత్రియందు, స్థి...తామ్—స్థిర = ఆఱని - ప్రదీపతామ్ = దివ్వెతనమును, ఏత్య = వహించి, ఏనం = ఈతారకాసురుని, పర్యుపాసతే = కొలుచుచున్నారు.

తా.—వాసుకి లోనగు సర్పనాయకులు వెలుఁగుచున్న తమ శిరోమణులతో ఆఱని దివ్వెలుగా నిలిచి రాత్రులందు అతనిం గొలుచుచున్నారు.

వ్యా.—జ్వలదితి.—కిం చేతి చార్థః, జ్వలన్త్యో - మణీనాం శిరోరత్నానాం-శిఖా జ్వాలా-యేషాం తే, వాసుకిప్రముఖాః, భుజఙ్గాః సర్పాః - సిద్ధాశ్చ ధ్వన్యన్తే - ని 'భుజఙ్గః సిద్ధసర్పయోః' ఇత్యమరః, నిశి, స్థిరప్రదీపతా మనిర్వాణదీపత్వ, మే, త్యైనం తారకం, పర్యుపాసతే పరివృత్య సేవన్తే.

తత్కృతానుగ్రహాపేక్షీ తం ముహు ర్దూతహారితైః
అనుకూలయతీన్ద్రోఽపి కల్పద్రుమవిభూషణైః. 39

టీక.—ఇన్ద్రోఽపి = ఇంద్రుఁడు సయితము, త...క్షీ—తత్ = ఆతారకుని చేత - కృత = చేయఁబడు - అనుగ్రహ = ప్రసాదమును - అపేక్షీ = కోరువాఁడై, ముహుః = మాటిమాటికి - దూతహారితైః = దూతలచేత పంపఁబడిన, కల్ప...ణైః—కల్పద్రుమ = కల్పవృక్షములయొక్క - విభూషణైః = ఆభరణములతో, అనుకూలయతి = అనుకూలునిఁగాఁ జేసికొనును.

తా.—ఇంద్రుఁడు సయితము ఆతారకాసురునియనుగ్రహమును కోరినవాఁడై తఱుచుగా దూతలచేత నతనికి కల్పవృక్షమునుండి పుట్టినయాభరణములను కానుక పంపి అనుకూలునిగాఁ జేసికొనును

వ్యా—తత్కృతేతి.—ఇన్ద్రోఽపి, తేన తారకేణ కృతం తత్కృత - మనుగ్రహం ప్రసాద - మపేక్షత ఇతి తథోక్తః సన్, ముహు, ర్దూతహారితై ర్దూతప్రాపితైః, కల్పద్రుమాణాం విభూషణైః తత్ప్రసూతై రిత్యర్థః, తం తారక, మనుకూలయ త్యనుకూలం కరోతి

ఇత్థ మారాధ్యమానోఽపి క్లిశ్నాతి భువనత్రయం,
శామ్యేత్ ప్రత్యపకారేణ నోపకారేణ దుర్జనః. 40

టీక.—ఇత్థమ్ = ఈతీరున, ఆరాధ్యమానః అపి = కొలువఁబడుచున్నవాఁడు అయినను, భువనత్రయమ్ = లోకములమూఁటిని (మూఁడులోకములను), క్లిశ్నాతి = పీడించుచున్నాఁడు, (తథాహి = అది యట్లేగదా), దుర్జనః = దుర్మార్గుఁడు, ప్రత్యపకారేణ (ఏవ) = బదులుగా కీడుచేయుటచేత (నే), శామ్యేత్ = అణఁగును, ఉపకారేణ (తు) = మేలుసేయుటచేత (నో), న (శామ్యేత్) = అణఁగఁడు.

తా—ఈతీరున ఎల్లరును కొలుచుచున్నను వాఁడు ముల్లోకములను పీడించుచునే యున్నాఁడు. అది యట్లే గదా, దుర్మార్గుఁడు వానిదుర్మార్గమునకు బదులుగా కీడు చేసిననే శమించునుగాని, మేలు చేసిన శమింపఁడు.

వ్యా.—ఇత్థ మితి.— ఇత్థ ము క్త ప్రకారేణ, రవి శశి పవ నోదధి భుజఙ్గ సురే న్ద్రైః - రారాధ్యమానోఽపి, భువనత్రయం, క్లిశ్నాతి పీడయతి, తథా హి - దుర్జనః, ప్రత్యపకారేణ ప్రతీకారే నైవ, శామ్యే చ్ఛాన్తో భవేత్, ఉపకారేణ తు న శామ్యేత్- ప్రత్యుత ప్రకుప్య తీతి భావః

తే నామరవధూహస్తైః సదయాలూనపల్లవాః
అభిజ్ఞా శ్ఛేదపాతానాం క్రియన్తే నన్దనద్రుమాః. 41

టీక.—తేన = ఆతారకునిచేత, అ...స్తైః—అమరవధూ = దేవాంగనల యొక్క - హస్తైః = చేతులతో, స..వాః—సదయ = కనికరముతో - ఆలూన = కోయఁబడిన - పల్లవాః=చిగుళ్లుగలవైన, న..మాః—నన్దన = నందనవనముయొక్క - ద్రుమాః = చెట్లులు, ఛే..నాం—ఛేద = నఱుకులను - పాతానాం = పాటులను, అభిజ్ఞాః = ఎఱుఁగునట్టివిగా, క్రియన్తే = చేయఁబడుచున్నవి.

తా.—దేవాంగనలు తమకోమలహస్తములతో కనికరముతో చిగుళ్లు చిదుమునం దనవనవృక్షములను వాఁడు నఱికించి పడఁద్రోయించుచున్నాఁడు.

వ్యా.—తే నేతి — తేన తారకే ణామరవధూహస్తైః సుకుమారై రితి భావః, తై రపి సదయ - ఆలూ అవతంసార్థం ఛిన్నాః - పల్లవా యేషాం తే, నన్దనద్రుమాః, ఛ్ఛేదా శ్చ పాతా శ్చ ఛేదపాతా - స్తేషామ్, అభిజాన న్తీ త్యభిజ్ఞాః * కృద్యోగాత్ కర్మణి షష్ఠీ, క్రియన్తే.

వీజ్యతే స హి సంసుప్తః శ్వాససాధారణానిలైః
చామరైః సురబన్దీనాం బాష్పశీకరవర్షిభిః. 42

టీక.—హి = (కొలుచుచున్నను లోకములను పీడించుచున్నాఁడనుట) ఏలయ నఁగా, సః = వాఁడు, సంసుప్తః సన్=నిద్రితుఁ డయ్యును, శ్వా...లైః—శ్వాస= ఊఁపిరితో - సాధారణ = సమానమయిన - అనిలైః = గాలిగలవై, బా...భిః— బాష్ప=కన్నీళ్లయొక్క - శీకర = బొట్టులను - వర్షిభిః = కురియుచున్నవైన, సుర బన్దీనాం = చెఱఁగొనఁబడిన దేవాంగనలయొక్క, చామరైః = చామరలచే, వీజ్యతే = వీవఁబడుచుండును.

తా.—అతఁడు సురాంగనలను చెఱఁగొనియున్నాఁడు, అతఁడు నిద్రితుఁ డయిన ప్పుడు వారు అతనికి చామరలతో వీచుచుందురు, వీచుటలో అతనికి నిద్రాభంగము లేకుండ, యూపిరి కన్న ఎక్కువతక్కువలు లేనంతయే గాలి తగులునట్లు వీతురు; అతఁడు

మేల్కొని యున్నప్పుడు తామేడ్చిన దండించును గాన, ఆతనియా నిద్రాసమయములో దుఃఖోపశాంతికై అశబ్దముగా ఏడ్తురు, ఆయేడ్పుటలోను బాష్పములు పెదపెద్దవిగా నురలినచో నతఁడు మేల్కొన్నప్పుడు కనిపట్టి దండించు ననుభయముచే, చిఱుబొట్టులు పోనగా నురలి వీవనగాలికి చలువగొలిపి యతనికి గాఢతరముగా నిద్ర కలుగునట్లుగా ఏడ్తురు

వ్యా — వీజ్యత ఇతి. — హి యస్మాత్ కారణాత్, స తారకః, సంసుప్తః సన్, శ్వాససాధారణో నిశ్వాససమానో - ఽనిలో యేషాం తైః - తతోఽప్యాధిక్యే నిద్రాభఙ్గభయా దితి భావః, బాష్పశీకరవర్షిభిః - తాసాం స్త్రీణాం రోదన స్యాయ మవసర ఇతి భావః, సురబన్దీనాం సురప్రగ్రహస్త్రీణాం సంబన్ధిభిః - ని. 'ప్రగ్రహోపగ్రహౌ బన్ద్యామ్' ఇ త్యమరః, చామరై ర్వీజ్యతే.

ఉత్పాట్య మేరుశృఙ్గాణి క్షుణ్ణాని హరితాం ఖురైః
ఆక్రీడపర్వతా స్తేన కల్పితాః స్వేషు వేశ్మసు 43

టీక. — తేన = వానిచేత, హరితాం = సూర్యుని గుఱ్ఱములయొక్క, ఖురైః = గొరిజలచేత, క్షుణ్ణాని = నలంపఁబడిన (ధూళిగాఁ జేయఁబడిన), మేరు శృఙ్గాణి = బంగరుకొండయొక్క యగ్రములు, ఉత్పాట్య = పెకలింపఁబడినవై, స్వేషు = తనవైన, వేశ్మసు = లోఁగిండ్లకడను, ఆ...తాః — ఆక్రీడ = ఆటకునెలవులయిన - పర్వతాః = కొండలుగా, కల్పితాః = చేసికొనఁబడినవి.

తా. — వాఁడు సూర్యమండలమునంతయున్నతములై ప్రతిదినము సూర్యాశ్వములగొరిజతాఁకుడుచేత నలఁగి మెత్తనిధూళిగామైయున్న మేరుశృంగములను పెకలించికొనిపోయి ఎల్లలోకములలోను తనలోఁగిండ్ల యుద్యానములలో క్రీడాశైలములనుగా నుంచుకొని విహరించుచున్నాఁడు.

వ్యా — ఉత్పాట్యేతి. — తేన తారకేణ హరితాం సూర్యాశ్వానామ్ - ని. 'హరిత్ సూర్యే చ సూర్యాశ్వే వర్ణే చ హరితే దిశి' ఇతి విశ్వః, ఖురైః శఫైః, క్షుణ్ణాని చూర్ణితాని, ఏతేన తేషా మత్యౌన్నత్యం సూచితం, మేరుశృఙ్గా ణ్యుత్పాట్య స్వేషు వేశ్మసు - వేశ్మస్వితి బహువచనే నాస్య భువనత్రయనివాసః సూచితః, ఆక్రీడ న్త ఏ ష్విత్యాక్రీడాః - తే చ తే పర్వతాః, కల్పితాః కృతాః.

మన్దాకిన్యాః పయః శేషం దిగ్వారణమదావిలం
హేమామ్భోరుహసస్యానాం తద్వాప్యో ధామ సాంప్రతమ్ 44

టీక.—సాంప్రతం = ఇప్పుడు, మన్దాకిన్యాః=ఆకాశగంగకు, ది...లం – దిగ్వారణ = దిగ్గజములయొక్క – మద = దానజలముచేత – ఆవిలం = మలినమయిన, పయః = నీరే, శేషం = మిగత, హే...సాం—హేమ = బంగారపు – అమ్భోరుహ = తామరలయొక్క – సస్యానాం = పైరులకు, తద్వాప్యః = ఆతని దిగుడుబావులు, ధామ = స్థానము (అయియున్నవి)

తా.—ఇప్పడు ఆకాశగంగలో దిగ్గజముల దానధారలచే కుతికియైన నీరుమాత్రమే మిగిలియున్నదిగాని, బంగారుతామరలను తారకాసురుఁడు కొనిపోయి తన దిగుడు బావులలో పైరు పెట్టుకొన్నాఁడు

వ్యా —మన్దాకిన్యా ఇతి — సాంప్రతం సంప్రతి, మన్దాకిన్యా భాగీరథ్యా, దిగ్వారణానాం దిగ్గజానాం – మదై–రావిలం కలుషం, పయో జల మేవ, శిష్యత ఇతి శేషం శిష్టమ్ * కర్మ ణ్యణ్ప్రత్యయః * 'త్రి ష్వస్య క్రోపయుజ్యతే' ఇతి నపుంసకత్వమ్, తహిఁ కనకకమలాని క్వ గతా నీ త్యాహ – హే మేతి.—హేమామ్భోరుహో ణ్యేవ సస్యాని తేషాం తు, తస్య వాప్య స్తద్వాప్య, ఏవ ధామ స్థానమ్, సర్వా ణ్యప్యుత్పాట్య స్వదీర్ఘికా స్వేవ ప్రతిరోపితవా ని త్యర్థః.

భువనాలోకనప్రీతిః స్వర్గిభి ర్నానుభూయతే
ఖిలీభూతే విమానానాం తదాపాతభయా త్పథి 45

టీక.—త...త్—తత్ = ఆ తారకునియొక్క – ఆపాత=తాఁకుడువలని – భయాత్ = వెఱపువలన, విమానానాం = ఆకాశరథములయొక్క, పథి = మార్గము, ఖిలీభూతే సతి = పాడుపడఁగా, స్వర్గిభిః = సురలచేత, భు ..తిః—భువన = లోకములయొక్క(లోకములను) – ఆలోకన = చూచుటయందలి – ప్రీతిః = సంతుష్టి, న అనుభూయతే = అనుభవింపఁబడకున్నది.

తా. —లోకములను గాంచునానందము ననుభవించుటకై తాము బయట సంచరించుచున్నయెడల ఆతఁడు ఎక్కడ నైన తారసిల్లు నేమో యనుభయముచేత దేవతలు తమవిమానమార్గమును పాడుపెట్టినారు.

వ్యా — భువ నేతి.— తస్య తారక – స్యాపాతాత్ సమాపత్తే – ర్భయా, ద్విమానానాం పథి, ఖిలీభూతేఽప్రహతీభూతే సతి – ని. 'ద్వే ఖిలాప్రహతే సమే' ఇత్యమరః, స్వర్గిభి ర్దేవై ర్భువనానా మాలోకనే ప్రీతి ర్నానుభూయతే,

---

యజ్వభి సంభృతం హవ్యం వితతే ష్వధ్వరేషు నః
జాతవేదోముఖా న్మాయీ మిషతా మాచ్ఛినత్తి సః. 46

టీక.—యజ్వభిః = విధిప్రకారము యజ్ఞముచేసినవారిచేత, వితతేషు—చేయఁబడిన, అధ్వరేషు = యజ్ఞములయందు, సంభృతం = వేల్వఁబడిన, హవ్యం = హవిస్సును, మాయీ = మాయావంతుఁడయిన, సః = ఆతారకుఁడు, మిషతాం = చూచుచున్నట్టి, నః = మాయొక్క, జా...త్—జాతవేదః = అగ్నియనెడు - ముఖాత్ = నోటినుండి, ఆచ్ఛినత్తి = ఒడిసికొనును

తా.—యథావిధిగా యజ్ఞములు చేయువారు యజ్ఞములలో వేల్చినహవిస్సును మాయాప్రభావంబున ఆతఁడు చూచుచున్నమమ్ము సరకుసేయక మాముఖమయిన యగ్నినుండి ఒడిసికొని పోవుచున్నాఁడు

వ్యా.—యజ్వభి రితి.—యజ్వభి ర్విధివ దిష్టవద్భిః - ని. 'యజ్వా తు విధి నేష్టవాన్' ఇ త్యమరః * 'సుయజోర్జ్వనిప్' ఇతి జ్వనిప్ప్రత్యయః, వితతే, ష్వధ్వరేషు యజ్ఞేషు, సంభృతం దత్తం, హవ్యం హవి, ర్మాయీ మాయావీ * వ్రీహ్యాదిత్వా దినిప్రత్యయః, తారకో, నోఽస్మాకం, మిషతాం పశ్యతామ్ - పశ్యత్సు స త్స్వి త్యర్థః * 'షష్ఠీ చానాదరే' ఇతి షష్ఠీ, జాతవేదా వహ్ని రేవ ముఖం తస్మా జ్జాతవేదోముఖా, దాచ్ఛినత్తి - ఆక్షిప్య గృహ్ణా తీ త్యర్థః

ఉచ్చై రుచ్చైఃశ్రవా స్తేన హయరత్న మహారి చ
దేహబద్ధ మి వేన్ద్రస్య చిరకాలార్జితం యశః. 47

టీక —(కిం) చ = మఱియు, తేన = వానిచేత, ఉచ్చైః = పొడవయిన, ఉచ్చైఃశ్రవాః = ఉచ్చైఃశ్రవ మనుపేరుగలదైన, హయరత్నం = గుఱ్ఱము, దేహబద్ధం = రూపొందిన, చి...తమ్—చిర కాల = చాల కాలము - అర్జితమ్ = గడింపఁబడిన, ఇన్ద్రస్య యశః ఇవ = ఇంద్రుని కీర్తియో యన, అహారి = హరింపఁబడినది.

తా —చిరకాలము ఇంద్రుఁడు గడించిన కీర్తి అట్లు మూర్తీభవించినదో యనఁదగినట్టి ఉన్నతమయిన యింద్రుని యశ్వశ్రేష్ఠమును ఉచ్చైఃశ్రవ మనుదానిని తారకుఁడు అపహరించినాఁడు.—దాని నాతఁడు హరించుటచేత నింద్రుని కీర్తి నాశ మైన దని భా.

వ్యా.—ఉచ్చై రితి.—కిం చేతి చార్థః, తేన తారకే, ణోచ్చై రున్నత ఉచ్చైఃశ్రవా నామ, హయో రత్న మివ హయ రత్న మశ్వశ్రేష్ఠః - ని. 'రత్నం శ్రేష్ఠే మణావపి' ఇతి విశ్వః, అస్య శుభ్రత్వా దుత్ప్రేక్షతే - దేహబద్ధం బద్ధదేహమ్ మూర్తిమ ది త్యర్థః * ఆహితాగ్న్యాదిత్వా న్నిష్ఠాయాః పరనిపాతః, చిరకాలార్జిత, మిన్ద్రస్య యశ ఇ, వాహా ర్యపహృతమ్.

తర్హి సామాద్యుపాయా స్తత్ర కథం న ప్రయుక్తా ఇత్యత్రాహ.—

తస్మి న్నుపాయాః సర్వే నః క్రూరే ప్రతిహతక్రియాః,
వీర్యవ న్త్యౌషధా నీవ వికారే సాన్నిపాతికే 48

టీక.—క్రూరే = ఘాతుకుఁడయిన, తస్మిన్ = ఆయసురునిమీఁద, నః ఉపాయాః సర్వే = మా యుపాయము లన్నియు, సాన్నిపాతికే = వాతపిత్తశ్లేష్మము లనెడి మూఁడుదోషముల ప్రకోపముచె కలుఁగునట్టి, వికారే=వ్యాధిమీఁద, వీర్యవన్తి= సారముగ్గలవైన, ఔషధాని ఇవ = మందులుం బోలె, ప్ర...యాః—ప్రతిహత= నిష్ఫల మయిన - క్రియాః = ప్రయోగముగలవి, (అయినవి).

తా —ఆక్రూరునిమీఁద మేము ప్రయోగించినయుపాయము లన్నియుం, సారవంతములయిన మందులు సన్నిపాతజ్వరముమీఁద ఎట్లు నిష్ప్రయోజనము లగునో అట్లు నిష్ప్రయోజనము లయినవి

వ్యా —తస్మి న్నితి —క్రూరే ఘాతుకే - ని. 'నృశంసో ఘాతుకః క్రూరః' ఇత్యమరః, తస్మి న్నసురే, నోఽస్మాకం, సర్వ ఉపాయాః, సన్నిపాతస్య దోషత్రయస్య ప్రకోపజే సాన్నిపాతకే - వికారే జ్వరాదౌ * 'సన్నిపాతా చ్చ' ఇతి వక్తవ్యాట్ఠక్, వీర్యవన్తి సారవ, న్త్యౌషధా నీవ, ప్రతిహతక్రియా విఫలప్రయోగా భవన్తి.

త దేవ ప్రతిహతక్రియత్వ మాహ—

జయాశా యత్ర చాస్మాకం ప్రతిఘాతోత్థితార్చిషా
హరిచక్రేణ తే నాస్య కణ్ఠే నిష్క మి వార్పితమ్. 49

టీక.—(కిం)చ = మఱియు, యత్ర = దేనియందు, అస్మాకం = మాకు, జయాశా - జయ = గెలుపుయొక్క - ఆశా = కోరిక, (ఉండెనో), తేన హరి చక్రేణ = ఉపేంద్రునియొక్క యా (సుదర్శన) చక్రము - తస్య కణ్ఠే = వాని మెడలో, నిష్కమ్= పతకముగా, అర్పితమ్ ఇవ = ఉంపఁబడినదో యనున ట్లాయెను.

తా.—మేము మాకు గెలుపునకు ఉపేంద్రుని చక్రాయుధమును ముఖ్యగానిసాధనముగా నమ్ముకొని యుంటిమి. అట్టియా చక్రమును వానికంఠము ద్రుంచుటకై ఆయన ప్రయోగింపఁగా అది పోయి ఆకంఠమునుండి వ్రేలాడుచుండు పతకమో యనునట్లు వాని కొప్పున కలంకారమై నిలిచెను గాని వాని కేమియు హాని చేయఁజాల దాయెను.

వ్యా—జయా శేతి.— కిం చేతి చాథకః, నూనం, మనేన హరిచక్రేణ, గయం జేష్యామ ఇతి యత్ర హ చక్రేఽస్మాకం, జయాశా విజయాశంసా-ఆసీ దితి శేషః, ప్రతిఘాతేన ప్రతిహాత్యా - ఉత్థితార్చి షోద్ధతతేజసా, తేన, హరిచక్రేణ విష్ణోః సుదర్శనేన,

నాస్య తారకస్య, కణ్ఠే, నిష్క మురోభూషణ, మర్పిత మి వే త్యుత్ప్రేక్షా, స్వయ మేవనిష్క మివ స్థిత మి త్యర్థః, తారకశిరశ్ఛేదాయ హరిణా చక్రం త్యక్తం త దపి నష్టశక్తి జాత మితి భావః -

ని. 'సాష్టే శతే సువర్ణానాం హేమ్న్యురోభూషణే పలే,
దీనారేఽపి చ నిష్కోఽస్త్రీ.' ఇ త్యమరః

తదీయా స్తోయదే ష్వద్య పుష్కరావర్తకాదిషు
అభ్యస్య న్తి తటాఘాతం నిర్జితైరావతా గజాః. 50

టీక.—అద్య=ఇప్పుడు, ని...తాః—నిర్జిత = ఓడింపఁబడిన - ఐరావతాః = ఐరావతముగలవైన, తదీయాః = అతనివైన, గజాః=ఏనుఁగులు, పు...షు—పుష్కర= పుష్కరములు - ఆవర్తకాః చ = ఆవర్తకములు ను - ఆదిషు = లోనగునట్టి, తోయదేషు = మేఘములయందు, త...తమ్— తట = ఒడ్డులను - ఆఘాతమ్ = కోరాడుటను, అభ్యస్య న్తి = అలవాటు చేసికొనుచున్నవి.

తా.— ఆతనియేనుఁగులు ఇంద్రుని యైరావతమును ఓడించినవై ఇపుడు కొండదరులను మాని పుష్కలావర్త కాదిమేఘములను కోఱలతో అడ్డముగా కొట్టుచు క్రీడించుచున్నవి.

వ్యా.—తదీయా ఇతి.— అద్య సంప్రతి, నిర్జిత ఐరావతో యై స్తే తథోక్తాః, తస్య తారక స్యేమే తదీయా, గజాః, పుష్కరా శ్చావర్తకా శ్చ నా మాదయో యే షాం తేషు, తోయదేషు మేఘేషు, తటాఘాతం వప్రక్రీడా, మభ్యస్య న్తి

త దిచ్ఛామో విభో సృష్టుం సేనాన్యం తస్య శాన్తయే,
కర్మబన్ధచ్ఛిదం ధర్మం భవ స్యేవ ముముక్షవః. 51

టీక.— తత్ = కావున (హే)విభో = ఓస్వామీ, ముముక్షవః = మోక్షము కోరువారు, భవస్య = సంసారముయొక్క, శాన్తయే = నాశముకై, క...దం— కర్మ = కర్మయనెడు - బన్ధ = కట్టును - ఛిదం = త్రెంపునదైన, ధర్మమ్ ఇవ = (ఆత్మజ్ఞాన హేతువగు) ధర్మమునుంబోలె, తస్య శాన్తయే = ఆతారకుని నాశముకై, సేనాన్యం = సేనానాయకుని, స్రష్టుమ్ = సృజింపవలయు నని, ఇచ్ఛామః = కోరుచున్నాము.

తా.—కావున, ఓస్వామీ, మోక్షము గోరువారు, సంసారము నాశ మగుటకై, కర్మ యనుకట్టును తెంపునదైన ధర్మమును ఎట్లు ఆచరింతురో, ఆవిధముగానే ఆతారకా

సురుని నాశముకై మాకు సేనానాయకు నొకని నీవు సృజింతువుగాక యని వేఁడుకొను చున్నాము.

వ్యా.—త దితి — తత్ తస్మాత్ కారణాత్, హే విభో స్వామిన్, మోక్షం భవం త్యక్తు మిచ్ఛవో ముముక్షవో విరక్తా, భవస్య సంసారస్య, శాన్తయే నివృత్తయే, కర్మైరేవ బద్ధ స్తం ఛిన త్తీతి కర్మబన్ధచ్ఛిత్ తం, ధర్మ మివ - ఆత్మజ్ఞానహేతుభూత మితి శేషః- 'త మేవం విది త్వాతి మృత్యు మేతి' ఇతి జ్ఞానా దేవ ముక్తిః-తస్య తారకస్య శాన్తయే నాశాయ, సేనాం నయ తీతి సేనానీ శ్చమూపతిః, 'సత్సూద్విష -' ఇత్యాదినా క్విప్, తం సేనాన్యం కఞ్చిత్, స్రష్టు మిచ్ఛామః - వయ మితి శేషః.

సేనానీసృష్టేః ఫల మాహ—

గోప్తారం సురసైన్యానాం యం పురస్కృత్య గోత్రభిత్
ప్రత్యానేష్యతి శత్రుభ్యో బన్దీ మివ జయశ్రియమ్ 52

టీక.—సురసైన్యానాం - సుర = వేల్పులయొక్క - సైన్యానాం = సేనలను, గోప్తారం = కాచువాఁడైన, యం = ఏసేనానాయకుని, పురస్కృత్య = మున్నిడుకొని, గోత్రభిత్ - గోత్ర = కొండలను - భిత్ = చీల్చువాఁడయిన యింద్రుఁడు, జయశ్రియం - జయ = గెలుపుయొక్క - శ్రియం = సిరిని, బన్దీమ్ ఇవ = చెఱఁగొనఁబడిన స్త్రీనింబోలె, శత్రుభ్యః = వైరులవలననుండి, ప్రత్యానేష్యతి = మరలతెచ్చునో (అట్టిసేనానాయకుని సృజింపవలయును అని పూర్వశ్లోకముతో నన్వయము).

తా.— స్వామీ, ఎట్టిసేనానాయకుని ముందిడుకొని పోరినచో దేవతలసేనలు సురక్షితము లయి, తారకాసురునివలననుండి యింద్రుఁడు జయశ్రీని వాఁడు చెఱపట్టినస్త్రీనింబోలె మరల తెచ్చుకొనునో అట్టి సేనానాయకుని సృజింపవలయు నని వేఁడుకొనుచున్నాము.

వ్యా.—గోప్తార మితి.— సురసైన్యానాం దేవతాసేనానాం, గోప్తారం రక్షితారం, యం సేనాన్యం, పురస్కృత్య పురోధాయ*'పురోఽవ్యయమ్' ఇతి గతిత్వాత్ 'నమస్పురసో ర్గత్యోః' ఇతి సకారః, గాం పృథ్వీం త్రాయన్త ఇతి గోత్రాః - స్తా న్భిన త్తీతి గోత్రభి దిన్ద్రో, జయశ్రియం, బన్దీ మివ బన్దీకృతాం స్త్రియ మివ, శత్రుభ్యః సకాశాత్ ప్రత్యానేష్యతి ప్రత్యాహరిష్యతి, తం స్రష్టు మితి పూర్వేణ సంబన్ధః.

వచ స్యవసితే తస్మి న్ససర్జ గిర మాత్మభూః,
గర్జితానన్తరాం వృష్టిం సౌభాగ్యేన జిగాయ యా. 53

టీక.—తస్మిన్ వచసి = (బృహస్పతి పల్కిన) యామాట, అవసితే సతి = ముగి

సినది కాఁగా, ఆత్మభూః = బ్రహ్మదేవుఁడు, గిరం = వాక్కును, ససర్జ = సృజించెను (పలికె ననుట), యా=ఆవాక్కు, సౌభాగ్యేన= సొంపుచేత, గ...రాం - గర్జిత=ఉఱుమునకు - అనన్తరాం = వెంబడిదైన, వృష్టిం = వానను, జిగాయ = గెలిచెను (అతిశయించెను).

తా.—బృహస్పతి యిట్లు మొఱపెట్టుచుఁగానే, బ్రహ్మదేవుఁడు ఉత్తరము, పలికెను, ఆయుత్తరము ఉఱుమున కనంతరము వచ్చినవానవలె దేవతలకు ఆహ్లాదకరమాయెను.

వ్యా.—వచ సీతి.—తస్మిన్ బార్హస్పత్యే, వచ, స్యవసితే పరిసమాప్తే స, త్యాత్మభూ ర్బ్రహ్మా,గిరం వాచం, ససర్జ జగా దేత్యర్థః, యా గీః, సౌభాగ్యేన మనోహరత్వేన * 'హృద్భగసిన్ధ్వన్తే పూర్వపదస్య చ' ఇ త్యుభయపదవృద్ధిః, గర్జితా ద్గర్జితస్య వా-అనన్తరం ప్రవృత్తాం, వృష్టిం, జిగాయ జితవతీ, గర్జితఫలత్వా ద్వృష్టే రివ తద్విజ్ఞాపనఫలత్వా ద్గిరః సుభగత్వ మితి భావః.

సంపత్స్యతే వః కామోఽయం, కాలః కశ్చిత్ ప్రతీక్ష్యతాం,
న త్వస్య సిద్ధౌ యాస్యామి సర్గవ్యాపార మాత్మనా. 54

టీక —వః = మీయొక్క, అయం కామః = ఈ కోరిక, సంపత్స్యతే = సమకూడును, కశ్చిత్ = కొంత, కాలః = కాలము, ప్రతీక్ష్యతాం = ఓర్వఁబడునుగాక, (కిం) తు = మఱి, అస్య = ఈసేనానియొక్క, సిద్ధౌ = సమకూడువిషయమున, ఆత్మనా = స్వయముగా, స...రం— సర్గ = సృష్టియనెడు - వ్యాపారం = పనిని, న యాస్యామి = అవలంబింపను.

తా.— ఓ దేవతలారా, మీకోరిన యీకోరిక సిద్ధించును, కాని, మీరు కొంచెపాటికాలము ఓర్చుకొని యుండవలయును, ఈ సేనానాయకుని నేను స్వయముగా సృజింపను.

వ్యా.—సంపత్స్యత ఇతి —అయం, వో యుష్మాకం, కామో మనోరథః-సేనానీరూపః, సంపత్స్యతే సేత్స్యతి, కశ్చి త్కియా నపి, కాలః ప్రతీక్ష్యతామ్, తు కింతు, తస్య సేనాన్యః, సిద్ధౌ విషయ, ఆత్మనా స్వయం, సర్గః సృష్టి రేవ-వ్యాపార స్తం, న యాస్యామి, నాహం స్రష్టా స్మీ త్యర్థః.

కుత ఇత్యాశఙ్క్యాహ—

ఇతః స దైత్యః ప్రాప్తశ్రీ ర్నేత ఏ వార్హతి క్షయం,
విషవృక్షోఽపి సంవర్ధ్య స్వయం ఛేత్తు మసాంప్రతమ్. 55

టీక.—ఇతః = ఇటనుండియే (అనఁగా నావలననే), ప్రాప్తశ్రీః - ప్రాప్త = పొందఁబడిన - శ్రీః = అభ్యుదయము కలవాఁడయిన, స దైత్యః = ఆయసురుఁడు, ఇత ఏవ = నావలన నె, క్షయం = నాశమును, న అర్హాతి = పొందఁదగఁడు, (ఏలనఁగా), విష వృక్షః అపి = విసపుఁ జెట్టయినను, సంవర్ధ్య = పెంచి, స్వయం = తానే, ఛేత్తుం = నఱుకుటకు, అసాంప్రతమ్ = తగినదిగాదు

తా.—ఆదైత్యునికి నేనే యీయభ్యుదయము నొసంగినవాఁడను, కావున, నేనే వానిని నాశము సేయుట సరి గాదు, ఏలనఁగా, విసపుఁజెట్టు నయినను తాను పెంచి తాను కొట్టివైవఁ గూడదు

వ్యా — ఇత ఇతి.—ఇతో మత్త ఏవ, ప్రాప్తశ్రీ ర్లబ్ధోదయః, స దైత్య స్తారకాసుర, ఇతో మత్త ఏవ, క్షయం నాశం, నార్హతి, తథా హి, అస్యో వృక్ష స్తావ దాస్తామ్, విషస్య వృక్షో విషవృక్షోఽపి, సంవర్ధ్య కుతశ్చి త్కారణా త్సమ్య గ్వర్ధయిత్వా, స్వయం ఛేత్తు, మసాంప్రత మనర్హః * అసాంప్రత మిత్య నేన నిపాతే నాభిహితత్వా ద్వృక్ష ఇతి ద్వితీయాన్తో న భవతి - అనభిహితే కర్మణి ద్వితీయాభిధానాత్ - య థాఽఽహ వామనః— 'నిపాతే నా ప్యభిహితే కర్మణి న విభక్తిః పరిగణనస్య ప్రాయికత్వాత్' ఇతి.

వృతం తే నేద మేవ ప్రా జ్మయా చాస్మై ప్రతిశ్రుతం,
వరేణ శమితం లోకా నలం దగ్ధుం హి త త్తపః. 56

టీక.—ప్రాక్ = పూర్వము, తేన = వానిచేత, ఇదమ్ ఏవ = ఇది యే (ఈచెప్పఁబోవునదియే), వృతం = కోరఁబడినది, మయా చ = నాచేతను, అస్మై = ఇతనికి, ప్రతిశ్రుతమ్ = ప్రతిజ్ఞ సేయఁబడినది ; లోకాన్ = లోకములను, దగ్ధుం = కాల్చుటకు, అలం = సమర్థ మయినట్టి, తత్ తపః = వాని తపస్సు, వరేణ = వరదానముచేత, శమితం హి = ఆర్పఁబడినది సుమా.

తా.—పూర్వము నన్ను వాఁడు ఈచెప్పఁబోవుచావునే వేఁడుకొనెను, నేనును వానికి దానినే వర మిచ్చితిని, లోకములనెల్ల కాల్ప సమర్థ మయి యున్న వానితపస్సును ఆవరముచేత ఆర్పితిని.

వ్యా.—వృత మితి—ప్రా క్పూర్వం, తే నాసురే, ణేద మేవ దేవై రవధ్యత్వ మేవ, వృతం ప్రార్థితమ్, మయా, చాస్మై తారకాయ, ప్రతి శ్రుతం ప్రతిజ్ఞాతమ్ * ప్రత్యాఙ్భ్యాం శ్రువః పూర్వస్య కర్తా' ఇతి సంప్రదానత్వా చ్చతుర్థీ. క ర్తవ్యం చైత ది త్యాహ—లోకా న్దగ్ధు, మలం శక్తం * 'పర్యాప్తి వచనే ష్వలమర్థేషు ' ఇతి తుము

స్ప్రత్యయః, తస్య తపస్తత్తపో, వరేణ వరదానేన, శమితం హి - మ యేతి శేషః.

సంయుగే సాంయుగీనం త ముద్యన్తం ప్రసహేత కః,
అంశా దృతే నిషిక్తస్య నీలలోహితరేతసః ? 57

టీక —సంయుగే = యుద్ధములో, ఉద్యన్తం = పూనికసేయుచున్న, సాంయుగీనం = యుద్ధమందు నేర్పరియయిన, తం = వానిని, నిషిక్తస్య = (ఏదే నొకక్షేత్రమందు) నిషేకింపఁబడిన, నీ...సః— నీలలోహిత = శివునియొక్క - రేతసః = శుక్రముయొక్క, అంశాత్ ఋతే = భాగము తప్ప, కః = (అన్యుఁడు) ఎవఁడు, ప్రసహేత = ఓడించును.

తా —యుద్ధమునకు కడంగిన యాయుద్ధకుశలుని, శివవీర్యాంశసంభూతుఁడు తప్ప మఱి యెవ్వఁడును ఓడింప నేరఁడు.

వ్యా.—సంయుగ ఇతి.—సంయుగే యుద్ధే, ఉద్యన్తం వ్యాప్రియమాణమ్, సంయుగే సాధుం సాంయుగీనమ్ * 'ప్రతిజనాదిభ్యః ఖఞ్' ఇతి ఖఞ్ప్రత్యయః, తం తారకం, నిషిక్తస్య క్వచిత్ క్షేత్రే క్షరితస్య - వి 'నీలః కణ్ఠే లోహితశ్చ కేశే ష్విత నీలలోహిత ఇతి పురాణమ్' ఇతి స్వామీ - తస్య నీలలోహితస్య ధూర్జటేః, రేతసః శుక్రస్య, అంశా దృతేఽంశం వినా, ఽన్యః కః, ప్రసహేత, అభిభవేత్ * 'ప్రసహన మభిభవే' ఇతి వృత్తికారః.

కథ మసావీదృక్ శక్తి రిత్యాహ—

స హి దేవః పరం జ్యోతి స్తమఃపారే వ్యవస్థితమ్,
పరిచ్ఛిన్నప్రభావర్ద్ధి ర్న మయా న చ విష్ణునా. 58

టీక.—సః దేవః = ఆ దేవుఁడు, త...రే—తమః = తమోగుణముయొక్క - పారే = అవలిగట్టున, వ్యవస్థితం = నెలకొనియున్న, పరం జ్యోతిః హి = పరమాత్మ గదా, (వాఁడునవే), మయా = నాచేతను, విష్ణునా = విష్ణుదేవునిచేతను, ప...ర్ద్ధిః— పరిచ్ఛిన్న = ఎఱుంగఁబడిన - ప్రభావ = మహిమయొక్క - ఋద్ధిః = అతిశయము కలవాఁడు, న = కాఁడు.

తా.—ఆ దేవుఁడు తమోగుణాతీతుఁడయిన పరమాత్మ సుమా. ఆయనయొక్క మహిమాతిశయమును నేనును గనిపట్ట నేరనైతిని, విష్ణుదేవుఁడును కనిపట్ట నేరఁడాయెను.

వ్యా.—స ఇతి—స దేవో నీలలోహిత, స్తమసః - పారే పరతో-వ్యవస్థితం తమోగుణాతీతం, పరం జ్యోతిః పరమాత్మా హి, అత ఏవ మయా, పరిచ్ఛిన్న ప్రభావర్ధి రవగాఢ మహిమాతిశయో, న భవతి, తథా విష్ణునా చ న, అత స్తస్యాసాధ్యం నాస్తీ త్యర్థః.

సంప్రతి తదంశోత్పత్తా వుపాయం దర్శయతి.—

ఉమారూపేణ తే యూయం సంయమ స్తిమితం మనః
శంభో ర్యతధ్వ మాక్రష్టు మయస్కా న్తేన లోహవత్. 59

టీక — తే = (అకార్యార్థులయిన,) యూయం = మీరు, సం... తం— సంయమి = సమాధియందు - స్తిమితం = నిశ్చలమయియున్న, శంభోః మనః = శివుని మనస్సును, ఉ...ణ—ఉమా = పార్వతియొక్క - రూపేణ = సౌందర్యముచేత, అయస్కాన్తేన = సూదంటురాతిచేత, లోహవత్ = ఇనుమునుంబోలె, ఆక్రష్టుం = లాఁచుటకు యతధ్వమ్ = కడంగుఁడు

తా —కావునమీరు మీకుకార్య సిద్ధి కలుగుటకై యిట్లు చేయుఁడు.—సమాధి యందు నిలుకడ నొందియున్న యాపరమశివుని మనస్సును సూదంటురాతితో ఇనుమును ఆకర్షించునట్లుగా పార్వతీసౌందర్యముతో ఆకర్షింపుఁడు.

వ్యా.— ఉమేతి — తే కార్యార్థినో యూయం, సంయమ స్తిమితం సమాధి నిశ్చలం, శంభో ర్మన, ఉమారూపే ణోమాసౌన్ద ర్యేణ -

ని 'రూపం స్వభావే సౌన్ద ర్యే నాణకే పశుశబ్దయోః
గ్రన్థావృత్తౌ నాటకాదా వాకార శ్లోకయో రపి ' ఇతి విశ్వః,

అయస్కా న్తేన మణి విశేషేణ * 'కస్కాదిషు చ' ఇతి సకారః, లోహవ దయోధాతు మివ * 'తేన తుల్యం క్రియా చేద్వతిః' ఇతి వతిప్రత్యయో మృగ్యః, ఆక్రష్టు మాహర్తుం, యతధ్వ ముద్యుక్తాభవత.

న చ గత్యన్తరమ స్తీ త్యాహ—

ఉభే ఏవ క్షమే వోఢు ముభయో ర్బీజ మాహితం,
సా వా శంభో స్తదీయా వా మూర్తి ర్జల మయీ మమ 60

టీక.—ఉభయోః=మాయిరువురయొక్క, ఆహితం=నిషిక్తమయిన, వీర్యం=శుక్రమును, వోఢుం = వహించుటకు, సా వా = ఆయుమ, శంభోః = శివునివీర్యమునువహించుటకును, తదీయా = ఆయన దైన, జలమయీ = నీటిరూపమున నున్న, మూర్తిర్వా= మూర్తి మమ = నావీర్యమును భరించుటకును, ఉభే ఏవ = ఇరువు రే, క్షమే=సమర్థలు

తా.—మే మిరువురమును నిషేకించునట్టి వీర్యమును భరించుటకు ఇరువురే సమర్థులు; శంభునివీర్యమును భరించుటకు ఆమెయు, నావీర్యమును భరించుటకు ఆయన యొక్క మూర్తిభేదమయిన జలంబును

వ్యా.—ఉభే ఇతి.—ఉభయోః శంభోర్మమ, చాహితం నిషిక్తం, బీజం తేజో, వోఢుం సోఢుం, సా వామా, శంభోరష్టమూర్తేః, స్త్స్యేయం తదీయా, జలమయీ మూర్తిర్వా మమ, ఉభే ఏవ క్షమే, న తృతీయే త్యర్థః - వా శబ్దో ద్వ్యర్థేన త్వన్యార్థేః, ఏత దేవోదాహృత్యేత్థ మేవ వ్యాఖ్యాతం గణవ్యాఖ్యానే

అత్ర దీపకాలంకారః - ప్రాకరణికయో రుమామహేశ్వరయో రప్రాకరణికయో ర్బ్రహ్మజలమూర్త్యో శ్చౌపమ్యస్య గమ్యత్వాత్, య థాహ భోజరాజః— 'ప్రస్తుతానామ ప్రస్తుతానాం చౌపమ్యస్య గమ్యత్వే దీపకమ్' ఇతి, న చేయం తుల్యయోగితా తస్యాః కేవలప్రస్తుతవిషయత్వేన కేవలాప్రస్తుతవిషయత్వేన చోక్తానా దితి

త స్యాత్మా శితికణ్ఠస్య సైనాపత్య ముపేత్య వః
మోక్ష్యతే సురబన్దీనాం వేణీ ర్వీర్యవిభూతిభిః. 61

టీక.—తస్య = ఆశివునియొక్క, ఆత్మా = పుత్త్రుఁడు, వః = మీకు, సైనాపత్యం = దళవాయితనమును, ఉపేత్య = పొంది, వీ...భిః— వీర్య = శౌర్యము యొక్క - విభూతిభిః = సంపదలచేత, సురబన్దీనాం = చెఱగొనఁబడిన వేల్పుచానల యొక్క, వేణీః = జడలను, మోక్ష్యతే = విప్పును.

తా.—ఆపరమశివుని పుత్త్రుఁడు మీకు సేనాపతియై తారకాసురుని పోర సంహరించును. అంతట వానిచెఱంబడి సంస్కారహీనములై యున్నందున జడలుకట్టిపోయిన సురాంగనల కేశపాశములను మీరు విప్పి సంస్కరించి సుఖముందురు.

వ్యా.—త స్యేతి —తస్య, శితికణ్ఠ స్యాష్టమూర్తేః, రాత్మా, పుత్త్ర ఇ త్యర్థః - వి. 'ఆత్మా వై పుత్త్రనామాఽసి' ఇతి శ్రుతేః, వో యుష్మాకం, సేనాపతే ర్భావః సైనాపత్యమ్ * 'పత్యన్తపురోహితాదిభ్యో యక్' ఇతి యక్ప్రత్యయః, ఉపేత్య ప్రాప్య, వీర్యవిభూతిభిః శౌర్యసంపత్తిభిః, సురబన్దీనాం వేణీ, ర్మోక్ష్యతే విస్రంసయిష్యతి, తారకాసురం హనిష్య తీతి భావః.

ఇతి వ్యాహృత్య విబుధా న్విశ్వయోని స్తిరోదధే;
మన స్యాహిత కర్తవ్యా స్తేఽపి దేవా దివం యయుః. 62

టీక.—విశ్వయోనిః - విశ్వ = ప్రపంచమునకు - యోనిః = కారణభూతుఁడయినబ్రహ్మదేవుఁడు, విబుధాన్ = సురలనుగూర్చి, ఇతి = పైఁజెప్పినప్రకారము, వ్యా

వ్యాహృత్య = పలికి, తిరోదధే=అంతర్ధానముపొందెను; తే దేవాః అపి = ఆ వేల్పులును, మనసి = మనస్సులో, ఆ...వ్యాః—ఆహిత = ఉంపఁబడిన - కర్తవ్యాః = ఉద్యమముగలవారయి, దివం = స్వర్గమునకు, యయుః = ఏఁగిరి.

తా.—ఇట్లు సురలకు పలికి బ్రహ్మదేవుఁడు అంతర్ధాన మాయెను. సురలును చేయ వలసినపనిని మనస్సులో నుద్దేశించుకొని స్వర్గమునకుం బోయిరి.

వ్యా.—ఇతీతి.—విశ్వస్య- యోనిః కారణమ్-ని. 'యోనిః స్త్రీణాం భగస్థానే కారణే తామ్రికే పణే' ఇతి వైజయన్తీ, విబుధాన్ సురాన్, ఇతి, వ్యాహృత్యాభిధాయ, తిరోదధేఽన్తర్హితవాన్, తే దేవా అపి, మనస్యాహితం కర్తవ్యం యైస్తే తథోక్తాః సన్తో, దివం స్వర్గం, యయుః ప్రాపుః.

తత్ర నిశ్చిత్య కందర్ప మగమత్ పాకశాసనః
మనసా కార్యసంసిద్ధౌ త్వరాద్విగుణరంహసా. 63

టీక.—పా...నః—పాక = పాకుఁడనునసురునియొక్క - శాసనః = శత్రువయిన యింద్రుఁడు, తత్ర = హరునిచిత్తమును ఆకర్షించు కార్యమునకు, కన్దర్పం = మన్మథుని, (సాధకునిగా), నిశ్చిత్య = నిశ్చయించుకొని, కా...ద్ధౌ—కార్య = పనియొక్క - సిద్ధౌ = నెఱవేఱుటవిషయమై, త్వ...సా—త్వరా = తొందరచేత - ద్విగుణ = రెండుమడుంగులయిన - రంహసా = వడిగలదైన, మనసా = మనస్సుతో - అగమత్ = పోయెను - (తలఁచెను)

తా.— శివచిత్తమును ఆకర్షించుటకు సాధకుఁడు మన్మథుఁడనినిశ్చయించుకొన్నవాఁడై ఇంద్రుఁడు ఎప్పుడెప్పుడు కార్యము సిద్ధించునా అనుతొందరచేత వడియినుమడించినమనస్సుతో నతనిని తలఁచుకొనెను

వ్యా.— తత్రేతి.— పాకో నామ కశ్చిదసుర - స్తస్య శాసన ఇన్ద్రః, స్తత్ర హరచిత్తాకర్షణకృత్యే, కందర్పం నిశ్చిత్య - సాధకత్వేనేతి శేషః, కార్యసంసిద్ధౌ, త్వరయాత్సుక్యేన - ద్వౌ గుణౌ, యస్య త - ద్విగుణం ద్విరావృత్తం - రంహో వేగో - యస్య తేన తథోక్తేన- ని. 'గుణస్త్వావృత్తి శబ్దాదిజ్యేన్ద్రియాముఖ్య తన్తుషు' ఇతి వైజయన్తీ, మనసాఽగమత్ సస్మారే త్యర్థః * గమే ర్లుఙ్, ఇదిత్వాచ్చ్లేరఙాదేశః.

అథ స లలితయోషిద్భ్రూలతాచారుశృఙ్గం
రతివలయపదాఙ్కే చాప మాసజ్య కణ్ఠే,
సహచరమధుహస్తన్యస్తచూతాఙ్కురాస్త్రః
శతమఖ ముపతస్థే ప్రాఞ్జలిః పుష్పధన్వా. 64

టీక.—అథ = స్మరించిన వెంటనే, సః = ఆ (స్మరింపఁబడిన), పుష్పధన్వా = పూవిల్తుఁడు, ల...ఙ్గం—లలిత = అందగత్తె యయిన - యోషిత్ = చెలువయొక్క - భ్రూలతా = కనుబొమ తీఁగలవలె - చారు = సొంపయిన - శృఙ్గం = కొప్పులుగలిగి నట్టి, చాపం = వింటిని, ర...జ్కే—రతి = (తన భార్యయయిన) రతీ దేవియొక్క - వలయపద = గాజులతావులు - అఙ్కే = గుఱుతుగాఁగలదైన, కణ్ఠే = మెడమీఁద, ఆసజ్య = తగిలించి,స...స్త్రః— సహచర = చెలికాఁడయిన - మధు = వసంతుని యొక్క - హస్త = చేతియందు - న్యస్త = ఉంపఁబడిన - చూతాఙ్కుర = మావిమొగ్గ యనెడు - అస్త్రః = బాణము కలవాఁడయి, ప్రాఞ్జలిః = కేలుమోడ్పు కావించినవాఁడై, శతమఖం = నూఱుజన్నముల వానిని (అనఁగా ఇంద్రుని), ఉపతస్థే = కలసికొనెను.

తా.—అట్లు ఇంద్రుఁడు తలంపఁగానే, పూవిల్తుఁడును, నిరంతరము రతీదేవిచేతి గాజులు ఒత్తుకొనుటచే మచ్చలు వడియున్న బుజమునకు తనవిల్లు తగిలించుకొని, తన మావిమొగ్గబాణమును తనతో వచ్చుచున్న తనచెలికాఁడయిన వసంతునిచేత నిడికొని, వచ్చి, కేలుదోయి ఘటించి, ఇంద్రునిం గలసికొనెను.

అ థేతి.— అథ స్మరణానన్తరమ్, స స్మృత ఇత్యర్థః, పుష్పం ధనుర్యస్య స పుష్పధన్వా కామః * 'వా సంజ్ఞాయామ్' ఇత్యనఙ్, ని. 'లలితం త్రిషు సున్దరమ్' ఇత్యమరః - లలితాయాః సున్దర్యా-యోషితో-భ్రువౌ లతే ఇవ- చారుణీ- శృఙ్గే కోటీ- యస్య తత్తథోక్తం చాపమ్, రతిః స్మరప్రియా - ని 'రతిః స్మరప్రియా' ఇత్యమరః- తస్యా - వలయపదాని కఙ్కణస్థానా - న్యఙ్కశ్చిహ్నం యస్య స తథోక్తే కణ్ఠ, ఆసజ్య లగయిత్వా, చాపకణ్ఠవిశేషణాభ్యాం శృఙ్గారైకనిధే స్త్రిభువనైకవీరస్య శృఙ్గారవీరోపకరణేషు తుల్యరసత్వం వ్యజ్యతే, సహచరస్య సఖ్యు-ర్మధో ర్వసన్తస్య- హస్తే న్యస్తం చూతాఙ్కుర మే వాస్త్రం యస్య స తథోక్తః, ప్రాఞ్జలిః కృతాఞ్జలిః సన్, శతమఖ మిన్ద్ర, ముపతస్థే సంగతవాన్ * సంగతికరణాద్ధాత్మ నేపదమ్.

అత్ర స్వభావోక్తిః - 'స్వభావోక్తి రసౌ చారు యథావద్వస్తువర్ణనమ్' ఇతి. మాలినీవృత్త మేతత్ - 'ననమయయయుతేయం మాలినీ భోగిలోకైః' ఇతి లక్షణాత్.

ఇతి శ్రీ మహామహోపాధ్యాయ కోలాచల మల్లినాథసూరి విరచితయా
సంజీవనీసమాఖ్యయా వ్యాఖ్యయా సమేతః శ్రీకాలిదాసకృతౌ
కుమారసంభవే మహాకావ్యే బ్రహ్మసాక్షాత్కారో నామ
ద్వితీయః సర్గః.

శ్రీ

కుమారసంభవే

తృతీయః సర్గః.

తస్మిన్ మఘోన స్త్రిదశాన్ విహాయ
సహస్ర మక్ష్ణాం యుగపత్ పపాత,
ప్రయోజనాపేక్షితయా ప్రభూణాం
ప్రాయ శ్చలం గౌరవ మాశ్రితేషు. 1

టీక.—మఘోనః = ఇంద్రునియొక్క, అక్ష్ణాం = కన్నులయొక్క-సహస్రం= వేయి (వేయి కన్నులును), త్రిదశాన్ = దేవతలను, విహాయ = వదలి, తస్మిన్=ఆతని మీఁద (మన్మథునిమీఁద), యుగపత్ = ఒక్కమ్మడిని, పపాత = పడెను; ప్రాయః= తఱుచుగా, ప్రభూణామ్ = దొరలకు, ఆశ్రితేషు = సేవకులయందు, గౌరవమ్ = ఆదరము, ప్ర...యా - ప్రయోజన = కార్యమును - అపేక్షితయా = కోరుటచే (కార్యమును బట్టి), చలమ్ = నిలుకడలేనిది

తా.— మదనుఁడు రాఁగానే ఇంద్రుఁడు కడమవేల్పులను చూచుట మాని వేయికన్నులతోను ఆతనిని అత్యంతాదరముతోఁ గాంచెను. చిరపరిచితులను పెక్కురను వేల్పులను మాని ఇతనియందే ఇంత పక్షపాతము చూపుట యుక్తమా యనిన - ప్రభువులు ప్రాయికముగా కార్యమునుబట్టి సేవకులందు ఆదరమును మార్చుచుందురుగదా.

వ్యా —తస్మిన్నితి — మఘోన ఇన్ద్ర స్యాక్ష్ణాం సహస్రం, త్రిరావృత్తా దశ పరిమాణ మేషా మితి త్రిదశాన్ దేవాన్ *'సంఖ్యయావ్యయాసన్నాదూరాధికసంఖ్యాః సంఖ్యేయే' ఇతి బహువ్రీహిః * 'బహువ్రీహౌ సంఖ్యేయే -' ఇతి డచ్ప్రత్యయః *ఉక్తార్థత్వాత్ సుచో నివృత్తిః, విహాయ త్యక్త్వా, తస్మిన్ కామే, యుగపత్ పపాత, సహస్రేణాక్షిభి రద్రాక్షీ దిత్యాదరాతిశయోక్తిః, నను సుచిరపరిచితానేకసుర పరిత్యాగేన భగవతో మహేన్ద్రస్య కథ మకాణ్డే తస్మిన్నేకస్మిన్ పక్షపాత ఇత్యాశఙ్క్యార్థాన్తరం న్యస్యతి - ప్రాయో భూమ్నా, ప్రభూణాం, మాశ్రితేషు సేవకేషు విషయే, గౌరవ మాదరః, ప్రయోజనాపేక్షితయా కార్యార్థిత్వేన హేతునా, చలం చఞ్చలమ్, ఫలతన్త్రాః ప్రభవో న తు గుణతన్త్రా ఇతి భావః.

స వాసవే నాసనసన్నికృష్ట
మితో నిషీ దేతి విసృష్టభూమిః
భర్తుః ప్రసాదం ప్రతిగృహ్యా మూర్ధ్నా
వక్తుం మిథః ప్రాక్రమ తైవ మేనమ్ 2

టీక.—సః = ఆతఁడు (కాముఁడు), వాసవేన = ఇంద్రునిచేత, ఆ...ష్టమ్ = ఆసన = (తన) సింహాసనమునకు - సన్నికృష్టమ్ = చేర్పుగా, ఇతః = ఇచ్చట, నిషీద = కూర్చుండుము, ఇతి = అని, వి...మిః - విసృష్ట = విడువఁబడిన - భూమిః = చోటుగలవాఁడై, భర్తుః = ఏలినవానియొక్క, ప్రసాదమ్ = అనుగ్రహమును, మూర్ధ్నా = ఔదలచేత, ప్రతినన్ద్య = గౌరవించి, మిథః = ఏకాంతమున, ఏనమ్ = ఇంద్రునితో, ఏవం = ఈచెప్పఁబోవుతీరున, వక్తుం = పలుకుటకు, ప్రాక్రమత = తొడంగెను.

తా.—ఆతనికి ఇంద్రుఁడు తన సింహాసనముప్రక్కనే 'ఇట కూర్చుండుము' అని చోటొసంగెను. మన్మథుఁడు ఆయనుగ్రహముచేత తనకుం గలిగిన సంతోషమును శిరోనతిచేతం దెలుపుకొన్నవాఁడై, ఏకాంతముగా ఇంద్రునితో నిట్లు వక్కాణింపం దొడంగెను.

వ్యా —స ఇతి.— స కామో, వాసవే నేన్ద్రేణాసనస్య సింహాసనస్య - సంనికృష్టం సంనిహిత-మాసన సంనికృష్టం యథా తథా * శేషషష్ఠ్యాఽయం సమాసః-కృద్యోగలక్షణయా తు న * 'న లోకావ్యయనిష్ఠాఖలర్థతృనామ్' ఇతి షష్ఠీనిషేధాత్, ఇతో నిషీ దే హోపవి శేతి, విసృష్టభూమి ర్దత్తావకాశః సన్, భర్తుః స్వామినః, ప్రసాద మనుగ్రహం, మూర్ధ్నా, ప్రతినన్ద్య సంభావ్య, మిథో రహసి - ని 'మిథోఽన్యోన్యం రహ స్యపి' ఇ త్యమరః, ఏన మిన్ద్రి, మేవం వక్ష్యమాణప్రకారేణ, వక్తుం, ప్రాక్రమ తోపక్రాన్తవాన్ * 'ప్రోపాభ్యాం సమర్థాభ్యామ్' ఇ త్యాత్మనేపదమ్.

ఆజ్ఞాపయ జ్ఞాతవిశేష పుంసాం
లోకేషు యత్ తే కరణీయ మస్తి?
అనుగ్రహం సంస్మరణప్రవృత్త
మిచ్ఛామి సంవర్ధితు మాజ్ఞయా తే 3

టీక.—(హే = అయ్యా), పుంసాం = పురుషులయొక్క - జ్ఞాతవిశేష = జ్ఞాత = ఎఱుఁగఁబడిన - విశేష = సారముగలవాఁడా - (పురుషులయొక్క సారము నెఱిఁగినవాఁడా అనుట), లోకేషు = లోకములలో, తే = నీకు, యత్ = ఏది, కరణీయం = చేయవలసినది, అస్తి = కలదో, (తత్ = దానిని), ఆజ్ఞాపయ = ఆనతిమ్ము, సం...త్తం—

సంస్మరణ = (నీవు నన్ను) తలంచుటచే - ప్రవృత్తం = పుట్టిన, తే = నీయొక్క, అనుగ్రహం = ప్రసాదమును, ఆజ్ఞాయా=ఆనతిచేత, సంవర్ధితమ్ = వృద్ధినొందిన దానినిగా, ఇచ్ఛామి = కోరుచున్నాను.

తా.—పురుషులయొక్క సారము నెఱింగినవాఁడా, ఏలోకములో నీకు ఏపని చేయవలసియున్నదో ఆజ్ఞాపింపుము; స్మరించుటచే నా కొనర్చిన యీయనుగ్రహమును పనిగొనుటచే వృద్ధి నొందింపుము

వ్యా.— ఆజ్ఞాప యేతి — హే పుంసాం, జ్ఞాతవిశేష జ్ఞాతసార - జ్ఞాతపుంవిశేషే త్యర్థః * సాపేక్షత్వేఽపి గమకత్వాత్ సమాసః, ఆజ్ఞాపయ-త దితి శేషః* ఉత్తరవాక్యే య చ్ఛబ్దప్రయోగా న్న పూర్వవాక్యే తచ్ఛబ్దప్రయోగనిర్బన్ధః, కిం త దిత్యాహ - లోకేషు, తే తవ, యత్, కరణీయం కర్తవ్య, మ స్తి; సంస్మరణేన - ప్రవృత్త ముత్పన్నం, తే త, వానుగ్రహం ప్రసాద, మాజ్ఞయా నియోగేన, సంవర్ధితం వృద్ధిం గమిత మిచ్ఛామి - సంస్మరణకృత మనుగ్రహం కేనచి న్నియోగేన వర్ధయ - క్వచిత్ కర్మణి నియుఙ్క్ష్వే త్యర్థః - అన్యథా మే నా స్తి పరితోష ఇతి భావః, తుమున్నర్థపారే ణిజర్థే యత్నః కార్యః.

న చ మే కిఞ్చి దసాధ్య మ స్తీ త్యాహ.—

కే నాభ్యసూయా పదకాఙ్క్షిణా తే నితాన్తదీర్ఘై ర్జనితా తపోభిః?
యావ ద్భవ త్యాహితసాయకస్య మత్కార్ముక స్యాస్య నిదేశవర్తీ 4

టీక.—ప...ణా—పద = (నీ) యధికారమును - కాఙ్క్షిణా = కోరునట్టి, కేన = ఎవనిచేత, ని...ర్ఘైః—నితాన్త = మిక్కిలి - దీర్ఘైః = గొప్పవైన, తపోభిః = తపస్సులచేత, తే = నీకు, అభ్యసూయా = ఈసు, జనితా = పుట్టింపఁబడినది, (వానిని పేర్కొనుము అని శేషము), యావత్ = ఎందులకనఁగా, సః = వాఁడు, ఆ...స్య—ఆహిత = తొడుగఁబడిన - సాయకస్య = బాణముకలదైన, అస్య మత్ కార్ముకస్య = ఈ నా వింటికి, ని...ర్తీ— నిదేశ = మ్రోల - వర్తీ = ఉండువాఁడు, స్యాత్ = అగును.

తా.—ఎవఁడేని నీపదముకై యుగ్రతపస్సులు చేయుచూ నీకు ఈసు కలిగించినాఁడా? చెప్పుము, క్షణములో వానిని, నాములికికి గుఱిచేసి, తపస్సులు మాన్పించి, స్త్రీలతగులములోఁ గూల్చెదను.

వ్యా.— కే నేతి.— పదకాఙ్క్షిణా స్వారాజ్యకామేన, కేన పుంసా, నితాన్త దీర్ఘై రతిప్రభూతై, స్తపోభి, స్తే త, వాభ్యసూ యేర్ష్యా, జనితా - తం బ్రూహీతి శేషః, కి మర్థమ్ - యావ ద్యతః, స భవ ద్వ్యా, హితసాయకస్య సంహితబాణ,

స్యాస్య మత్కార్ముకస్య, నిదేశే వర్తత ఇతి నిదేశవర్త్యాజ్ఞావశో, భవతి - అవిలమ్బే నైవ భవిష్యతీ త్యర్థః * 'వర్తమానసామీప్యే వర్తమానవద్వా' ఇతి లట్.

సంప్రతి చతుర్వర్గే మోక్ష మధికృత్యాహ.—

అసమ్మతః క స్తవ ముక్తిమార్గం పునర్భవక్లేశభయాత్ ప్రపన్నః?
బద్ధ శ్చిరం తిష్ఠతు సున్దరీణాం ఆరేచితభ్రూచతురైః కటాక్షైః. 5

టీక.—తవ = నీకు, అసమ్మతః = అంగీకృతుఁడు కానివాఁడు, కః = ఎవఁడు, పు...త్—పునర్భవ = పునర్జన్మమందలి - క్లేశ = దుఃఖములవలని - భయాత్ = వెఱపుచేత, ముక్తిమార్గం = మోక్షపుదారిని, ప్రపన్నః = అవలంబించినవాఁడు, (వానిని పేర్కొనుము - ఏలయన), (సోఽపి = వాఁడును), ఆ...రైః—ఆరేచిత = ఒకటొకటిగా త్రిప్పఁబడిన - భ్రూ = కనుబొమలచేత - చతురైః = చదురుగలవైన, సున్దరీణాం = అందగత్తెలయొక్క, కటాక్షైః = కడకంటిచూపులచేత, బద్ధః = కట్టఁబడినవాఁడై, చిరం = చాలకాలము, తిష్ఠతు = ఉండునుగాక.

తా.—నీవు ఒప్పక యెవఁడేని ఈసంసారమందలి జన్మజరామరణాది దుఃఖపరంపరకు వెఱచి మోక్షమార్గమును అవలంబించినాఁడా? వానిని పేర్కొనుము; ఈక్షణములో అందగత్తియలయొక్క చదురుతోడి కడకంటి చూపులతో వానిని చిరకాలము కట్టివైచెదను.

వ్యా.— అసమ్మత ఇతి.— త, వాసమ్మతః కః, పునర్భవః పునరుత్పత్తిః - సంసార ఇతి యావత్ - తత్ర యే క్లేశా జన్మజరామరణాదయ - స్తేభ్యో భయాత్, ముక్తిమార్గం ప్రపన్న, స్తం, వద, యతః సోఽ, ప్యారేచితాభి రేకైకశో వివర్తితాభి - ర్భ్రూభి శ్చతురైః సున్దరీణాం కటాక్షై, ర్బద్ధ శ్చిరం తిష్ఠతు; ఆరేచితలక్షణం తు -

వి. 'స్యా ద్భ్రువో ర్లలితా క్షేపా దేకస్యా ఏవ రేచితమ్,
తయో ర్మూలసముత్క్షేపం కౌటిల్యా ద్భ్రుకుటిం విదుః' ఇతి.

ధర్మార్థా వధికృత్యాహ.—

అధ్యాపిత స్యోశనసాఽపి నీతిం ప్రయుక్తరాగప్రణిధి ర్ద్విష స్తే
క స్యార్థధర్మౌ వద పీడయామి సిన్ధో స్తటా వోఘ ఇవ ప్రవృద్ధః? 6

టీక.—ఉశనసా = శుక్రునిచేత, నీతిమ్ = నయమును, అధ్యాపితస్య అపి= నేర్పఁబడినవాని కైనను, తే ద్విషః = నీపగవానికి, కస్య = ఎవనికి, అర్థధర్మౌ = అర్థమును ధర్మమును, ప్ర...ధిః—ప్రయుక్త = ప్రయోగింపఁబడిన - రాగ = విషయాభి

లూపయనెడు - ప్రణిధిః = దూతగలవాఁడనై, ప్రవృద్ధః = పెరిఁగిన, ఓఘః = ప్రవాహము, సిన్ధోః = ఏటియొక్క, తటౌ ఇవ=ఒడ్డులనుం బోలె, పీడయామి - బాధింపవలయునో, వద = చెప్పుము.

తా.--నీపగవాఁ డెవఁడేని అసురుఁడా? వాఁ డెవఁడో చెప్పుము. సాక్షాచ్ఛుక్రాచార్యులవలన నీతివిద్య నేర్చినవాఁ డయినను నా ధాకకు నిలువలేఁడు. వానిహృదయములో విషయాభిలాష నుత్పాదించెను. అది, వెల్లిపొడిచినప్రవాహము ఒడ్డులను కోసి ఏటిని రూపుమాపినట్లు, వానియర్థధర్మములను నాశముచేసి వానిం గూల్చును.

వ్యా —అధ్యాపిత స్యేతి — ఉశనసా శుక్రేణ, నీతిం నీతిశాస్త్రం, మధ్యాపితస్యాపి - అపిశబ్దా చ్ఛుక్రశిష్యాణా మప్రధృష్యత్వం గమ్యతే * 'గతిబుద్ధి -' ఇత్యాదినా ద్వికర్మకా దిఙ్ ధాతో ర్ణ్యన్తాత్ ప్రధానే కర్మణి క్తః * 'అప్రధానే దుహాదీనాం ణ్యన్తే కర్తు శ్చ కర్మణః' ఇతి వచనాత్, తే ద్విష స్తవ శత్రోః, క స్యార్థధర్మౌ, ప్రయుక్తః ప్రహితో - రాగో విషయాభిలాష ఏవ - ప్రణిధి ర్దూతో -యేన సోఽహమ్- ని. 'ప్రణిధిః ప్రార్థనే చరే' ఇతి యాదవః, ప్రవృద్ధ, ఓఘః ప్రవాహః, సిన్ధో ర్నద్యా, స్తటా వివ పీడయామి వద

కామ మధికృ త్యాహ.—

కా మేకపత్నీవ్రతదుఃఖశీలాం లోలం మన శ్చారుతయా ప్రవిష్టాం
నితమ్బినీ మిచ్ఛసి ముక్తలజ్జాం కణ్ఠే స్వయంగ్రాహనిషక్తబాహుమ్.7

టీక.—ఏ...లాం—ఏక = ఒక్కఁడే - పత్నీ = పతిగలదానియొక్క - వ్రత = నియమముచేత - దుఃఖశీలాం = దుఃఖస్వభావముకలదియు, చారుతయా = (అమెయొక్క) సౌందర్యముచేత, లోలం = సతృష్ణమయిన, మనః = (నీ)మనస్సును, ప్రవిష్టాం = చొచ్చినదియు, (అగు), కాం నితమ్బినీం = ఏ రమణిని, ముక్తలజ్జాం - ముక్త = వదలిన - లజ్జాం=సిగ్గుగలదై, కణ్ఠే = (నీ)మెడయందు, స్వ...హుం - స్వయం గ్రాహ = స్వయముగా పైకొనుదానినిగాను - నిషక్త = తగిలింపఁబడిన - బాహుమ్ = భుజములు కలదానినిగాను, ఇచ్ఛసి = కోరుచున్నావు.

తా.—ఎవతెనేని పాతివ్రత్యభంగమున కోర్వక కుములుచుండుదానిని తదీయసౌందర్యమునకు వలచితివా? చెప్పుము ఆసుందరి క్షణములో లజ్జ విడిచి తానే పయికొని నీమెడయందు తనబాహువులు తగిలించి కౌఁగిలించునట్లు చేసెదను.

వ్యా.— కా మితి.— ఏకః పతి ర్యస్యాః సైకపత్నీ పతివ్రతా * 'నిత్యం సపత్న్యాదిషు' ఇతి జీప్ - తస్యా వ్రతం పాతివ్రత్యం - తేన - దుఃఖశీలాం దుఃఖస్వభావామ్ - దృఢవ్రతా మి త్యర్థః - ని. 'శీలం స్వభావే సద్వృత్తే' ఇ త్యమరః,

చారుతయా సున్దరత్వేన హేతునా, లోలం, మన స్త్వచ్చిత్తం, ప్రవిష్టాం, కాం, నిత మ్బినీం నారీం, ముక్తలజ్జాం సతీం, కణ్ఠే, స్వయంగ్రాహనిషక్తబాహుమ్ - స్వయం గృ హ్ణా తీతి స్వయంగ్రాహో * 'విభాషా గ్రహః' ఇతి ణప్రత్యయః - న చ జలచర ఏవ గ్రాహ ఇతి నియమః - జలచరే గ్రాహ ఏ వేతి నియమా దితి - స్వయంగ్రాహో చ సా నిషక్తబాహు శ్చ తాం తధాభూతా, మిచ్ఛసి - త్వదర్థేఽ పతివ్రతా మపి వ్రతా ద్భ్రంశయిష్యా మీ త్యర్థః; ఏత చ్చేన్ద్రస్య పారదారికత్వా దుక్తమ్ - తధా చ శ్రుతిః— 'అహల్యాయై జారః' ఇతి

త్రివిధా నాయికా - స్వకీయా పరకీయా సాధారణీ చేతి - తత్ర పరకీయాం ప్ర త్యుక్తమ్ - ఇతరే ప్ర త్యాహ —

కయాఽసి కామిన్ సురతాపరాధాత్
పాదానతః కోపనయాఽవధూతః ?
తస్యాః కరిష్యామి దృఢానుతాపం
ప్రవాళశయ్యాశరణం శరీరమ్ 8

టీక.—(హే) కామిన్ = (ఓయి) కాముకుఁడా, సు...ధాత్—సురత = రతిక్రీడయందు - అపరాధాత్ = తప్పిదముచేత (ఇతరకాంతను కూడుటచేత), పా... తః—పాద = అడుగులకు - ఆనతః=ఎఱఁగినవాడవయి, కోపనయా = కోపస్వభావు రాలయిన, కయా = ఎవతెచేత, అవధూతఃఅసి = తిరస్కరింపఁబడినాఁడవు, తస్యాః= ఆమెయొక్క, శరీరం = దేహమును, దృ...పం—దృఢ = గాఢమయిన - అనుతాపం= పశ్చాత్తాపము గలదానినిగాను, ప్ర...ణం—ప్రవాళ = చివుళ్లయొక్క - శయ్యా = సెజ్జయే - శరణం = రక్షకముగాఁగలదానినిగాను, కరిష్యామి = చేసెదను

తా.—ఓయికాముకుఁడా, వేఱుకాంతను బొందితి వని కోపగించి యెవతెయేని 'మన్నింపు మ'ని నీవు పాదములంద్రెళ్లినను మన్నింపక తిరస్కరించినదా? ఆమెయొక్క శరీరమును గాఢంపుఁబశ్చాత్తాపము నొందించి తచ్ఛాంతికై చిగుళ్లసెజ్జపై పొరలించెదను.

వ్యా.—క యేతి —హే కామిన్ కాముక, సురతాపరాధాత్ అన్యాసఙ్గా ది త్యర్థః, పాదానతః ప్రణతః సన్, కోపనయా కోపశీలయా, కయా స్త్రియా, అవ ధూత స్తిరస్కృతో, ఽసి, తస్యాః శరీరం, దృఢానుతాపం గాఢపశ్చాత్తాప, మత ఏవ, ప్రవాలశయ్యాశరణం కరిష్యా మీతి.

ప్రసీద విశ్రామ్యతు వీర వజ్రం
శరై ర్మదీయైః కతమః సురారిః

బిభేతు మోఘీకృతబాహువీర్యః
స్త్రీభ్యోఽపి కోపస్ఫురితాధరాభ్యః? 9

టీక.—(హే) వీర = ఓశూరుఁడా, ప్రసీద= దయగలుగుము, వజ్రం = వజ్రాయుధము, విశ్రామ్యతు = విశ్రమించును గాక, మదీయైః = నావైన, శరైః = బాణములచేత, మో...ర్యః—మోఘీకృత = వమ్ముగాఁజేయబడిన - బాహువీర్యః = భుజబలముగలవాఁడు, కతమః సురారిః= (దైత్యదానవాదులలో) ఏసురవైరి, కో...భ్యః—కోప = కినుకచేత - స్ఫురిత = అదరిన - అధరాభ్యః= మోవిగలవారగు, స్త్రీభ్యః= ఇంతులకు సయితము, బిభేతు = వెఱచును గాక

తా —ఓవీరుఁడా, నీవజ్రాయుధమునకు పనిపెట్టవలదు. దైత్యదానవాదులలో ఎవఁడు ఇపుడు నీకు ద్వేష్యుఁ డయినాఁడో చెప్పుము; నాబాణములచేత వానిబాహుపరాక్రమము నెడలించి, వానిని మహావీరునికి నీకు అన నేల, అలుకచేత నదరుచున్న కెమ్మోవిగలయింతులకు సయితము వెఱచునట్లు చేసెదను

వ్యా.—ప్రసీ దేతి.— హే వీర, ప్రసీద ప్రసన్నో భవ, వజ్రం కులిశం, విశ్రామ్యతు - ఉదాస్తామి త్యర్థః, మదీయైః శరైః, మోఘీకృతబాహువీర్యో విఫలీకృతభుజశక్తిః, కతమో దైత్యదానవాదిషు యః కశ్చన - సురారిః * 'వా బహూనాం జాతిపరిప్రశ్నే డతమచ్' ఇతి డతమచ్ప్రత్యయః, కోపేన స్ఫురితాధరాభ్యః స్త్రీభ్యోఽపి బిభేతు - కిము వక్తవ్యం పుమ్భ్య ఇ త్యర్థః - సకృద్భీతః సర్వతో బిభేతీతి భావః * 'భీత్రార్థానాం భయహేతుః' ఇ త్యపాదానత్వాత్ పఞ్చమీ

తవ ప్రసాదాత్ కుసుమాయుధోఽపి
సహాయ మేకం మధు మేవ లబ్ధ్వా
కుర్యాం హర స్యాపి పినాకపాణేః
ధైర్యచ్యుతిం; కే మమ ధన్వినోఽన్యే? 10

టీక —(వెక్కుమాటలేల), తవ = నీయొక్క, ప్రసాదాత్ = అనుగ్రహమువలంజేసి, కుసుమ ఆయుధః అపి = (అతిదుర్బలములయిన) పువ్వులు పోటుముట్లుగాఁ గలవాఁడ నయ్యును, ఏకం మధుమ్ ఏవ = ఒక్క వసంతుని మాత్రము, సహాయం = తోడు, లబ్ధ్వా = పొంది, పి...ణేః—పినాక = అజగవధనుస్సు (లేక - త్రిశూలము) - పాణేః = చేతఁగలవాఁడయిన, హరస్య అపి = (సంహారకుఁడగు) శర్వునికి సయితము, ధై...తిం— ధైర్య = మతినిబ్బరముయొక్క - చ్యుతిం = నాశమును, కుర్యామ్ = చేసెదను, అన్యే ధన్వినః = కడమవిలుకాండ్రు, మమ కే = నాకు ఏపాటి.

తా.—వే యేల, నీదయ చల్లగా నున్న, నేను కేవలదుర్బలము లగుపూవులువిల తోనే, వసంతుని ఒక్కనిమాత్రము తోడుగాఁ గొని, త్రిశూలధారియు సంహారకుఁడు నగు నీశ్వరునికి సయితము మనఃస్థైర్య మెడలించెదను, కడమ విలుకాండ్రు నాకు ఏమాత్రము?

వ్యా.—త వేతి — కిం బహునా, తవ, ప్రసాదా దనుగ్రహాత్, కుసుమాయుధో ఽ ప్యతిదుర్బలాస్త్రో ఽ పి, మధు, మేకం, మధుం వసన్త మేవ, సహాయం లబ్ధ్వా, పినాకః పాణౌ యస్య స పినాకపాణిః * 'ప్రహరణార్థేభ్యః పరే నిష్ఠాసప్తమ్యౌ'-తస్య, హర స్యాపి - హరః పినాకీ చే త్యతిదారుణ ఇతి భావః, ధైర్యచ్యుతిం, ధైర్యహానిం, కుర్యామ్ కర్తుం శక్నుయా మి త్యర్థః * 'శకి లిఙ్ చ' ఇతి శక్యార్థే లిఙ్, అన్యే, ధన్వినః ధనుర్భృతో, మమ, కే న కేఽపీ త్యర్థః - కింశబ్దః కుత్సాయామ్ - ని. 'కుత్సా ప్రశ్న వితర్కేషు క్షేపే కింశబ్ద ఇష్యతే' ఇతి శాశ్వతః.

అ థోరుదేశాద వతార్య పాద
మాక్రాన్తి సంభావితపాదపీఠం
సంకల్పితార్థే వివృతాత్మశ క్తి
మాఖణ్డలః కామ మిదం బభాషే 11

టీక.—అథ = (మదనుఁ డిట్లు పలికిన) యనంతరము, ఆఖణ్డలః = ఇంద్రుఁడు, ఊరుదేశాత్ = తొడ ప్రదేశమునుండి, పాదమ్, = (తన) చరణమును, ఆ...రం - ఆక్రాన్తి = ఆక్రమణముచేత - సంభావిత = గౌరవింపఁబడిన - పాదపీఠమ్ = కాలిపీఁట కలుగునట్లుగా, అవతార్య = దింపి, సం...ర్థే - సంకల్పిత = ఉద్దేశింపఁబడిన - అర్థే = కార్యమువిషయమున, వి...క్తిం - వివృత = ప్రకటింపఁబడిన - ఆత్మ = తనయొక్క - శక్తిం = సామర్థ్యము గలవాఁడయిన, కామమ్ = మన్మథునితో, ఇదం = ఈ మాటను, బభాషే = వాక్రుచ్చెను

తా.— మన్మథుఁ డిట్లు పలుకఁగా నే, ఇంద్రుఁడు, తనతొడమీఁద నుంచుకొనియున్న తన పాదమును తీసి పాదపీఠముపై నుంచుకొని, తా నుద్దేశించిన కార్యమగు శివచిత్తాకర్షణమునకే శక్తిమంతుఁడ వని చెప్పుకొన్న మదనునితో నిట్లు వక్కాణించెను.

వ్యా.—అ థేతి.— అథ స్మరవాక్యశ్రవణానన్తర, మాఖణ్డలః ప్రహసాత్కు, ఊరుదేశాత్ పాద, మాక్రాన్త్యాఽఽక్రమణేన - సంభావితం పాదపీఠం యస్మిం స్త ద్యథా తథా, ఽవతార్య, సంకల్పితార్థే హరచిత్తాకర్షణరూపే విషయే, వివృతాత్మశక్తిం 'కుర్యాం హర స్యాపి -' ఇ త్యాదినా ప్రకటీకృతస్వసామర్థ్యం, కామం స్మర, మిదం వక్ష్యమాణం, బభాషే

సర్వం సఖే త్వ య్యుపపన్న మేత
దుభే మ మా స్త్రే కులిశం భవాం శ్చ
వజ్రం తపోవీర్యమహత్సు కుణ్ఠం,
త్వం సర్వతో గామి చ సాధకం చ. 12

టీక.— (హే) సఖే = (ఓ) చెలికాఁడా, ఏతత్ సర్వమ్ = ఇది యంతయు, త్వయి = నీయందు, ఉపపన్నమ్ ఏవ = సిద్ధమే, మమ=నాకు, కులిశం = వజ్రాయుధ మును, భవాం శ్చ = నీవు ను, ఉభే అస్త్రే=ఇరువురును అస్త్రములు, (అందు), వజ్రం= వజ్రాయుధము, త...త్సు - తపః = తపస్సుయొక్క - వీర్య = బలముచేత - మహ త్సు = గొప్పవారైనవారియందు, కుణ్ఠం = మందము, త్వం = నీవు, సర్వతః = అందఱ మీఁదను-గామి = ప్రసరించునట్టియు, సాధకం చ = సాధించునట్టియు, అస్త్రమ్ = అస్త్రమవు.

తా.—మిత్త్రమా, నీ వన్న దంతయు నిశ్చయమే. వజ్రమును నీవును నాకు రెండు కైదువులు ; కాని, రెంటిలోను వజ్రము తపోబలము కలవారిమీఁదికి ప్రసరింపఁజాలదు; నీ వన్నచో ఎల్లవారిమీఁదికిని ప్రసరింతువు, సాధింతువు.

వ్యా.— సర్వ మితి.— హే సఖే - సఖే ఇతి సంబోధనం గౌరవార్థమ్, సర్వ మేత త్త్వయ్యుపపన్నం సిద్ధమ్, మమ, కులిశం వజ్రం, భవాం శ్చోభే అస్త్రే, తత్ర వజ్రం, తపోవీర్యేణ తపోబలేన - మహత్సు ప్రబలేషు, కుణ్ఠం ప్రతిబద్ధప్రసరమ్, త్వ మస్త్రం సర్వతో గామి చ సాధకం చ - తాపసే ష్వ ప్యకుణ్ఠ మి త్యర్థః.

అవైమి తే సార, మతః ఖలు త్వాం
కార్యే గురు ణ్యాత్మసమం నియోక్ష్యే,
వ్యాదిశ్యతే భూధరతా మవేక్ష్య
కృష్ణేన దేహోద్వహనాయ శేషః. 13

టీక.—తే సారం = నీ బలమును, అవైమి = ఎఱుఁగుదును, అతః ఖలు=కావున నే, ఆ...మమ్ - ఆత్మ = నాతో - సమం = తుల్యుఁడవయిన నిన్ను, గురుణి = గొప్ప దైన, కార్యే = పనిలో, నియోక్ష్యే = నియమించెదను, (అది యెట్లన్న), కృష్ణేన= విష్ణుమూర్తిచేత, భూధరతామ్ = భూమిని మోచువాఁ డగుటను, అవేక్ష్య = చూచి, శేషః= పాపఱేఁడు, దే...య - దేహ = (తన)శరీరమును - ఉద్వహనాయ=మోచు టకు, వ్యాదిశ్యతే = నియోగింపఁబడుచున్నాఁడు.

తా.—నీబలము నేనెఱుంగుదును, కావుననే నాకు సమానమయినవానిని నిన్ను ఈ పనికి నియోగించుచున్నాను. సారమును పరికించియేఁగదా ఎందును పనిగొందురు శేషుని విష్ణుమూర్తి భూమిని మోచువానినిగా పరికించి తనకు శయ్యగా పని గొను చున్నాఁడు.

వ్యా.—అవైమీతి.— హే సఖే, తే, సారం బల, మహమేమి వేద్మి, అతః ఖల్వత ఏ, వాత్మసమం మత్తుల్యం, త్వాం, గురుణి మహతి, కార్యే 'తస్మై హిమాద్రేః-' ఇతి వక్ష్యమాణే, నియోక్ష్యే * 'స్వరాద్యన్తోపసర్గా దితి వక్తవ్యమ్' ఇతి వార్తికా దాత్మనేపదనియమః, తథా హి - సారపరీక్షాపూర్వక ఏవ సర్వత్ర నియోగ ఇత్యాహ - కృష్ణేన విష్ణునా, ధర తీతి ధరః * పచాద్యచ్ - భువో ధరో భూధర స్తస్య భావ స్తత్తాం భూధరతామ్ భూధరణశక్తి మిత్యర్థః, అవేక్ష్య జ్ఞాత్వా, శేషః సర్పరాజో, దేహోద్వహనాయ స్వదేహ ముద్వోఢుమ్ * 'క్రియార్థోపపదస్య -' ఇత్యాదినా చతుర్థీ, వ్యాదిశ్యతే నియుజ్యతే, శేషశాయీ హి భగవాన్.

నియోగాఙ్గీకారం సిద్ధవత్ కర్తు మాహ.—

ఆశంసతా బాణగతిం వృషాఙ్కే
కార్యం త్వయా నః ప్రతిపన్నకల్పం,
నిబోధ యజ్ఞాంశభుజా మిదానీ
ముచ్చై ద్విషా మీప్సిత మేత దేవ. 14

టీక.—వృషాఙ్కే = శివునిమీఁదికి, బాణగతిం = బాణప్రసరమును, ఆశంసతా = చెప్పుచున్న, త్వయా = నీచేత, నః కార్యం = మా పని, ప్రతిపన్నకల్పం = పూనుకొనఁబడినట్లే (అయినది),(అది యెట్లనిన), ఇదానీమ్=ఇప్పుడు, ఉ...షాం—ఉచ్చైః= గొప్ప - ద్విషాం = శత్రువులుగలవారును, య.. జాం— యజ్ఞ = జన్నంపు - అంశ= హవిర్భాగములను - భుజాం = తినువారును (అగుదేవతలకు), ఈప్సితమ్ = కోరిక, ఏత దేవ=ఇది యే (హరునిమీఁద నీబాణప్రయోగమే), (అని), నిబోధ = ఎఱుఁగుము.

తా.—'హరుని మీఁది కేనియు బాణము ప్రయోగించెద' నని పలుకుటచే నీవు మాకార్యమును పూనుకొన్నవాఁడవే అయితివి, అది యెట్లనఁగా ఇప్పుడు దేవతలకు ప్రబలశత్రువులు పొసఁగి వారియజ్ఞహవిర్భాగములును హరించుచున్నారు, ఆకష్టము వారికి నీవు హరునిపై బాణము ప్రయోగించుటచేతనే తీఱఁగలదిగా నున్నది; కావున హరునిపై బాణము ప్రయోగించుటయే నిన్ను వారు కోరినకార్యమని యెఱుంగుము.

వ్యా.—ఆశంస తేతి — వృషాఙ్కే హరే, బాణగతిం బాణప్రసర, మాశంసతా

ధయతా - 'కుర్యాం హర స్యాపి పినాకపాణేః' ఇత్యాది నేతి శేషః, త్వయా, మా -స్మాకం, కార్యం, ప్రతిపన్నకల్ప మఙ్గీకృతప్రాయమ్ * 'ఈష దసమాప్తౌ-' ఇత్యాదినా ల్పప్ప్రత్యయః, కథ మేత దత ఆహ.— ఇదానీ, ముచ్చైః రున్నతా - ద్విషో యేషాం తేషా ముచ్చైర్ద్విషాం, యజ్ఞాంశభుజాం దేవానామ్, ఏతేన ద్విషల్లుప్తయజ్ఞభాగత్వం నాచ్యతే, ఈప్సిత మాప్తు మిష్ట, మేత దేవ హరే బాణప్రయోగరూప మేవ, నిబోధ హారాయత్తం బుధ్య స్వే త్యర్థః * 'బుధ బోధనే' ఇతి ధాతో ర్లోట్. అత్ర 'ఆశంసతా ప్రార్థయమానేన' ఇతి పాఠవ్యాఖ్యాన మనాథవ్యాఖ్యానమ్ - ఆఙ్పూర్వయోః శాస్తిశంసత్యో రిచ్ఛార్థత్వే ఆత్మనేపదనియమాత్ - యాచ్ఞార్థత్వ స్యాప్రామాణికత్వాత్ - 'కుర్యాం హర స్యాపి -' ఇత్య త్రానయో రభావా దయోగా చ్చేతి.

కిం తత్ కార్యం, కథం వా తస్య హరాయత్తత్వం, కుతో వా మదపేక్షే, త్య త్రాహ.—

అమీ హి వీర్యప్రభవం భవస్య
జయాయ సేనాన్య ముశన్తి దేవాః,
స చ త్వదేకేషునిపాతసాధ్యో
బ్రహ్మాఙ్గభూ ర్బ్రహ్మణి యోజితాత్మా. 15

టీక.—హి = ఏలయనఁగా, అమీ దేవాః = ఈ వేల్పులు, జయాయ = గెలుపుకై, భవస్య = శివునియొక్క, వీర్యప్రభవం - వీర్య = తేజమే - ప్రభవం = కారణముగాఁగల - సేనాన్యం = సేనాపతిని, ఉశన్తి = కోరుచున్నారు, బ...భూః— బ్రహ్మ = సద్యోజాతాది మంత్రములకు - అఙ్గ = హృదయాది మంత్రములకు - భూః = స్థానమయి - (అనఁగా అంగన్యాసము చేసికొన్నవాఁడై), బ్రహ్మణి = తనతత్త్వమందు, యో...త్మా—యోజిత = కూర్పఁబడిన - ఆత్మా = చిత్తముగలవాఁడైన, సః చ = ఆశివుఁడును, త్వ...ధ్యః—త్వత్ = నీయొక్క - ఏక = ఒక్క - ఇషు = బాణముయొక్క - నిపాత = ఏటుచేత - సాధ్యః = లోఁగువాఁడు.

తా.—అది యెట్లనఁగా, ఈవేల్పులు తాము శత్రువుల గెల్చుటకై శివతేజస్సంభూతుని సేనాపతినిగా కోరుచున్నారు. ఆదేవుఁడు ఇపుడు సద్యోజాతాది మంత్రాంగన్యాసపూర్వకముగా ఆత్మధ్యాననిష్ఠుఁడై యున్నాఁడు. నీయొక్క యొక్కములికిదేటునకు లోఁగునేగాని, మఱి యెట్లును లోఁగువాఁడు గాఁడు.

వ్యా.— అమీ ఇతి.—హి యస్మా, దమీ దేవా, జయాయ శత్రుజయార్థం, భవస్య హరస్య, వీర్యప్రభవం తేజఃసంభూతం, సేనాన్యం సేనాపతిం, ఉశన్తి కామ

యన్తే * 'వశ కాన్తౌ' ఇతి ధాతోర్లట్, బ్రహ్మణాం సద్యోజాతాదిమన్త్రాణా - మఙ్గానాం హృదయాదిమన్త్రాణామ్ - భూః స్థానం బ్రహ్మాఙ్గభూః - కృతమన్త్రన్యాస ఇత్యర్థః, బ్రహ్మణి నిజతత్త్వే - ని. 'వేద స్తత్త్వం తపో బ్రహ్మ' ఇత్యుభయత్రాప్యమరః, యోజితాత్మా నియమితచిత్తః-మన్త్రన్యాసపూర్వకం బ్రహ్మ ధ్యాయన్నిత్యర్థః, స భవశ్చ, త్వదేకేషో స్తవైకబాణస్య - నిపాతేన సాధ్యః - అనన్యసాధ్యోఽయమస్మి న్నవసర ఇతి భావః.

తస్మై హిమాద్రేః ప్రయతాం తనూజాం
యతాత్మనే రోచయితుం యతస్వ
యోషిత్సు తద్వీర్యనిషేకభూమిః
సైవ క్షమే త్యాత్మభు వోపదిష్టమ్. 16

టీక.—య...నే—యత = కట్టఁబడిన - ఆత్మనే = చిత్తముఁగలవాఁడయిన, తస్మై = ఆశివునికి, ప్రయతాం = పరిశుద్ధురాలయిన, హిమాద్రేః = మంచుకొండయొక్క, తనూజాం = కూఁతును (పార్వతిని), రోచయితుం = ప్రియనుగాఁ జేయుటకు, యతస్వ = యత్నింపుము, యోషిత్సు = స్త్రీలలో, క్షమా = సమర్థురాలైన, త...మిః—తత్ = ఆ శివునియొక్క - వీర్య = తేజముయొక్క - నిషేక = క్షరణమునకు - భూమిః = క్షేత్రము, సా ఏవ = ఆపార్వతి యే, ఇతి = అని, ఆత్మభువా = బ్రహ్మచేత, ఉపదిష్టమ్ = చెప్పఁబడినది.

తా.—పవిత్రురాలయిన హిమవత్పుత్త్రిని పార్వతిని ఆదేవుఁడు కామించునట్లు యత్నింపుము, స్త్రీలలోపల ఆపరమశివుని తేజోనిషేకమును ధరించు సామర్థ్యముగలది ఆపార్వతియొక్కతె యే యని మాకు బ్రహ్మదేవుఁడు వచించినాఁడు.

వ్యా.—తస్మా ఇతి.— యతాత్మనే నియతచిత్తాయ, తస్మై భవాయ * 'రుచ్యర్థానాం ప్రీయమాణః' ఇతి సంప్రదానత్వా చ్చతుర్థీ, ప్రయతాం హిమాద్రే, స్తనూజాం పార్వతీం, రోచయితుం యతస్వ; భవితవ్యం చాత్ర పార్వత్యై వే త్యాహ.— యోషిత్సు స్త్రీషు మధ్యే * 'యతశ్చ నిర్ధారణమ్' ఇతి సప్తమీ, క్షమా శక్తా, తస్య హరస్య - వీర్యం రేత - స్తస్య - నిషేకః క్షరణం - తస్య - భూమిః క్షేత్రం, సా పార్వత్యే వే, త్యాత్మభువా బ్రహ్మ, ణోపదిష్టమ్ - 'ఉభే ఏవ క్షమే వోఢుమ్' ఇత్యాది సూక్త మి త్యర్థః.

సాఽపీదానీం సంనిక్ళ ప్తైవ త స్యే త్యాహ.—

గురో ర్నియోగా చ్చ నగేన్ద్రకన్యా
స్థాణుం తపస్యన్త మధిత్యకాయామ్
అన్వాస్త ఇ త్యప్సరసాం ముఖేభ్యః
శ్రుతం మయా మత్ప్రణిధిః సవర్గః 17

టీక.—నగేన్ద్రకన్యా = కొండలరాయనికూఁతురును, గురోః = తండ్రియొక్క, నియోగాత్ = పంపున, అధిత్యకాయాం = నెత్తమునందు, తపస్యన్తం = తపస్సుచేయుచున్న, స్థాణుమ్ = శివుని, అన్వాస్తే = కొలుచుచున్నది, ఇతి = అని, మయా = నాచేత, అప్సరసాం = అచ్చరలయొక్క, ముఖేభ్యః = నోరులవలన, శ్రుతం = వినఁబడినది; సః వర్గః = ఆ గణము, మత్ప్రణిధిః - మత్ = నాయొక్క - ప్రణధిః = వేగు.

తా.— ఈ యుద్యమమునకు అనుకూలముగా, ఇప్పుడు పార్వతియు తండ్రిపంపున ఆకొండనెత్తమునం దప మాచరించుచున్న పరమశివునిం గొలుచుచున్న దని నా వేగులయిన యచ్చరలు గని వచ్చి నాకుం దెలిపినారు

వ్యా.— గురో రితి.—నగేన్ద్రకన్యా పార్వతీ చ, గురోః పితు, ర్నియోగా చ్ఛాసనా, దధిత్యకాయాం హిమాద్రే రూర్ధ్వభూమౌ - ని 'భూమి రూర్ధ్వ మధిత్యకా' ఇ త్యమరః * 'ఉపాధిభ్యాం త్యక న్నాసన్నారూఢయోః' ఇతి త్యకన్ప్రత్యయః, తపస్యన్తం తప శ్చర న్తమ్ * 'కర్మణో రోమన్థతపోభ్యాం వర్తిచరోః' ఇతి క్యజ్ ప్రత్యయః - తతః శతృప్రత్యయః, స్థాణుం రుద్ర, మన్వాస్తే ఉపాస్త ఇ త్యర్థః, ఇ తీదం, మయాఽప్సరసాం ముఖేభ్యః శ్రుతమ్; న చైత దైతిహ్యమాత్ర మి త్యాహ .— స వర్గః సోఽప్సరసామ్, గణో, మత్ప్రణిధి ర్మమ గూఢచరః - ని. 'ప్రణిధిః ప్రార్థనే చరే' ఇతి యాదవః.

త ద్గచ్ఛ సిద్ధ్యై, కురు దేవకార్య,
మర్థోఽయ మర్థాన్తరభావ్య ఏవ,
అపేక్షతే ప్రత్యయ ముత్తమం త్వాం
బీజాఙ్కురః ప్రా గుదయా ది వామ్భః. 18

టీక.—తత్ = కావున, సిద్ధ్యై = (కార్యము) నెఱవేఱుటకై, గచ్ఛ = చనుము, దేవకార్యం = వేల్పుల ప్రయోజనమును, కురు = నెఱవేర్పుము, అయమ్ అర్థః = ఈ ప్రయోజనము, అ...వ్యః—అర్థాన్తర = (పార్వతీ సన్నిధాన రూపమయిన) - కా

రణాంతరముచేత - భావ్యః = సాధింపఁదగినది, (అయినను), బీజాఙ్కురః - బీజ = విత్తనముచే సాధ్యమగునట్టి - అఙ్కురః = మొలక, ఉదయాత్ = మొలచుటకు, ప్రాక్ = ముందు, అమ్బుః ఇవ = నీటిని బోలె, త్వామ్ = నిన్ను, ఉత్తమం = మే లయిన, ప్రత్యయం = కడపటికారణముగా, అపేక్షతే = కోరుచున్నది.

తా.—కావున దేవతలప్రయోజనము నెఱవేర్చుటకై లెమ్ము. శివచిత్తాకర్షణరూప మయిన యీ ప్రయోజనము మఱియొక కారణముచేత సిద్ధింపఁ దగినది, అది యేదనఁగా పార్వతీసాన్నిధ్యమే. అటయిన మఱి నాకడంక యేల యందువేని, లోకములో విత్తనము వలననే మొలక మొలవవలసిన దయినను మొలచుటకు ముందు నీరు కావలసియుండును గదా, అట్లే పార్వతీసాన్నిధ్యముచేతనే యీ ప్రయోజనము నెఱవేఱునదయినను కడ పటి యుత్తమకారణముగా నీబాణప్రయోగము కావలసి యున్నది.

వ్యా.—త దితి.—తత్ తస్మాత్, సిద్ధ్యై కార్యసిద్ధ్యర్థం, గచ్ఛ, దేవకార్యం కురు * ఆశిషి లోట్, అయ, మర్థః ప్రయోజన, మర్థాన్తరభావ్యః కారణాన్తరసాధ్య ఏవ, త చ్చ కారణాన్తరం పార్వతీసన్నిధాన మితి భావః -

ని. 'అర్థః ప్రకారే విషయే విత్తకారణ వస్తుషు,
అభిధేయే చ శబ్దానాం వృత్తౌ చాపి ప్రయోజనే' ఇతి విశ్వః,

తథాఽపి, బీజసాధ్యోఽఙ్కురో బీజాఙ్కుర, ఉదయా దుత్పత్తేః, ప్రా, గమ్బు ఇవ, త్వా, ముత్తమం ప్రత్యయం చరమం కారణం, మపేక్షతే - ని. 'ప్రత్యయోఽధీనశపథ జ్ఞానవిశ్వాసహేతుషు' ఇ త్యమరః, తస్మా దస్మి న్నర్థే తవ చరమసహకారిత్వా దనన్య సాధ్యోఽయ మర్థ ఇతి భావః.

తస్మిన్ సురాణాం విజయాభ్యుపాయే
తవైవ నామాస్త్రగతిః, కృతీ త్వమ్,
అ ప్యప్రసిద్ధం యశసే హి పుంసా
మనన్యసాధారణ మేవ కర్మ 19

టీక — సురాణాం = వేల్పులయొక్క, వి...యే—విజయ = గెలుపునకు, అభ్యుపాయే = ఉపాయభూతుఁడైన, తస్మిన్ = ఆ పరమశివునియెడ, అస్త్రగతిః= బాణప్రస్తారము, తవ ఏవ నామ = (కలుగునేని) నీకే కలిగెడిని, (అందువలన), త్వం = నీవు, కృతీ = ధన్యుఁడవు, (అట్లేగదా), అప్రసిద్ధమ్ అపి = ప్రఖ్యాతముకానిదైనను, అనన్యసాధారణమ్ ఏవ = ఇతరులకు శక్యము కానిదే అగునట్టి, కర్మ = చేఁత, పుం సాం = పురుషులకు, యశసే హి = కీర్తికొఱకుఁ గదా.

తా.—వేల్పులవిజయమునకు ఉపాయభూతుఁడయిన యీపరమేశ్వరునిమీఁద ప్రసరించునేని నీయొక్క నిబాణమే గదా ప్రసరించెడిని; నీవు ధన్యుఁడవయ్యా; లోకములో ఇతరులకు శక్యము గానిపని యప్రసిద్ధ మయినను కర్తకు కీర్తిం దెచ్చును, ఈవిషయములో నీపని ఇతరులకు అశక్యంబును ప్రసిద్ధంబును, గాన దాననగు కీర్తిం జెప్పవలయునా?

వ్యా.—తస్మి న్నితి.—సురాణాం, విజయాభ్యుపాయే జయ స్యోపాయభూతే, తస్మిన్ హరే, అస్త్రగతి రస్త్రప్రసర, స్త వైవ నామ - నా మేతి సంభావనాయామ్- అన్యేషాం తు సంభావ నాపి నా స్తీతి భావః, అత స్త్వం కృతీ కృత మ స్యా స్తీతి కృతీ కృతార్థః, తథా హి - అప్రసిద్ధ మ, ప్యనన్యసాధారణ మేవ కర్మ పుంసాం యశసే హి - ఇదం తు ప్రసిద్ధ మసాధారణం చే త్యతియశస్కర మితి భావః.

ప్రోత్సాహనార్థం స్తౌతి.—

సురాః సమభ్యర్థయితార ఏతే,
కార్యం త్రయాణా మపి విష్టపానామ్,
చాపేన తే కర్మ, న చాతిహింస్ర,
మహో బ తాసి స్పృహణీయవీర్యః 20

టీక.—ఏతే సురాః = వీరుగో వేల్పులు, సమభ్యర్థయితారః = (నిన్ను) వేఁడుకొనుచున్నవారు; కార్యం = (వేఁడిన) ప్రయోజనము, త్రయాణాం విష్టపానామ్ అపి = మూఁడులోకములదియు, కర్మ = (అందుకై చేయవలసిన) పని, తే చాపేన = నీవింటిచేత; అతి హింస్రం చ న = కడు క్రూరమునుం గాదు; అహో బత = అయ్యా, స్పృ... ర్యః—స్పృహణీయ = ఆశ్చర్యమయిన - వీర్యః = విక్రమము కలవాఁడవు, అసి = అయియున్నావు.

తా.—సామాన్యులు నిన్ను వేఁడుకొనుట గాదు, వేల్పులు నిన్ను వేఁడుకొనుచున్నారు; వేఁడినకార్యము అల్పము గాదు, మూఁడు లోకములవారిని రక్షించునట్టిది, నీవు చేయవలసినపనియు నీవింట సాధ్య మయి యున్నది, క్రూర మయిన పనియుం గాదు; అయ్యా, నీ విక్రమము ఆశ్చర్యముగా నున్నది.

వ్యా.—సురా ఇతి.—ఏతే సురాః, సమభ్యర్థయితారో యాచితారః, కార్యం ప్రయోజనం, త్రయాణాం విష్టపానా మపి సంబన్ధి సర్వలోకార్థ మి త్యర్థః, కర్మ, తే తవ, చాపేన - న త్వన్యే నేతి భావః, అతిహింస్ర మతిఘాతుకం చ న, అహో బత ఇతి సంబోధనే - ని. "అహో బ తానుకమ్పాయాం ఖేదే సంబోధనేఽపి చ" ఇతి విశ్వః, అథవా అహో ఆశ్చర్యే - బ తే త్యామన్త్రణే సంతోషే చేతి - 'బ తామ

స్త్రీణ సంతోష ఖే దానుక్రోశ విస్మయే' ఇతి విశ్వః, స్పృహణీయవీర్యోఽస్యాశ్చర్యవిక్రమోఽసి - ని 'ఆశ్చర్యం స్పృహణీయం చ' ఇతి నానార్థకోశః

మధు శ్చ తే మన్మథ సాహచర్యా దసా వనుక్తోఽపి సహాయ ఏవ;
సమీరణో నోదయితా భ వేతి వ్యాదిశ్యతే కేన హుతాశనస్య? 21

టీక.—(హే) మన్మథ = ఓమదనుఁడా, అసౌ మధుః చ = ఈ వసంతుఁ డన్ననో, తే = నీకు, సాహచర్యాత్ = సంగాతకాఁడగుటవలననే, అనుక్తః అపి = ప్రేరితుఁడుగాకయే, సహాయ ఏవ = తోడే, (అది సరియే గదా), సమీరణః = గాలి, హుతాశనస్య = అగ్నికి, నోదయితా = ప్రేరకుఁడవు, భవ = కమ్ము, ఇతి = అని, కేన = ఎవనిచేత, వ్యాదిశ్యతే = నియమింపఁబడును

తా.—ఓయి మదనుఁడా, ఈవసంతుఁ డన్ననో నీకు సావాసగాఁ డగుటచేత ఒకరిప్రేరణ అక్కఱ లేకయే తోడుగానే యుండువాఁడు; అగ్నిని ప్రేరింపు మని గాలికి ఒకరు చెప్పవలయునా? అట్లే మాయిరువురవిషయంబును

వ్యా—మధు రితి.—హే మన్మథ, అసౌ, మధు శ్చ వసన్తోఽపి, తే, సాహచర్యాత్ సహచరత్వా దే, వానుక్తోఽప్యప్రేరితోఽపి, సహాయః సహకా ర్యేవ, తథాహి - సమీరణో వాయు, హుతాశ స్యాగ్నే, ర్నోదయితా ప్రేరకో, భ వేతి, కేన వ్యాదిశ్యతే

అత్ర మధుసమీరణయో రుక్తి మన్తరేణ సహాయతాకరణం సామాన్యధర్మః, స చ వాక్యద్వయే వస్తుప్రతివస్తు భావేన పృథ జ్నిర్దిష్ట ఇతి ప్రతివస్తూపమాలంకారోఽయమ్, తదుక్తమ్-

'యత్ర సామాన్య నిర్దేశః, పృథగ్వాక్యద్వయే యది,
గమ్యౌపమ్యాశ్రితా సా స్యాత్ ప్రతివస్తూపమా మతా' ఇతి.

త థేతి శేషా మివ భర్తు రాజ్ఞా
మాదాయ మూర్ధ్నా మదనః ప్రతస్థే,
ఐరావతాస్ఫాలనకర్కశేన
హస్తేన పస్పర్శ తదఙ్గ మిన్ద్రః. 22

టీక.—తథా ఇతి = అట్లే అగుఁగాక అని, భర్తుః = దొరయొక్క, ఆజ్ఞాం = ఆనతిని, శేషామ్ ఇవ = అనుగ్రహముచేత ఇచ్చిన మాలికనుంబోలె, మూర్ధ్నా = శిరమున, ఆదాయ = గ్రహించి, మదనః = మన్మథుఁడు, ప్రతస్థే = తరలెను; ఇన్ద్రః =

వేల్పుఱేఁడు, ఐ...న—ఐరావత = దేవగజమును - ఆస్ఫాలన = (ప్రోత్సాహము కొఱకు) తాటించుటచేత - కర్కశేన = బిరుసెక్కిన, హస్తేన = చేతితో, తత్ అఙ్గం = ఆమదనుని దేహమును, పస్పర్శ = స్పృశించెను.

తా.—మదనుఁడు వల్లె యని దొరయానతిని అనుగ్రహదత్త మయిన పూదండ నుంబోలె శిరమున స్వీకరించి తరలఁగానే, దేవేంద్రుఁడు ఐరావతమును హెచ్చరికకై తాటించుటచే బిరుసెక్కిన తనచేతితో, ఆ మదనుని దేహమును ప్రీతిగౌరవార్థము పరామృశించెను.

వ్యా—త థేతి.—తథా స్త్వితి, భర్తుః స్వామినః, శేషా మివ ప్రసాదదత్తాం మాలా మివ - ని. 'ప్రసాదా న్నిజనిర్మాల్యదానే శే షేతి కీర్తితా' ఇతి విశ్వః, 'మాల్యా క్షతాదిదానే స్త్రీ శేషా' ఇతి వైజయన్తీకేశవా, ఆజ్ఞాం, మూర్ధ్నాఽఽదాయ శిరసా గృహీత్వా, మదనః ప్రతస్థే * 'సమవప్రవిభ్యః స్థః' ఇత్యాత్మనేపదమ్, ఇన్ద్రః, ఐరావతాస్ఫాలనేన ప్రోత్సాహనార్థేన తాడనేన, కర్కశేన పరుషేణ, హస్తేన, తదఙ్గం మదనదేహం, పస్పర్శ, హస్తస్పర్శేన సంభావయామా సే త్యర్థః

'శేషా మివాజ్ఞామ్' ఇ త్యత్ర సాధకబాధక ప్రమాణాభావా దుపమోత్ప్రేక్షయోః సందేహసంకర ఇతి, యది భర్త్రా శేషాఽపి దత్తా తదా తా మాజ్ఞా మి వే త్యుపమా, అథ న దత్తా తర్హి శేషాత్వేనోత్ప్రేక్షితా, శేషాదానం తు సందిగ్ధ మితి.

స మాధవే నాభిమతేన సఖ్యా రత్యా చ సాశఙ్కమనుప్రయాతః
అఙ్గవ్యయప్రార్థితకార్యసిద్ధిః స్థాణ్వాశ్రమం హైమవతం జగామ.23

టీక.—సః = మదనుఁడు, అభిమతేన = ఇష్టుఁడయిన, సఖ్యా = చెలికాఁడగు, మాధవేన = ఆమనితోను, రత్యా = (తనభార్యయగు) రతీదేవితోను, సాశఙ్కం = (కష్టము సంభవించె నను) భయముతో, అనుప్రయాతః సన్ = వెంబడింపఁబడినవాఁడై, అ...ద్ధిః—అఙ్గ = దేహముయొక్క - వ్యయ = నాశముచేతనయినను - ప్రార్థిత = కోరఁబడిన - కార్య = దేవప్రయోజనముయొక్క - సిద్ధిః = నెఱవేఱుట కలవాఁడై, హైమవతం = హిమవంతమందలి, స్థా. .మం—స్థాణు = మహేశ్వరుని యొక్క - ఆశ్రమం = మనికికి (తపోవనమునకు), జగామ = పోయెను.

తా.—'ఏమి కష్టము సంభవించినది!' అని దిగులుపడుచు వసంతుఁడును రతీదేవియు వెంట రాఁగా, 'తనదేహము చదిసినను చదియుఁగాక, ప్రాణము పోయినను పోవుఁగాక, ఈదేవకార్యమును సాధించెదను' అని నిశ్చయించుకొన్నవాఁడై మదనుఁడు ఆహిమవంతమందలి పరమేశ్వరాశ్రమమునకుం జనియెను

వ్యా.— సేతి.— స మదనః, అభిమతేన ప్రియేణ, సఖ్యా సుహృదా, మాధవేన వసన్తేన, రత్యా స్వదేవ్యా చ, సాశఙ్కం సంకట మాపతిత మితి సభయా, మనుప్రయాతః సన్, తథాఽఙ్గస్య వ్యయే నాపి - ప్రార్థితా కార్యసిద్ధిర్యేన స తథోక్తః - శరీరస్య వ్యయేఽపి సర్వథా దేవకార్యం సాధయిష్యా మీతి కృతనిశ్చయః స న్నిత్యర్థః, హైమవతం హిమవతి భవమ్, స్థాణో రుద్ర, స్యాశ్రమం జగామ

తస్మిన్ వనే సంయమినాం మునీనాం
తపస్సమాధేః ప్రతికూలవర్తీ
సంకల్పయోనే రభిమానభూత
మాత్మాన మాధాయ మధు ర్జజృమ్భే. 24

టీక —తస్మిన్ వనే = ఆస్థాణ్వాశ్రమమందు, సంయమినాం = సమాధినిష్ఠులయిన, మునీనాం = తాపసులయొక్క, తపసః = తపస్సునకు, ప్ర .. ర్తీ—ప్రతికూల= విరోధముగా - వర్తీ = వర్తించువాఁడయిన, మధుః = వసంతుఁడు, సంకల్పయోనేః= మన్మథునియొక్క, అభిమానభూతం = గర్వకారణమయిన, ఆత్మానమ్ = నిజస్వరూపమును, ఆధాయ = నెలకొల్పి, జజృమ్భే = ఆవిర్భవించెను.

తా.—అంతట, ఆతపోవనమందు సమాధినిష్ఠులయిన తాపసులయైకాగ్ర్యమునకు ప్రతికూలముగా వసంతుఁడు మదనునిగర్వమునకు కారణమయిన నిజస్వరూపమును ధరించినవాఁడై వసంతధర్మములను ప్రవర్తిల్లఁ జేసెను.

వ్యా.—తస్మి న్నితి —తస్మిన్ వనే స్థాణ్వాశ్రమే, సంయమినాం సమాధిమతామ్, మునీనాం, తపసః - సమాధే రేకాగ్రతాయాః, ప్రతికూలం వర్తత ఇతి ప్రతికూలవర్తీ విరోధీ, మధు ర్వసన్తః, సంకల్పయోనే ర్మనోభవ, స్యాభిమానభూతం గర్వహేతుభూత మి త్యర్థః - కార్యకారణయో రభేదోపచారః, ఆత్మానం నిజస్వరూపమాధాయ సంనిధాయ, జజృమ్భే ప్రాదుర్బభూవ - వసన్తధర్మాన్ ప్రవర్తయామాసే త్యర్థః

వసన్తధర్మా నాహ.—

కుబేరగుప్తాం దిశ ముష్ణరశ్మౌ గన్తుం ప్రవృత్తే సమయం విలఙ్ఘ్య
దిగ్దక్షిణా గన్ధవహం ముఖేన వ్యలీకనిశ్వాస మి వోత్ససర్జ. 25

టీక.—ఉష్ణరశ్మౌ = సూర్యుఁడు, (సాహసికుఁ డయిన నాయకుఁ డనియు),

సమయం = (దక్షిణాయన)కాలమును (సంగమ కాలము ననియు), విలఙ్ఘ్య = అతిక్రమించి, కు ..ప్తాం—కుబేర = ధనపతిచేత - గుప్తాం= పాలింపఁ బడినదైన - (కుత్సితదేహుఁడైన యొకా నొకనిచేత సుంచుకొనఁబడినదైన అనియు), దిశం = ఉత్తర దిక్కును (ఒకానొక నాయికను అనియు), గన్తుం = పోవుటకు (సంగమించుటకు అనియు), ప్రవృత్తే సతి = కడంగఁగా, దక్షిణా దిక్ = దక్షిణ దిక్కు (దాక్షిణ్యవతి యగు నాయికయు) ముఖేన = అగ్రభాగముచేత (ముఖముచేతను), గన్ధవహం గాలిని, వ్య...వ— వ్యళీక = దుఃఖముచేతనయిన - నిశ్వాసమ్ ఇవ = నిట్టూర్పునుం బోలె, ఉత్ససర్జ = ప్రవర్తింపఁజేసెను

తా —అంతట, ఉత్తరాయణము వచ్చుటయు మలయమారుతము వీవం దొడంగుటయు నెట్లొప్పారెనో వర్ణించుచున్నాఁడు.— సూర్యుఁడు దక్షిణాయన కాలమును అతిక్రమించి కుబేరపాలిత యయిన యుత్తరదిక్కునకు చనఁ దొడంగఁగానే, దక్షిణదిక్కు తన యగ్రభాగమునుండి మలయమారుతమును ప్రేరణచేసిన దాయెను. అది— సాహసికుఁ డయిననాయకుఁడు సంగమకాలము నతిక్రమించి ఎవనిచేతనో కుత్సిత దేహునిచేత నుంచుకొనఁబడిన యొకానొక తెం గలయఁ బోఁగడంగఁగా ఆసాహసికుని దాక్షిణ్యవంతురా లగుటచేత నాయిక ఏమియు పలుకక తన దుఃఖమును నిట్టూర్పులచేత వెల్లడి చేయుట ఎట్లుండునో—అట్లుండెను

వ్యా —కుబే రేతి — ఉష్ణరశ్మౌ సూర్యే - సాహసికే చ నాయకే, సమయం దక్షిణాయనకాలం - సఙ్గమకాలం చ, విలఙ్ఘ్యాకాణ్డే వ్యతిక్రమ్య, కుబేరగుప్తాం ధనపతిపాలితాం - కుత్సితశరీరేణ కేనచి ద్రక్షితాం చ - దిశ ముదీచీం - స్త్రీలిఙ్గాక్షిప్తాం కాఞ్చి న్నాయికాం చ, గన్తుం చలితుం - సఙ్గన్తుం చ, ప్రవృత్తే సతి, దక్షిణా దిక్ - దాక్షిణ్యవతీ నాయికా చ, ముఖే నాగ్రభాగేన- వక్త్రేణ చ, వహ తీతి వహః * పచాద్యచ్ - గన్ధస్య వహం గన్ధవహ మనిలం, వ్యళీకేన దుఃఖేన - నిశ్వాస స్తం వ్యళీకనిశ్వాస మివ - ని 'దుఃఖే వైలక్ష్యే వ్యళీక మప్రియాకార్యవస్తునోః' ఇతి వైజయన్తీ, ఉత్ససర్జ ప్రవర్తయామాస, స్వభర్తరి సమయోల్లఙ్ఘనేన పరాఙ్గనాసంగతౌ ప్రవృత్తే సతి స్త్రియో దాక్షిణ్యా దకిఞ్చిద్వదా దుఃఖా న్నిశ్వస న్తీతి భావః, ఉత్తరాయణే సతి మలయానిలాః ప్రవృత్తా ఇతి వాక్యార్థః

అత్రోత్ప్రేక్షాలంకారః, న చ సమాసోక్తి రే వేయ ముత్ప్రేక్షానుప్రవి ష్టేతి శఙ్కితవ్యమ్ - కేవలవిశేషణసామర్థ్యా దే వాప్రస్తుతప్రతీతౌ సోత్తిష్ఠతే-అత్ర తు దక్షిణేతి విశేష్యసామర్థ్యా దపి నాయికా ప్రతీయతే న చ శ్లేష ఏవ ప్రకృతాప్రకృతవిషయ-ఉభయశ్లేషే. శ్లిష్టవిశేష్యానఙ్గీకారాత్, తస్మా చ్ఛబ్దశక్తిమూలోఽయం ధ్వనిః - స చ వ్యళీకనిశ్వాసరూపచేతనధర్మసంభావనార్థం దక్షిణస్యా దిశో నాయికయా సహాభేద

మాసాదయ న్న భేదలక్షణాతిశయో క్త్యుపజీవినీం నిశ్వాస మి వేతి వాచ్యోత్ప్రేక్షాం నిర్వహ తీతి వాచ్యసిద్ధ్యఙ్గభూత ఇ త్యుత్ప్రేక్షామః.

అసూత సద్యః కుసుమా న్యశోకః స్కన్ధాత్ ప్రభృ త్యేవ సపల్లవాని,
పాదేన నాపైక్షత సున్దరీణాం సంపర్క మాశిఞ్జితనూపురేణ. 26

టీక.—అశోకః = అశోకవృక్షము, సద్యః=వెంటనే, స్కన్ధాత్ ప్రభృతి ఏవ= బోదె మొదలుకొని యే, సపల్లవాని= చిగుళ్లతోఁ గూడుకొన్నట్టి, కుసుమాని = పువ్వులను, అసూత = పూచెను , ఆ...ణ— ఆశిఞ్జిత = శబ్దించుచున్న - నూపురేణ = అందెలుగలదైన, సున్దరీణాం = అందగత్తెలయొక్క, పాదేన = అడుగుతో, సంపర్కం = తాఁకుడును, నా అపైక్షత = కోర గాయెను.

తా.—వెంటనే అశోకములు చిగిర్చి పూచినవి; సుందరుల ప్రోఁగుచున్న యందియలతోడి యడుగులతాపు అనెడు దోహదము అనావశ్యక మయినది.

వ్యా — అసూ తేతి.—అశోకో వృక్షవిశేషః, సద్యః, స్కన్ధాత్ ప్రకాణ్డాత్, ప్రభృ త్యేవ స్కన్ధా దార భ్యే త్యర్థః * భాష్యకారవచనాత్ ప్రభృతియోగే పఞ్చమీతి కైయటః - భాష్యం చ 'మూలాత్ ప్రభృ త్యగ్రా ద్వృక్షం స్తువ న్తి' ఇతి - 'కార్తిక్యాః ప్రభృ త్యాగ్రహాయణో మాసః' ఇత్యాది, సపల్లవాని కుసుమా, న్యసూత ఉభయ మ ప్యజీజన ది త్యర్థః, ఆశిఞ్జితో నూపురో యస్య తేన * శిఞ్జధాతో రకర్మకాత్ 'గత్యర్థాకర్మక -' ఇత్యాదినా కర్తరి క్తః, సున్దరీణాం పాదేన, సంపర్కం తాడనం, నాపైక్షత -

వి. 'సనూపురరవేణ స్త్రీచరణే నాభితాడనమ్
దోహదం య దశోకస్య తతః పుష్పోద్గమో భవేత్.' ఇతి -

తథా హి - 'పాదాహతః ప్రమదయా వికస త్యశోకః,
శోకం జహాతి వకులో ముఖసీధుసిక్తః,
ఆలోకితః కురువకః కురుతే వికాసు,
మాలోహిత స్తిలక ఉత్కలికో విభాతి.'

సద్యః ప్రవాళోద్గమచారుపత్రే నీతే సమాప్తిం నవచూతబాణే,
నివేశయామాస మధు ర్ద్విరేఫా న్నామాక్షరాణీవ మనోభవస్య 27

టీక.—మధుః=(మదనునికి బాణములు సేయువాఁడైన) వసంతుఁడు,(ప...త్రే)-

ప్రవాళోద్గమాః = చిగురు మొలకలే - చారు = చక్కనయిన - పత్త్రీ = ఱెక్కలుగాఁగల దైన, న.. ణే — నవ = నూతనమయిన - చూత = మావిమొగ్గ యనెడు - బాణే = ములికి, సమాప్తిం = పూర్ణతను, నీతే సతి = పొందింపఁబడినది కాఁగా, సద్యః = తత్క్షణమే, మనోభవస్య = (విలుకాఁడయిన) మదనునియొక్క, నా...వ — నామ = పేరియొక్క - అక్షరాణి ఇవ = వర్ణములవో యనునట్లుగా, ద్విరేఫాన్ = తుమ్మెదలను నివేశయామాస = ఉంచెను.

తా. — లేఁతచివుళ్లతోడి మావిమొగ్గ పూర్ణముగా నెదుగఁగానే దానిపై మకరందము నానను నెత్తావిం గ్రోలను తుమ్మెదలు ముసరుకొన్నవి ఆ శోభ యెట్లుండె ననఁగా, — మామిమొగ్గ పూర్తినొందుట మదనునికి బాణములు సేయువాఁడయిన వసంతుఁడు బాణమును చికిలీ సేసి సిద్ధపఱుచుట గాను, దానితోడి లేఁతచిగుళ్లు ఆ బాణమునకు కట్టిన పక్షియీకలుగాను, ముసరుకొన్న తేంట్లు విలుకాఁడయిన మదనుని పేరియక్కరములుగాను ఒప్పుచుండెను — వీని దర్శనము అత్యంత మదనోద్దీపకముగా నుండెనని భావము.

వ్యా. — సద్య ఇతి. — మధు ర్వసన్త ఏ వేషుకారః, ప్రవాలోద్గమాః పల్లవాఙ్కురా - ఏవ చారూణి - పత్త్రాణి పక్షా - యస్య తస్మిన్ * 'పత్త్రం వాహనపక్షయోః' ఇత్యమరః, నవం - చూతం చూతకుసుమం - త దేవ బాణ స్తస్మి న్నవచూతబాణే, సమాప్తిం నీతే సతి, సద్యో, మనోభవస్య ధన్వినో, నామాక్షరా ణీవ, ద్విరేఫాన్ భ్రమరా, న్నివేశయామాస నిదధౌ.

అత్ర ప్రవాలపత్త్రి ఇత్యాద్యేకదేశవివర్తిరూపకం, మధో రిషుకారత్వనిరూపణం సూచయ న్నామాక్షరా ణీ వే త్యుత్ప్రేక్షాయాం నిమిత్త మి త్యేకదేశవివర్తిరూపకోత్థాపి తేయ ముత్ప్రేక్షా.

వర్ణప్రకర్షే సతి కర్ణికారం ధునోతి నిర్గన్ధతయా స్మ చేతః, [28

ప్రాయేణ సామగ్ర్యవిధౌ గుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తిః.

టీక — కర్ణికారం = కొండగోఁగుపువ్వు, వ...ర్షే...వర్ణ = వన్నెయొక్క - ప్రకర్షే = అతిశయము, సత్యపి = ఉన్నను, నిర్గన్ధతయా = తావిలేనిదగుటచేత, చేతః = మనస్సును, దునోతి స్మ = నొప్పించెను, ప్రాయేణ = తఱుచుగా, విశ్వసృజః = బ్రహ్మయొక్క, ప్రవృత్తిః = వ్యాపారము, సా...ధౌ — సామగ్ర్య = సంపూర్ణతయొక్క - విధౌ = చేఁతయందు, పరాఙ్ముఖీ = పెడమొగము గలది.

తా. — కొండగోఁగుపువ్వునకు అతిశయమైన వన్నె కలిగియు తావి లేదాయెను. ఇది సరియే, ఏల యన, సాధారణముగా బ్రహ్మ ఏవస్తువును గాని సకలగుణములందును సమగ్రముగా నుండునట్లు చేయఁడుగదా.

వ్యా.— వర్ణేనేతి.— కర్ణికారం కర్ణికారకుసుమమ్ * 'అవయవే చ ప్రాణ్యోషధివృక్షేభ్యః' ఇత్యుత్పన్నస్య తద్ధితస్య * 'పుష్పమూలేషు బహులమ్' ఇతి లుప్ - ఏవ మన్యత్రాపి ద్రష్టవ్యమ్, వర్ణప్రకర్షేణ వర్ణోత్కర్షేణ, సత్యపి; నిర్గన్ధతయా హేతునా, చేతో, దునోతి స్మ పర్యతాపయత్ * 'లట్ స్మే' ఇతి భూతార్థే లట్, తథాహి - ప్రాయేణ, విశ్వసృజో విధాతుః, ప్రవృత్తి, గుణానాం, సామగ్ర్యవిధౌ సాకల్యసంపాదనవిషయే, పరాఙ్ముఖీ, సర్వత్రాపి వస్తుని కిఞ్చి ద్వైకల్యం సంపాదయతి - యథా చన్ద్రే కలఙ్కః, అతః కర్ణికారేఽపి నైర్గన్ధ్యం యుజ్యత ఇతి భావః. సామాన్యేన విశేషసమర్థనరూపోఽర్థాన్తరన్యాసోఽలంకారః.

బాలేన్దువక్రాణ్యవికాసభావా
ద్బభుః పలాశా న్యతిలోహితాని
సద్యో వసన్తేన సమాగతానాం
నఖక్షతా నీవ వనస్థలీనామ్ 29

టీక.—అవికాసభావాత్ = విరియక (అనఁగా మొగ్గగానే) యుండుటచేత, బా..ణి—బాలేన్దు = లేఁతచందురునివలె (చంద్రరేఖవలె) - వక్రాణి = వంపులును, అతిలోహితాని = మిక్కిలి యెఱుపులును, (అగు), పలాశాని = మోదుగు పువ్వులు, వసన్తేన = వసంతునితో, సమాగతానాం = సంగమించిన, వనస్థలీనాం = అడవితావుల యొక్క, సద్యః = అప్పుడే పొందిన, నఖ క్షతాని ఇవ = గోటి నొక్కులో యనునట్లు, బభుః = ప్రకాశించినవి.

తా.—మొగ్గలుగానే యున్నప్పుడు లేఁతనెలవంకలవలె వంకలై మిక్కిలి యెఱుపులై మోదుగుక్రొన్ననలు వసంతనాయకునితో సంగమించి వనస్థలీనాయికలు అప్పుడే పొందిన నఖక్షతములో యన నొప్పుచుండెను.—(అప్పుడే పొందిన యనుట యేలయన - నఖక్షతములకు వెంటనే కలిగిన గాటంపు టెఱుపు కొంతసేపటికి మాసిపోవును కావున.)

వ్యా.—బాలేన్ద్వితి.—అవికాసభావా న్నిర్వికాసత్వాత్ ముకులభావా ద్ధేతో, ర్బాలేన్దు రివ వక్రా, ణ్యతిలోహితా న్యతిరక్తాని, పలాశాని కింశుకపుష్పాణి- 'ని. పలాశే కింశుకః పర్ణః' ఇత్యమరః, వసన్తేన పుంసా, సమాగతానాం సంగతానాం, వనస్థలీనాం స్త్రీణాం, సద్యః సద్యోదత్తాని - పురాణే ష్వతిలోహిత్యాభావా దితి భావః, నఖక్షతా నీవ బభుః.

అత్ర వసన్తస్య వనస్థలీనాం చ విశేషణసాధారణ్యా న్నాయకవ్యవహారప్రతీతేః సమాసోక్తి స్తావ దస్తి, 'నఖక్షతా నీవ' ఇతి జాతిస్వరూపోత్ప్రేక్షా వక్రత్వలౌహిత్య

వ్యా.—అ వేతి.— సా రతిః, ప్రలయాన్తే మూర్ఛావసానే - ని. 'ప్రలయో నష్టచేష్టతా' ఇ త్యమరః - ఉన్మిషితే విలోచనే, అవధానం పరం ప్రధానం యయో స్తేఽవధానపరే దిదృక్షయాఽవహితే, చకార, ద్రష్టవ్యాభావా త్తు న వివే దే త్యాహ- నేతి - ప్రియం కామ మతృప్తయో స్తృప్తిం న గతయోః - నిత్య దిదృక్షమాణయో రిత్యర్థః, తయో ర్లోచనయోః * దర్శనక్రియాపేక్షయా సంబన్ధే షష్ఠీ, అత్యన్తం విలుప్తం దర్శనం స్వలోచనయోః కరణయో ర్యస్య కర్మభూతస్య త మత్యన్తవిలుప్త దర్శనం సన్తం, న వివేద న జ్ఞాతవతీ - ప్రియనాశాపరిజ్ఞానా ద్దిదృక్షా ఇచ్చాక్ర ఇతి తాత్పర్యార్థః.

'అయి జీవితనాథ జీవ సీ?' త్యభిధా యోత్థితయా తయా పురః
దదృశే పురుషాకృతి క్షితౌ హరకోపానలభస్మ కేవలమ్. 3

టీక.—అయి=ఏమి, జీవితనాథ=ప్రాణేశ్వరుఁడా! జీవసి=బ్రదికియున్నావా, ఇతి=ఇట్లని, అభిధాయ=పలికి, ఉత్థితయా=లేచినట్టి, తయా=రతిచేత, పురః=ఎదుట, క్షితౌ=నేలమీఁద, పు. తి - పురుష=మగవాని - ఆకృతి = ఆకారమువంటి యాకారము గలదైన,కేవలం=ఒక, హ స్మ - హర=హరునియొక్క - కోపానల=కోపాగ్నియొక్క - భస్మ=బూడిద, దదృశే=చూడఁబడెను.

తా.—ప్రాణేశ్వరుఁడా, బ్రదికియున్నావా, అని పలికి ఆమె లేచి చూడఁగా, ఎదుట తనవల్లభుఁడు అగపడలేదు, మఱి, పురుషాకారముగా హరుని కోపాగ్నియొక్క బూడిదయో యనునట్లున్న బూడిద యగపడెను.

వ్యా.— అ యాతి.— అ యాతి ప్రశ్నే - ని 'అయి ప్రశ్నానునయయోః' ఇతి విశ్వః, అయి జీవితనాథ, జీవసి ప్రాణిషి కచ్చి, ది త్యభిధా యోత్థితయా, తయా రత్యా, పురోఽగ్రే, క్షితౌ, పురుష స్యాకృతి రి వాకృతి ర్యస్య త త్పురుషాకృతి, కేవల మేకం, హరకోపానలభస్మ, దదృశే దృష్టమ్ - న తు పురుష ఇతి భావః

అథ సా పున రేవ విహ్వలా వసుధాలిఙ్గనధూసర స్తనీ
విలలాప వికీర్ణమూర్ధజా సమదుఃఖా మివ కుర్వతీ స్థలీమ్ 4

టీక.—అథ=అంతట, పున రేవ=వెండి యు, విహ్వలా=బెగ్గిల్లి, వ... నీ - వసుధా=నేలను - ఆలిఙ్గన=కౌఁగిలించుకొనుటచేత (పొరలుటచేత) - ధూసర=బూడిదవన్నె గలవైన - స్తనీ=పాలిండ్లుకలదై, వి . జా - వికీర్ణ = విరియఁబోసికొన్న - మూర్ధజా= తలవెండ్రుకలుకలదై, సా=రతీదేవి, స్థలీం=అడవితావును (అందలి ప్రాణులను), స... ఖాం - సమ=తనతోసమానమయిన - దుఃఖాం = శోకముకలదానినిగా, కుర్వతీ ఇవ= చేయుచున్నదియుంబోలె, విలలాప=పరిదేవించెను.

తా.—అంతట, రతీదేవి తన వల్లభుఁడే యీ భస్మరాశి యని యెఱింగి నేలఁబడి దొరలి ధూళిదూసరములయిన పాలిండ్లతో విరియఁబోసికొన్న తలవెండ్రుకలతో, ఏడువసాగెను; ఆ యేడ్పుచేత ఆయరణ్యభూమికి సయితము ఆమెశోకమునకు సమానమయిన శోకము గలుగునో యనునట్లు ఉండెను.

వ్యా.— అ థేతి.— అథ భస్మదర్శనానన్తరం, పున రేవ, విహ్వలా విక్లబా, వసుధాలిఙ్గనధూసర స్తనీ - వసుధాలిఙ్గనేన క్షితిలుణ్ఠనేన - ధూసరౌ ధూసరవర్ణౌ - స్తనౌ కుచౌ యస్యాః సా తథోక్తా, సా రతిః, స్థలీం వనభూమిం - తత్రత్యాన్ ప్రాణిన ఇ త్యర్థః * 'జానపదకుణ్డగోణస్థల' ఇత్యాదినా జీష్, సమదుఃఖాం స్వతుల్యశోకాం, కుర్వ తీవ, విలలాప పరిదేవితవతీ - ని. 'విలాపః పరిదేవనమ్' ఇ త్యమరః.

ఉపమాన మభూ ద్విలాసినాం కరణం యత్ తవ కాన్తిమ త్తయా,
త దిదం గత మీదృశీం దశాం న విదీర్యే, కఠినాః ఖలు స్త్రియః. 5

టీక.—తవ=నీయొక్క, యత్ కరణం=ఏమేను, కాన్తిమత్తయా= సౌందర్యముమూలముగా, విలాసినాం=ఎమ్మెకాండ్రకు, ఉపమానమ్=సాటి, అభూత్ = ఆయెనో, తత్ = ఆమేను, ఇదమ్ = ఇదిగో, ఈదృశీం దశాం=ఇట్టి యవస్థను, గతం=పొందినది, (అయినను), న విదీర్యే=వ్రయ్యకున్నాను, స్త్రియః=స్త్రీలు, కఠినాః ఖలు= గట్టివారు సుమా.

తా.—ఏ నీ దేహమును సౌందర్యమున ఎన్మెకాండ్రకెల్ల సాటియై యుండెనో ఆనెమ్మేను ఇదిగో భస్మమై యున్నది, దానిం గనియు నేను వ్రయ్యలుగాక యున్నాను; స్త్రీలు (వజ్రముకన్న) గట్టివారు సుమా, కానిచో ఈదుఃఖమునకు నే నేల వ్రయ్యను.

వ్యా.— ఉ పేతి.—తవ, యత్, కరణం గాత్రం – ని. 'కరణం సాధకతమం క్షేత్రగాత్రేన్ద్రియే ష్వపి' ఇ త్యమరః, కాన్తిమత్తయా సౌన్దర్యేణ హేతునా, విలాసినాం విలసనశీలానాం * 'వౌ కషలస' ఇత్యాదినా ఘినుణ్ప్రత్యయః, ఉపమీయతే యేన త దుపమాన, మభూత్, త త్కారణ, మిద, మీదృశీం, దశా మవస్థాం, గతం ప్రాప్తం భస్మీభూత మి త్యర్థః, తథాఽపి న విదీర్యే న విదీర్ణా భవామి * కర్తరి లట్, తథా హి, స్త్రియః కఠినాః ఖలు – కఠినత్వా దవిదీర్యమాణత్వ మి త్యర్థః

కారణాత్ కార్యసమర్థనరూపోఽర్థాన్తరన్యాసః.

'ధీరసంచారిణీ దృష్టి ర్గతి ర్గోవృషభాఞ్చితా
స్మితపూర్వం తథాఽఽలాపో విలాస ఇతి కీర్తితః'

క్వ ను మాం త్వదధీనజీవితాం వినికీర్య క్షణభిన్నసౌహృదః
నలినీం క్షతసేతుబన్ధనో జలసంఘాత ఇ వాసి విద్రుతః? 6

టీక.—(ప్రాణేశ్వరా), క్ష.. నః – క్షత=తెగఁగొట్టఁబడిన – సేతుబన్ధనః=అనకట్టకలదైన, జ ..తః – జల=నీటి – సంఘాతః=మొత్తము, నళినీమ్ ఇవ = తామరతీవనుంబోలె, త్వ...తాం – త్వదధీన=నీయధీనమయిన – జీవితాం= ప్రాణముగలదానిని, మాం=నన్ను, క్వ ను వికీర్య=ఎట వైచి, క్ష . దః – క్షణ=నిముసములో – భిన్న=చీల్పఁబడిన (వదలఁబడిన)– సౌహృదః=చెలిమిగలవాఁడవై, విద్రుతః అసి=పఱచినాఁడవు.

తా.— అనకట్ట తెగిన నీటిమొత్తము తనతోడిదే ప్రాణమయిన తామరతీవియను విడిచి పోవునట్లు, క్షణములో స్నేహమును ద్రోచి నీవు నీతోడిదే ప్రాణ మయిన నన్ను విడిచి పఱచినాఁడవు. ఇఁక నాగతి యేమి?—అనకట్టవంటిది స్నేహము, నీటిప్రవాహము వంటివాఁడు మదనుఁడు, నళినివంటిది రతి, నళిని నీరున్న బ్రదుకునది, లేనిచో నశించునది, రతియు మదనుఁ డున్న బ్రదుకునది, మదనుఁడు లేనిచో నశించునది,—అని యుపమావివరణము.

వ్యా.— క్వే తి.— హే ప్రియ, క్షతసేతుబన్ధనో భగ్నసేతుబన్ధో, జలసంఘాతో జలౌఘో, నళినీ మివ – జలైకాయత్తజీవితా మితి శేషః, త్వదధీనజీవితాం త్వదాయత్తప్రాణాం, మాం, క్వను వినికీర్య కుత్రవా నిక్షిప్య, క్షణభిన్నసౌహృదః క్షణత్యక్తసౌహార్దః సన్, విద్రుతః పలాయితో, ఽసి – సేతుసౌహృదయోః స్థితిహేతుత్వేన సామ్యమ్ – సుహృదయస్య భావః సౌహృదమ్ * యువాదిత్వా దణ్ప్రత్యయః –

'హృదయస్య హృ ల్లేఖయదణ్లాసేషు' ఇతి హృదాదేశః - అణి హృద్భావా న్న 'హృద్భగసిన్ధ్వన్తే పూర్వపదస్య చ' ఇ త్యుభయపదవృద్ధిః - హృద్భూత స్యాణ్విధానే తూభయపదవృద్ధిః స్యాత్ - యథా సుహృదో భావః సౌహార్ద మితి - త దే వాహ వామనః - 'సౌహృదదౌర్హృదశబ్దా వణ్నిహృద్భావాత్.'

కృతవా నసి విప్రియం న మే, ప్రతికూలం న చ తే మయా కృతమ్,
కి మకారణ మేవ దర్శనం విలపన్త్యై రతయే న దీయతే ? 7

టీక.—(ప్రాణేశ్వరా), త్వం మే విప్రియం కృతవాన్ న అసి=నీవు నాకు అనిష్టమును చేసినవాఁడవు కావు, మయా చ తే ప్రతికూలం న కృతం=నాచేతను నీకు విరోధము చేయఁబడినదికాదు, అకారణమేవ=నిష్కారణముగానే, విలపన్త్యై=(నినుఁజూడ) పనవుచున్న, రతయే= రతికి, కిం దర్శనం న దీయతే = ఏల దర్శనము ఈఁబడదు (ఏల యగపడవు)

తా.— నీవు నాకేమియు నప్రియమునుగావింపవైతివి, నేను నీ కేమియు నప్రియమును గావింపనైతిని , మఱి యేల నిన్నుఁ జూడఁ గోరి యిట్లు విలపించుచున్న రతికి నిర్నిమిత్తముగా దర్శన మీయవు?

వ్యా —కృ తేతి.— హే ప్రియ, త్వం, మే మమ, విప్రియ మప్రియం, కృతవా న్నాసి, మయా చ, తే తవ, ప్రతికూల మప్రియం, న కృతమ్ - పరస్పరజీవితస్య పరస్పరాధీనత్వాత్ కుతః పరిభవశఙ్కేతి భావః, అకారణం నిష్కారణ మేవ - పరస్పరాపకారరూపకారణాభావేఽపీ త్యర్థః - క్రియావిశేషణ మేతత్, విలపన్త్యై త్వద్దర్శనార్థిన్యా అ పీతి భావః, రతయే, కిం కథం, దర్శనం న దీయతే * క్రియాగ్రహణా చ్చతుర్థీ

స్మరసి స్మర మేఖలాగుణై రుత గోత్రస్ఖలితేషు బన్ధనమ్
చ్యుతకేసరదూషితేక్షణా న్యవతంసోత్పలతాడనాని వా ? 8

టీక — స్మర=మదనుఁడా, గో...షు - గోత్ర=పేరియందలి - స్ఖలితేషు=పొరఁబాటులందు - (నన్ను మఱియొక్క తె పేరఁ బిలిచిన నేరమికై), మే...ణైః- మేఖలా=మొలత్రాటి గుణైః= దారములతో, బన్ధనం = కట్టుటను, స్మరసి ఉత = తలంచుచున్నావా; చ్యు...ని - చ్యుత=జాఱిన - కేసర = అకరువులచేత - దూషిత = సొంపఁబడిన - ఈక్షణాని=కన్నులుగల్గినట్టి అ...ని - అవతంస=పూఁగమ్మయయిన - ఉత్పల= నల్లగలువతోడి - తాడనాని= వేటులను, స్మరసి వా=తలంచుచున్నావా.

తా.— నన్ను వేఱొకతె పేరఁ బిలిచిన నేరమిక్కై నేను నా మొలత్రాటి దారములతో నిన్ను కట్టుటను తలఁచుకొన్నావా? కాదేని, పుప్పొడిచే కన్నులకు మంట కలిగించిన నాకొనచెవికలువయేటులను తలఁచుకొన్నావా? ఏకారణముచేత దాఁగి న న్నలయించుచున్నావు?

వ్యా.—విప్రియ మాశఙ్క్య తే - స్మర సితి.—హే స్మర, గోత్రస్ఖలితేషు నామ వ్యత్యాసేషు - అన్యస్త్రీనామ్నా మ మాహ్వానేషు - ని. 'గోత్రం నా మ్న్యచలే కులే' ఇతి విశ్వః, మేఖలాగుణై ర్బన్ధనం, స్మర స్యత స్మరసి వా - ని. 'వికల్పే కిం కిముత చ' ఇ త్యమరః, చ్యుతకేసరై ర్భిన్నకిఞ్జల్కైః - ర్దూషితే ఈక్షణే యేషు తాని, అవతంసోత్పలతాడనాని సధూలిక్షేపతాడనా నీ త్యర్థః, స్మరసి వా, అపకారస్మరణా దిద మదర్శన మితి భావః

'హృదయే వస సీ' తి మత్ప్రియం
య దవోచ స్త దవైమి కైతవమ్,
ఉపచారపదం న చే దిదం,
త్వ మనఙ్గః, కథ మక్షతా రతిః? 9.

టీక.—హృదయే=ఎదలో, వససి=కాఁపురమున్నావు, ఇతి=అని, మత్ప్రియం=నాకు ఇష్టమైన, యత్=ఏమాటను, అవోచః=పలికితివో, తత్=ఆమాటను, కైతవమ్=కపటమునుగా, మన్యే=తలంచెదను, ఇదం=ఈమాట, ఉపచారపదం న చేత్=ఇచ్చకపుఁ దావు గా దేని, త్వమ్ అనఙ్గః = నీవు దేహములేనివాఁడవు, (కాఁగా), కథం రతిః అక్షతా=ఎట్లు రతి నశింపకున్నది.

తా —నీ యెదలో నేను కాఁపుర మున్నట్లు నీవు నాకు ప్రియముగా పలికిన మాట ఇచ్చకమునకై చెప్పిన యసత్యము, కాక, నీయెదలోనే నేను వసించియుండుట సత్యమ యేని, నీదేహము నాశ మొందినను నే నిట్లు నాశ మొందక యుండుట యెట్లు ఘటిల్లును?

వ్యా.—హృదయ ఇతి.— హృదయే వస సీతి స్మరవాక్యానువాదః ఇ త్యేవం రూపం, మత్ప్రియం, య దవోచ ఉక్తవా నసి * బ్రూఞో లుఙి 'వచ ఉమ్' ఇ త్యుమాగమః, తత్, కైతవ మవైమి మి థ్యేతి మన్యే, ఇదం వచనం, ముపచారపదం పరస్య రఞ్జనార్థ మ దసత్యభాషణం స ఉపచార స్తస్య పదం స్థానమ్ - కైతవస్థాన మితి యావత్, న చేత్, త్వ, మనఙ్గో౽శరీరః, కథం రతి, రక్షతా౽వినష్టా- ఆశ్రయనాశే౽ప్యాశ్రిత మవినష్ట మితి విరోధా దితి భావః

చనుచున్న యభిసారికలను వారికై యువ్విళ్లూరుచుండు కాంతులసన్నిధికి నీవు తప్ప ఎవ్వరు చేర్పఁగలరు?— కామాంధులకు భయము ఉండ దని భావము.

వ్యా.—రజ నీతి.— హే ప్రియ, రజనీతిమిరే - ణావగుణ్ఠిత ఆవృతే, పురమార్గే, ఘనశబ్దవిక్లబా గర్జితభీతాః, ప్రియాః కామినాం వసతిం ప్రాపయితుం, త్వదృతే త్వాం వినా * 'అన్యారాదితరర్తే -'ఇత్యాదినా పఞ్చమీ, క - ఈశ్వరః శక్తః - న కశ్చి దిత్యర్థః, న హి కామాన్ధానాం భీతి రస్తీతి భావః.

నయనా న్యరుణాని ఘూర్ణయన్ వచనాని స్ఖలయన్ పదే పదే,
అసతి త్వయి వారుణీమదః ప్రమదానా మధునా విడమ్బనా. 12

టీక.— అరుణాని = ఎఱ్ఱని, నయనాని=కన్నులను, ఘూర్ణయన్ = సుడియఁ జేయుచు, పదే పదే = పలుకుపలుకునందును, వచనాని=మాటలను, స్ఖలయన్ = తడఁబడఁజేయుచు, ప్రమదానాం=చెలువలకు, వారుణీమదః=సారాయికైపు, అద్య=ఇప్పుడు, త్వయి అసతి=నీవులేనందున, విడమ్బనా=(ఉత్త) వాలకము.

తా.— ఇపుడు, ప్రియసంగమకారివి నీవు లేనందున, యువతులకు కన్నులను సుడియంజేయునదియు మాటమాటలోను తడఁబడఁ జేయునదియు నగు సురాపానము, ఉత్తవేసమువంటిది, నిష్ప్రయోజనము

వ్యా.— నయనా నీతి.— అరుణాని నయనాని, ఘూర్ణయన్ భ్రమయన్, తథా, పదేపదే ప్రతిపదమ్ * వీప్సాయాం ద్విరుక్తిః - వచనాని, స్ఖలయన్ విపర్యాసయన్, ప్రమదానాం, వారుణీమదో మద్యమదో, ఽధునా త్వ య్యసతి, విడమ్బనా ఽనుకృతిమాత్రం - మదనాభావే మదస్య నిష్ఫలత్వా దితి భావః, తథా చ శిశుపాలవధే - 'తాం మదో దయితసఙ్గమభూషః' ఇతి.

అవగమ్య కథీకృతం వపుః ప్రియబన్ధో స్తవ నిష్ఫలోదయః
బహులేఽపి గతే నిశాకర స్తనుతాం దుఃఖ మనఙ్గ మోక్ష్యతి. 13

టీక —(హే) అనఙ్గ = (ఓ) యశరీరుఁడా! నిశాకరః = చంద్రుఁడు, ప్రియబన్ధోః=ప్రియమిత్త్రుఁడయిన, తవ వపుః=నీశరీరమును, కథీకృతం=కథావశిష్టము చేయఁబడినదానినిగా, అవగమ్య=తెలిసికొని, నిష్ఫల=వ్యర్థమయిన - ఉదయః=ఉదయముగలవాఁడై, బహులే=కృష్ణపక్షము, గతే అపి=కడచినను, తనుతాం=సన్నఁదనమును, దుఃఖం=ఎట్టకేలకు, మోక్ష్యతి=వదలును.

తా.—ఓ యశరీరుఁడా, చంద్రుఁడు ప్రియమిత్త్రుఁడవయిన నీయొక్క సుందర

దేహము ఇట్లు కథావశిష్టమైన దని తెలిసికొన్నవాఁడై, తా నుదయించుట నిన్ను ఉద్దీపనయుటకుఁ గావునను, నీవు లేనందున ఆప్రయోజనము నెఱవేఱదు గావునను, వ్యర్థము గానే ఉదయించుచు, బహుళపక్షము ముగిసినను తన కృశత్వమును విధిలేక వదలుచున్నాఁడు.

వ్యా.— అవగ మ్యేతి.— హే అనఙ్గ అశరీర, ప్రియబన్ధోః ప్రియసఖస్య, తవ, వపుః శరీరం, కథీకృతం మకథా కథా సంపద్యమానం కృతం శబ్దమాత్రావశిష్ట, మవగమ్య జ్ఞాత్వా, నిష్ఫలోదయః - ఉద్దీప్యాభావా దుద్దీపనవైఫల్య మితి భావః, నిశాకర శ్చన్ద్రో, బహులే కృష్ణపక్షే, గతేఽపి, తనుతాం కార్శ్యం, దుఃఖం యథా తథా కృచ్ఛ్రాత్ - మోక్ష్యతి - వృథా వృద్ధి రితి దుఃఖాయిష్యత ఇ త్యర్థః.

హరితారుణచారుబన్ధనః కలపుంస్కోకిలశబ్దసూచితః
వద సంప్రతి కస్య బాణతాం నవచూతప్రసవో గమిష్యతి? 14

టీక.—హ...నః—హరిత పసుపుపచ్చని - అరుణ = ఎఱ్ఱని - చారు = అందమయిన - బన్ధనః - తొడిమ (పిడియు) గలదియు, క...తః—కల = మధురమయిన - పుంస్కోకిల = మగకోయిలయొక్క - శబ్ద = కూఁతచేత - సూచితః = సూచింపఁబడినదియు, (నగు), న ..వః—నవ = క్రొత్త - చూతప్రసవః = మావిమొగ్గ, సంప్రతి = ఇపుడు, కస్య = ఎవనికి, బాణతాం = అలుగుఅగుటను, గమిష్యతి = పొందును.

తా.—పసుపు వన్నెతోడి యెఱుపు వన్నెగల తొడిమయే పిడిగాఁ గలదై మధురములయిన మగకోయిల కూఁతలచేత ఎఱుంగనగుచునుండు మావిక్రొన్నన ఇఁకమీఁద నెవనికి బాణము కాఁగలదు?

వ్యా.— హరి తేతి.— హరితం చారుణం చ * 'వర్ణో వర్ణేన' ఇతి తత్పురుషః - హరితారుణం - చారు - బన్ధనం వృన్తం పుఙ్ఖశ్చ - యస్య స తథోక్తః, కలేన మధురేణ - పుంస్కోకిలశబ్దేన పురుషకోకిలనాదేన - సూచితోఽనుమాపిత శ్చ - చూత చర్వణకార్యత్వాత్ కలశబ్ద స్యేతి భావః, నవచూతప్రసవో నవచూతకుసుమం, సంప్రతి కస్య - బాణతాం శరత్వం - గమిష్యతి వద - అన్యస్య పుష్పబాణ స్యాభావా దితి భావః.

అలిపఙ్క్తి రనేకశ స్త్వయా గుణకృత్యే ధనుషో నియోజితా
విరుతైః కరుణస్వనై రియం గురుశోకా మనురోదితీవ మామ్. 15

టీక.—త్వయా = నీచేత, బహుశః = పలుమాఱు, ధనుషః = వింటియొక్క, గుణకృత్యే = నారి పనియందు (నారిగా) అనుట - (గుణముగలమంచిపనియం దను

టయు), నియోజితా=ఏర్పఱుపఁబడినదైన, ఇయం తే అళిపఙ్క్తిః=ఈ నీ తేంట్లబారు, క...స్వైః—కరుణ = దీనమయిన - స్వనైః = ఎలుఁగు గలిగినయట్టి, విరుతైః = ఉలివులచేత, గు. .కాం—గురు = భరింపరాని - శోకాం = దుఃఖముగలదానవైన, మామ్ = నన్ను, అనురోదితి ఇవ = అనుసరించి యేడ్చుచున్నదియుం బోలెనున్నది.

తా —తలుచుగా నీవు నీవింటికి నారిగా మంచిపనికై నియమించుచుండిన యీ తుమ్మెదబారు ఇపుడు నీవు ఒప్పరికించుటంజేసి దీనస్వరమున నుల్లియుచున్నదై, భరింపరాని శోకముగల నాతోఁగూడ నేడ్చుచున్నట్లు ఉన్నది

వ్యా — అ లీతి.—త్వయాఽనేకశో బహుశో, ధనుషః కార్ముకస్య, గుణకృత్యే మౌర్వీకార్యే గుణవత్కర్మణి చ, నియోజితాఽధికృ, తేయ మళిపఙ్క్తిః, కరుణస్వనై ర్దీనస్వరై, ర్విరుతైః కూజితై, ర్గురుశోకాం దుర్భరదుఃఖామ్ - ని 'గురు స్తు గీష్పతౌ శ్రేష్ఠే గురౌ పితరి దుర్భరే' ఇతి శబ్దార్ణవః, మా మనురోదితీవ * ఉపసర్గాత్సకర్మకత్వమ్ * 'రుదాదిభ్యః సార్వధాతుకే' ఇతీడాగమః

ప్రతిపద్య మనోహరం వపుః పున ర ప్యాదిశ తావ దుత్థితః
రతిదూతిపదేషు కోకిలాం మధురాలాపనిసర్గపణ్డితామ్. 16

టీక.—తావత్ = మఱి, పునరపి = వెండియు, మనోహరం = అందమయిన, వపుః = దేహమును, ప్రతిపద్య = పొంది, ఉత్థితః = లేచి, మ తాం—మధుర = మనోహరములయిన - ఆలాప = మాటలయందు - నిసర్గ = స్వభావముచేతనే - పణ్డితాం = నేర్పరియయిన, కోకిలాం = కోయిలను, రతి...షు —రతి = సురతము యొక్క - దూతి = తార్పుగత్తెయొక్క - పదేషు = అధికారములందు, ఆదిశ = పనిగొనుము

తా. —ఓప్రాణేశ్వరా, మరల నంద మయినదేహమును పొంది లేచి స్వభావముచేతనే మధురభాషణములందు నేర్పరియైన పెంటికోయిలను సురతములతార్పుగత్తెయధికారమందు పనిగొమ్ము

వ్యా.— ప్రతిప ద్యేతి.— తావత్ పున రపి మనోహరం, వపుః శరీరం, ప్రతిపద్య ప్రాప్య, ఉత్థితః సన్, మధురాలాపేషు ప్రియోక్తిషు - నిసర్గపణ్డితాం, స్వభావప్రగల్భాం, కోకిలాం, రతిదూతిపదేషు సురతదూతీస్థానే - ష్వాదిశాజ్ఞాపయ - ప్రగల్భా నామేవ దౌత్యాధికార ఇతి భావః * జీబన్తస్యాపి దూతీశబ్దస్య ఛన్దోభఙ్గభయాద్ధ్రస్వః - వి. 'అపి మాషం మషం కుర్యా చ్ఛన్దోభఙ్గే త్యజే ద్గిరమ్' ఇతి కేచిత్ - ఉణాదయో బహుళమ్' ఇతి బహుళగ్రహణా ద్ధ్రస్వ ఇతి వల్లభః.

శిరసా ప్రణిపత్య యాచితా న్యుపగూఢాని సవేపథూని చ
సురతాని చ తాని తే రహః స్మర సంస్మృత్య న శాన్తి రస్తి మే 17

టీక —హేస్మర = ఓమదనుఁడా, శిరసా = తలతో, ప్రణిపత్య = ప్రణమిల్లి, యాచితాని = వేఁడుకొనుటలును, సవేపథూని = వణఁకుతోఁగూడిన, ఉపగూఢాని= కౌఁగిలింతలును, తాని రహః సురతాని చ= ఆ యేకాంత సురతములను, సంస్మృత్య = తలంచుకొనఁగా, మే శాన్తిః నాస్తి=నాకు ఊఱట లేదు

తా.—ఓమన్మథా, నీవు నీశిరము నాయడుగులు సోక నాకు మ్రొక్కి చేసికొన్న మనవులును, తమకపుఁ బెంపున వణఁకుచుం గావించిన కౌఁగిలింతలును, మఱి యనుభూతములును అనిర్వచనీయరసములు నయిన యాయేకాంత సురతములును నామనంబున నెలకొని నాకు తీఱని వెగు లొనరించుచున్నవి.

వ్యా.— శిర సేతి — హే స్మర, శిరసా ప్రణపత్య యాచితాని, సవేపథూని సకమ్పాని * 'ట్వితోఽథుచ్' ఇ త్యథుచ్ప్రత్యయః - సాత్త్వికాన్తరోపలక్షణ మేతత్ - వి 'స్తమ్భప్రలయరోమాఞ్చాః స్వేదో వైవర్ణ్య వేపథూ
అశ్రు వైస్వర్య మి త్యష్టౌ సాత్త్వికాః పరికీర్తితాః' ఇతి,
ఉపగూఢా న్యాలిఙ్గనాని చ * నపుంసకే భావే క్తః, తా న్యనుభూతప్రకారాణి, రహ ఏకాన్తే, సురతాని చ సంస్మృత్య మే శాన్తి ర్నాస్తి * అత్ర సమానకర్తృకత్వం దుర్ఘటం, సమానక్రియాపేక్షాఽస్తీతి కేచిత్

రచితం రతిపణ్డిత త్వయా స్వయ మఙ్గేషు మ మేద మార్తవమ్
ధ్రియతే కుసుమప్రసాధనం, తవ త చ్చారు వపు ర్న దృశ్యతే 18

టీక.—హే రతి పండిత=ఓ సురతకోవిదుఁడా, త్వయా=నీచేత, మమ అఙ్గేషు= నా యవయవములయందు, స్వయం = స్వయముగా, రచితమ్ = చేయఁబడిన, ఆర్తవం= తనఋతువువచ్చినట్టి (వసంతసంబంధమయిన), కు...నం—కుసుమ = పూవులయొక్క- ప్రసాధనం = కైసేఁత, ఇదమ్ = ఇదిగో, ధ్రియతే = నిలిచియున్నది, తవ = నీయొక్క, తత్ = ఆకైసేఁతనొనర్చినట్టి, చారు = అందమయిన, వపుః = దేహము, న దృశ్యతే= అగపడదు (నశించినది).

తా.— సురతములందు నాణెగాఁడ వయిన యోప్రాణేశ్వరుఁడా నాయవయవములయందు నీవు రచించిన యీయామనిపూవులకైసేఁత నిలిచియున్నది గాని, ఆకైసేఁత నొనరించిన నీసుందరదేహము ఇంతలోనే అస్తమించినది

వ్యా.— రచిత మితి.— హే రతిపణ్డిత రతికుశల, త్వయా మ, మాఙ్గే ష్వవయవేషు, స్వయం రచితమ్, ఋతు రస్య ప్రాప్త ఆర్తవం వాసన్తమ్ * 'ఋతోరణ్'

ఇ త్యణ్ప్రత్యయః, కుసుమప్రసాధనం పుష్పాభరణ, మిదం, ధ్రియతేఽవతిష్ఠతే * ధృఞ్ అవస్థానే' ఇతి ధాతో స్తౌదాదికాత్ కర్తరి లట్, తవ తత్ ప్రసాధకం చారు సున్దరం వపు స్తు న దృశ్యతే.

విబుధై రసి యస్య దారుణై రసమాప్తే పరికర్మణి స్మృతః,
త మిమం కురు దక్షిణేతరం చరణం నిర్మితరాగ, మేహి మే 19

టీక.—దారుణైః = క్రూరులయిన, విబుధైః = సురలచేత, యస్య = ఏనా పాదముయొక్క, పరికర్మణి = అలంకరించుటయందు, స్మృతః = తలంపఁబడితివో, మే తం దక్షిణేతరం ఇమం చరణం = నాయొక్క ఆ యీ యెడమ పాదమును, ని... గం—నిర్మిత = పూయఁబడిన - రాగం = పారాణిగలదానినిగా, కురు = చేయుము, ఏహి = రమ్ము

తా.—క్రూరాత్ములు సురలు నా యెడమయడుగున నీవు లత్తుకపారాణి రచించు చుండఁగా తటాలున నిన్ను తలఁచి రప్పించుకొన్నారు నీ విపుడు వచ్చి యీపారాణి రచనను పూర్తిచేయుము

వ్యా.— విబుధై రితి.— దారుణైః క్రూరైః - ప్రాణాన్తికే కర్మణి నియోగా దితి భావః, విబుధై ర్దేవైః - అనభిజ్ఞత్వం చ ధ్వన్యతే, యస్య మచ్చరణస్య, పరికర్మణి ప్రసాధనే - ని. 'పరికర్మ ప్రసాధనమ్' ఇ త్యమరః, అసమాప్తే సతి, స్మృతోఽసి, త మిమం, దక్షిణేతరం వామం, మే చరణం, నిర్మితరాగం రచితలాక్షారాగం, కు, రేవ హ్యాగచ్ఛ.

అహ మేత్య పతఙ్గవర్త్మనా పున రఙ్కాశ్రయిణీ భవామి తే
చతురైః సురకామినీజనైః ప్రియ యావ న్నవిలోభ్యసే దివి. 20

టీక.—ప్రియ = వల్లభుఁడా, దివి = స్వర్గములో, చతురైః = జాణలైన, సుర కామినీ జనైః = అచ్చరల సమూహములచేత, యావత్ న విలోభ్యసే = (నీవు) వలపింపఁబడకముందే, అహం = నేను, ప...నా— పతఙ్గ = మిడుఁతయొక్క - వర్త్మనా = దారిచేత - (అగ్నిప్రవేశముచేత ననుట), ఏత్య = వచ్చి, పునః= మెండియు, తే = నీయొక్క, అ.. ణీ—అఙ్క = ఒడిని - ఆశ్రయిణీ=చేరినదానను - (ఒడిలోఁ గూర్చున్నదానను), భవామి = ఇప్పుడే అయ్యెదను.

తా.—ప్రాణేశ్వరా, జాణలైన యచ్చరలు స్వర్గములో నిన్ను వలపించి తమవలలోఁ వేచికొనకముందే నేను అగ్ని (ప్రవేశముచే వచ్చి) మరల నీయొడిలోఁ గూర్చుండెదను.

వ్యా.— అహ మితి.—అహం, పతఙ్గవర్త్మనా శలభమార్గేణ - అగ్నిప్రవేశే నే

త్యర్థః - ని. 'పతఙ్గః శలభే చాగ్నౌ మార్జారేఽర్కే శరే ఖగే' ఇతి వైజయన్తీ, ఏ త్యాగత్య, పున స్తే, ఉత్కణ్ఠ్యా శ్రయి ణ్యుత్సఙ్గవర్తినీ, భవామి సంప్ర త్యేవ భవిష్యామి *'వర్తమానసామీప్యే వ ర్తమానవ ద్వా' ఇతి లట్, హే ప్రియ, దివి స్వర్గే, చతురైః, సురకామినీజనై రప్సరోగణైః, ర్యావ న్న - విలోభ్యసే విలోభయిష్యసే * 'యావ త్పురానిపాతయో ర్లట్' ఇతి లట్.

'మదనేన వినాకృతా రతిః క్షణమాత్రం కిల జీవి తే' తి మే
వచనీయ మిదం వ్యవస్థితం రమణ త్వా మనుయామి య ద్యపి 21

టీక.— హే రమణ = ఓకాంతుఁడా, త్వాకీపి అనుయామి యద్యపి = నిన్ను (నేను) అనుగమించి నప్పటికిని, రతిః = రతి, మదనేన వినా = మదనునిఁ బాసి, క్షణ మాత్రం = నిమిషమాత్రమయినను, జీవితా కిల = బ్రతికియుండినదిగదా, ఇతి ఇదం వచ నీయం = అనెడి యీ నింద, మే = నాకు, వ్యవస్థితమ్ = స్థిరము, అభూత్ = అయినది.

తా.— రమణుఁడా, నేను నిశ్చయముగా చిచ్చుదారిని వచ్చి నిన్నుఁ గలసికొం దును గదా, అయినప్పటికిని, నిన్నుఁ బాసినక్షణమే కరినాత్మురాలను నేను మృతిఁజెంద నందున, 'మదనునిఁ బాసి రతి క్షణమాత్ర మయినను బ్రదికి యుండిన దఁట' అనెడి లోకుల యాడిక నాకు స్థిర మయినది గదా.

వ్యా.—మద నే నేతి.— హే రమణ, త్వా, మనుయామి య ద్య ప్యనుగమిష్యా మ్యేవ * 'వర్తమానసామీప్యే వ ర్తమానవ ద్వా' ఇతి లట్ - ని. 'య ద్య పీ త్యవధా రణే' ఇతి కేశవః - కిం తు రతి ర్మదనేన, వినాకృతా వియోజితా స తీ త్యర్థః * సుప్సు పేతి సమాసః, క్షణమాత్రం జీవితా కి లే తీదం, వచనీయం నిన్దా, మే మమ, వ్యవస్థితం స్థిర, మభూత్

క్రియతాం కథ మన్త్యమణ్డనం పరలోకా న్తరితస్య తే మయా ?
సమ మేవ గతోఽస్యతర్కితాం గతి మఙ్గేన చ జీవితేన చ 22

టీక.—ప...స్య—పరలోక = స్వర్గమందు - అన్తరితస్య = వ్యవహితుఁ డవైయున్న - (మృతుఁడ వైన యనుట), తే=నీకు, మయా = నాచేత, అ నం— అన్త్య = కడపటి - మణ్డనం = అలంకారము, కథం క్రియతాం = ఎట్లుచేయఁబడును, కుతః = ఏలయనఁగా, అఙ్గేన చ = ఒడలితోడను, జీవితేన చ = ప్రాణముతోడను, సమమ్ = కూడనే, అతర్కితాం = ఊహింపఁబడని, గతిం = దశను, గతః అసి = పొందినవాఁడవు అయితివి.

తా.—మృతునికి నీకు కడపటియలంకారము నే నెట్లు చేయఁగలను, ఏలయన, నీప్రాణముతోఁగూడ నీ దేహముసయితము నష్టమై పోయినదిగదా.

వ్యా.— క్రియతా మితి.— పరలోకే౽న్తరితస్య వ్యవహితస్య - మృత స్యే త్యర్థః, తే తవ, మయా౽న్త్యమణ్డనం, కథం కేన ప్రకారేణ, క్రియతాం * క్రియతా మి త్యత్ర కామచారే లోట్ బోధ్యః - ప్రతదగ్ధస్య తే యథేచ్ఛమణ్డన మపి న సంభవ తీ త్యర్థః, కుతః - అగ్నేన చ జీవితేన చ, సమం స హై, త్వాతర్కి తా మవిచారితాం, గతిం గతో౽సి, ఇహ మృతశరీర మపి నా స్తి కస్య మణ్డన మితి భావః.

ఋజుతాం నయతః స్మరామి తే శర ముత్సఙ్గనిషణ్ణధన్వనః [23
మధునా సహ సస్మితాం కథాం నయనోపా న్తవిలోకితం చ యత్.

టీక.—శరమ్ = బాణమును, ఋజుతాం = అవక్రతను, నయతః = పొందించుచున్నవాఁడవై, ఉ.. నః—ఉత్సఙ్గ = ఒడియందు - నిషణ్ణ = నెలకొన్న - ధన్వనః = విల్లుకలిగినట్టి, తే = నీయొక్క, మధునా సహ = వసంతునితోడి, సస్మితాం = చిఱునగవుతోఁ గూడుకొన్న, కథాం = సంభాషణమును, న. తంచ— నయన = కన్నులయొక్క - ఉపాన్త = కడలచెంతనుండి - వీక్షణం = (నన్ను చూచిన) చూపు, యత్ = ఏదికలదో దానిని, స్మరామి = తలఁచుకొనుచున్నాను.

తా.—నీవు వింటిని తొడయం దుంచుకొని, బాణమును చేతులతో వంకతీర్చుచు, వసంతునితో చిఱునగవుతో ముచ్చడించుచు, నన్నుకడకంట చూచిన చూపును తలంచుకొనుచున్నాను

వ్యా — ఋజుతా మితి — శర, మృజుతా మార్జవం, నయత, ఉత్సఙ్గే నిషణ్ణ మఙ్కగతం - ధను ర్యస్య తస్య * 'ధనుష శ్చ' ఇ త్యనఙ్ఙాదేశః, తే తవ మధునా వసన్తేన సహ - ని 'మధు ర్దైత్యే వసన్తే చ చైత్రే చ' ఇతి విశ్వః, సస్మితాం, కథా మాలాపం, తథా య, న్నయనోపాన్తవిలోకిత మపాఙ్గవీక్షణమ్ - త ఇ త్యనుషఙ్గః, త చ్చ స్మరామి

క్వ ను తే హృదయఙ్గమః సఖా కుసుమాయోజితకార్ముకో మధుః?
న ఖ లూగ్రరుషా పినాకినా గమితః సో౽పి సుహృద్గతాం గతిమ్?24

టీక.—హృదయఙ్గమః = (నీ) మనస్సునకెక్కిన, తే సఖా = నీ చెలికాఁడు, కు ..కః—కుసుమ = పువ్వులతో - ఆయోజిత = కూర్పఁబడిన - కార్ముకః = విల్లు గలవాఁడు, మధుః = వసంతుఁడు, క్వను = ఎక్కడ (ఎక్కడి కేఁగినాఁడు), సః

అపి = అతఁడు కూడ, ఉ.. షా—ఉగ్ర = తీవ్రమయిన - రుషా = కోపముగలవాఁడయిన, పినాకినా = ఈశ్వరునిచేత, సుహృద్గతాం - సుహృత్ = చెలికా (ఁడయిన మదను) నిచే - గతాం - పొందఁబడిన, గతిం=దశను (భస్మత్వమును), గమితః న ఖలు= పొందింపఁబడ లేదు గదా

తా.— నీకు పూవువిల్లు కూర్చి యిచ్చునట్టి నీ నెచ్చెలి వసంతుఁడు ఏమయినాఁడు? ఆతనింగూడ తీవ్రకోపుఁ డీశ్వరుఁడు నిన్నుఁ గావించినట్లు భస్మము గావింప లేదు గదా?

వ్యా.— క్వేతి.— హృదయం గచ్ఛతీతి హృదయంగమో హృద్యః * ఖచ్ప్రకరణే 'గమేః సుప్యుపసంఖ్యానమ్' ఇతి ఖచ్ప్రత్యయః * 'అరుర్ద్విషదజన్తస్య ముమ్' ఇతి ముమాగమః, తే తవ, సఖా, కుసుమైః - రాయోజిత మారచిత - కార్ముకం యేన కార్ముకనిర్మాతా, మధు ర్వసన్తః, క్వ ను క్వ వా - గత ఇతి శేషః, అథవా, సోఽపి, ఉగ్రరుషా తీవ్రకోపేన, పినాకి నేశ్వరేణ, సుహృదా మదనేన - గతాం ప్రాప్తాం - గతిం భస్మతా మి త్యర్థః, న గమితః ఖలు న ప్రాపితః కిం - ని 'జిజ్ఞాసానునయే ఖలు' ఇ త్యమరః

అథ తైః పరిదేవితాక్షరై ర్హృదయే దిగ్ధశరై రి వాహతః
రతి మభ్యుపపత్తు మాతురాం మధు రాత్మాన మదర్శయత్ పురః 25

టీక —అథ = అంతట (ఇట్లు రతి విలపింపఁగా), తైః పరిదేవిత అక్షరైః=ఆ విలాపవచనములచేత, హృదయే=ఎదలో, ది.. రైః— దిగ్ధ = విషముపూసిన - శరైః = బాణములచేతనుం బోలె, ఆహతః=కొట్టఁబడినవాఁడై, మధుః=వసంతుఁడు, ఆతురాం= ఆపన్నురాలయిన, రతిమ్ = రతీదేవిని, అభ్యుపపత్తుం = ఓదార్చుటకు, ఆత్మానం = తన్ను, పురః = ఎదుట, అదర్శయత్ = చూపుకొనెను.

తా.—అతీరుసం బనవుచున్న రతీదేవియొక్క యావిలాపవచనములు విసము పూసిన ములుకులుంబోలె గాడఁగా వసంతుఁడు ఆపదలో మునిఁగియున్న యారతిని ఓదార్చువాఁడై ఆమెకు ఎదుట నగపడెను.

వ్యా.— అ థేతి.— అథ తైః, పరిదేవితాక్షరై ర్విలాపవచనైః, హృదయే, దిగ్ధశరై ర్విషలిప్తముఖైః శరైః, రి వాహతః సన్ - ని 'విషాక్తే దిగ్ధలిప్తకౌ' ఇ త్యమరః, మధు ర్వసన్త, ఆతురా మాపన్నాం, రతి, మభ్యుపపత్తు మనుగ్రహీతుమ్ - ఆశ్వాసయితు మి త్యర్థః - ని. 'అభ్యుపపత్తి రనుగ్రహః' ఇ త్యమరః - ఆత్మానం పురోఽదర్శయత్ ఆవి రభూ ది త్యర్థః.

త మవేక్ష్య రురోద సా భృశం, స్తనసంబాధ మురో జఘాన చ,
స్వజనస్య హి దుఃఖ మగ్రతో వివృతద్వార మి వోపజాయతే. 26

టీక.—సా = ఆరతీదేవి, తమ్ = వంసతుని, అవేక్ష్య = కాంచి, భృశం = మిక్కిలి, రురోద = ఏడ్చెను, స్తన సంబాధం = స్తనములకు బాధకలుగునట్లుగా, (గట్టిగా), ఉరః = ఱొమ్మును, జఘాన చ = కొట్టుకొనెను, (ఏల యన), స్వజనస్య = బంధువుయొక్క, పురః = ముందర, దుఃఖం = శోకము, వి...వ—వివృత = తెఱవఁబడిన - ద్వారమ్ ఇవ = వాకిలికలదియో యనునట్లు, ఉపజాయతే = ఉప్పతిల్లును.

తా.—వసంతునిఁ గాంచి రతీదేవి మిక్కిలి యేడ్చెను, స్తనములకు బాధకలుగునట్లుగా (గట్టిగా) ఱొమ్మున బాదుకొనెను, ఏలయన, బంధునియెదుట హృదయములోని దుఃఖము తలుపుతీసివైచినట్లు బయటఁబడను.

వ్యా.— త మితి.— సా రతి స్తం మధు, మవేక్ష్య దృష్ట్వా, భృశం రురోద, స్తనౌ సంబాధ్య స్తనసంబాధమ్ * 'పరిక్లిశ్యమానే చ' ఇతి ణముల్, ఉరో, జఘాన తాడితవతీ చ, తథా హి, స్వజన స్యాగ్రతో దుఃఖం, వివృత మపసారితం - ద్వారం కపాటం - యస్య త, ది, వోపజాయత ఆవిర్భవతి - ఉచ్ఛృఙ్ఖలం ప్రవర్తత ఇ త్యుత్ప్రేక్షాభిప్రాయః

ఇతి చైన మువాచ దుఃఖితా ' సుహృదః పశ్య వసన్త కిం స్థితమ్ ?
త దిదం కణశో వికీర్యతే పవనై ర్భస్మ కపోతకర్బురమ్.' 27

టీక —దుఃఖితా = శోకముపాలయిన, సా = రతి, ఏనమ్ = వసంతుని, ఇతి = ఈచెప్పఁబోవునట్లు, ఉవాచన = పలికెనుకూడ, హేవసన్త = ఓయియామనీ, పశ్య = చూడుము, సుహృదః = (నీ) చెలికాని సంబంధమయినది, కిం స్థితం = ఏమి మిగిలియున్నదో, తత్ ఇదం = ఆయిది, క...రం—కపోత = పావురమువలె - కర్బురం = చిత్రవర్ణమయిన, కణశః = పొడుమయిన, భస్మ = బూడిద, పవనైః = గాలిచేత, వికీర్యతే = చల్లఁబడుచున్నది

తా —మునుపు పనవుటయగాక దుఃఖాతిరేకమున రతి వసంతునితో యిట్లు మరల పనవందొడంగినది.—ఓయి వసంతుఁడా, 'చూడు నీ మిత్త్రుఁడు ఇదె యిట్లు బుగ్గియయినాఁడు, పావురమువలె పలువెన్నలు గలదైన యాతని యీబూడిదను గాలి పొడిపొడిగా దెసలకు విరఁజిమ్ముచున్నది.'

వ్యా.— ఇ తీతి.— దుఃఖ మస్యాః సంజాతం దుఃఖితా - సంజాత దుఃఖే త్యర్థః * తారకాదిత్వా దితచ్, సా రతి రేనం వసన్త, మి త్యువాచ చ - చకారః పూర్వోక్తసముచ్చయార్థః, హే వసన్త, పశ్య సుహృద స్తవ త్సఖస్య, కిం స్థితం

ముపస్థితం, త దిదం, కపోతకర్బురం పారావతశబలం, కణశ శ్చూర్ణీభూతమ్ * అల్పా ర్థా చ్ఛస్ప్రత్యయః, భస్మ పవనై, ర్వికీర్యతే విక్షిప్యతే, పశ్య, భస్మీభూత స్తే సుహృ దిత్యర్థః

అయి సంప్రతి దేహి దర్శనం, స్మర, పర్యుత్సుక ఏష మాధవః,
దయితా స్వనవస్థితం నృణాం, న ఖలు ప్రేమ చలం సుహృజ్జనే.28

టీక.—అయి స్మర=ఓయి మన్మథుఁడా, సంప్రతి = ఇప్పుడు, దర్శనం దేహి= దర్శనము ఇమ్ము (అగపడుము అనుట), ఏషః=వీఁడుగో, మాధవః = వసంతుఁడు, పర్యుత్సుకః=ఉవ్విళ్లూరుచున్నాఁడు, నృణాం=పురుషులకు, దయితాసు = ప్రియలయందు, ప్రేమ=చెలిమి, అనవస్థితం = నిలుకడలేనిది, సుహృజ్జనే తు=మిత్త్రులయందు అన్ననో, చలం న ఖలు=చపలము గాదు గదా.

తా.— మన్మథుఁడా, నాకు దర్శన మీకున్నను నీ వయస్యునికి వసంతునికి ఇమ్ము, అతఁడు నిన్నుఁ గన నత్యంతము ఉవ్విళ్లూరుచున్నాఁడు, పురుషుల చెలిమి ప్రియలయందు స్థిరము కాకున్నను మిత్త్రులయందు స్థిరము గదా.

వ్యా —అ యీతి —అయి స్మర, సంప్రతి దర్శనం, దేహి, ఏష, మాధవో వసన్తః, పర్యుత్సుక స్త్వద్దర్శనోత్కణ్ఠితః, త్వా మ ప్యనాదృతవతోఽస్య కో మాధవ ఇ త్యాశ జ్క్యాహ—నృణాం పురుషాణాం, దయితాసు, ప్రే, మానవస్థిత మస్థిరం - చల మి త్యర్థః, సుహృజ్జనే ప్రేమ తు న చలం ఖలు

ఈదృశాః సుహృదః కతి న స న్తీ త్యాశఙ్క్య న కోఽపీ త్యాహ.—
అమునా నను పార్శ్వవ ర్తినా జగ దాజ్ఞాం ససురాసురం తవ
బిసతన్తుగుణస్య కారితం ధనుషః పేలవపుష్పప త్త్రిణః 29

టీక.—నను=ఓ మదనుఁడా, పా ..నా - పార్శ్వ= (నీ)చెంతను - వ ర్తినా= ఉన్నట్టి, అమునా=ఈవసంతునిచేత, ససురాసురం = దేవదానవులతోఁ గూడుకొన్న, జగత్=లోకము, బి. .స్య - బిస=తామరతూఁటియొక్క - తన్తు=దారము - గుణస్య నారిగాఁగలదియు, పే...ణః - పేలవ = కోమలములయిన - పుష్ప = పువ్వులు - పత్త్రిణః=బాణములుగాఁగలదియు, (అగు), తవ ధనుషః=నీ వింటియొక్క, ఆజ్ఞాం= పంపును, కారితమ్=చేయింపఁబడినది

తా.—మదనుఁడా తామరతూఁటిదారంపునారితో కోమలపుష్పబాణంబు లేయు నీయత్యంతదుర్బలధనుస్సునకు లొంగి, ఇతరులమాట చెప్ప నేల, దేవదానవులు సయి

తము నీయాజ్ఞను నెఱవేర్చుట యీవసంతుని ప్రభావముచేతఁ గదా. ఇతనికి సయితము నీవు దర్శన మీయకుండుట తగునా ?

వ్యా.—అము నేతి. —నను మదన, పార్శ్వవర్తినా సహచరే, ణామునా వసన్తేన, ససురాసురం సురాసురసహితం, జగ, ద్బిసతన్తుగుణస్య మృణాలసూత్రమౌర్వీకస్య, పేలవాని కోమలాని - పుష్పాణ్యేవ - పత్త్రిణో బాణా - యస్య తస్య, తవ ధనుష ఆజ్ఞాం కారితం - జగ దాజ్ఞా కారి తే త్యర్థః * 'హృక్రో రన్యతరస్యామ్' ఇతి జగతః కర్మత్వమ్.

గత ఏవ న తే నివర్తతే స సఖా దీప ఇ వానిలాహతః,
అహ మస్య ద శేవ పశ్య మా మవిషహ్యవ్యసనేన ధూమితామ్ 30

టీక. — సః తే సఖా = ఆ నీ చెలికాఁడు, అ .తః - అనిల = గాలిచేత - ఆహతః=కొట్టఁబడిన (ఆర్పఁబడిన), దీపః ఇవ=దీపమువలె, గతః ఏవ= పోనే పోయినాఁడు, న నివర్తితే= మరలి రాఁడు, అహమ్ = నేను, అస్య = అతనియొక్క, దశా ఇవ=వత్తివలె (నున్నాను), అ. న - అవిషహ్య=భరింపరాని - వ్యసనేన= దుఃఖము చేత, ధూమితాం=పొగగలదానిని, మాం పశ్య=నన్నుఁ జూడుము

తా — నీ చెలికాఁడు గాలికి ఆఱిపోయిన దీపమువలె పోయినాఁడు, ఇఁక మరలి రాఁడు, నేను దుఃఖ మనుపొగ గ్రమ్మినదాన నై ఆదీపముయొక్క వత్తివలె మిగిలి యున్నాను.

వ్యా.—గత ఇతి.—స తే సఖా, అనిలాహతో వాయుతాడితో, దీప ఇవ గత ఏవ న నివర్తతే, అహ, మస్య దీపాయమానస్య, దశా వర్తి, రివ తిష్ఠా మీతి శేషః-ని. 'దశా వర్త్తా వవస్థాయాం వస్త్రాన్తే స్యు ర్దశా అపి' ఇతి విశ్వః, కుతః, అవిషహ్యవ్యసనేన సోఢు మశక్యదుఃఖప్రకర్షేణ, ధూమితాం సంజాతధూమాం, మాం పశ్య, ధూమవత్త్వాన్నష్టదీపదశాసామ్యం ధూమ శ్చ వ్యసన మే వే త్యర్థః

విధినా కృత మర్ధవైశసం నను మాం కామవధే విముఞ్చతా,
అనపాయిని సంశ్రయద్రుమే గజభగ్నే పతనాయ వల్లరీ. 31

టీక —నను=ఓయి(వసంతుఁడా), కామవధే=మదనుని చంపి,మాం విముఞ్చతా= నన్ను వదలినట్టి, విధినా = దైవముచేత, అర్ధ వైశసం = సగము కొలయే, కృతమ్ = చేయఁబడినది, (అందలియుపాయ మే మనఁగా), అనపాయిని = దీని నాశ్రయించిన 'అపాయము ఉండ దని నమ్ముకొనఁబడిన, సంశ్రయ ద్రుమే=అండ యయినవృక్షము, గ...

గ్నే—గజ = ఏనుఁగుచేత - భగ్నే సతి = కూల్పఁబడినది కాఁగా, వల్లరీ = తీఁగ, పతనాయ (భవతి) = కూలిపోవును.

తా — విధి కామునిమాత్రము చంపి నన్ను వదలివేయుటలో సగముకొలచే తనే నిందుకొలను సాధించినాఁడు, అనఁగా నన్ను చంపకయే చంపినాఁడు; భార్య పతి యొక్క సగము గావునను, ఇద్దఱుం గలసి యేకపదార్థమే గావునను, ఆయేకపదార్థములో అతనినిమాత్రము చంపుట సగమును మాత్రము చంపుట, దానిచేతనే నాచావు నిక్కము గావున అతనికి సగముప్రయాసకే నిందుఫలము కలిగినది. దీని నాశ్రయించి యున్న యెడల అపాయము కలుఁగ దని తీఁగ నమ్ముకొని ఆశ్రయించియున్న చెట్టును ఏనుఁగు కూల్చిన యెడల తీఁగయు కూలనే కూలును గదా, నాగతియు నట్టిద యైనది.

వ్యా.— విధి నేతి.— నను వసన్త, కామవధే మదనవధే, మాం, విముఞ్చతా వర్జయతా - అమారయ తే త్యర్థః, విధినా దైవేన, విశసతి హినస్తీతి విశసో ఘాతుకః * పచాద్యచ్ - విశసస్య కర్మ వైశసమ్ * యువాదిత్వా దణ్ప్రత్యయః - అర్ధ వైశస మర్ధవధః - కృతమ్ - వి. 'అర్ధో వా ఏష ఆత్మనో యత్ పత్నీ' ఇతి శ్రుతేః- పత్యుః స్వస్య చాశ్రయాశ్రయిభూతయో రేకపదార్థత్వాభిప్రాయే ణార్ధోక్తిః - తథా చైకదేశవధే దేశాన్తర స్యాపి వధనియమనా న్మా మపి విధి రఘ్ను న్నేవ హతవా నితి తాత్పర్యమ్; ఏత దే వోపపాదయతి - అనపాయి న్యనపాయిత్వేన విశ్వస్తే, సంశ్రయద్రుమ ఆశ్రయవృక్షే, గజభగ్నే సతి, వల్లరీ లతా, పతనాయ - భవ తీతి శేషః- పతితు మేవ సాఽల మి త్యర్థః * 'తుమర్థా చ్చ భావవచనాత్' ఇతి చతుర్థీ.

సంప్ర త్యనన్తరకర్తవ్యం ప్రార్థయతే —

త దిదం క్రియతా మనన్తరం భవతా బన్ధుజనప్రయోజనమ్,
విధురాం జ్వలనాతిసర్జనా న్నను మాం ప్రాపయ పత్యు రన్తికమ్ 32

టీక.—తత్ = కావున, భవతా = నీచేత, అనన్తరం = అవ్వలిదైన, బన్ధుజన ప్రయోజనం = బంధుజనులకృత్యము, క్రియతాం = చేయఁబడునుగాక, నను = ఓయి వసంతుఁడా, విధురాం•మాం=వివశురాలనైన నన్ను, జ్వ..త్—జ్వలన = నిప్పుయొక్క - అతిసర్జనాత్ = ఇచ్చుటచేతను, పత్యుః= (నా) పెనిమిటియొక్క, అన్తికం= చెంతను, ప్రాపయ=పొందింపుము.

తా.— కావున, నీవు ఇఁక నాకు చేయవలసిన నాచెప్పెడి బంధుకృత్యమును చేయుము, ఓయి వసంతుఁడా దుఃఖవివశనగుటచే స్వయముగా చిత పేర్చుకొని నిప్పు పెట్టుకొన నశక్తనైన నన్ను అగ్నిప్రవేశము చేయించి నాభర్తకడకు చేర్పుము.

వ్యా.—త దితి.— త త్తస్మాత్కారణా దు క్తప్రకారేణ - అన్యథాఽపి మరణ స్యావశ్యంభావా ది త్యర్థః, అన న్తరం, భవ, తేదం వక్ష్యమాణం, బన్ధుజనప్రయోజనం బన్ధుకృత్యం, క్రియతామ్ * ప్రార్థనాయాం లోట్, త దే వోపదిశతి - నను వస న్త, విధురాం వివశాం, మాం, జ్వలనాతిసర్జనా దగ్ని దానాత్ - పత్యు ర న్తికం ప్రాపయ అగ్నిప్రవేశం కార యే త్యర్థః

క ర్తవ్య శ్చాయ మర్థః స్త్రీణా మి త్యాహ.—

శశినా సహ యాతి కౌముదీ, సహ మేఘేన తడిత్ ప్రలీయతే,
ప్రమదాః పతివ ర్త్మగా ఇతి ప్రతిపన్నం హి విచేతనై రపి 33

టీక.— కౌముదీ = వెన్నెల, శశినా సహ = చంద్రునితోఁ గూడ, యాతి = పోవును, తడిత్ = మెఱపు, మేఘేన సహ = మేఘునితోఁ గూడ, ప్రలీయతే = నశించును, ప్రమదాః = చెలువలు, ప .గాః—పతి = పెనిమిటియొక్క - వ ర్త్మ=మార్గము - గాః = పొందువారు, ఇతి = అనునది, విచేతనైః అపి = వివేకములేని వానిచేతసయితము, ప్రతిపన్నం = ఎఱుంగఁబడియున్నది.

తా —నెల క్రుంకినచో నెలతోఁ గూడ వెన్నెలయు నశించును, మేఘము నశించునపుడు మెఱపును దానితో నాశ మొందును, ఈరీతిగా 'స్త్రీలు పతి పోయినగతినే పోవలసినవారు' అని అచేతనములకు సయితము తెలిసియున్నది.

వ్యా.— శశి నేతి —కౌముదీ చన్ద్రికా, శశినా సహ యాతి శశి న్య స్త మితే స్వయం నశ్య తీ త్యర్థః, తడిత్ సౌదామనీ, మేఘేన సహ, ప్రలీయతే ప్రణశ్యతి * క ర్తరి లట్, ప్రమదాః స్త్రియః, పతివర్త్మ గచ్ఛ న్తీతి పతివర్త్మగాః పతిమార్గానుగామిన్య, ఇ త్యేత, ద్విచేతనై రల్పచేతనైః - అవివేకిభి ర పీ త్యర్థః - నాథ స్తు 'పృథగ్జనైః' ఇతి పపాఠ, ప్రతిపన్నం జ్ఞాతమ్ - 'అలవణా యవాగూః' 'అనుదరా కన్యా' ఇతివ దల్పత్వాభిప్రాయేణ విచేతనై ర పీతి నిర్దేశః. పతివర్త్మగా ఇత్యత్ర స్మృతిః -

వి. 'ఆర్తాఽఽర్తే ముదితే హృష్టా ప్రోషితే మలినా కృశా
మృతే మ్రియేత యా పత్యౌ సా స్త్రీ జ్ఞేయా పతివ్రతా.' ఇతి.

అము నైవ కషాయిత స్తనీ సుభగేన ప్రియగాత్రభస్మనా
నవపల్లవసం స్తరే యథా రచయిష్యామి తనుం విభావసౌ. 34

టీక —సుభగేన = అందమయిన, అమునా = ఈ, ప్రి ..నా—ప్రియ=దయితుని - గాత్ర = మేని - భస్మనా = బూడిదతో, క ..నీ—కషాయిత =వన్నెయిడంబడిన - స్తనీ = స్తనములుకలదాననై, నవ పల్లవ సంస్తరే యథా = క్రొం దలిరుల

పానుపునందుం బోలె, విభావసౌ = చిచ్చునందు, తనుం = శరీరమును, రచయిష్యామి= ఉంచెదను.

తా.— అంద మయిన యీ ప్రియదేహభస్మమునే కుంకుమగా కుచములయందు పూసికొని, లేఁతచిగుళ్ల పానుపునందు ఎంత ప్రియముగా శయనింప నగునో అంతప్రియముగా అగ్నియందు శయనించెదను

వ్యా.— అమునేతి.— అమునా పురోవర్తినా, సుభగేన శోభనేన, ప్రియగాత్రభస్మనైవ - ఏవకారో మణ్డనాన్తరనివృత్త్యర్థః, కషాయితస్తనీ రఞ్జితస్తనీ - వి. 'రాగే క్వాథే కషాయోఽస్త్రీ నిర్యాసే సౌరభే రసే' ఇతి వైజయన్తీ, నవపల్లవసంస్తరే యథా నవపల్లవతల్ప ఇవ, విభావసౌ వహ్నౌ, తనుం శరీరం, రచయిష్యామి నిధాస్యామీ త్యర్థః.

కుసుమాస్తరణే సహాయతాం బహుశః సౌమ్య గత స్త్వ మావయోః,
కురు సంప్రతి తావ దాశు మే ప్రణిపాతాఞ్జలియాచిత శ్చితామ్. 35

టీక.— హే సౌమ్య = ఓయి సాధూ, త్వం = నీవు, ఆవయోః = మా కిరువురకును, బహుశః = పలుమాఱు, కుసుమ ఆస్తరణే = పూఁబాన్పునందు, సహాయతాం= చెలికారమును, గతః = పొందితివి (చేసితివి), సంప్రతి = ఇప్పుడు ప్ర..తః—ప్రణిపాత = మ్రొక్కుతోడి - అఞ్జలి = కేలుమోడ్పుతో - యాచితః = వేఁడుకొనఁబడినవాఁడవు, ఆశు = త్వరగా, మే = నాకు, చితాం = సాదను, కురు తావత్ = పేర్పుము.

తా.—ఓసాధూ, నీవు మా కిరువురకును పలుమాఱు పూఁబాన్పును రచియింప సాయపడుచుంటివి; ఇదె నీకు అంజలిచేసి మ్రొక్కుచున్నాను, ఇప్పుడు త్వరగా నాకు సాద పేర్పుము.

వ్యా.— కుసు మేతి — హే సౌమ్య సాధో, త్వ, మావయో రతిపఞ్చబాణయో, ర్బహుశో బహువారం, కుసుమాస్తరణే పుష్పశయనే, సహాయతాం గతః, సంప్రతి, ప్రణిపాతాఞ్జలినా యాచితః అఞ్జలిపూర్వకం ప్రార్థితః సన్నిత్యర్థః, ఆశు మే, చితాం కాష్ఠచయం కురు కురుష్వ; య థేహ తథాఽము త్రోపకర్తవ్యం మిత్త్రేణే త్యర్థః.

త దను జ్వలనం మదర్పితం త్వరయే ర్దక్షిణవాతవీజనైః
విదితం ఖలు తే యథా స్మరః క్షణ మ ప్యుత్సహతే న మాం వినా.36

టీక.—తత్ = చితపేర్చుటకు, అను = అనంతరము, మ . తం—మత్ = నాయందు - అర్పితం = ఉంపఁబడిన, జ్వలనం = నిప్పును, ద...నైః—దక్షిణవాత=

మలయమారుతముయొక్క - వీజనైః = సంచారణములచేత, త్వరయేః = త్వర పెట్టుము (త్వరగా మంట పెట్టుము), (త్వర యేల యనఁగా), తే విదితం ఖలు = నీకు తెలిసియు న్నదే గదా, యథా = ఏమనఁగా, స్మరః = మదనుఁడు, మాం వినా = నన్నుఁబాసి, క్షణమ్ అపి = నిముస మేని, న ఉత్సహతే = సుఖ ముండఁడు

తా.—సాద పేర్చిన తర్వాత నాకు నిప్పు పెట్టి మలయమారుతములను వీచి త్వరగా మంట పెట్టుము, త్వర యేల యనఁగా, కాముఁడు నన్నుఁ బాసి నిముసమయినను సుఖ ముండఁ డని నీకు విశదమే గదా

వ్యా—త ద న్వితి.—త చ్చితాకరణ, మ న్వన న్తరం, మ య్యర్పితం మదర్పితం, జ్వలన మగ్నిం, దక్షిణవాతవీజనై ర్మలయమారుతసంచారణై, స్త్వరయేః త్వరితం జ్వల యే త్యర్థః, త్వరాహేతు మాహ - తే తవ - విదితం ఖలు * 'మతిబుద్ధిపూజార్థేభ్య శ్చ' ఇతి వర్తమానకే క్తః - తద్యోగాత్కర్తరి షష్ఠీ, యథా యేన ప్రకారేణ, స్మరో, మాం వినా, క్షణ మపి, నోత్సహతే న హృష్యతి, తథా త్వయా జ్ఞాత మే వే త్యర్థః.

ఇతి చాపి విధాయ దీయతాం సలిల స్యాఞ్జలి రేక ఏవ నౌ,
అవిభజ్య పరత్ర తం మయా సహితః పాస్యతి తే స బాన్ధవః 37

టీక —అపిచ = మఱియు, ఇతి=ఇట్లు నాకు అగ్ని నొసంగి, నౌ = మాకు ఇరు వురకు, ఏకఏవ = ఒకటియే, సలిలస్య = నీటియొక్క, అఞ్జలిః = దోసిలి, దీయతాం= ఈఁబడునుగాక, తం = అదోసిటిని, సః తే బాన్ధవః= ఆయన నీ చెలికాఁడు, పరత్ర= పరలోకమందు, మయా సహితః = నాతోఁ గూడుకొన్నవాఁడై, అవిభజ్య=పంపకము సేయకయే, పాస్యతి = త్రావును

తా.—నాకు అగ్ని నొసంగిన తర్వాత మాకు ఇరువురకు ఒక్కటియే జలాంజలి ఇమ్ము, ఇరువురకు నొక్కటియే యేల యనఁగా, ఆ నీ మిత్తుఁడు కాముఁడు పరలోకమున నాతోఁగూడుకొన్నవాఁడై పంపకము చెయకయే త్రావును —కలసి త్రావుటయే ఆయన కిష్టము అని భా.

వ్యా.— ఇ తీతి.— అపి, చే త్యేవం, విధాయ కృత్వా, నౌ వాభ్యా, మేక ఏవ, సలిల స్యాఞ్జలి ర్దీయతామ్, త మఞ్జలిం స, తే, బాన్ధవః సఖా, స్మరః, పరత్ర పరలోకే, మయా సహితోఽవిభజ్య పాస్యతి

పరలోకవిధౌ చ మాధవ, స్మర ముద్దిశ్య విలోలపల్లవాః
నివపేః సహకారమఞ్జరీః, ప్రియచూతప్రసవో హి తే సఖా. 38

టీక.— (కిం)చ = మఱియు, (హే) మాధవ = ఓవసంతుఁడా, పరలోకవిధౌ= పిండోదకాది కర్మయందు, స్మరమ్ ఉద్దిశ్య = మన్మథుని ఉద్దేశించి (మన్మథునికి), వి .. వాః—విలోల = చలించుచున్న - పల్లవాః = చివుళ్లుగలవైన, సహకార మఞ్జరీః = మావిపూగుత్తులను, నివపేః = ఒసంగుము, హి = ఏలయన, తే సఖా = నీవయస్యుఁడు, ప్రి...వః—ప్రియ=ఇష్టమయిన - చూతప్రసవః = మావి పూవులుగలవాఁడు

తా —ఓవసంతుఁడా, పిండోదకాదికర్మయందు, కామునికి కదలుచున్న చిగుళ్లతోడి మావిపూగుత్తుల నొసంగుము, ఏల యన, నీవయస్యునికి కామునికి మావిపూవులు ప్రియము గదా.

వ్యా.— పరలో కేతి —కించ, హే మాధవ వసన్త, పరలోకవిధౌ పిణ్డోదకాది కర్మణి, స్మర ముద్దిశ్య, విలోలాః పల్లవా యాసు తాః, సహకారమఞ్జరీ శ్చూతవల్లరీ, ర్నివపే ర్దేహి, హి యస్మా త్కారణాత్, తే సఖా స్మరః, ప్రియా శ్చూతప్రసవా యస్య స తథోక్తః

ఇతి దేహవిముక్తయే స్థితాం రతి మాకాశభవా సరస్వతీ
శఫరీం హ్రదశోషవిక్లబాం ప్రథమా వృష్టి రి వాన్వకమ్పయత్. 39

టీక —ఇతి = ఇట్లు, దే...యే—దేహ = ఒడలియొక్క - విముక్తయే = త్యాగమునకై, స్థితాం = కడంగిన, రతిం = రతీదేవిని, ఆకాశభవా = ఆకసమునందు పుట్టినదైన, సరస్వతీ = వాక్కు, హ్ర.. బాం—హ్రద = మడుగుయొక్క - శోష = ఎండుటచేత - విక్లబాం = డిల్లపోయిన, శఫరీం = ఆఁడుబేడిసను, ప్రథమా వృష్టిః ఇవ = తొలకరి వానవలె, అన్వకమ్పయత్ = కనికరించెను

తా —ఈ విధముగా శరీరమును త్యజించుటకు నిశ్చయము చేసికొన్న యా రతీ దేవిని, ఆకాశవాణి, మడు గెండఁగా డిల్లవోయియున్న యాఁడుబేడిసను తొలకరి వాన యూఱడించినట్లు, ఊఱడించెను

వ్యా. —ఇ తీతి —ఇతి, దేహస్య విముక్తయే శరీరస్య విసర్గాయ, స్థితామ్ కృత నిశ్చయా మితి యావత్, రతి, మాకాశభవా సరస్వ త్యశరీరా వా, గ్ఘ్రద శోషవిక్లబాం- హ్రదస్య జలాధారస్య - శోషేణ విక్లబాం, శఫరీం ప్రోష్ఠీం -ని. 'ప్రోష్ఠీ తు శఫరీ ద్వయోః' ఇ త్యమరః, ప్రథమా, వృష్టి ర్వర్ష, మి, వాన్వకమ్పయ దనుకమ్పితవతీ, సదయ మువా చే త్యర్థః - ని. 'కృపా దయాఽనుకమ్పా స్యాత్' ఇ త్యమరః.

కుసుమాయుధపత్ని, దుర్లభ స్తవ భర్తా న చిరా ద్భవిష్యతి,
శృణు యేన స కర్మణా గతః శలభత్వం హరలోచనార్చిషి. 40

టీక.— హే కుసుమాయుధపత్ని = ఓ కామకాంతా, తవ భర్తా= నీ పతి, చిరాత్ = చిరకాలము, దుర్లభః న భవిష్యతి = దొరకనివాఁడుగా నుండఁడు, యేన కర్మణా=ఏ (పురాకృత) కర్మచేత, సః = అతఁడు హర లోచన అర్చిషి = శివుని కంటి జ్వాలలో, శలభత్వం = మిడుతతనమును, గతః = పొందినాఁడో, (ఆకర్మను), శృణు= వినుము.

తా.— ఓ రతీ, నీ భర్త నీకు త్వరగానే దొరకును. ఏపురాకృతకర్మచేత అతఁడు ఇప్పుడు శివనేత్రజ్వాలలో, అగ్నిలో మిడుతవలె, మాడిపోయినాఁడో, ఆకర్మను జెప్పెదను వినుము.

వ్యా.— కుసు మేతి.— హే కుసుమాయుధపత్ని రతే, తవ భర్తా, చిరాచ్చిరం, దుర్లభో న భవిష్యతి - కిం త్వచిర మేవ సులభో భవిష్య తీ త్యర్థః, కించ శృణు - తి త్కర్మేతి శేషః, యేన కర్మణా స తే భర్తా హరలోచన స్యార్చి ర్జ్వాలా - ని. 'జ్వాలాభాసో న్న పుం స్యర్చిః' ఇ త్యమరః - తస్మి, న్ఛలభత్వం పతఙ్గత్వం గతః - ని 'సమౌ పతఙ్గశలభౌ' ఇ త్యమరః.

త దేవ కర్మోఽపాచష్టే.—

అభిలాష ముదీరితేన్ద్రియః స్వసుతాయా మకరోత్ ప్రజాపతిః,
అధ తేన నిగృహ్య విక్రియా మభిశప్తః ఫల మేత దన్వభూత్. 41

టీక.— ఉ...యః - ఉదీరిత = (మదనునిచేత) ప్రేరింపఁబడిన - ఇన్ద్రియః = ఇంద్రియములు కలవాఁడై, ప్రజాపతిః = బ్రహ్మ, స్వ...యాం - స్వ = తనయొక్క - సుతాయాం = కూఁతురైనసరస్వతిమీఁద, అభిలాషమ్ అకరోత్ = మరులు వహించెను; అథ = అంతట, తేన = బ్రహ్మచేత, విక్రియాం = వికారమును, నిగృహ్య = అణఁచుకొని, అభిశప్తః=శపింపఁబడినవాఁడై, [ఈ సంస్కృత వాక్యప్రయోగప్రకారము ఆంధ్రభాషకు ఉచితముగాదు], ఏతత్ ఫలం = ఈఫలమును (అనఁగా కాలిపోవుటను), అన్వభూత్ = అనుభవించినాఁడు.

తా.— పూర్వము కాముఁడు బ్రహ్మకు అతని కూఁతురు సరస్వతిమీఁదనే వలపు గొలిపినాఁడు. అది యెఱింగి బ్రహ్మ కామవికారమును అడంచుకొని కాముని శపించినాఁడు, ఆశాపమునకు ఫలముగా కాముఁడు ఇట్లు కాలిపోయినాఁడు.

వ్యా.— అభిలా షేతి.— ఉదీరితేన్ద్రియః ప్రేరితేన్ద్రియః - స్మరే ణేతి శేషః, ప్రజాపతి ర్బ్రహ్మా, స్వసుతాయాం సరస్వత్యాం, మభిలాష మనురాగ, మకరోత్ అథ, తేన ప్రజాపతినా, విక్రియా మిన్ద్రియవికారం, నిగృహ్య నిరు, ధ్యాభిశప్తః సన్ ఏత త్ఫలం దాహాత్మకం స్వకర్మఫల, మన్వభూత్.

పరిణేష్యతి పార్వతీం యదా తపసా తత్ప్రవణీకృతో హరః
ఉపలబ్ధసుఖ స్తదా స్మరం వపుషా స్వేన నియోజయిష్యతి. 42
ఇతి చాహ స ధర్మయాచితః స్మరశాపావధిదాం సరస్వతీమ్,
అశనే రమృతస్య చోభయో ర్వశిన శ్చామ్బుధరా శ్చ యోనయః 43

టీక.—తపసా = తపస్సుచేత, త...తః - తత్ = ఆపార్వతియందు - ప్రవణీకృతః=అనురక్తుఁడుగాఁ జేయఁబడినవాఁడై, హరః = ఈశ్వరుఁడు, యదా పార్వతీం పరిణేష్యతి=ఎప్పుడు పార్వతిని పెండ్లియాడునో, తదా = అప్పుడు, ఉ...ఖః - ఉపలబ్ధ = పొందఁబడిన - సుఖః=ఆనందము కలవాఁడై, స్మరం స్వేన విపుషా నియోజయిష్యతి = కాముని అతని దేహముతో కూర్చును, ఇతి = అని, స్మ—దాం - స్మర= కామునియొక్క - శాప = శాపమునకు - అవధి = అవసానమును - దాం = ఇచ్చునదైన, సరస్వతీం చ = వాక్కును, ధ ..తః - ధర్మ = ధర్ముఁడను ప్రజాపతిచేత - యాచితః=(సృష్టిరక్షకై) వేఁడఁబడినవాఁడై, సః = ఆబ్రహ్మదేవుఁడు, ఆహ = పలికెను. వశిన శ్చ = జితేంద్రియులు ను, అమ్బుధరా శ్చ= మేఘములును, అశనేః=పిడుగునకును (కోపమునకును), అమృతస్య=జలమునకును (అనుగ్రహమునకును), యోనయః ఖలు=జన్మ కారణములు గదా.

తా.—అంతట, మదనునికి అపాయము కలిగినచో జంతుసృష్టి నిలిచిపోవు నని తలంచి ధర్ముఁడను ప్రజాపతి యాచింపఁగా బ్రహ్మదేవు డీతీరున మదనునికి శాపావసానమొసంగెను.— ‘ఈశ్వరుఁడు ఎప్పుడు పార్వతియొక్క తపస్సుచే వశీకృతుఁడై ఆమెను వివాహమాడి ఆనందమునం బొందునో అప్పుడు మదనునికి మరల నతని దేహమునొసంగును’ ఎట్లుగా పిడుగును వైచుటకును ఉదకము నిచ్చుటకును రెంటికిని మేఘములు సమర్థములో అట్లే శాప మిచ్చుటకును అనుగ్రహము చేయుటకును రెంటికిని జితేంద్రియులు సమర్థులు

వ్యా —పరిణేష్య తీతి.—ఇతీతి చ.—ధర్మేణ ధర్మాఖ్యప్రజాపతినా, యాచితః ప్రార్థితః, స భగవా న్స్రష్టా, తపసా కారణేన, తస్యాం పార్వత్యాం - ప్రవణీకృతో ఽభిముఖీకృతో, హరః శివో, యదా పార్వతీం, పరిణేష్య త్యుద్వక్ష్యతి, త దోపలబ్ధసుఖః ప్రాప్తానన్దః సన్, స్మరం కామం, స్వేన వపుషా, నియోజయిష్యతి సంగమయిష్యతి, ఇ త్యేవం, స్మరశాప-స్యావధిదా మవసానదాయినీం, సరస్వతీం వాచం, చాహ ఏవం శాపావధి ముక్తవా నిత్యర్థః; నను తథా క్రుద్ధస్య కథ మీదృశీ శాన్తి రత ఆహ - వశినో జితేన్ద్రియా, శ్చామ్బుధరా, శ్చాశనే రమృతస్య చే త్యుభయో, ర్యోనయః

ప్రభవాః - వశపక్షేఽశన్యమృతశబ్దా కోపప్రసాదపరౌ, అన్యత్ర వైద్యుతా గ్న్యుదక పరౌ. యుగ్మకమ్.

త దిదం పరిరక్ష శోభనే,
భవితవ్యప్రియసంగమం వపుః,
రవిపీతజలా తపాత్యయే
పున రోఘేన హి యుజ్యతే నదీ. 44

టీక.—హే శోభనే = ఓకల్యాణీ, తత్ = ఆకారణమున, భ...మం— భవితవ్య = కానున్న - ప్రియసంగమం = ప్రియునితోడిపొందుకలదైన, ఇదం వపుః = ఈదేహమును, పరిరక్ష = కాపాడుకొమ్ము, (ఏల యనఁగా), ర...లా—రవి=సూర్యుని చేత - పీత = త్రాగఁబడిన - జలా = నీరుగలదైన, నదీ = ఏఱు, తపాత్యయే = వర్షాకాలమందు, పునః = వెండియు, ఓఘేన = ప్రవాహముతో, యుజ్యతే హి = కూడును గదా.

తా.—కావున ఓకల్యాణీ, వెండియు కామునితోడి పొందునకు భాజనమై యున్న నీదేహమును కాపాడుకొమ్ము, ఎడఁబాపు శాశ్వత మనితలంపకుము, ఏఱు వేసవిలో సూర్యునియెండచే నీటిం బాసినను, వర్షాకాలములో మరల నీటితో నిండదా?

వ్యా —త దితి —హే శోభనే, త త్తస్మాత్ కారణా, ద్భవితవ్యో భవిష్యన్-ప్రియసంగమో యస్య త త్తథోక్తమిదం వపుః పరిరక్ష, తథా హి, రవిపీతజలా నదీ, తపాత్యయే ప్రావృషి - ని 'ప్రావృట్ తపాత్యయే' ఇతి హలాయుధః, పున, రోఘేన ప్రవాహేణ, యుజ్యతే సంగచ్ఛతే హి.

ఇత్థం ర తేః కి మపి భూత మదృశ్యరూపం
మన్దీచకార మరణవ్యవసాయబుద్ధిమ్,
తత్ప్రత్యయా చ్చ కుసుమాయుధ బన్ధు రేనా
మాశ్వాసయత్ సుచరితార్థపదై ర్వచోభిః 45

టీక.—ఇత్థమ్ = ఈరీతిగా, అదృశ్యరూపం = కనఁబడు రూపముగలదికాని (కంటికగపడని), కి మపి భూతం=ఏదోయొక ప్రాణి, ర తేః=రతీదేవియొక్క, మ... ద్ధిం - మరణ = చావుయొక్క - వ్యవసాయ = ఉద్యమముయొక్క - బుద్ధిం = నిశ్చ

యమును, మన్దీచకార = మాన్పించెను. కుసుమాయుధ బన్ధుః=కాముని వయస్యుఁడయిన వసంతుఁడును, త...త్ - తత్ = ఆప్రాణియందు - ప్రత్యయాత్ = నమ్మకముచేత, ఏనాం = ఈరతీదేవిని, సు...దైః - సు = చక్కని - చరితార్థ = నచ్చునట్టి యర్థముగల - పదైః = మాటలతో, ఆశ్వాసయత్ = ఓదార్చెను.

తా.—ఇట్లని కంటికి కగపడక యేదో భూతము రతీదేవిని మరణోద్యోగమునుండి నివారించెను, వసంతుఁడు ఆభూతము పలికిన మాటను నమ్మకొని ఆమెను 'అమ్మా, దేవతా ప్రసాదముచే నీభర్తను వెండియు నీవు గలయుదువు.' అను నిత్యాది హితవచనముల ఓదార్చెను.

వ్యా.—ఇత్థ మితి.—ఇత్థ మనేనప్రకారే, ణాదృశ్యరూపం, కి మపి భూతం కశ్చిత్ప్రాణీ- ని. 'యుక్తే క్ష్మాదా వృతే భూతం ప్రా ణ్యతీతేసమే త్రిషు' ఇ త్యమరః, రతేర్మదనదారాణాం, మరణవ్యవసాయ బుద్ధిం మరణోద్యోగబుద్ధిం, మన్దీచకార నివారయామాసే త్యర్థః - ని. 'మూఢాల్పాపటు నిర్భాగ్యా మన్దాః' ఇ త్యమరః, అథ కుసుమాయుధ బన్ధు ర్వసన్త శ్చ, తత్ప్రత్యయా త్తస్మిన్భూతేవిశ్వాసాత్ - ని 'ప్రత్యయోఽధీన శపథ జ్ఞాన విశ్వాస హేతుషు' ఇ త్యమరః, ఏనాం రతిం, సుష్ఠు చరితార్థాని పదాని యేషాం తై, ర్వచోభి ర్వాక్యై, రాశ్వాసయత్ - సర్వథా తే దేవతాప్రసాదాత్ ప్రియసంగమో, భవిష్య తీ త్యాదివచనై రస్యా దుఃఖ మపాచకా రే త్యర్థః.

అథ మదనవధూ రుపప్లవాన్తం
వ్యసనకృశా పరిపాలయాం బభూవ
శశిన ఇవ దివాతనస్య లేఖా
కిరణపరిక్షయధూసరా ప్రదోషమ్. 46

టీక.—అథ=తర్వాత, వ్య...శా - వ్యసన=దుఃఖముచేత - కృశా=సన్నగిల్లినదై, మదన వధూః=కాముని భార్య (రతి), ఉ. .న్తమ్-ఉపప్లవ=ఆపదయొక్క - అన్తం= ముగియికను, కి...రా - కిరణ=వెలుఁగులయొక్క - పరిక్షయ=నాశముచేత - ధూసరా= మలిన యయిన, దివాతనస్య శశినః=పగలిటిచంద్రునియొక్క, లేఖా=రేఖ, ప్రదోషమ్ ఇవ=రాత్రినింబోలె, ప్రతిపాలయామ్బభూవ=ఎదురుసూచుచుండెను.

తా.—అప్పటినుండి రతీదేవి దుఃఖముచే నాసిల్లుచు ఆయాపదయొక్క ముగియికను - కిరణక్షయముచే మలిన యయిన పగటిచంద్రరేఖ రాత్రిసమయమునుం బోలె - ఎదురుసూచుచుండెను

వ్యా.— అ థేతి. —అథాఽనన్తరం, వ్యసనేన దుఃఖేన - కృశా, మదనవధూ రతి, రుపప్లవాన్తం విపదవధిం, కిరణపరిక్షయేణ - ధూసరా మలినా, దివాతనస్య దిన

భవస్య * 'సాయం చిరమ్ -' ఇత్యాదినా ట్యుప్రత్యయః, శశిన శ్చన్ద్రస్య, లేఖా, ప్రదోషం రాత్రి, - మివ, పరిపాలయాంబభూవ ప్రతీక్షాంచక్రే

పుష్పితాగ్రావృత్తమ్ - 'అయుజి నయుగ రేఫతో యకారో యుజి చ న జౌ జరగాశ్చ పుష్పితాగ్రా' ఇతి లక్షణాత్.

ఇతి శ్రీ మన్మహామహోపాధ్యాయ కోలాచల మల్లినాథసూరి విరచితయా
సంజీవనీసమాఖ్యయా వ్యాఖ్యయా సమేతః శ్రీకాళిదాసకృతౌ
కుమారసంభవే మహాకావ్యే రతివిలాపో నామ
చతుర్థః సర్గః

శ్రీ

కుమారసంభవే

పఞ్చమస్సర్గః.

తథా సమక్షం దహతా మనోభవం
పినాకినా భగ్నమనోరథా సతీ
నినిన్ద రూపం హృదయేన పార్వతీ,
ప్రియేషు సౌభాగ్యఫలా హి చారుతా. 1

టీక.—పార్వతీ = పార్వతి, తథా = ఆతీరున, సమక్షం = ప్రత్యక్షమున, మనోభవం = మన్మథుని, దహతా = కాల్చివైచినట్టి, పినాకినా = ఈశ్వరునిచేత, భ..థా—భగ్న = ఖండితమయిన - మనోరథా = కోరికకలది, సతీ = అయి, హృదయేన = మనస్సులో, రూపం = (తన) సౌందర్యమును, నినిన్ద = దూషించుకొనెను, (తథా) హి=అది యుక్తమే గదా, చారుతా = సౌందర్యము, ప్రియేషు = భర్తలవిషయమున, సౌ...లా— సౌభాగ్య = వాల్లభ్యమే - ఫలా = ప్రయోజనముగాఁగలది

తా.—పార్వతి ఆప్రకారము తనకన్నులయెదుట మన్మథుని ఈశ్వరుఁడు భస్మీకరింపఁగా, తనకోరిక రిత్తవోఁగా, 'శివచిత్తమున కెక్కని యీ నాపాడుసౌందర్య మేపాటిది' అని మనస్సులో తన సౌందర్యమును నిందించుకొనెను, అదిసరియే గదా, ఏలయన స్త్రీలసౌందర్యమునకు ప్రియుల యనురాగమే గదా ప్రయోజనము

వ్యా.—త థేతి.— పర్వత స్యాపత్యం స్త్రీ పార్వతీ, తథా తేన ప్రకారే, ణాక్ష్ణోః సమీపే సమక్షం పురతః * 'అవ్యయం విభక్తి సమీప సమృద్ధి -' ఇత్యాదినా ఽవ్యయీభావః, మనోభవం మన్మథం, దహతా భస్మీకుర్వతా, పినాకినేశ్వరేణ, భగ్నః ఖణ్డితో - మనోరథోఽభిలాషో - యస్యాః సా తథోక్తా, సతీ, హృదయేన మనసా, రూపం సౌన్దర్యం, నినిన్ద - ధిఙ్మే రూపం యద్ధరమనోహరణాయ నాలమితి గర్హితవతీ త్యర్థః; యుక్తం చైతదిత్యాహ - తథా హి - చారుతా సౌన్దర్యం, ప్రియేషు పతిషు విషయే, సౌభాగ్యం ప్రియవాల్లభ్యం - ఫలం యస్యాః సా తథోక్తా - సౌన్దర్యస్య తదేవ ఫలం యద్భర్తృసౌభాగ్యం లభ్యతే - నో చేద్విఫలం తదితి భావః.

అస్మిన్ సర్గే వంశస్థం వృత్తమ్ — 'జతౌ తు వంశస్థ ముదీరితం జరౌ' ఇతి లక్షణాత్.

ఇయేష సా కర్తు మవన్ధ్యరూపతాం
సమాధి మాస్థాయ తపోభి రాత్మనః;
అవాప్యతే వా కథ మన్యథా ద్వయం
తథావిధం ప్రేమ పతి శ్చ తాదృశః? 2

టీక.—సా=పార్వతి, సమాధిమ్=ఏకాగ్రతను, ఆస్థాయ=అవలంబించి, తపోభిః=నియమములచే, ఆత్మనః = తనకు, అ. .తాం—అవన్ధ్య = వమ్ముగాని - రూపతాం = సౌందర్యముకల దగుటను (సౌందర్యమును), కర్తుమ్=చేసికొనుటకు, ఇయేష = కోరెను. అన్యథా = వేఱువిధమున, కథం వా = ఏవగను, తథావిధం ప్రేమ = ఆవిధమయిన యనురక్తియు, తాదృశః పతిశ్చ = అట్టిభర్తయు, ద్వయమ్ = రెండును, అవాప్యతే= దొరకును.

తా.—అంతట పార్వతి, శివచిత్తము నాకర్షించుటకు సమర్థమయినరూపమును తపస్సులచేత సంపాదించుకొనవలయు నని నిశ్చయించుకొనెను; వేఱు ఉపాయమున, అట్లు అర్ధాంగలక్ష్మినిగా తన్ను దేహమున నుంచుకొనునట్టి యాప్రేమను మృత్యుంజయుం డయినట్టి యాపతిని రెంటిని ఎట్లు పడయ నగును?

వ్యా.—ఇయే షేతి.—సా పార్వతీ, సమాధి మేకాగ్రతా, మాస్థా యావలమ్బ్య, తపోభి ర్వక్ష్యమాణనియమైః కరణభూతైః, రాత్మనః స్వ, స్యావన్ధ్యరూపతాం సఫలసౌన్దర్యం, కర్తు, మియే షేచ్ఛతి స్మ - తపసా శివం వశీకర్తు ముద్యుక్తే త్యర్థః, అన్యథా తతోఽన్యప్రకారేణ, కథం వా తద్ద్వయ మవాప్యతే, కిం తద్ద్వయమ్ - తథాభూతా - విధా ప్రకారో - యస్య త త్తథావిధం, ప్రేమ స్నేహః - యే నార్ధాఙ్గహారా హారస్య భవే దితి భావః, తాదృశః పతి శ్చ - యో మృత్యుఞ్జయ ఇతి భావః; ద్వయ మేవ ఖలు స్త్రీణా మపేక్షితం య ద్భర్తృవాల్లభ్యం జీవద్భర్తృకత్వం చేతి, త చ్చ తపశ్చర్యైకసాధ్య మితి నిశ్చికా యే త్యర్థః. అత్ర మనుః-

'య ద్దుష్కరం య ద్దురాపం య ద్దుర్గం య చ్చ దుస్తరమ్,
తత్ సర్వం తపసా ప్రాప్యం తపో హి దురతిక్రమమ్.' ఇతి.

నిశమ్య చైనాం తపసే కృతోద్యమాం
సుతాం గిరీశప్రతిసక్తమానసామ్,

ఉవాచ మేనా పరిరభ్య వక్షసా
నివారయన్తీ మహతో మునివ్రతాత్. 3

టీక.—సాచ = మేనకాదేవి యు, గి ..సాం - గిరీశ = శివునియందు - ప్రతి సక్త = తగులుకొన్న - మానసాం = చిత్తముగలదానినిగాను, తపసే = తపమునకై, కృ ..మాం—కృత = చేయఁబడిన - ఉద్యమాం = యత్నముకలదానినిగాను, సుతాం = కొమారితను (పార్వతిని), నిశమ్య = విని, వక్షసా = ఎదయందు, పరిరభ్య = కౌఁగిలించుకొని, మహతః = మేటియయిన, మునివ్రతాత్ = మునులయొక్క నియమము నుండి (తపస్సునుండి), నివారయన్తీ = మాన్పించునదై, ఉవాచ = (ఇట్లు) పలికెను.

తా.—కొమారిత శివుని వలచినదై ఆయనం బడయుటకై తపంబు సల్పఁ గడంగి యున్న దని మేనకాదేవి విని కూఁతును బ్రొమ్మునం గౌఁగిలించికొని కఠినమయిన ముని వ్రతమునుండి ఆమెను మానుపుటకై యట్లు పలికెను.

వ్యా.—నిశమ్యేతి —మేనా మేనకా చ, గిరీశప్రతిసక్తమానసాం హరాసక్తచిత్తాం, తపసే తపశ్చరణాయ, కృతోద్యమాం కృతోద్యోగాం, సుతాం, నిశమ్య శ్రుత్వా నాం పార్వతీం, వక్షసా, పరిరభ్యాలిఙ్గ్య, మహతో, మునివ్రతా త్తపసో, నివారయన్త్యువాచ-మునివ్రతా దిత్యత్ర యద్యపి మునివ్రతస్య మేనకాయా అనీప్సితత్వాత్ * 'వారణార్థానా మీప్సితః' ఇతి నాపాదానత్వం తథాఽపి కృతోద్యమా మితి మానసప్రవేశోక్తత్వాత్ * 'ధ్రువ మపాయేఽపాదానమ్' ఇత్యపాదానత్వ మేవ స్యాత్ - య థాహ భాష్యకారః - 'యచ్చ మిథ్యా సంప్రాప్య నివర్తతే త చ్చ ధ్రువ మపాయే ఽపాదాన మితి ప్రసిద్ధమ్.'

సామాన్యనిషేధ ముక్త్వా విశేషనిషేధ మాహ.—

మనీషితాః సన్తి గృహేషు దేవతా,
స్తపః క్వ వత్సే? క్వ చ తావకం వపుః?
పదం సహేత భ్రమరస్య పేలవం
శిరీషపుష్పం, న పునః పతత్రిణః 4

టీక —(హే) వత్సే = (ఓ) నాయనా, మనీషితాః=కోరఁబడిన, దేవతాః = వేల్పులు, గృహేషు = (మన) యింట, సన్తి = ఉన్నారు, తపః క్వ=తప స్సెక్కడ, తావకం = నీదయిన, వపుః క్వ = నెమ్మేను ఎక్కడ; పేలవమ్ = కోమలమయిన, శిరీషపుష్పం = దిరిసెనపువ్వు, భ్రమరస్య పదం సహేత = తుమ్మెదయొక్క కాలిని

ఓర్చును, (గాని), పతత్రిణః (పదం) పునః = పక్షియొక్క కాలి నో, న (సహేత)= ఓర్వఁజాలదు

తా.—ఓనాయనా, కోరుకోనఁదగిన శచ్యాదిదేవతలు మనయింటనే యున్నారు, వారిని ఆరాధింపుము, నీకోరువరమును వారే యిత్తురు, తపస్సు పూనకుము, ఏలయన, నీయీకోమలదేహముతపఃక్లేశము నోర్వఁజాలదు మృదువయిన దిరిసెనపువ్వు తేఁటికాలిత్రొక్కుడును ఓర్వఁగలుగునుగాని పక్షికాలిత్రొక్కుడును ఓర్వఁజాలునా? అట్లె ఇంట నున్న దేవతలం బూజించుట నీకు శక్యముగాని తపస్సు శక్యము కాదు.—ఇటదిరిసెన పువ్వువంటిది పార్వతీ దేహము, తేఁటికాలితాకు నోర్చుటవంటిది గృహదేవతలంగొలుమనలయిక నోర్చుట, పక్షికాలి తన్ను నోర్చుటవంటిది తపఃక్లేశము నోర్చుట.

వ్యా.—మనీషితా ఇతి.— హే వత్సే, మనస ఈషితా ఇష్టా మనీషితాః*శకన్ధ్వాదిత్వాత్ సాధుః, దేవతాః శచ్యాదయో, గృహేషు సన్తి - త్వం తా ఆరాధ యేతి శేషః, తపః క్వ, త వేదం తావకమ్ * 'యుష్మదస్మదో రన్యతరస్యాం ఖఞ్చ' ఇ త్యణ్ప్రత్యయః * 'తవకమమకా వేకవచనే' ఇతి తవకాదేశః. - వపు శ్చ క్వ, తథా హి, పేలవం మృదులం, శిరీషపుష్పం, భ్రమరస్య భృఙ్గస్య, పదం పదస్థితిం, సహేత, పతత్రిణః పునః పక్షిణ స్తు, పదం న సహేత, అతిసౌకుమార్యా ద్దివ్యోపభోగ యోగ్యం తే వపు ర్న దారుణతపఃక్షమ మి త్యర్థః. అత్ర దృష్టాన్తాలంకారః.

ఇతి ధ్రువేచ్ఛా మనుశాసతీ సుతాం
శశాక మేనా న నియన్తు ముద్యమాత్;
క ఈప్సితార్థ స్థిరనిశ్చయం మనః
పయ శ్చ నిమ్నాభిముఖం ప్రతీపయేత్. 5

టీక.—ఇతి = ఇట్లు, అనుశాసతీ = బోధించి, మేనా = మేనకాదేవి, ధ్రువేచ్ఛాం - ధ్రువ = స్థిరమయిన - ఇచ్ఛాం=కోరికకలదైన, సుతాం = కొమారితను, ఉద్యమాత్ = తపః ప్రయత్నమునుండి, నివారయితుం = తొలఁగించుటకు, న శశాక = సమర్థురాలు కాదాయెను, (అది సరియే గదా), ఈ.. యమ్—ఈప్సిత=కోరఁబడిన-అర్థ = ప్రయోజనమందు - స్థిర = దృఢమయిన - నిశ్చయం = పట్టుదలగలదైన, మనః చిత్తమును, ని .ఖం— నిమ్న = లోఁతునకు - అభిముఖం = ఎదురయిన - (లోఁతునకు పాఱుచున్న,) పయ శ్చ = నీటినిని, ప్రతీపయేత్ = వెనుకకు మరల్పఁ గలుగును.

తా.—ఈప్రకారము మేనకాదేవి బోధించినను గట్టి నిశ్చయము గలదైన పార్వతీదేవి తపః ప్రయత్నమును మానదాయెను, ఇది సరియె గదా, పల్లమునకు పాఱుచున్న

నీటిని మెఱకను పాఱించుటయెట్లు అసాధ్యమో అట్లే తాఁగోరిన ప్రయోజనమును గూర్చిన పట్టుదలను మాన్పుటయు అసాధ్యము.

వ్యా.—ఇ తీతి.— ఇత్యేవ, మనుశాస త్యుపదిశన్త్యీ, మేనా, ధ్రువేచ్ఛాం స్థిర వ్యవసాయాం, సుతాం పార్వతీ, ముద్యమా దుద్యోగా త్తపో లక్షణా, న్నియన్తుం నివారయితుం, న శశాక సమర్థా నాభూత్, తథా హి, ఈప్సితార్థ ఇష్టార్థే - స్థిర నిశ్చయం, మనో, నిమ్నాభిముఖం పయ శ్చ కః, ప్రతీపయేత్ ప్రతికూలయేత్ - ప్రతి నివర్తయే ది త్యర్థః - నిమ్నప్రవణం పయ ఇ వే ష్టార్థాభినివిష్టం మనో దుర్వార మితి భావః అత్ర దీపకానుప్రాణితోఽర్థా న్తరన్యాసాలంకారః.

కదాచి దాసన్నసఖీముఖేన సా
మనోరథజ్ఞం పితరం మనస్వినీ
అయాచ తారణ్య నివాస మాత్మనః
ఫలోదయాన్తాయ తపఃసమాధయే 6

టీక.—కదాచిత్ = ఒకప్పుడు, మనస్వినీ = గట్టిపట్టుదలదైన, సా = పార్వతీ దేవి, మనోరథజ్ఞం నోమరథ=(తన)కోరికను - జ్ఞం = ఎఱిఁగినవాఁడయిన, పితరం = తండ్రిని (హిమవంతుని), ఆ . న—ఆసన్న = చెంతనుండు (తనతోడి) - సఖీ = చెలి యేయనెడు - ముఖేన = ఉపాయమున, ఫ .య—ఫల = ప్రయోజనముయొక్క - ఉదయ = ప్రాదుర్భావమే - అన్తాయ = తుదిగాఁగలదైన, త .యే—తపః = తపము యొక్క - సమాధయే = నియమముకొఱకు (నియమ మాచరించుటకు), ఆత్మనః = తన యొక్క, అరణ్య నివాసం=అడవి వాసమును, అయాచత = వేఁడుకొనెను.

తా —ఆపట్టుదలను వదలక యొకనాఁడు పార్వతి తనమనస్సులోని కోరిక నెఱింగిన తండ్రిని, ఆకోరిక నెఱవేఱువఱకు తాను వనములో తపస్సుచేయుచు నివసించి యుండుటకు సెల విమ్మని తన చెలికత్తెచేత నడిగించెను

వ్యా —కదాచి దితి —అథ కదాచి, న్మనస్వినీ స్థిరచిత్తా, సా పార్వతీ, మనో రథజ్ఞ మభిలాషాభిజ్ఞం, పితరం హిమవ న్త, మాసన్నస ఖ్యాప్తసఖీ - నైవ ముఖ ముపా యః - ని 'ముఖం నిఃసరణే వక్త్రే ప్రార మ్భోపాయయో రపి' ఇతి విశ్వః, తేన, ఫలోదయః ఫలోత్పత్తి - రన్తోఽవధి - ర్యస్య తస్మై, తపః సమాధయే తపోనియమార్థ, మాత్మనః స్వ స్యారణ్యనివాసం వనవాస, మయాచత * 'దుహ్యాచ్ -' ఇత్యాదినా ద్వికర్మకత్వమ్.

అథానురూపాభినివేశతోషిణా
కృతాభ్యనుజ్ఞా గురుణా గరీయసా
ప్రజాసు పశ్చాత్ ప్రథితం తదాఖ్యయా
జగామ గౌరీ శిఖరం శిఖణ్డిమత్. 7

టీక.—అథ=అంతట, గౌరీ=పార్వతి, అను..ణా - అనురూప = తగినట్టి - అభినివేశ=పట్టుదలకు - తోషిణా = సంతోషించిన, గరీయసా = గొప్పవాఁడయిన, గురుణా=తండ్రిచేత, కృ. జ్ఞా - కృత=చేయఁబడిన (ఈఁబడిన) - అభ్యనుజ్ఞా= సెలవు గలదై, ప్రజాసు=లోకులలో, పశ్చాత్ =తర్వాత, తదాఖ్యయా=ఆమె పేరట (గౌరీశిఖర మను పేర), ప్రథితం=ప్రసిద్ధమయిన, శిఖరం=శృంగమునకు, శిఖణ్డిమత్ = నెమళ్లుగల దానికి, జగామ=ఏఁగెను.

తా — మేటియైన తండ్రియు ఆమెయొక్క పూనిక తగినది గదా యని సంతోషించినవాఁడై ఆమెకు తపస్సుచేయుటకు సెల వొసంగెను. అంత నామె ఘాతుకమృగములు లేక నెమళ్లు లోనగు సాధుజంతువులు గలదైన యొకానొకశృంగమున తపస్సుకై సెలకొనెను దానం జేసియే ఆశిఖరము అనంతరము లోకములో గౌరీశిఖర మని పేరు వడసినది.

వ్యా — అథేతి — అథ గౌర్యనురూపేణ యోగ్యేనాభినివేశేనాగ్రహేణ తుష్యతీతి తథోక్తేన, గరీయసా పూజ్యతమేన, గురుణా పిత్రా, కృతాభ్యనుజ్ఞా తపః కుర్వితి కృతానుమతిః సతీ, పశ్చాత్తపఃసిద్ధ్యుత్తరకాలం, ప్రజాసు జనేషు, తదాఖ్యయా తస్యా గౌర్యాః సంజ్ఞయా - ప్రథితం గౌరీశిఖర మితి ప్రసిద్ధ మిత్యర్థః, శిఖణ్డిమత్ న తు హింస్రప్రాణిప్రచుర మితి భావః, శిఖరం శృఙ్గం, జగామ యయౌ.

విముచ్య సా హారమహార్యనిశ్చయా విలోలయష్టిప్రవిలుప్తచన్దనమ్
బబన్ధ బాలారుణబభ్రు వల్కలం పయోధరోత్సేధవిశీర్ణసంహతి 8

టీక — అ యా — అహార్య = మాన్పశక్యముగాని - నిశ్చయా = పట్టుదల గలదైన, సా = పార్వతీదేవి, వి నం — విలోల = చలించుచున్న - యష్టి = పేటలచేత - ప్రవిలుప్త = తుడువఁబడిన - చందనమ్ = గంధముగలదైన, హారం = ముత్యాల పేరును, విముచ్య=తీసివైచి, బా.. భ్రు-బాల అరుణ=లేఁత సూర్యునివలె - బభ్రు= కావివన్నెగలదియు, ప...తి - పయోధర=పాలిండ్లయొక్క - ఉత్సేధ=పొడవుచేత - విశీర్ణ=సడలిన - సంహతి=చిక్కనగలదియు, (అయిన), వల్కలం=నారచీరను, బబన్ధ= కట్టుకొనెను.

తా.—అట్టి యాదృశనిశ్చయముతో పార్వతీదేవి పాలిండ్లయందలి మంచిగందము తుడుచుచున్నవై చలించుచున్న పేటలుగల ముత్యాలపేరును తీసివైచి చనుఁగప్పుగా లేఁత సూర్యునివంటి కావివన్నెగల నారచీరను కట్టుకొనెను, దాని చిక్కఁదనము ఆచనుమిట్టల యొరయికకు సడలిపోయెను.

వ్యా.—విము చ్యేతి.—అహార్య నిశ్చయాऽనివార్య నిశ్చయా, సా గౌరీ, విలోలాభి శ్చలాభి - ర్యష్టిభిః ప్రతిసరైః - ప్రవిలుప్తం ప్రమృష్టం - చన్దనం స్తనాన్తరగతం యేన తం తథోక్తం, హారం మృక్తావలీం, విముచ్య విహాయ, బాలారుణబభ్రు బాలార్కపిఙ్గలం, పయోధరయోః స్తనయో - రుత్సేధే కూచ్చ్రాయేణ - విశీర్ణా విఘటితా - సంహతి రవయవసంశ్లేషో - యస్య త త్తథోక్తం, వల్కలం కణ్ఠలమ్బి స్తనోత్తరీయ భూతం, బబన్ధ ధారయామా సే త్యర్థః

యథా ప్రసిద్ధై ర్మధురం శిరోరుహై
ర్జటాభి ర ప్యేవ మభూత్ తదాననమ్,
న షట్పదశ్రేణిభి రేవ పఙ్కజం,
సశైవలాసఙ్గ మపి ప్రకాశతే 9

టీక —తత్ ఆననం=పార్వతియొక్క ముఖము, ప్రసిద్ధైః=కైసేయఁబడిన, శిరోరుహైః=తలవెండ్రుకలచేతను, యథా=ఎట్లు, మధురమ్=ప్రియము, అభూత్=ఆయెనో, జటాభిః అపి=జడలచేతను, ఏవం=అట్లే, (మధురమ్ అభూత్=ప్రియమాయెను), (అది సరియే గదా), పఙ్కజం=తామర, ష వ న - షట్పద = తేంట్లయొక్క - శ్రేణిభిః ఏవ న=బారులచేత మాత్రమే గాదు, స శైవల ఆసఙ్గే అపి = నాచుయొక్క సంపర్కముతోడి దైనను, ప్రకాశతే=శోభిల్లును

తా — పార్వతీదేవియొక్క వదనము అలంకృతమయిన కేశపాశముచేత ను న్నెట్లు ప్రియ మాయెనో జడలచేత ఇప్పుడును అట్లే ప్రియముగా నుండెను తామర తేంట్లబారుచే ఎట్లు శోభించునో అట్లే నాచుతో సయితము శోభించుటయే ఇందులకు దృష్టాంతము

వ్యా —య థేతి —తస్యా దేవ్యా - ఆననం తదాననం, ప్రసిద్ధై ర్భూషితైః- ని. 'ప్రసిద్ధౌ ఖ్యాత భూషితౌ' ఇ త్యమరః, రోహ న్తీతి రుహాః * 'ఇగుపధజ్ఞాప్రీకిరః కః' ఇతి కప్రత్యయః- శిరసి రుహా స్తైః శిరోరుహై ర్మూర్ధజై, ర్యథా మధురం ప్రియ- మభూత్ - ని 'స్వాదుప్రియౌ తు మధురౌ' ఇ త్యమరః, జటాభి ర ప్యేవం మధుర మభూత్, తథా హి - పఙ్కజం పద్మం, షట్పదశ్రేణిభి ర్భ్రమరప ఙ్క్తిభి, రేవ న, కిం

తు, సహా శైవలాసజ్గేన సశైవవాసజ్గ - మపి * 'తేన సహేతి తుల్యయోగే' ఇతి బహువ్రీహిః - ప్రకాశతే - శైవలే నాపి శోభత ఏ వే త్యర్థః

ప్రతిక్షణం సా కృతరోమవిక్రియాం
వ్రతాయ మౌఞ్జీం త్రిగుణాం బభార యామ్
అకారి తత్పూర్వనిబద్ధయా తయా
సరాగ మస్యా రశనాగుణాస్పదమ్ 10

టీక.—సా=పార్వతి, ప్రతిక్షణం=ప్రతినిముసమునను, కృ. యాం - (గ్రుచ్చుకొనుటచేత) - కృతి=చేయఁబడిన - రోమవిక్రియాం=గగుర్పాటుకలదైన, త్రిగుణాం=ముప్పేటయైన, యాం మౌఞ్జీం=ఏముంజత్రాటిని, వ్రతాయ=తపస్సుకై, బభార = కట్టుకొనియెనో, త .యా - త త్పూర్వ=తానే ముందుగా - నిబద్ధయా=కట్టుకొనఁబడిన, తయా=ఆమౌంజిచేత, అస్యాః=పార్వతియొక్క, ర.. దం - రశనాగుణ= మొలనూలియొక్క - ఆస్పదం=తావు, సరాగం=ఎఱుపుగలదిగా (కందినదిగా), అకారి=చేయఁబడినది.

తా.—ఆమె తపశ్చరణమునకై యిపుడుముప్పేటల ముంజత్రాటిని మొలకుఁగట్టుకొనెను; అది మాటిమాటికిని గ్రుచ్చుకొన్నప్పుడెల్ల ఒడలు గగుర్పొడుచుచుండెను; మఱియు ఆమౌంజి ఇఁకమీఁద ఆమె ధరింపఁబోవు పద్మరాగాదిమణిమేఖలకు తావయినయా మొలయందు ఇప్పుడే ఎఱుపువన్నెను కలిగించెను·—దాని యొత్తుడుచే మొలచుట్టును కందె నని భావము.

వ్యా.— ప్ర తీతి. — సా దేవీ, ప్రతిక్షణం క్షణే, కృతరోమవిక్రియాం పారుష్యాత్ కృతరోమాఞ్చాం, త్రి గుణాం త్రి రావృత్తాం, యాం, మౌఞ్జీం ముఞ్జమయీం, మేఖలాం, వ్రతాయ తపసే, బభార, త దేవ - పూర్వం ప్రథమం - యస్య తత్పూర్వం యథా తథా - నిబద్ధయా, తయా మౌఞ్జ్యా, ఽస్యా దేవ్యా రశనాగుణ - స్యాస్పదం స్థానం జఘనం, సహ రాగేణ సరాగం సలోహితం, మకారి కృతం - సౌకుమార్యాతిశయా దితి భావః

విసృష్టరాగా దధరా న్నివర్తితః
స్తనాఙ్గరాగారుణితా చ్చ కన్దుకాత్
కుశాఙ్కురాదాన పరిక్షతాఙ్గులిః
కృతో౽క్షసూత్రప్రణయీ తయా కరః 11

టీక.—తయా=పార్వతిచేత, వి . త్ - విసృష్ట = విడువఁబడిన - రాగాత్= లత్తుకపూఁతగలదైన, అధరాత్=మోవినుండియు, స్త . త్ - స్తన=కుచములయొక్క- అఙరాగ=మైపూఁతచేత - అరుణితాత్=ఎఱ్ఱుపుచేయఁబడిన, కన్దుకాత్ చ = బంతినుం డియు , నివ ర్తితః = తొలఁగింపఁబడినదై, కరః = చేయి, కు...ళిః - కుశాఙ్కుర = దర్భమొలకలయొక్క - ఆదాన = కోయుటచేత - పరిక్షత=గాయమయిన - అఙ్గుళిః= వ్రేళ్లుగలదిగాను, అ ..యీ - అక్షసూత్ర=రుద్రాక్షమాలకు - ప్రణయీ=చెలిగాను, కృతః=చేయఁబడెను

తా.—ఆమెచేతికి ఈ తపశ్చరణ సమయమందు అధరమునకు లత్తుక పూసికొను టయు కుచకుంకుమము తగలుటచే నెఱ్ఱనగు బంతి యాడుటయు అను రెండు వ్యాపార ములకును బదులుగా, దర్భదళములు కోయుటచేత గాయపడుటయు, అక్షమాలికనుజప మందు త్రిప్పుచుండుటయు నను పనులు కలిగినవి. ఇందు, లత్తుకయెఱుపునకు బదులుగాయ ములయెఱుపును, గుండ్రని కందుకములకు బదులు గుండ్రని యక్షములును గలిగిన వని సాదృశ్యము ఇమిడియున్నది.

వ్యా. —విసృ ష్టేతి.—తయా దేవ్యా, విసృష్టరాగాత్ త్యక్తలాక్షారసరఞ్జనా, దధరా దధరోష్ఠా, న్నివర్తితః - 'నిసృష్టరాగాత్' ఇతి పాఠే నితరాం త్యక్తలాక్షా రాగాత్ - రాగత్యాగేన నిష్ప్రయోజనత్వా దితి భావః, తథా స్తనాఙ్గరాగే - ణా రుణితా దరుణీకృతాత్ - పతనసమయే తస్య స్తనయో రుపరోధా దితి భావః, కన్దుకా చ్చ, నివర్తితః, కుశాఙ్కురాణా - మాదానేన లవనేన - పరిక్షతా వ్రణితా - అఙ్గు లయో యస్య స తథోక్తః, కరః పాణి, రక్షసూత్రప్రణ య్యక్షమాలాసహచరః, కృతః.

మహార్హశయ్యాపరివర్తనచ్యుతైః
స్వకేశపుష్పై రపి యా స్మ దూయతే
అశేత సా బాహులతోపధాయినీ
నిషేదుషీ స్థణ్డిల ఏవ కేవలే. 12

టీక.— మ...తైః - మహార్హ=ఎక్కుడువెలగలయట్టి (శ్రేష్ఠమయిన)-శయ్యా = పాన్పునందు - పరివర్తన = పొరలుటచేత - చ్యుతైః = రాలినట్టి, స్వ. .పి—స్వ = తనయొక్క - కేశ = తలకట్టునందలి - పుష్పైః అపి = పూవులచేత సయితము, యా= ఏదేవి, దూయతే స్మ = నొగిలెనో, సా = ఆదేవి, బా ..నీ - బాహులతా = తీఁగ వంటి బుజమును - ఉపాధాయినీ = తలఁగడగా పెట్టుకొన్నదై, కేవలే = వట్టి, స్థణ్డి లే ఏవ = నేలమీఁదనే, అశేత = పరున్నది, నిషేదుషీ, కూర్చున్నది.

తా — ఉత్తమమయిన హంసతూలికాది తల్పములందు తాను పొరలినప్పుడు రాలిన తన తలకట్టులోనిపువ్వులు సోకినం గందిన యాదేవి యిపుడు వట్టినేలనుతలక్రింద చేయిపెట్టుకొని పరుండుటకును అట్లే వట్టినేలనే కూర్చుండుటకును నేర్చినది.

వ్యా — మహార్హేతి.—మహో – నర్హో మూల్యం – యస్యాః సా మహార్హా శ్రేష్ఠా-యా శయ్యా తస్యాం – పరివర్తనేన లుణ్ఠనేన – చ్యుతై ర్భ్రష్టైః, స్వకేశపుష్పై రపి, యా దేవీ, దూయతే స్మ క్లిశ్యతి స్మ – పుష్పాధికసౌకుమార్యా దితి భావః, సా దేవీ బాహులతా – ముపధత్త ఉపధానీకరో – తీతి బాహులతోపధాయినీ, సతీ, కేవలే సంస్తరణరహితే, స్థణ్డిలే భూమౌ, వే, వాశేత శయితవతీ, తథా నిషేదు ష్యుపవిష్టా చ * 'క్వసు శ్చ' ఇతి క్వసుః * 'ఉగిత శ్చ' ఇతి జీప్, భూమావేవ శయనాదివ్యవహారో న జాతూప రీ త్యర్థః.

— —

పున ర్గ్రహీతుం నియమస్థయా తయా
ద్వయేఽపి నిక్షేప ఇ వార్పితంద్వయమ్,
లతాసు తన్వీషు విలాసచేష్టితం
విలోలదృష్టం హరిణాఙ్గనాసు చ 13

టీక.—నియమ స్థయా=వ్రతమందు ఉన్నట్టి, తయా=పార్వతిచేత, ద్వయేఽపి = రెంటియందును, ద్వయం = రెండు, పునః = వెండియు, గ్రహీతుం = కైకొనుటకు, నిక్షేపః = ఇల్లడగా, అర్పిత మివ = ఉంపఁబడఁబోలును, ఏరెంటి యందు ఏరెండు అనఁగా— తన్వీషు = సన్నని, లతాసు = తీఁగలయందు, వి . తం – విలాస = ఒయ్యారమనెడు – చేష్టితం = వ్యాపారమును, హరిణ అఙ్గనాసు = లేడి చెలువలయందు, వి...ష్టం – విలోల = చంచలమయిన – దృష్టం చ = మాడ్కియును .

తా — ఆమెకు పూర్వము సహజములయియున్న విలాసచేష్టలును విలోలదృష్టులును ఇప్పుడు తపఃకాలమునందు ఆమెయందు అగపడలేదు గాని సన్నపాటిలతలయందును, లేడికొమ్మలయందును అగపడినవి, దానింబట్టి చూడఁగా ఆమె ఆరెంటిని ఆ రెంటి యందును తనకు కావలసినప్పుడు మరల కైకొనుటకై యిల్లడ యుంచెనా యనునట్లుండెను

వ్యా.—పున రితి — నియమస్థయా వ్రతస్థయా, తయా దేవ్యా, ద్వయే అపి ద్వయం, పున ర్గ్రహీతం పున రానేతుం, నిక్షేపోఽర్పిత మివ నిక్షేపత్వే నార్పితం కిము-క్వచిత్ 'ద్వయీషు' ఇతి ప్రమాదికః పాఠః, కుత్ర ద్వయే కిం ద్వయ మర్పిత మిత్యాహ – తన్వీషు లతాసు, విలాస ఏవ చేష్టితం విలాసచేష్టితం, హరిణాఙ్గనాసు, విలోల

దృష్టం చఞ్చలావలోకితం చ, వ్రతస్థాయాం తస్యాం తయో రదర్శనా ల్లతాదిషు దర్శనా చ్చార్పిత మి వే త్యుత్ప్రేక్షా న తు వస్తుతోఽర్పణ మ స్తీతి భావః.

అతన్ద్రితా సా స్వయ మేవ వృక్షకా
ఘట స్తన ప్రస్రవణై ర్వ్యవర్ధయత్,
గుహోఽపి యేషాం ప్రథమా ప్తజన్మనాం
న పుత్త్రవాత్సల్య మపాకరిష్యతి. 14

టీక — సా = ఆదేవి, అతన్ద్రితా = ప్రాలుమాలిక లేనిదై, స్వయ మేవ = తానే, వృక్షకా = గున్న చెట్లను, ఘ. ణైః - ఘట = కుండల నెడు - స్తన = కుచముల యొక్క - ప్రస్రవణైః = స్రవించినపయస్సులచేత, వ్యవర్ధయత్ = పెంచెను, గుహః అపి = కుమారస్వామి యు, ప్ర...నాం - ప్రథమ = తొలుత - ఆప్త = పొందఁబడిన - జన్మనాం = పుట్టువుగలవైన - (తనకు అన్నలయిన), యేషాం = ఆ గున్న చెట్టులమీఁది, పుత్త్రవాత్సల్యం = పుత్త్రప్రేమను, న అపాకరిష్యతి = తొలఁగింపఁజాలఁడు.

తా — ఆదేవి ప్రాలుమాలక తాను స్వయముగా కుండలతో నీళ్లు పోసి తన స్తనములతో స్తన్యమొసంగినట్లుగా గున్న చెట్లను పెంచుచుండెను. కుమారస్వామి సయితము తనకు ముందు పుట్టిన వగుటచేత అన్నలయిన యీచెట్లమీఁది యామె పుత్త్రవాత్సల్యమును పోఁగొట్టఁజాలఁడు సుమా

వ్యా — అతన్ద్రి తేతి — సా దేవీ స్వయ మే, వాతన్ద్రితాఽసంజాతతన్ద్రా సతీ * తారకాదిత్వా దితచ్ప్రత్యయః, వృక్షకా స్వల్పవృక్షా *'అల్పే' ఇ త్యల్పార్థే కప్రత్యయః, ఘటా వేవ స్తనౌ తయోః - ప్రస్రవణైః ప్రస్రుతపయోభి - ర్వ్యవర్ధయత్, గుహః కుమారో, ఽపి, ప్రథమా ప్తజన్మనాం ప్రథమలబ్ధజన్మనామ్ - అగ్రజాతానా మిత్యర్థః, యేషాం వృక్షకాణాం సంబన్ధి, పుత్త్రవాత్సల్యం సుతప్రేమ, నాపాక రిష్యతి, ఉత్తరత్ర కుమారోదయేఽపి న తేషు పుత్త్రవాత్సల్యం నివర్తిష్యత ఇ త్యర్థః.

అరణ్యబీజాఞ్జలిదానలాలితా
స్తథా చ తస్యాం హరిణా విశశ్వసుః,
యథా తదీయై ర్నయనైః కుతూహలాత్
పుర స్సఖీనా మమిమీత లోచనే 15

టీక. — అ...తాః - అరణ్యబీజ = (నివ్వరి లోనగు) నడవిగింజల - అఞ్జలి = దోసిళ్ల

రయొక్క-దాన=పెట్టుటచేత - లాలితాః = ప్రోదిసేయఁబడినవై, హరిణాః = లేళ్లు, తస్యాం=ఆమెయందు, విశశ్వసుః=మచ్చికపడినవి, యథా=ఎట్లనిన, కుతూహలాత్=కుతుకముచేత, తదీయైః=ఆలేళ్లవైన, నయనైః=కన్నులతో, లోచనే=(తన) కన్నులను, సఖీనాం పురః=చెలికత్తెల యెదుట, అమిమీత=కొలిచినది

తా.— దోసిళ్లితో చోటికడ పట్టి నివ్వరి లోనగు ధాన్యములను తినిపించి యామె ప్రోదిసేసిన లేళ్లు ఆమెకడ ఎంతమచ్చిక యైన వనఁగా, ఆమె తన చెలికత్తెల ముందఱ కుతుకముచే ఆలేళ్లకన్నులను తనకన్నులకు అంటించి వానితో తనకన్నులను కొలఁత కొలుచును, అవి అంత మచ్చికపడినవి

వ్యా.— అర ణ్యేతి.— అరణ్యబీజానాం నీవారాదీనా - మఞ్జలయ స్తేషాం దానేన లాలితా, హరిణా శ్చ, తస్యాం దేవ్యాం, తథా, విశశ్వసు ర్విస్రమ్భం జగ్ముః - ని. 'సమౌ విస్రమ్భవిశ్వాసౌ' ఇ త్యమరః, యథా, కుతూహలా దౌత్సుక్యా, త్తదీయై ర్హారిణసమ్బన్ధిభి, ర్నయనై ర్నేత్రైః కరణైః, స్వకీయే లోచనే, సఖీనాం, పురః పురతః- అనేన తేషాం సంబన్ధసహత్వ ముక్తమ్, అమిమీత అక్షిపరిమాణతారతమ్యజ్ఞానాయ మానం చకా రే త్యర్థః; కేచి త్తు సా పార్వతీ తదీయై ర్నేత్రైః కుతూహలాత్, పురో ఽగ్రే వర్తమానానాం సఖీనాం, లోచనే అమిమీత ప్రతస్థత్వా న్నాత్మన ఇ త్యాహుః, * 'మాఙ్ మానే' ఇ త్యస్మా ద్ధాతో ర్లఙ్. ఇయ మేవ ఖలు విశ్వాసస్య పరా కాష్ఠా య ద్దక్షిపీడనేఽపి న క్షుభ్య న్తీతి భావః

కృతాభిషేకాం హుతజాతవేదసం
త్వగుత్తరాసఙ్గవతీ మధీతినీమ్
దిదృక్షవ స్తా మృషయోఽభ్యుపాగమ
న్న ధర్మవృద్ధేషు వయః సమీక్ష్యతే. 16

టీక.—కృ. కాం - కృత=చేయఁబడిన - అభిషేకాం = స్నానముగలదియు, హు ..సం - హుత=వేల్వఁబడిన - జాతవేదసం=అగ్నిగలదియు, త్వ . తీం - త్వక్=వల్కలముచేత - ఉత్తరాసఙ్గవతీం=ఉత్తరీయముకలదియు, అధీతినీం=స్తుతిపాఠాదికము కావించునదియు, (అగు), తాం=ఆదేవిని, దిదృక్షవః=చూడఁగోరినవారై, ఋషయః=మునులు, అభ్యుపాగమన్ = వచ్చిరి, ధర్మవృద్ధేషు-ధర్మ = ధర్మముచేత - వృద్ధేషు = పెద్దలయినవారి విషయమందు, వయః=వయస్సు, న సమీక్ష్యతే=చూడఁబడదు.

తా.—ఆదేవి యథావిధిగా, స్నానము సేయుచు, హోమము గావించుచు, నార చీరను పైఁటగా దాల్చి, స్తోత్రపాఠాదికములు పఠించుచు, నున్నట్టి యాతపశ్చర్యను

మెచ్చి మునులు ఆమెను సందర్శింప వచ్చిరి పెద్దలు చిన్నలను వచ్చి శుశ్రూషించుట తప్పు గాదా యనిన, ధర్మము ప్రధానము గాని వయస్సు ప్రధానము గాదు

వ్యా — కృ తేతి — కృతాభిషేకాం కృతస్నానాం, హుతజాతవేదసం హుతాగ్నికామ్ - కృతహోమా మి త్యర్థః, త్వచా వల్కలే - నో త్తరాసఙ్గవతీ ము త్తరీయవతీం- త్వగు త్తరాసఙ్గవతీమ్, అధీత మస్యా అ స్తీ త్యధీతినీం స్తుతిపారాది కుర్వతీమ్ * 'ఇష్టాదిభ్య శ్చ' ఇ తీని ప్రత్యయః, తాం దేవీం, దిదృక్షవో ద్రష్టు మిచ్ఛవో, ఽర్థ యో మున యో, ఽభ్యుపాగమన్ సముపాగతాః, న చాత్ర కనిష్ఠ సేవాదోష ఇ త్యాహ - ధర్మ వృద్ధేషు వయో, న సమీక్ష్యతే న ప్రమాణీక్రియతే, సతి ధర్మజ్యైష్ఠ్యే వయో జ్యైష్ఠ్యం న ప్రయోజక మి త్యర్థః తథా చ మనుః -

'న తేన వృద్ధో భవతి యే నాస్య పలితం శిరః,
యో వా యువా ఽ ప్యధీయాన స్తం దేవాః స్థవిరం విదుః' ఇతి.

విరోధిసత్త్వోజ్ఝితపూర్వమత్సరం
ద్రుమై రభీష్టప్రసవార్చితాతిథి
నవోటజాభ్య న్తరసంభృతానలం
తపోవనం త చ్చ బభూవ పావనమ్ 17

టీక.—వి రం -విరోధి=(పరస్పర) ద్వేషులయిన - సత్త్వ=జంతువులచేత - ఉజ్ఝిత=వదలఁబడిన - పూర్వ=తొంటి - మత్సరం=వైరముకలదియు, ద్రుమైః=చెట్లచేత, అ ..థి - అభీష్ట=కోరిన - ప్రసవ=పండ్లచేత - అర్చిత=పూజింపఁబడిన- అతిథి= అతిథులుగలదియు, న .లం - నవ=నూతనమైన - ఉటజ=పర్ణశాలలయొక్క - అభ్యన్తర=లోపలి ప్రదేశములయందు - సంభృత=ఉంపఁబడిన-అనలం = అగ్నులుగలదియు, (ఐ), త చ్చ తపోవనం=ఆతపోవనము, పావనం=పవిత్రీకరించునది, బభూవ = ఆయెను.

తా — ఆయాశ్రమమందు పులులు లేళ్లను చంపుట, సింహములు ఏనుఁగులం గొట్టుట, ఇత్యాదిజాతివైరమువలని హింసలు మానినవి, చెట్లు సయితము అతిథులకు కోరినపండ్ల నొసంగి సపర్య గావింపం దొడంగినవి క్రొత్తక్రొత్తగా ఎందఱో పర్ణశాలలు గట్టుకొని అందు అగ్నులను ఉంచి హోమములు గావింపం దొడంగిరి. ఈతీరున ఆతపోవనము లోకపావన మైనది

వ్యా — విరో ధీతి.— విరోధిభిః - స త్త్వై ర్గోవ్యాఘ్రాదిభి - రుజ్ఝితపూర్వమత్సరం త్యక్తపూర్వవైరం - హింసారహిత మి త్యర్థః, ద్రుమైః, రభీష్టప్రసవై ర్నేష్టఫలై- ర్నార్చితాః పూజితా - అతిథయో యస్మిం స్త త్త థో క్తం, నవానా - ముటజానాం

పర్ణశాలానా - మభ్యన్తరేషు - సంభృతాః సంచితాః - అనలా అగ్నయో - యస్మిం స్త త్తథోక్తం, తచ్చ తపోవనం, పావయ తీతి పావనం - బభూవ - అహింసాతిథిసత్కా-రాగ్ని పరిచర్యాభి ర్జగత్పావనం బభూ వే త్యర్థః

యదా ఫలం పూర్వతపస్సమాధినా
న తావతా లభ్య మమం స్త కాంక్షితమ్,
తదాఽనపేక్ష్య స్వశరీరమార్దవం
తపో మహత్ సా చరితుం ప్రచక్రమే. 18

టీక — సా = ఆదేవి, యదా = ఎప్పుడు, తావతా = అంతటి, పూ . నా— పూర్వ = తొంటి - తపస్సమాధినా=తపోనియమముచేత, కాఙ్క్షితం ఫలం = (తాఁ)గోరిన ఫలము, లభ్యంన అమం స్త=పొందరాని దని తలంచెనో, తదా = అప్పుడు, స్వ.. వం— స్వ = తనయొక్క - శరీర = దేహముయొక్క - మార్దవం = సౌకుమార్యమును, అనపేక్ష్య = లెక్కసేయక, మహత్ = గొప్పదైన, తపః = తపమును, చరితుం = చేయుటకు, ప్రచక్రమే = ఆరంభించెను

తా.— ఈప్రకారము తపస్సు చెయుచుండఁగా ఆమెకు ఒకప్పుడు అంతటియా తపస్సునకు సయితము తాఁ గోరినఫలము లభింప దని తోఁచెను వెంటనే ఆమె తనదేహ సౌకుమార్యమును సరకుసేయక కఠోరతర మయిన తపస్సు సలుప నారంభించెను.

వ్యా.—య దేతి.— సా దేవీ, యదా యస్మిన్ కాలే, తావతా తావత్ప్రమాణేన, పూర్వ తపః సమాధినా పూర్వే ణానుష్ఠీయమానప్రకారేణ తపోనియమేన, కాఙ్క్షితం ఫలం, లభ్యం లబ్ధుం శక్యం - నామం స్త - అశక్య మమం స్తే త్యర్థః, తదా తత్కాలే, అవిలమ్బే నే త్యర్థః, స్వశరీరస్య - మార్దవం మృదుత్వం సౌకుమార్య, మనపేక్ష్యావిగణయ్య, మహ ద్దుశ్చరం, తప, శ్చరితుం సాధయితుం, ప్రచక్రమ ఉపచక్రమే

క్లమం యయౌ కన్దుకలీలయాఽపి యా
తయా మునీనాం చరితం వ్యగాహ్యత,
ధ్రువం వపుః కాంచనపద్మనిర్మితం
మృదు ప్రకృత్యా చ ససార మేవ చ. 19

టీక —యా = ఏదేవి, కన్దుక లీలయా అపి=బంతి యాటకు సయితము, క్లమం యయౌ = అలయికను పొందెనో, తయా = ఆదేవిచేత, మునీనాం = మునులయొక్క, చరితం = చర్య (అనఁగా తీవ్రతపస్సు), వ్యగాహ్యత = ప్రవేశింపఁబడెను, ధ్రువమ్ =

నిశ్చయముగా, అస్యాః వపుః = ఆమె యొడలు, కా...తం - కాఞ్చన = బంగారపు-పద్మ = తామరతో - నిర్మితం=చేయఁబడినది, (కనుకనే), ప్రకృత్యా= స్వభావముచేత, మృదు=సుకుమారంబును, ససారమ్ ఏవ చ=కఠినంబును.

తా.—ఆదేవి బంతియాటకు సయితము అలతఁ జెందుచుండినట్టిది మునీశ్వరుల తీవ్రతపస్సును సలుప నారంభించెను నిక్కముగా ఆమెదేహముబంగారపుఁదామరతోఁ జేయఁబడినది; కావుననే, తామరస్వభావముం బట్టి సుకుమారంబును, బంగారుస్వభావంబును బట్టి కఠినంబునుగా నుండెను.

వ్యా —క్లమ మితి.— యా దేవీ, కన్దుకలీలయా కన్దుకక్రీడయా, ఒపి, క్లమం యయౌ గ్లానిం ప్రాప, తయా దేవ్యా, మునీనాం, చరితం తీవ్రం తపో,వ్యగాహ్యత ప్రవిష్టమ్; అత్రోత్ప్రేక్ష్యతే - ధ్రువ మస్యా వపుః, కాఞ్చనపద్మేన సువర్ణకమలేన - నిర్మితం ఘటితమ్, అత ఏవ, ప్రకృత్యా పద్మస్వభావేన, మృదు చ సుకుమార మపి, కాఞ్చనస్వభావేన, ససారం చ కఠిన మేవ, తథా చ తదుపాదానకత్వా ద్దేవ్యా వపుషః సుకుమారస్యాపి తీవ్రతపఃక్షమత్వ మి త్యుత్ప్రేక్షార్థః.

శుచౌ చతుర్ణాం జ్వలతాం హవిర్భుజాం
శుచిస్మితా మధ్యగతా సుమధ్యమా
విజిత్య నేత్రప్రతిఘాతినీం ప్రభా
మనన్యదృష్టి స్సవితార మైక్షత 20

టీక.—శుచౌ=వేసవియందు, శుచిస్మితా-శుచి=విశదమయిన - స్మితా = మందహాసముగలదియు, సు మధ్యమా= అందమయిన నడుముగలదియు నయిన యాదేవి, జ్వలతాం=మండుచున్న, చతుర్ణాం=నాలుగు, హవిర్భుజాం=అగ్నులకు, మధ్యగతా=నడుమనున్నదై, నే ..నీం - నేత్ర=కనులను - ప్రతిఘాతినీం=మిఱుమిట్లుగొల్పునదైన- ప్రభాం=సూర్యతేజస్సును, విజిత్య=ఓర్చి, అనన్య దృష్టిః=వేఱొకటి చూపు లేనిదై, సవితారమ్=సూర్యుని, ఐక్షత=చూచెను.

తా.—ఆదేవి చిఱునవ్వుతో వేసవియందు నాలుగుహోమాగ్నులను వేల్మి నొనర్చి మంటపెట్టి వానినడుమను ఉండి, సూర్యునిమీఁదనే, మిఱుమిట్లు గొలుపుచున్న తేజస్సును ఓర్చి, వేఱొకటిం గానక, చూపు నిలిపియుంచెను.— ఇదియే పంచాగ్నిమధ్యను తపం బొనరించుట

వ్యా.—శుచా వితి.— శుచౌ గ్రీష్మే, శుచిస్మితా విశదమన్దహాసా, సుమధ్యమా పార్వతీ, జ్వలతాం దీప్తిమతాం, చతుర్ణాం, హవిర్భుజా మగ్నీనాం, మధ్యగతా సతీ,

నేత్రే ప్రతిహన్తీతి తాం నేత్రప్రతిఘాతినీం ప్రభాం సావిత్రం తేజో, విజిత్య, నవిద్యతేఽన్యత్ర దృష్టి ర్యస్యాః సాఽనన్యదృష్టిః సతీ, సవితారం సూర్య, మైక్షత దదర్శ - వి 'గ్రీష్మే పఞ్చాగ్నిమధ్యస్థో వర్షాసు స్థణ్డిలేశయః' ఇతి స్మరణాత్ - పఞ్చాగ్నిమధ్యే తప శ్చచా రే త్యర్థః, తత్ర సవి తైవ పఞ్చమోఽగ్నిః - వి అగ్నిః సవితా సవి తై వాగ్నిః' ఇతి శ్రౌతలిఙ్గాత్.

తథాఽతి తప్తం సవితు ర్గభస్తిభి
ర్ముఖం తదీయం కమలశ్రియం దధౌ,
అపాఙ్గయోః కేవల మస్య దీర్ఘయో
శ్శనైశ్శనైః శ్యామికయా కృతం పదమ్ 21

టీక.—సవితుః=సూర్యునియొక్క, గభస్తిభిః=కిరణములచేత, తథా = ఆవిధముగా, అతితప్తం=మిక్కిలి కాఁపఁబడిన, తదీయం=ఆమెదైన, ముఖం= మొగము, కమలశ్రియం - కమల=తామరయొక్క - శ్రియం=శోభను, దధౌ = వహించెను, (కాని), అస్య=ఆమొగముయొక్క, దీర్ఘయోః అపాఙ్గయోః కేవలం=నిడుదలయిన కడకన్నులయందు మాత్రము, శనైః శనైః=మెల్లమెల్లగా, శ్యామికయా = కప్పువన్నెచేత, పదం= అడుగు, కృతమ్=ఇడఁబడెను

తా —సూర్యకిరణములకుం గ్రాఁగియు కమలము ఎట్లు వాడకవికసిల్లునో అట్లే ఆమె మొగంబును సూర్యకిరణంబులకాఁకకు వాడక సిరిసే పారయుచుండెను అయినను కంటి తుదలయందు మాత్రము వాని యత్యంతసౌకుమార్యము మూలముగా నలుపు మెల్ల మెల్లగా నెలకొన్నది

వ్యా —తథేతి.—సవితుః సూర్యస్య, గభస్తిభిః కిరణై, స్తథా పూర్వోక్తప్రకారే, ణాతితప్తం సన్తప్తం, తస్యా ఇదం తదీయం, ముఖం, కమలశ్రియం కమలస్య శోభాం, దధౌ ప్రాప-యథా రవితాపా త్కమలం న మ్లాయతి ప్రత్యుత వికసతి తథా తదీయం ముఖ మాసీ దితి భావః, కిం త్వస్య ముఖస్య దీర్ఘయో, రపాఙ్గయోః కేవలం నేత్రాన్తయో రేవ, శనైః శనై ర్మన్దం మన్దం, శ్యామికయా కాలిమ్నా, పదం స్థానం, కృతం - తయోః సౌకుమార్యా దిత్యర్థః

అయాచితోపస్థిత మమ్బు కేవలం,
రసాత్మక స్యోడుపతే శ్చ రశ్మయః,

బభూవ తస్యాః కిల పారణావిధి
ర్న వృక్షవృత్తివ్యతిరిక్తసాధనః 22

టీక.—అ ..తం - అయాచిత=యాచింపఁబడకయే - ఉపస్థితమ్ = ప్రాప్తించినట్టి, అమ్బు కేవలం = నీరు మాత్రము, ర . స్య-రస=అమృతమే - ఆత్మకస్య=స్వరూపముగాఁగలవాఁడయిన, ఉడుపతేః=చంద్రునియొక్క, మరీచయ శ్చ = కిరణములును, తస్యాః=ఆమెకు, పా...ధిః - పారణా = భోజనముయొక్క - విధిః = కృత్యము, బభూవ కిల=ఆయెను గదా; వృ ..నః-వృక్ష=చెట్లయొక్క - వృత్తి=జీవనోపాయమునకు - వ్యతిరిక్త=భిన్నమయిన-సాధనః=ఉపాయముకలది, న బభూవ = కా లేదు

తా.— ఒకరిని వేఁడ నక్కఱలేక తనంతట దొరకిన జలమును, అమృతమయుఁడయిన చంద్రుని కిరణములును మాత్రమే ఆమెకు ఆహార మాయెను, చెట్లకును ఇవియే గదా ఆహారము, కావున చెట్లకు జీవన సాధన మేదో ఆమెకును అదే జీవన సాధనము గాని అంతకన్న నెక్కు డేమియు లేక యుండెను

వ్యా.—అయాచి తేతి.—అయాచితోపస్థిత మప్రార్థితోపనతం, కేవల, మమ్బూదకం, రసాత్మక స్యామృతమయ, స్యోడూనాం నక్షత్రాణాం-పతి శ్చన్ద్ర స్తస్య, రశ్మయ శ్చ, తస్యాః పార్వత్యాః, పారణావిధి రభ్యవహారకర్మ, బభూవ - తావన్మాత్ర సాధనకోఽభూ దిత్యర్థః - సాధ్యసాధనయో రభేదేన వ్యపదేశః సాధనాన్తరవ్యావృత్త్యర్థః, కి లేతి ప్రసిద్ధౌ, వృక్షాణాం యా - వృత్తి ర్జీవనోపాయ-స్తద్వ్యతిరిక్తం - సాధన ముపాయో-యస్య స తథోక్తః-పారణావిధి ర్న బభూవ; వృక్షోఽప్యయాచితోపస్థితేన మేఘోదకే నేన్దుకిరణై శ్చ జీవ తీతి ప్రసిద్ధమ్ - అమ్బికాఽపి తావన్మాత్ర మవాలమ్బ తే త్యర్థః

నికామతప్తా వివిధేన వహ్నినా
నభశ్చరే ణేన్ధనసంభృతేన సా
తపాత్యయే వారిభి రుక్షితా నవై
ర్భువా సహోష్మాణ మముఞ్చ దూర్ధ్వగమ్. 23

టీక.—నభశ్చరేణ=ఆకాశచరమును, ఇ. న - ఇన్ధన=చిదుగులచేత - సంభృతేన = మండింపఁబడినదియు, (నగు), వివిధేన = పెక్కుతెఱఁగుల (అయిదు విధముల), వహ్నినా = అగ్నిచేత, ని . ప్తా - నికామ = మిక్కిలి - తప్తా = క్రాఁపఁబడినదై, సా=పార్వతి, త...యే - తప=వేసవియొక్క - అత్యయే=అపగమమందు - (వర్షాకాలమందు), నవైః = క్రొత్తవైన, వారిభిః = నీళ్లచేత, ఉక్షితా=తడుపఁబడినదై,

భువా సహ = (పంచాగ్ని తప్తమైన) భూమితోఁగూడ, ఊర్ధ్వగమ్ = పైకిలేచిన, ఉష్మాణం=ఆవిరిని, అముఞ్చత్ = విడిచెను

తా.—ఆకాశమందు చరించెడి సూర్యుఁ డనునగ్నిచేతను, నేలయందు చిదుగులతో మండింపఁబడిన నాలుగగ్నులచేతను, మొత్తము అయిదు అగ్నులచేత క్రాఁగినదైన యామె దేహమునుండియు పంచాగ్నితప్త యయిన యా భూమినుండియు వర్షాకాలారంభమున తొలివానచినుకులకు ఆవిరి సమముగా పైకి వెడలెను

వ్యా—నికా మేతి.—వివిధేన పఞ్చవిధే నే త్యర్థః, నభశ్చరేణ ఖేచరేణ - ఆదిత్యరూపే ణే త్యర్థః, ఇన్ధనసంభృతేన కాష్ఠసమిద్ధేన, వహ్నినా, నికామ మత్యన్తం - తప్తా, సాఽమ్బికా, తపాత్యయే గ్రీష్మాన్తే - ప్రావృషీ త్యర్థః, నవై ర్వారిభి, రుక్షితా సిక్తా, సతీ, భువా పఞ్చాగ్నితప్తయా స, హోర్ధ్వగ మూర్ధ్వప్రసృత, ముష్మాణం బాష్ప - మముఞ్చత్ - ని 'గ్రీష్మోష్మబాష్ప ముష్మాణమ్' ఇతి యాదవః.

స్థితాః క్షణం పక్ష్మసు తాడితాధరాః
పయోధరోత్సేధనిపాతచూర్ణితాః
వలీషు తస్యాః స్ఖలితాః ప్రపేదిరే
చిరేణ నాభిం ప్రథమోదబిన్దవః. 24

టీక.—ప్ర .వః—ప్రథమ = తొలి - ఉదబిన్దవః = నీటిచినుకులు, తస్యాః = పార్వతియొక్క, పక్ష్మసు = కనుఱెప్పలయందు, క్షణం = నిముసము, స్థితాః = నిలిచినవియు, (తర్వాత), తా...రాః—తాడిత = నొగిలింపఁబడిన - అధరాః = పెదవి గలవియు - (పెదవి పైఁబడి దానికి నొప్పి గలిగించిన వనుట), (తర్వాత), ప .తాః—పయోధర = పాలిండ్లయొక్క - ఉత్సేధ = ఉపరిభాగమందు - నిపాత = పడుటచేత - చూర్ణితాః = నలిగినవియు, (తర్వాత), వళీషు = కడుపుమీఁది ముడుతల యందు, స్ఖలితాః = జాఱినవియు, (ఐ), చిరేణ = చాలసేపటికి, నాభిం = పొక్కిటిని, ప్రపేదిరే = చొచ్చినవి.

తా.—ఆమె బద్ధాసనయై యుండఁగా రాలిన తొలివానచినుకులు క్షణము ఱెప్పలపై నిలిచి, అటనుండి పెదవిపైఁ బడి పెదవిని నొప్పించి, అనంతరము పాలిండ్ల పైభాగమున రాలి చూర్ణములై, వళిత్రయములో జాఱి ఎట్టకేలకు నాభిం జొచ్చినవి.

భా.—'ప్రథమ'—చినుకులు ఎడయెడగా పడిన వనియు, అందుచేతనే నాభిని చేరియుటకును నాభిం జొచ్చుటకును చాలసేపు ఆయె ననియు, 'బిన్దవః' - అనుబహువచనముచేత—ఎక్కువ యెడయెడగాఁ గా దనియు,'స్థితాః'—ఱెప్పలు దట్టము లనియు,

'క్షణమ్'—నునుపుగలవి యనియు, 'తాడిత'—అధరము మృదువనియు, 'చూర్ణితాః'—కుచములు కఠినము లనియు, 'స్ఖలితాః'—వళులు మెఱకపల్లముగా నున్నవనియు, 'చిరేణ'—తడవగుట ఈచెప్పినప్రతిబంధకము లనేకము లున్నందున ననియు, 'ప్రపేదిరే'—చొచ్చినవే గాని వెలువడలే దనియు, నాభి లోఁతనియు

వ్యా—స్థితా ఇతి.—ఉదకస్య బిన్దవ ఉదబిన్దవః * 'మన్థౌదన-' ఇత్యాది నోదకశబ్దస్యోదాదేశః - ప్రథమ ఉదబిన్దవః - ప్రథమవిశేషణా ద్బిన్దూనాం విరలత్వం బహువచనా న్నాతివిరలత్వం చ గమ్యతే - తథా చ చిరత్వనాభ్యన్తరగమనయో ర్నిర్వాహః, తస్యాః పార్వత్యాః, పక్ష్మసు నేత్రలోమసు, క్షణం, స్థితాః స్థితిం గతాః - స్థితా ఇత్యనేన పక్ష్మణాం సాన్ద్రత్వం క్షణ మితి స్నైగ్ధ్యం చ గమ్యతే, అనన్తరం, తాడితో వ్యథితో - ఽధర ఓష్ఠో - యై స్తే తథోక్తాః - ఏతే నాధరస్య మార్దవం గమ్యతే, తతః పయోధరయోః. స్తనయో - రుత్సేధ ఉపరిభాగే - నిపాతేన పతనేన - చూర్ణితా జర్జరితాః - కుచకాఠిన్యా దితి భావః, తదను, వలీషూదరరేఖాసు, స్ఖలితాః - నిమ్నోన్నతత్వా దితి భావః, ఇత్థం, చిరేణ న తు శీఘ్రం - ప్రతిబన్ధబాహుల్యా దితి భావః, నాభిం, ప్రపేదిరే ప్రవిష్టా న తు నిర్జగ్ముః - ఏతేన నాభే ర్గామ్భీర్యం గమ్యతే అత్ర ప్రతిపద మర్థవత్త్వాత్ పరికరాలంకారః

శిలాశయాం తా మనికేతవాసినీం
నిరన్తరా స్వన్తరవాతవృష్టిషు
వ్యలోకయ న్నున్మిషితై స్తడిన్మయై
ర్మహాతపస్సాక్ష్య ఇవ స్థితాః క్షపాః 25

టీక.—నిరన్తరాసు = ఎడతెంపులేనట్టి, అ.. షు—అన్తర=నడుమ - వాత= గాలిగలయట్టి - వృష్టిషు = వానలలో, అనికేతవాసినీం = ఇంట నివసింపనిదై, శిలాశయాం - శిలా = రాతిపై - శయాం=పరున్నదైన, తాం = ఆపార్వతిని, మ... క్ష్యే—మహత్ = తీవ్రమయిన - తపః = తపస్సుయొక్క - సాక్ష్యే = సాక్షికర్మయందు, స్థితాః = ఉన్నట్టి, క్షపాః = రాత్రులు, తడిన్మయైః = మెఱుపులనెడు, ఉన్మిషితైః = చూపులతో, వ్యలోకయన్ ఇవ = చూచినవో యనునట్లుండెను.

తా.—తెంపు లేక ఈదరగాలితోడి వానలు గురియుచున్నప్పుడు ఆమె ఇంట నుండక బట్టబయల నివసించి చాఁపరాతిమీఁద పరుండి యుండఁగా ఆ తీవ్ర తపంబునకు సాక్షులయిన రాత్రులు మెఱపు లనెడు చూపులతో చూచుచుండినవో యనునట్లుండెను.

వ్యా.—శిలాశయా మితి.—నిరన్తరాసు నీరన్ధ్రాసు, స్వన్తరే మధ్యే - వాతో

యాసాం తాదృశ్యో యా వృష్టయ స్తా స్వన్తరవాతవృష్టిషు, న నికేతే గృహే వస తీ త్యనికేతవాసినీమ్ - అనావృతదేశవాసినీ మి త్యర్థః, శిలాయాం శేత ఇతి శిలాశయాం శిలాతలశాయినీమ్ * 'అధికరణే శేతేః' ఇ త్యచ్ప్రత్యయః, తాం పార్వతీం, సాక్షా ద్ద్రష్టా సాక్షీ * 'సాక్షా ద్ద్రష్టరి సంజ్ఞాయామ్' ఇ తీని ప్రత్యయః - తస్య కర్మ సాక్ష్యం- మహాతపసః సాక్ష్యే స్థితాః క్షపా, స్తడిన్మయై ర్విద్యుద్రూపైః రున్మిషితై రవలోకనై, ర్వ్యలోకయ న్నివ

ఇ వేతి చక్షుషా విలోకన మే వోత్ప్రేక్ష్యతే, సాక్ష్యం తు -

'ఆదిత్యచన్ద్రా వనిలోఽనల శ్చ ద్యౌ ర్భూమి రాపో హృదయం యమ శ్చ
అహ శ్చ రాత్రి శ్చ ఉభే చ సంధ్యే ధర్మ శ్చ జానాతి నరస్య వృత్తమ్.'

ఇతి ప్రమాణసిద్ధత్వా న్నోత్ప్రేక్ష్య మి త్యనుసంధేయమ్

నినాయ సాఽత్యన్తహిమోత్కిరానిలాః
సహస్యరాత్రీ రుదవాసతత్పరా
పరస్పరాక్రన్దిని చక్రవాకయోః
పురో వియుక్తే మిథునే కృపావతీ 26

టీక — సా=పార్వతీదేవి, అ...లాః— అత్యన్త=మిక్కిలి - హిమ=మంచును- ఉత్కిర = వెదచల్లెడి - అనిలాః = వాయువులుగలవైన, స. .త్రీః— సహస్య = పౌషమాసముయొక్క - రాత్రీః = రేలను, ఉ రా— ఉద (క) = నీటియందు - వాస = నివసించుటయందు - తత్పరా = ఆసక్తురాలై, ప .ని— పరస్పర = ఒండొంటిని - ఆక్రన్దిని = పిలుచుచున్నట్టియు, పురః=ఎదుట, వియుక్తే = ఎడఁబాసినట్టియు, చక్రవాకయోః = జక్కవలయొక్క, మిథునే=జంటయందు, కృపావతీ = జాలిగలదై, నినాయ = కడపెను

తా — వాయువులు మంచును వెదచల్లుచు వీచెడు పుష్యమాస రాత్రులను, నీట నిలిచినదై పార్వతీదేవి తనమ్రోల ఒండొంటి నెడఁబాసి పిలుచుకొనుచున్న జక్కవలకవను చూచి జాలిగొనుచు, కడపెను

వ్యా — నినా యేతి — సా పార్వతీ, ఉత్కిర న్తి క్షిప న్తీ త్యుత్కిరాః - 'ఇగుపధజ్ఞా -' ఇత్యాదినా కః - అత్యన్తం హిమానా ముత్కిరా అనిలా యాసు తాః, సహస్యరాత్రీః పౌషరాత్రీః - ని 'పౌషే తైషసహస్యౌ ద్వౌ' ఇ త్యమరః, ఉదకే వాస ఉదవాసః 'పేషం వాస వాహన ధిషు చ' ఇ త్యుదాదేశః - ఉదవాసే తత్పరా ఆసక్తా, తథా పరస్పర మాక్రన్ది న్యన్యోన్య మాక్రోశిని, పురోఽగ్రే, వియుక్తే విర

హిణి - వియోగం ప్రాప్త ఇతి యావత్, చక్రవాకీ చ చక్రవాక శ్చ చక్రవాకా తయో శ్చక్రవాకయో, ర్మిథునే ద్వన్ద్వే, కృపావతీ సతీ నినాయ - దుఃఖిషు కృపాలుత్వం మహాతాం స్వభావ ఇతి చక్రవాకమిథునే కృపా-న తు కామిత యే-తి వాచ్యానవకాశః. వి. 'అప్సు వాస స్తు హేమన్తే క్రమశో వర్ధయే త్తపః' ఇతి మనుః

ముఖేన సా పద్మసుగన్ధినా నిశి ప్రవేపమానాధరపత్త్రశోభినా [27
తుషారవృష్టిక్షతపద్మసంపదాం సరోజసంధాన మి వాకరో దపామ్

టీక.—సా = పార్వతీదేవి, నిశి = రాత్రియందు, ప.. నా—పద్మ = తామర వలె - సుగన్ధినా = పరిమళవంతముయిన, ప్ర. .న—ప్రవేపమాన = మిక్కిలి వణఁకుచున్న - అధర = పెదవియనెడు - పత్త్ర = తామరరేకుచేత - శోభినా = విరాజిల్లుచున్న, ముఖేన=వదనముతో, తు.. .దామ్—తుషార = మంచుయొక్క - వృష్టి = వానచేత - క్షత = నాశముచేయఁబడిన - పద్మ = తామరలయొక్క - సంపదామ్ = శోభగలవైన, అపాం = నీళ్లకు, స. .నం—సరోజ = తామరలయొక్క - సంధానం = కూర్పును, అకరో దివ = చేసినదియుంబోలె నుండెను.

తా.—ఆమె రాత్రులందు వణఁకుచున్న కెమ్మోవి తామరరేకువలె విరాజిల్లుచుండ, తామరవలె పరిమళించుచున్న తన వదనముచేత, ఆనీళ్లకు, మంచువానచే తామరలు నశించిన లోపము తీరునట్లుగా, తామరను సమకూర్చినదో యన నొప్పుచుండెను.

వ్యా.—ముఖే నేతి.— సా పార్వతీ, నిశి రాత్రౌ, పద్మవత్ - సుగన్ధినా సురభిణా * 'గన్ధ స్యేత్ -' ఇత్యాది నేకారః, ప్రవేపమానః కమ్పమానో - ఽధర ఓష్ఠ- ఏవ - పత్త్రం దలం - తేన శోభత ఇతి తథోక్తేన ముఖేన, తుషారవృష్ట్యా తుహినవర్షేణ- క్షతా నాశితాః - పద్మసంపదో యాసాం తాసా, మపాం, సరోజసంధానం పద్మసంఘటన, మకరో దివ ఇ త్యుత్ప్రేక్షాలంకారః - పద్మాన్తరం తుహినే నోపహన్యతే తన్ముఖపద్మం తు న త థేతి వ్యతిరేకాలంకారో వ్యజ్యత ఇ త్యుభయోః సంకరః.

స్వయంవిశీర్ణద్రుమపర్ణవృత్తితా పరా హి కాష్ఠా తపస స్తయా పునః
త దప్యపాకీర్ణ, మతః ప్రియంవదాం వద న్త్యపర్ణేతి చ తాం పురావిదః. 28

టీక.—స్వ .తా—స్వయం = తమంతటతామే - విశీర్ణ = రాలిన - ద్రుమపర్ణ = చెట్లయాకులే - వృత్తితా = జీవనముగాఁ గలిగియుండుట, తపసః = తపమునకు, పరా కాష్ఠా హి = మిక్కిలి యుత్కర్ష కదా, తయా పునః=ఆమెచేత నో, తత్ అపి = అదియు (ఆకలములచే జీవించుటయు), అపాకృతమ్ = మానఁబడెను, అతః = ఇందువలన, ప్రియంవదాం తాం = ప్రియము పలుకునదైన యా పార్వతీదేవిని, పురా

విదః = పురాణజ్ఞులు, అ పర్ణా ఇతి చ = (తపస్సమయమందు) పర్ణ(భక్షణ)ము సయితము లేనిది అని యు, వద న్తి = చెప్పుదురు.

తా — లోకములో చెట్లనుండి స్వయముగా రాలిన యాకలములు మాత్రమే జీవనార్థము భుజించుట తపస్సుయొక్క పరమోత్కర్ష, అట్టి యాకులను సయితము భుజింపక తపము సల్పినందున, ఆమెను, ఇతరులకు ప్రియము పలుకున దగుటచే ఆమెకు ప్రియముగా, పూర్వ వృత్తాంతజ్ఞులయిన పెద్దలు, అపర్ణ యని పేర్కొందురు

వ్యా — స్వయ మితి.— స్వయం విశీర్ణాని స్వత శ్చ్యుతాని - ద్రుమపర్ణా న్యేవ వృత్తి ర్జీవనం యస్య తస్య భావ స్తత్తా, తపసః, పరా కాష్ఠా పర ముత్కర్షో౽ హి - ని 'కాష్ఠోత్కర్షే స్థితౌ దిశి' ఇ త్యమరః, తయా దేవ్యా పున, స్తత్ పర్ణవర్తన మ, ప్యపాకీర్ణ మపాకృతమ్, అతః పర్ణాపాకరణా ద్ధేతోః, ప్రియం వద తీతి ప్రియంవదా * 'ప్రియవశే వదః ఖచ్' ఇతి ఖచ్ప్రత్యయః * 'అరుర్ద్విషదజ న్తస్య ముమ్' ఇతి ముమాగమః, తాం పార్వతీం, పురావిదః పురాణజ్ఞా, స్తపఃకరణసమయే ౽విద్యమానం పర్ణభక్షణం యస్యాః సా౽ప ర్ణేతి వద న్తి-నామా న్తరసముచ్చయార్థ శ్చకారః - అత్ర 'అపర్ణామ్' ఇ త్యపపాఠః-ఇతిశబ్దాభిహితే ద్వితీయానుపపత్తేః - య థాహ వామనః * 'నిపాతే నా ప్యభిహితే కర్మణి న కర్మవిభ క్తిః - పరిగణనస్య ప్రాయికత్వాత్' ఇతి, స్వయం ప్రియంవదాః పరేషా మపి ప్రియవాదభాజనాని భవ న్తీతి భావః

మృణాలికాపేలవ మేవమాదిభి
ర్వ్రతైః స్వ మఙ్గం గ్లపయ న్త్యహర్నిశమ్,
తపః శరీరైః కఠినై రుపార్జితం
తపస్వినాం దూర మధశ్చకార సా 29

టీక.—మృ .వం— మృణాళికా = తామరవేరువలె - పేలవం = కోమలమయిన, స్వమ్ = తన, అఙ్గమ్ = దేహమును, ఏవమ్ ఆదిభిః = ఈజలాగ్నిమధ్యవాసము మొదలయిన, వ్రతైః = వ్రతములచేత, అహ ర్నిశం = పగలును రేయియు, గ్లపయ న్తీ= కృశింపఁజేయుచు, సా = పార్వతి, పస్వినాం = ఋషులయొక్క, కఠినైః = దిట్టములయిన, శరీరైః = దేహములచేత,సంపాదితం = ఆర్జింపఁబడినట్టి, తపః = తపస్సును, దూరమ్ = మిక్కిలి, అధ శ్చకార = క్రింద చేసెను

తా.—ఈచెప్పిన జలాగ్నివాసాది వ్రతములచేత ఆదేవి తామరవేరువలె కోమలమయినతన దేహమును రేయుంబవలు కృశింపఁజేయుచు, క్లేశమును సహించు దృఢగాత్రములచేత ఋషు లార్జించిన తపస్సుకన్న ఎంతయు నధిక మయినతపస్సును సాధించెను.

వ్యా.—మృణాలి కేతి —మృణాలికాపేలవం పద్మినీకన్దకోమలం, స్వం స్వకీయం, మఙ్గం శరీర, మేవ ము క్తప్రకార తోయాగ్ని మధ్యవాసవ్రత మాది ర్యేషాం తై, రహా రాత్రై, రహశ్చ నిశా చాహర్నిశమ్ * సమాహారే ద్వన్ద్వైకవద్భావః * అత్యన్తసంయోగే ద్వితీయా, గ్లపయన్తీ కర్శయన్తీ, సా పార్వతీ, కఠినైః క్లేశసహై రిత్యర్థః, శరీరై, రుపార్జితం సంపాదితం, తపస్వినా మృషీణాం, తపో, దూర మత్యన్తం, మధశ్చకార తిరశ్చకార - అతిశిశ్య ఇ త్యర్థః - తపస్విభి ర ప్యేవం తపః కర్తుం న శక్యత ఇతి తాత్పర్యార్థః.

అ థాజినాషాఢధరః ప్రగల్భవా గ్జ్వల న్నివ బ్రహ్మమయేన తేజసా
వి వేశ కశ్చి జ్జటిల స్తపోవనం శరీరబద్ధః ప్రథమాశ్రమో యథా.30

టీక —అథ = అనంతరము, అ. .రః—అజిన = నల్లయిఱ్ఱితోలును - ఆషాఢ = మోదుగుకఱ్ఱను - ధరః = ధరించినవాఁడును, ప్ర క్—ప్రగల్భ = ప్రౌఢమయిన - వాక్ = మాటకలవాఁడును, బ్రహ్మమయేన = వైదికమయిన, తేజసా = వర్చస్సుతో, జ్వలన్ ఇవ = వెలుఁగుచున్నట్లు ఉన్న వాఁడును, (అయినట్టి), కశ్చిత్ జటిలః = ఒకానొక జడదారి, శరీర బద్ధః = బద్ధ శరీర మయిన (దేహము దాల్చినట్టి), ప్రథమాశ్రమః యథా=మొదటి యాశ్రమమో (అనఁగా బ్రహ్మచర్యాశ్రమమో) యనున ట్లున్న వాఁడు, తపోవనం = (అమ్మవారి) యాశ్రమమును, వివేశ = చొచ్చెను

తా —అనంతరము, నల్లయిఱ్ఱితోలును ధరించి మోదుగుకఱ్ఱను చేతఁగొని, బ్రహ్మవర్చసముచేత మిక్కుటముగా, వెలుంగుచు, ప్రౌఢమయిన వాక్కుగలవాఁడై రూపొందిన బ్రహ్మచర్యాశ్రమమో యన నొప్పుచున్నట్టివాఁడు ఒకానొకజడదారి అమ్మవారి తపోవనమునకు వచ్చెను

వ్యా.—అ థేతి.—అ థానన్తర, మజినం కృష్ణమృగత్వక్ - ఆషాఢః ప్రయోజన మ స్యే త్యాషాఢః పాలాశదణ్డః - ని 'పాలాశో దణ్డ ఆషాఢః' ఇ త్యమరః * 'విశాఖాషాఢా దణ్ మన్థదణ్డయోః' ఇ త్యణ్ప్రత్యయః - తయో ర్ధర స్తద్ధో క్తః, ప్రగల్భవాక్ ప్రౌఢవచనో, బ్రహ్మమయేన వైదికేన తేజసా - బ్రహ్మవర్చసే నే త్యర్థః, జ్వలన్నివ స్థితః - ఇవశబ్దో నిర్ధారణార్థః, కశ్చి దనిర్దిష్టో, జటిలో జటావాన్ - బ్రహ్మచా రీతి శేషః * పచ్ఛాదిత్వా దిలచ్ప్రత్యయః, శరీరబద్ధో బద్ధశరీరః - శరీరవానిత్యర్థః * ఆహితాగ్న్యాదిషు పాఠా త్సాధుః, ప్రథమాశ్రమో యథా బ్రహ్మచర్యాశ్రమ ఇవ - యథాశబ్ద ఇవార్థే, తపోవనమ్ - దేవ్యా ఇతి శేషః, వివేశ ప్రవిష్టవాన్

తమాతిథేయీ బహుమానపూర్వయా
సపర్యయా ప్రత్యుదియాయ పార్వతీ,
భవన్తి సామ్యేఽపి నివిష్టచేతసాం
వపుర్విశేషే ష్వతిగౌరవాః క్రియాః. 31

టీక.—ఆతిథేయీ = అతిథులయందు సాధువయిన, పార్వతీ = దేవి, తం = ఆబ్రహ్మచారికి, బ...యా— బహుమాన=గౌరవము - పూర్వయా = మున్నుగాఁగల దైన, సపర్యయా = పూజతో, ప్రత్యుదియాయ = ఎదురేఁగెను; సామ్యే అప = సమత్వమే కలిగి ఉన్నను, ని...సాం —నివిష్ట = స్థిరమయిన - చేతసాం=మనస్సుకలవారికి, వపుర్విశేషు = విశేషమయినవ్యక్తులయందు, అతి గౌరవాః = ఎక్కుడు గౌరవము కలిగిన, క్రియాః = వ్యాపారములు, భవన్తి = ప్రవర్తిల్లును.

తా —అతిథులకు సాధువయినందున పార్వతీదేవి ఆబ్రహ్మచారిని గౌరవ పూర్వకముగా ఎదురేఁగి పూజించెను, ఇరువురును సమానులయి యుండఁగా ఆయనను ఈమె పూజింప నేల యనఁగా—సమత్వము కలిగియున్నచోట సయితము స్థిరచిత్తులు ఆకృతి విశేషములయెడల అతిగౌరవము చూపుదురు

వ్యా.—త మితి — అతిథిషు సాధ్వ్యతిథేయీ * 'పథ్యతిథి' ఇత్యాదినా ఢఞ్ప్రత్యయః * 'టిడ్ఢాణఞ్' ఇత్యాదినా జీప్, పార్వతీ, తం బ్రహ్మచారిణం, బహుమానపూర్వయా బహుమానః పూర్వో యస్యా స్తయా - గౌరవపూర్వ యే త్యర్థః - సపర్యయాఽర్చయా - ని. 'సపర్యార్చార్హణాః సమాః' ఇ త్యమరః, ప్రత్యుదియాయ ప్రత్యుజ్జగామ; కథం సమానేఽపి తస్యా స్తాదృశీ ప్రతిపత్తి రత ఆహ - సామ్యే స త్యపి, నివిష్టచేతసాం స్థిరచిత్తానాం, వపుర్వశేషేషు వ్యక్తివిశేషే, ష్వతిశయితం గౌరవం యాసు తా అతిగౌరవా అతిగౌరవసహితాః, క్రియా శ్చేష్టా, భవన్తి ప్రవర్తన్త ఇత్యర్థః - సాధవో న సామ్యాభి నివేశిన ఇతి భావః.

విధిప్రయుక్తాం పరిగృహ్య సత్క్రియాం,
పరిశ్రమం నామ వినీయ చ క్షణం.
ఉమాం స పశ్యన్ ఋజు నైవ చక్షుషా,
ప్రచక్రమే వక్తు మనుజ్ఝితక్రమః. 32

టీక.—సః = ఆబ్రహ్మచారి, వి...క్తాం - విధి = శాస్త్రముప్రకారము - ప్రయుక్తాం = చేయఁబడిన, సత్క్రియాం = పూజను, పరిగృహ్య = అంది, క్షణం=

ఇంచుక సేపు, పరిశ్రమం = ఆయాసమును, వినీయ నామ = తీర్చుకొన్నట్లు నటించి, ఉమామ్ = పార్వతిని, ఋజు నైవ = తిన్ననిదే అయిన (అనఁగా విలాసము లేని దైన), చక్షుషా = కంటితో, పశ్యన్ = చూచుచు, అ...మః = అనుజ్ఝిత = వదలఁబడని-క్రమః = పరిపాటికలవాఁడై, వక్తుం = పలుకుటకు, ప్రచక్రమే = ఆరంభించెను.

తా — ఆబ్రహ్మచారి విధిప్రకారము ఆమె యొనర్చిన పూజలనుఅంది, ఇంచుక సేపు అలపుదీర్చుకొన్నట్లు నటించి, అంతట, దేవిని విలాసములేని చూపుతో చూచుచు, క్రమము దప్పక, యిట్లు వక్కాణింపఁ దొడఁగెను.

వ్యా.— విధీతి.—స బ్రహ్మచారీ, విధినా - ప్రయుక్తా మనుష్ఠితాం, సత్క్రియాం పూజాం, పరిగృహ్య స్వీకృత్య, క్షణం, పరిశ్రమం విశ్రామం చ, వినీయ నామ - నామే త్యపరమార్థే, అథోమా, మృజు నైవ విలాసరహితే నైవ, చక్షుషా, పశ్య, న్ననుజ్ఝితక్రమోఽత్యక్తోచితపరిపాటీకః సన్, వక్తుం, ప్రచక్రమే ప్రారేభే

అపి క్రియార్థం సులభం సమిత్కుశం?
జలా న్యపి స్నానవిధిక్షమాణి తే?
అపి స్వశక్త్యా తపసి ప్రవర్తసే?
శరీర మాద్యం ఖలు ధర్మసాధనమ్. 33

టీక.—క్రియార్థం = (హోమాది) కర్మలకై, స . శం-సమిత్ = సమిధలును - కుశం = కుశలును, సులభమ్ అపి = సులువుగా దొరకుచున్నవా, జలాని = నీళ్లు, తే = నీకు, స్నా ణి - స్నానవిధి = స్నానకర్మకు - క్షమాణి అపి = తగియున్నవి కదా? స్వశక్త్యా = నీశక్తికిఁ దగినట్లు (శక్తి నతిక్రమింపక), తపసి = తపస్సునందు, ప్రవర్తసే అపి = ప్రవర్తించుచున్నావా? ఖలు = ఏల యనఁగా, శరీరమ్ = దేహము, ఆద్యం = ముఖ్యంబయిన, ధర్మసాధనమ్ = ధర్మమునకు సాధనము

తా — హోమాద్యనుష్ఠానముకై చిదుగులును కుశలును సులువుగా దొరకుచున్నవి గదా? నీళ్లు నీ స్నానక్రియకు యోగ్యములుగా నున్నవి గదా? తపస్సు చేయుటలో శక్తి నతిక్రమింపవు గదా? ఇట్లడుగుట ఏల యనఁగా - ధర్మమునకు దేహము, వాక్కు, బుద్ధి, ధనము లోనగుసాధనములు పెక్కు లున్నను, అందు దేహమే ముఖ్యసాధన మగుటంబట్టి దానికి పీడ కలుగ నీయకయే తపస్సు ఆచరింపవలయును గావున

వ్యా.—అపీతి.—అత్రాపిశబ్దః ప్రశ్నే, క్రియార్థం హోమాదికర్మానుష్ఠానార్థం, సమిధశ్చ కుశాశ్చ సమిత్కుశం * 'జాతి రప్రాణినామ్' ఇతి ద్వన్ద్వైకవద్భావః, సులభ మపి సులభం కచ్చిత్, జలాని, తే తవ, స్నానవిధిక్షమాణి స్నానక్రియాయోగ్యా,

న్యపి కచ్చిత్, కి ఇచ్ఛ, స్వశక్త్యా నిజసామర్థ్యానుసారేణ, తపసి ప్రవర్తసేఽపి - దేహమపీడయిత్వా తప శ్చరసి కచ్చి దిత్యర్థః, యుక్తం చ నా మైతత్, ఖలు యస్మా చ్ఛరీర, మాద్యం ధర్మసాధనం; ధర్మ స్తు కాయేన వాచా బుద్ధ్యా ధనాదినా చ బహుభిః సాధ్యతే - తేషు చ వపు రేవ ముఖ్యం సాధనం-సతి దేహే ధర్మార్థకామమోక్షలక్షణ శ్చతుర్వర్గః సాధ్యతే - అత ఏవ - వి 'సతత మాత్మాన మేవ గోపయీత' ఇతి శ్రుతిః

అపి త్వదావర్జితవారిసంభృతం
ప్రవాళ మాసా మనుబన్ధి వీరుధామ్,
చిరోజ్ఝితాలక్తకపాటలేన తే
తులాం య దారోహతి దన్తవాససా? 34

టీక.—యత్ = ఏచిగురాకు, చి న - చిర = చిరకాలము - ఉజ్ఝిత = వదలఁబడిన - అలక్తక = లత్తుక కలదగుటచేత - పాటలేన = ఈషద్రక్తమయిన, తే దన్తవాససా = నీ పెదవితో, తులామ్ = సాటిని, ఆరోహతి = పొందునో, (అట్టిది), త్వ. తమ్ - త్వత్ = నీచేత - ఆవర్జిత = పోయఁబడిన - వారి = నీటి చేత - సంభృతం = పుట్టింపఁబడినట్టి, ఆసాం వీరుధాం = ఈలతలయొక్క, ప్రవాళం= చిగురు, అనుబన్ధి అపి = వర్ధిల్లుచున్నదా?

తా.— నీవుపోసిననీళ్లచే పుట్టిన చిగురాకు - నీకెమ్మోవికి లత్తుకపూఁత కలిగిన యెడల సాటి కాలేనిది, యిపుడు నీవు చిరకాలము లత్తుకపూఁత మానినందున ఈషద్రక్తమయిన నీమోవితో సాటి వహింప నర్హ మగునట్టిది - వర్ధిల్లుచున్నదా?

వ్యా — అపీతి — త్వయా - ఽఽవర్జితేన సిక్తేన - వారిణా - సంభృతం జనిత, మాసాం, వీరుధాం లతానాం, ప్రవాలం పల్లవ, మనుబన్ధి ప్యనుస్యూతం కిం, య త్ప్రవాలం, చిరోజ్ఝిత శ్చిరకాలత్యక్తో - లాక్షారాగో యేన త-త్తథాఽపి - పాటలం స్వభావరక్త మి త్యర్థః - తేన చిరోజ్ఝితాలక్తకపాటలేన, తే తవ, దన్తవాససా ఽధరేణ - ని 'ఓష్ఠాధరౌ తు రదనచ్ఛదౌ దశనవాససీ' ఇ త్యమరః, తులాం సామ్య, మారోహతి గచ్ఛ తీ త్యర్థః, అత్ర తులాశబ్దస్య సాదృశ్యవాచిత్వా త్తద్యోగేఽపి 'తులార్థై రతులోపమాభ్యామ్ -' ఇతి న తృతీయాప్రతిషేధ - స్తత్ర సూత్రే సదృశవాచిన ఏవ గ్రహణా దితి

అపి ప్రసన్నం హరిణేషు తే మనః
కరస్థదర్భప్రణయాపహారిషు,

య ఉత్పలాక్షి ప్రచలై ర్విలోచనై
స్త వాక్షిసాదృశ్య మివ ప్రయుఞ్జతే 35

టీక.—హే ఉత్పలాక్షి = ఓ కలువకంటీ, యే హారిణాః=ఏలేళ్లు, ప్రచలైః= చంచలములయిన, విలోచనైః = నేత్రములతో, తవ అక్షిసాదృశ్యం = నీకన్నులతోడి సామ్యమును, ప్రయుఞ్జతే ఇవ = అభినయించునవి వోలె నున్నవై, క ..షు—కరస్థ - చేతనున్న - దర్భ=దర్భను - ప్రణయ=స్నేహముచేత - అపహారిషు=అపహరించునవైన, హారిణేషు = లేళ్లవిషయమున, తే మనః = నీమనస్సు, ప్రసన్నమ్ అపి = కలఁగక యున్నదా?

తా.—ఓకలువకంటీ, తపంబొనరించువారు కోపింపఁగూడదు గావున, నీచిత్తము- తమ చంచలలోచనములతో నీకన్నులతోడిసామ్యము నభినయించెడులేళ్లు నీచేతిలోని దర్భను చనవునంజేసి అపహరించు నేరమిని చేయునపుడు వానిపై - కలఁక చెందక యున్నదా?

వ్యా.—అ పీతి.—కరస్థాన్ దర్భాన్ - ప్రణయేన స్నేహే- నాపహర న్తీతి తే తథోక్తేషు - సాపరాధే ష్వితి భావః - 'కరస్థదర్భప్రణయాపరాధిషు' ఇతి పాఠే- దర్భాణాం - ప్రణయేన ప్రార్థనయా-ఽపరాధిషు, హారిణేషు విషయే, తే మనః, ప్రసన్న మపి న క్షుభితం కిం - సాపరాధే ష్వపి న కోపితవ్యం తపస్విభి రితి భావః, హే ఉత్పలాక్షి, యే హారిణాః, ప్రచలై శ్చఞ్చలైః, ర్విలోచనై ర్నేత్రైః, స్త, వాక్షిసాదృశ్యం, ప్రయుఞ్జత ఇ వాభినయ న్తీవ-ప్రసన్నత్వా న్మృగనేత్రాణి త్వన్నయనైః సామ్య ముపయా న్తీతి భావః-'ఉత్పలక్షేపచలైః' ఇతి పాఠా న్తర ఉత్పలకమ్పచలైః - భావా నయనే ద్రవ్యానయన మితి న్యాయేన క్షిప్యమాణోత్పలచలై రి త్యర్థః.

య దుచ్యతే పార్వతి పాపవృత్తయే
న రూప మి త్యవ్యభిచారి త ద్వచః,
తథా హి తే శీల ముదారదర్శనే,
తపస్వినా మ ప్యుపదేశతాం గతమ్. 36

టీక.—హే పార్వతి = ఓ పార్వతీ, రూపం = సౌమ్యమయిన యాకారము, పా ..యే - పాప = పాపముయొక్క - వృత్తయే = వ్యాపారమునకు - (పాప ము సేయుటకు) - న=కాదు - (పాపము నొనర్పదు), ఇతి వచః యత్ = అను నానుడి యేది కలదో, త ద్వచః = ఆ నానుడి, అవ్యభిచారి = తప్పనిది, తథాహి = అట్లే

గదా, ఉ... నే - ఉదార=వెడందలయిన - దర్శనే = కన్నులుగలదానా - (ఎక్కుడు జ్ఞానము గలదానా అనియు), తే శీలం = నీ మంచినడవడి, తపస్వినామ్ అపి = మునులకు సయితము, ఉపదేశతాం గతమ్ = బోధనప్రమాణముగా నున్నది.

తా.—ఓపార్వతీ, 'సౌమ్యాకారము పాపము నొనర్పదు' అనేదు పెద్దలసుద్ది తప్పదు గదా, అది నీయందు తార్కాణ పడినది, ఎట్లనఁగా - ఓ వివేకవంతురాలా, నీమంచినడవడిని కని మునులు సయితము నీప్రకారము నడచుకొనుచున్నారు

వ్యా.—య దితి — హే పార్వతి, రూపం సౌమ్యాకృతిః, పాపవృత్తయే పాపచరణాయ, న భవ తీతి య దుచ్యతే - లోకై రితి శేషః, తద్వచో - న వ్యభిచరతి న స్ఖలతీ త్యవ్యభిచారి సత్యం- వి. 'య త్రాకృతి స్తత్ర గుణాః' 'న సురూపాః పాపసమాచారా భవన్తి' ఇత్యాదయో లోకవాదా న విసంవాద మాసాదయ న్తీ త్యర్థః, కి మితి జ్ఞాయతే - తథా హి - హే ఉదారదర్శనే ఆయతాక్షి - సురూపే ఇ త్యర్థః - అథవోన్నతజ్ఞానే - వివేకవ తీ త్యర్థః, తే తవ, శీలం సద్వృత్తమ్ - ని. 'శీలం స్వభావే సద్వృత్తే' ఇ త్యమరః, తపస్వినా మ, ప్యుపదిశ్యతేఽనేనే త్యుపదేశః ప్రవర్తకం ప్రమాణం తత్తా ముపదేశతాం, గతం ప్రాప్తం - మునయోఽపి త్వాం వీక్ష్య స్వవృత్తే ప్రవర్తన్త ఇతి భావః

వికీర్ణసప్తర్షిబలిప్రహాసిభి
స్తథా న గాఙ్గైః సలిలై ర్దివ శ్చ్యుతైః
యథా త్వదీయై శ్చరితై రనావిలై
ర్మహీధరః పావిత ఏష సాన్వయః 37

టీక —ఏష మహీధరః=ఈ పర్వతుఁడు (హిమవంతుఁడు), సాన్వయః = (తన) సంతతితో, అనావిలైః = నిష్కలుషములయిన, త్వదీయైః = నీవైన, చరితైః = నడతల చేత, యథా పావితః = ఎట్లు పవిత్రీకృతుఁ డాయెనో, తథా=అట్లు, వి...భిః - వికీర్ణ = చల్లఁబడిన - సప్తర్షి = సప్తర్షులయొక్క - బలి = పుష్పోపహారములచేత - ప్రహాసిభిః = నవ్వుచున్నవియు, దివః = ఆకాశమునుండి - చ్యుతైః = జాఱినవియు, (అగు), గాఙ్గైః=గంగాసంబంధులయిన, సలిలైః అపి=నీళ్లచేతను సైతము, న పావితః= పవిత్రీకృతుఁడు కాలేదు.

తా —నీతండ్రిని, ఈహిమవంతుని, స్వర్గంగాజలములు తమలో మిశ్రమయినసప్తర్షుల పుష్పోపహారములు తమనవ్వులుంబోలె నొప్పుచుండ ఆకాశమునుండి జాఱినట్టివి ఎంత పావనునిఁగాఁ జేసినవో, అంతకన్నను ఈయనను సపుత్త్రపౌత్త్రుని నీ పుణ్యాచరిత్రములు

ఎక్కువ పావనునిఁగాఁ జేసినవి. — తండ్రివంశమును అత్యంతపావనము చేసినమహా పుణ్యాత్మురాలవు అనుట

వ్యా. — వికీర్ణేతి. — ఏష, మహీధరో హిమవాన్, సప్త చ తే ఋషయశ్చ సప్తర్షయః * 'దిక్సంఖ్యే సంజ్ఞాయామ్' ఇతి సమాసః - వికీర్ణైః పర్యస్తైః - సప్తర్షీణాం సంబన్ధిభి - ర్బలిభిః పుష్పోపహారైః - ప్రహసన్తి యే తథోక్తైః, ర్దివో ఽన్తరిక్షా - చ్చ్యుతైః, గాఙ్గైః సలిలై స్తథా న పావితః, అనావిలై రకలుషైః, స్త్వదీయై శ్చరితై ర్యథా, సాన్వయః సపుత్త్రపౌత్త్రః, పావితః పవిత్రీకృతః

— —

అనేన ధర్మః సవిశేష మద్య మే
త్రివర్గసారః ప్రతిభాతి భావిని,
త్వయా మనోనిర్విషయార్థకామయా
య దేక ఏవ ప్రతిగృహ్య సేవ్యతే. 38

టీక. — హే భావిని = మంచియభిప్రాయములు గలయో పార్వతీ, యత్ = ఏకారణముచేత, మ . . యా — మనః = (నీ) మనస్సునకు - నిర్విషయ = విషయము కానట్టి - అర్థకామయా = అర్థకామములు కలదానవైన (అర్థకామములను మనస్సులోఁ జొరనీయక - అనుట), త్వయా = నీచేత, ఏకః ధర్మః ఏవ = ఒక్క ధర్మము మాత్రమే, ప్రతిగృహ్య = కైకొనఁబడి, సేవ్యతే = ఆచరింపఁబడుచున్నదో, అనేన = ఆ యీకారణముచేత, ధర్మః = ధర్మము, సవిశేషం = అతిశయముతోడ, త్రి . . . రః - త్రి = ధర్మార్థకాములనెడి మూఁటియొక్క - వర్గ = మొత్తములో - సారః = శ్రేష్ఠముగా, అద్య = ఇప్పుడు, మే = నాకు, ప్రతిభాతి = తోఁచుచున్నది

తా. — మంచియభిప్రాయములు గల యోపార్వతీ, మహానుభావురాలవు నీవు అర్థకామములను మాని ధర్మమునే స్వీకరించి ఆచరించుటంబట్టి, ధర్మార్థకాములనెడి త్రివర్గములో ధర్మమే అతిశయముగా శ్రేష్ఠ మని యిప్పుడు నాకుఁ దోఁచుచున్నది. — ధర్మాచరణమువలన నీకు ప్రాశస్త్య మనుట యటుండఁగా, ధర్మమునకే నీయాచరణము వలన ప్రాశస్త్యము ప్రసిద్ధ మయినది, నీవు అంతటి మహానుభావురాలవు - అని భావము.

వ్యా — అనే నేతి — హే భావిని ప్రశస్తాభిప్రాయే, అనేన కారణేన, ధర్మః, సవిశేషం సాతిశయ, మద్య మే, త్రయాణాం ధర్మకామార్థానాం వర్గ స్త్రివర్గః - ని. 'త్రివర్గో ధర్మకామార్థై శ్చతుర్వర్గః సమోక్షకైః' ఇ త్యమరః - తత్ర - సారః శ్రేష్ఠః, ప్రతిభాతి - య ద్యస్మాత్కారణా, న్మనసో నిర్విషయా వర్థకామౌ యస్యా స్తయా,

త్వ యైకో ధర్మ ఏవ, ప్రతిగృహ్య స్వీకృత్య, సేవ్యతే; య త్త్వయాఽర్థకామౌ విహాయ ధర్మ ఏ వావలమ్బితః - అతః సర్వేషాం నః స శ్రేయా నితి ప్రతిపద్యత ఇ త్యర్థః.

సంప్రతి మనోరథం జిజ్ఞాసుః ప్రస్తౌతి.—

ప్రయుక్తసత్కారవిశేష మాత్మనా
న మాం పరం సంప్రతిపత్తు మర్హసి,
యత స్సతాం సన్నతగాత్రి, సఙ్గతం
మనీషిభి స్సాప్తపదీన ముచ్యతే 39

టీక.—హే సన్నతగాత్రి = (ఇంచుక) వంగినదేహముగల యో పార్వతీ, ఆత్మనా = నీచేత, ప్ర షం - ప్రయుక్త = చేయఁబడిన - సత్కారవిశేషం = పూజావిశేషముకలిగినటువంటి, మాం = నన్ను, పరం = లాఁతివానినిగా, సంప్రతిపత్తుం = తలంచుటకు, న అర్హసి = తగవు, యతః = ఏలయనఁగా, మనీషిభిః = విద్వాంసులచేత, సతాం = సాధువులకు, సంగతం = చెలిమి, సాప్తపదీనమ్ = ఏడు మాటలచే కలుగునట్టిదిగా, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది

తా.—ఓలతాంగీ, నీవు నాకు ఎక్కుడు సత్కారమొనరించితివి, కావున నన్ను పరునిగా నీవు తలంపఁగూడదు, నీవారినిగానే ఎంచఁదగును, మఱియు, 'సాధువులకు చెలిమి ఏడుమాటలు పలికినమాత్రనే ఏర్పడును' అని పెద్దలు చెప్పుదురు అట్లే ఏడు మాటల సంభాషణయు మనకుం గలిగినది, దానంజేసి చెలిమియు సిద్ధించియున్నది

వ్యా —ప్రయుక్తేతి —ఆత్మనా త్వయా, ప్రయుక్తః కృతః- సత్కారవిశేషః పూజాతిశయో - యస్య తం, మాం, పర మన్యం, సంప్రతిపత్తు మవగన్తుం, నార్హసి, హే సంనతగాత్రి సంనతాఙ్గి * 'అఙ్గగాత్రకణ్ఠేభ్యః' ఇతి వక్తవ్యాన్జీప్, యతః కారణా, న్మనస ఈషిభి ర్మనీషిభి ర్విద్వద్భిః * శకన్ధ్వాదిత్వాత్ సాధుః, సతాం, సంగతం సఖ్యం, సప్తభిః పదై రాపద్యత ఇతి సాప్తపదీనం సప్తపదోచ్చారణసాధ్య ముచ్యతే - త చ్చావయో స్త్వత్కృతసత్కారప్రయోగా దేవ సిద్ధ మి త్యర్థః, * 'సాప్తపదీనం సఖ్యమ్' ఇతి నిపాతనాత్ సాధు

అతోఽత్ర కిఞ్చి ద్భవతీం బహుక్షమాం
ద్విజాతిభావా దుపపన్నచాపలః
అయం జనః ప్రష్టుమనా స్తపోధనే
న చే ద్రహస్యం ప్రతివక్తు మర్హసి. 40

టీక.—తపోధనే—తపః=తపస్సే - ధనే=ధనముగాఁగల యోపార్వతీ, అతః= ఈచెలిమిమూలముగా, అత్ర = ఈవిషయములో, బ..మాం - బహు = పెక్కుమాట లను - క్షమాం = ఓర్చుదానవైన - (బహు = అధికమయిన - క్షమాం = ఓర్పుగల దానవైన - అనియుండె), భవతీం = నిన్ను, ద్విజాతిభావాత్ = బ్రాహ్మణస్వభావము చేత, ఉ..లః - ఉపపన్న = అలవాటయిన - చాపలః = ధార్ష్ట్యము కలవాఁడైన, అయం జనః = ఈజనుఁడు (నేను అనుట), కిఞ్చిత్ = ఇంచుక, ప్ర .నాః— ప్రష్టుం = ప్రశ్నయడుగుటకు - మనాః = మనస్సుకలవాఁడు (-కలవాఁడను), రహస్యం = గోప్యము, న చేత్ = కా దేని, ప్రతివక్తుం=ఉత్తరము చెప్పుటకు, అర్హాసి= తగుదువు

తా.—ఓ తపోధనురాలా ఈచెలిమిమూలముగా నీతపస్సువిషయములో బ్రాహ్మ ణులకు స్వాభావికమయిన కుతూహలముచేత నేను ఒకచిన్నప్రశ్నను అడుగఁదలఁచి యున్నాను, నీవు మిక్కిలి ఓర్పుగలదానవు కావున కోపింపవు, ఆవిషయము గోప్యము గానియెడల నాప్రశ్నకు ఉత్తరము చెప్పుదువు గాక

వ్యా — అత ఇతి — హే తపోధనే, అతః సఖ్యా ద్ధేతోః, అత్ర ప్రస్తావే, బహుక్షమాం బహూక్తిసహాం - యద్వా క్షమావతీం, భవతీం త్వాం, ద్విజాతిభావా ద్బ్రాహ్మణత్వా, దుపపన్నచాపలః సులభధార్ష్ట్యః, అయం జనః - స్వయ మి త్యర్థః, కిఞ్చిత్, ప్రష్టుం మనో యస్య స ప్రష్టుమనాః ప్రష్టుకామః * 'తుమ్ కామమనసో రపి' ఇతి మకారలోపః, రహసి భవం రహస్యం గోప్యం, న చేత్, ప్రతివక్తు మర్హాసి

ప్రష్టవ్య మాహ.—

కులే ప్రసూతిః ప్రథమస్య వేధస,
త్త్రిలోకసౌన్దర్య మి వోదితం వపుః,
అమృగ్య మైశ్వర్యసుఖం, నవం వయ,
స్తపఃఫలం స్యా త్కి మతః పరం? వద. 41

టీక —ప్రసూతిః = (నీ) పుట్టుక, ప్రథమస్య వేధసః = మొదటిబ్రహ్మయొక్క, కులే = వంశమందు, వపుః = నీశరీరము, ఉదితం = మొత్తమయిన, త్రిలోకసౌన్దర్య మివ = మూఁడులోకముల సౌందర్యమో యనునట్లున్నది, ఐశ్వర్య సుఖమ్ = సంపద యొక్క యానందము, అమృగ్యం = వెదకవలసినదిగాదు (సిద్ధమే యనుట), వయః= ప్రాయము, నవం = లేఁతది, అతః పరం = దీని కెక్కువ, అన్యత్ = ఇతరము, కిం= ఏది, తపః ఫలం = తపస్సుయొక్క ప్రయోజనమో, వద = చెప్పుము

తా.—లోకులు సాధారణముగా ఉత్కృష్టములగు సౌందర్యైశ్వర్య వయస్సులకై తపము సేయుదురు, ఇవి నీకు సిద్ధముగానే యున్నవి, ఎట్లనఁగా - కులమును విచారించి తిమా ప్రథమబ్రహ్మ వంశములో జనించితివి, మేను సకలలోకములయందలి సౌందర్యముల మొత్తముగా నున్నది, ఐశ్వర్య మనిన అది సిద్ధమే, వయస్సా ఎలప్రాయము.—ఇట్లుండఁగా వీనికి పైగా వేఱే దేనికై నీవు తప మొనర్చుచున్నావో చెప్పుము.

వ్యా.—కుల ఇతి.— ప్రథమస్య వేధసో హిరణ్యగర్భస్య, కులేఽన్వవాయే ప్రసూతి రుత్పత్తిః - వి 'యజ్ఞార్థం హి మయా సృష్టో హిమవా నచలేశ్వరః' ఇతి బ్రహ్మపురాణవచనాత్, వపుః శరీరం, త్రయాణాం లోకానాం సౌన్దర్య, మి, వోదిత మేకత్ర సమాహృతమ్, ఐశ్వర్యసుఖం సంపత్సుఖ, మమృగ్య మన్వేషణీయం న భవతి- కిం తు సిద్ధ మే వే త్యర్థః, వయో నవం యౌవన మి త్యర్థః, అతః పర మతో ఽన్యత్, కిం తపఃఫలం స్యా ద్వద - అ_స్తి చే దితి శేషః - న కిఞ్చి ద_స్తీ త్యర్థః.

భవ త్యనిష్టా దపి నామ దుస్సహా
న్మనస్వినీనాం ప్రతిప_త్తి రీదృశీ,
విచారమార్గప్రహితేన చేతసా
న దృశ్యతే త చ్చ కృశోదరి, త్వయి 42

టీక.—దుస్సహాత్ = ఓర్వశక్యముగాని, అనిష్టాత్ అపి = (భర్త్రాదులు చేసిన) యప్రియమువలన సయితము, మనస్వినీనామ్ = ధీరురాండ్రకు, ఈదృశీ = ఈవిధమయిన (తపశ్చరణరూపమయిన), ప్రతిప_త్తిః = పూనిక, భవతి నామ = కలిగినను కలిగెడిని, వి...సా—విచార = ఊహయొక్క - మార్గ = దారిలో - ప్రహితేన=నడపఁబడిన, చేతసా = మనస్సుచే, తత్ చ = అదియు (ఆయప్రియంబును), కృ..రి—కృశ = సన్నని - ఉదరి = కడుపుగల యోపార్వతీ, త్వయి న దృశ్యతే = నీయందు కనఁబడలేదు.

తా.—ఓసుందరాంగీ, భర్త్రాదులు గావించిన యప్రియముచేత సయితము ధీరురాండ్రు ఇట్లు తపశ్చరణమునకు పూనుకొందురు. ఆలోచించి చూడఁగా అట్టి యప్రియమేదియు నీకు కలుగుటకు ప్రస_క్తి అగపడలేదు

వ్యా — భవ తీతి — దుస్సహాత్ సోఢు మశక్యా, దనిష్టా ద్భర్త్రాదికృతా, దపి, మనస్వినీనాం ధీరస్త్రీణా, మీదృశీ తపశ్చరణలక్షణా, ప్రతిప_త్తిః ప్రవృ_త్తిః - ని. 'ప్రతిప_త్తి స్తు గౌరవే - ప్రాప్తౌ ప్రవృత్తౌ ప్రాగల్భ్యే' ఇతి కేశవః, భవతి నామ నా మేతి సంభావనాయాం, విచారమార్గే ప్రహితేన, చేతసా చి_త్తేన, త దనిష్టం,

చ, హే కృశోదరి, త్వయి న దృశ్యతే - విచార్యమాణేత దపి నా స్త్యసంభావితత్వా దిత్యర్థః

అనిష్టాభావ మేవ ప్రపఞ్చయతి —

అలభ్యశోకాభిభ వేయ మాకృతి,
ర్విమాననా సుభ్రు, కుతః పితు ర్గృహే?
పరాభిమర్శో న త వా స్తి. కః కరం
ప్రసారయేత్ పన్నగరత్నసూచయే. 43

టీక — హేసుభ్రు = అందమయిన కనుబొమలుగల యోపార్వతీ, ఇయమ్ ఆకృతిః = ఈ (నీ) మూర్తి, అ. .వా — అలభ్య = పొందఁదగని - శోక = (భర్త్రాది కృతమయిన యవమానమువలన పుట్టిన) దుఃఖముచేత నయిన - అభిభవా = తిరస్కారముకలది - (దుఃఖమున కస్థానముగానిది), పితుః గృహే = తండ్రియింట (పుట్టినింట), విమాననా కుతః = తిరస్కారము ఎక్కడిది, ప ..ర్శః - పర = ఇతరులయొక్క (ఇతరులు సేసెడి) - అభిమర్శః = పరాభవము, తవ నాస్తి = నీకు లేదు, (ఏల యన), ప. యే - పన్నగ = పాముయొక్క - రత్నసూచయే = (శిరో)మణి శలాకను గ్రహించుటకు, కః కరం ప్రసారయేత్ = ఎవఁడు చేయి చాఁపును.

తా — ఓసుందరీ, ఈనీమూర్తి శోకమున కస్థానము గాదు, కావున ఎందుచేతను నీకు శోకము కలిగి యుండదని తలంచెదను. మఱి తండ్రియింట నీకు తిరస్కార మెక్కడిది? మఱి, నీకు పరునివలన ఎవనివలనను తిరస్కారము సంభవింపదు, ఏలన నిన్నుఁ జెనకు వానికి పాముతల నున్నమణిశలాకను గైకొనఁ జేయి చాఁపువానిగతి గదా యగును. కావున ఎవ్వఁడును అట్టిసాహసమునకుం జొరఁడు

వ్యా.— అల భ్యేతి — హే సుభ్రు, ఇయం త్వదీయా, ఆకృతి ర్మూర్తి, రలభ్యో లబ్ధు మనర్హః - శోకేన భర్త్రాద్యవమానజేన దుఃఖే - నాభిభవ స్తిరస్కారో - యస్యాః సా తథోక్తా - దృశ్యత ఇతి శేషః, అసంభావిత శ్చాయ మర్థ ఇ త్యాహ - పితు ర్గృహే, విమాననాఽవమానః, కుతః - న సంభావ్యత ఏ వే త్యర్థః * 'సుభ్రూః కుత స్తాతగృహేఽవమాననమ్' ఇతి పాఠాన్తరకరణం తు సాహస మే వోక్తోపపత్తిసంభ వాత్ - అన్య త్రాపి 'సుభ్రు, త్వం కుపి తే త్యపాస్త మశనం, త్యక్తా కథా యోషి తామ్' ఇత్యాదిప్రయోగదర్శనా - ద్వంశస్థవృత్తే పాదాదౌ జగణభఙ్గప్రసఙ్గా చ్చే త్యలం గోష్ఠీభిః, న చాప్యన్యస్మా ద్భావీ త్యాహ - పరాభిమర్శః పరధర్షణం, తు తవ నాస్తి, పన్నగరత్నసూచయే ఫణిశిరోమణిశలాకాం గ్రహీతు మి త్యర్థః * 'క్రియార్థోపప

పదస్య చ కర్మణి స్థానినః' ఇతి చతుర్థీ, కరం హస్తం, కః ప్రసారయేత్.

'సుభ్రు' ఇత్యత్ర భ్రూశబ్దస్యోవఙ్స్థానీయత్వాత్ *'నేయఙువఙ్స్థానావస్త్రీ' ఇతి నదీసంజ్ఞాప్రతిషేధాత్ *'అమ్బార్థనద్యోర్హ్రస్వః' ఇతి హ్రస్వత్వం నాస్తి - తేన హ్రస్వః ప్రామాదిక, ఇతి కేచిత్, అన్యే తు *'అప్రాణిజాతేశ్చారజ్జ్వాదీనామ్' ఇత్యత్ర 'అలాబూః' 'కర్కన్ధూః' ఇత్యూకారాన్తాదప్యూఙ్ప్రత్యయముదాజహార భాష్యకార, ఏతస్మాదేవ జ్ఞాపకాత్ క్వచిదూకారాన్తస్యాప్యూఙన్తత్వాన్నదీత్వే హ్రస్వత్వమిత్యాహుః - అత ఏవాహ వామనః - 'ఊకారాదప్యూఙ్ప్రకృతేః' ఇతి.

కిమిత్యపాస్యాభరణాని యౌవనే
ధృతం త్వయా వార్ధకశోభి వల్కలమ్?
వద ప్రదోషే స్ఫుటచన్ద్రతారకా
విభావరీ యద్యరుణాయ కల్పతే. 44

టీక.—హే గౌరి = ఓ పార్వతీ, కిమ్ ఇతి = ఏ కారణమున, యౌవనే=ఎలప్రాయమునందు, త్వయా = నీచేత, ఆభరణాని = నగలను, అపాస్య = విడిచి, వా..భి - వార్ధక = ముదిమియందు - శోభి = శోభించునదైన, వల్కలం = నారచీర, ధృతం = ధరింపబడినది, ప్రదోషే=సాయంకాలమందు, స్ఫు .తా - స్ఫుట = ప్రకటమయిన - చన్ద్ర = చంద్రుఁడును - తారకా = నక్షత్రములును గలదైన, విభావరీ = రాత్రి, అరుణాయ = అనూరునికై, కల్పతే కిమ్ = ఏర్పడునా.

తా.—ఓ పార్వతీ, ఎందుకోసము నీవు ఈజవ్వనమందు నగలను మాని ముదిమియందు శోభించునదైన నారచీరను ధరించితివి? మునిమాపువేళ చంద్రనక్షత్రములతో వెలుఁగుచుండఁ దగినట్టిదిగాని అరుణోదయమునకుఁ దగినది గాదు గదా.—

వ్యా.— కిమితి.— హే గౌరి, కిమితి కేన హేతునా, యౌవనే త్వయాఽఽభరణాన్యపాస్య విహాయ, వృద్ధస్య భావో వార్ధకం *మనోజ్ఞాదిత్వాద్వుఞ్ప్రత్యయః - ని. 'వార్ధకం వృద్ధసంఘాతే వృద్ధత్వే వృద్ధకర్మణి' ఇతి విశ్వః - తత్ర శోభత ఇతి వార్ధకశోభి, వల్కలం, ధృతం, ప్రదోషే రజనీముఖే, స్ఫుటాః ప్రకటాశ్చన్ద్రస్తారకాశ్చ యస్యాః సా స్ఫుటచన్ద్రతారకా, విభావరీ రాత్రి, రరుణాయ సూర్యసూతాయ - కల్పతే యద్యరుణం గన్తుం కల్పతే కిం, వద బ్రూహి *'క్రియార్థోపపదస్య-' ఇత్యాదినా చతుర్థీ, దీప్యమానశశాఙ్కతారకే ప్రదోషే యద్యరుణ ఉదేతి తతో విభూషణాపహారేణ తవ వల్కలధారణం సంఘటత ఇతి భావః.

తపఃప్రయోజనం నిరాకర్తు మాహ —

దివం యది ప్రార్థయసే, వృథా శ్రమః;
పితుః ప్రదేశా స్తవ దేవభూమయః.
అథోపయన్తార, మలం సమాధినా;
న రత్న మన్విష్యతి మృగ్యతే హి తత్ 45

టీక.—దివం = స్వర్గమును, ప్రార్థయసే యది = కోరెదవేని, (అందుకై), శ్రమః=తపఃక్లేశము, వృథా = వ్యర్థము, (ఏల యనఁగా), తవ పితుః ప్రదేశాః=నీ తండ్రి (హిమవంతుని) యొక్క తావులు, దేవ భూమయః=వేల్పుల నెలవులు, అథ (వా) = అటు గాక, ఉపయన్తారం = వరుని (ప్రార్థయ సేయది), సమాధినా అలం = తపస్సు మానుము, హి = ఏల యన, రత్నం = మాణిక్యము, న అన్విష్యతి = వెదకదు, తత్ = అది, మృగ్యతే = వెదకఁబడును.

తా —నీతపస్సు స్వర్గముకోస మేని, ఆప్రయాసము అనావశ్యకము, ఏల యన మీ తండ్రి యగు హిమవంతుని ప్రదేశములు దేవతల నెలవులుగా నున్నవి! అనఁగా నీవు స్వర్గము లోనే ఉన్నావు, మఱి వరునికొఱకేని, ఈతపస్సును మానుము, ఏలనఁగా, రత్నము తన్నుఁ గైకొమ్మని ఒకరిని వెదకికొనదు, దానినే కోరి ఒరులు వెదకికొందురు, అట్లె నిన్నుఁగోరి వరుఁడే నీకడకు వచ్చును, ఆతనికై నీవు యత్నింప నక్కఱలేదు

వ్యా.— దివ మితి.— దివం స్వర్గం, ప్రార్థయసే కామయసే, యది తర్హి, శ్రమ స్తపశ్చరణప్రయాసో, వృథా నిష్ఫలః - యది స్వర్గార్థం తప్యసే తతః శ్రమం మా కార్షీః, కుతః-తవ, పితు ర్హిమవతః, ప్రదేశా, దేవభూమయః స్వర్గపదార్థాః తత్రత్యా ఇత్యర్థః, అథ, ఉపయన్తారం వరం, ప్రార్థయసే తర్హి, సమాధినా తపసా - అలం - తపో న కర్తవ్య మిత్యర్థః * నిషేధ్యస్య నిషేధం ప్రతి కరణత్వా త్తృతీయా, తథా హి, రత్నం కర్తృ, నాన్విష్యతి న మృగయతే - గ్రహీతార మితి శేషః, కిం తు, త ద్రత్నం, మృగ్యతే - గ్రహీతృభి రితి శేషః; న హి వరార్థం త్వయా తపసి వర్తితవ్యం - కిం తు తే నైవ త్వదర్థ మితి భావః

వరవాచకాకుర శ్రవణావ న్తగ మేవ దేవ్యా ఉష్ణోచ్ఛ్వాస మాలక్ష్య ప్రశ్నేషు చ ప్రత్యుత్తర మనుపలభ్య స్వయ మేవాశ జ్ఞాక్యహ —

నివేదితం నిశ్వసితేన సోష్మణా,
మన స్తు మే సంశయ మేవ గాహతే,

న దృశ్యతే ప్రార్థయితవ్య ఏవ తే,
భవిష్యతి ప్రార్థితదుర్లభః కథమ్? 46

టీక —సోష్మణా = వేఁడిగలిగిన, నిశ్వసితేన = ఊర్పుచేత, నివేదితం = (తెలుపఁబడినది, (అయినను), మనస్తు = (నా) మనస్సు అన్నచో, సంశయమ్ ఏవ = సందేహమునే, గాహతే = చొచ్చుచున్నది, (ఏల యన), తే=నీకు (నీవు), ప్రార్థయితవ్యః ఏవ= కోరఁదగినవాఁడే, న దృశ్యతే = కనఁబడఁడు, ప్రా. .భః—ప్రార్థిత = కోరఁబడియు-దుర్లభః = దొరకనివాఁడు, కథం భవిష్యతి = ఎట్లు ఉండును.

తా.—నీవేఁడి నిట్టూర్పుచేత నీతపస్సు వరునికోస మని తెలియుచున్నది, కాని, నామనస్సులో ఒకసందేహ మున్నది, ఏమన, నీవు కోరఁదగినవాఁడే లేఁడు, అట్లుండఁగా నీవు కోరినను దొరకనివాఁడు ఉండనే ఉండఁడు

వ్యా.—నివేదిత మితి.—సోష్మణా, నిశ్వసితేన నిశ్వాసవాయునా, నివేదితం-చిన్తానుభావే నోష్ణోచ్ఛ్వాసేన తే వరార్థిత్వం సూచిత మి త్యర్థః, తర్హి కిం ప్రశ్నవ్యసనే నే త్యాహ - మన స్తు తథాఽపి మే సంశయ మేవ, గాహతే ప్రాప్నోతి, కుతః - తే తవ * 'కృత్యానాం కర్తరి వా' ఇతి షష్ఠీ, ప్రార్థయితవ్యః ప్రార్థయితు మర్హః, ఏవ న దృశ్యతే, ప్రార్థితదుర్లభః ప్రార్థితో యో దుర్లభః స కథం భవిష్యతి - నా స్త్యే వే త్యర్థః

అథ పతిప్రార్థనా మేవ సిద్ధవత్కృ త్యాహ —

అహో! స్థిరః కోఽపి త వేప్సితో యువా!
చిరాయ కర్ణోత్పలశూన్యతాం గతే
ఉపేక్షతే యః శ్లథలమ్బినీ ర్జటాః
కపోలదేశే కలమాగ్రపిఙ్గలాః 47

టీక.—అహో = ఆశ్చర్యము, తవ = నీచే, ఈప్సితః = కోరఁబడినట్టి, యః యువా = ఏపడుచువాఁడు, చిరాయ = చిరకాలమునుండి, క. ?. తాం—కర్ణ = చెవియందలి - ఉత్పల = కలువచేత - శూన్యతాం = కొఱవడియుండుటను, గతే=పొందినదైన, కపోల దేశే = చెక్కిటి ప్రదేశమందు, శ్ల. నీః—శ్లథ = చింపిరిగా-లమ్బినీః = వ్రేలుచు, క...లాః—కలమ = వరిమొలకలయొక్క - అగ్ర = కొనలవలె - పిఙ్గళాః= పసుపువన్నెగలవైన, జటాః = జడలను, ఉపేక్షతే = ఒప్పరికించుచున్నాఁడో, సః= ఆతఁడు, కోఽపి స్థిరః = ఎవఁడో కఠినుఁడు.

తా.—ఆశ్చర్యము! నీవు కోరిన యాపడుచువాఁడెవ్వఁడో గాని కేవలము వజ్రకఠినహృదయుఁడు సుమా కాఁడేని, చిరకాలము ఇట్లు అవతంసోత్పలము దాల్పక, నీ తల వెండ్రుకలు వరికొనలవలె పసిమివన్నెగా జడలు కట్టి చెక్కిట చింపిరిగా వ్రేలుచుండఁగా ఒప్పరికింపఁడు.

వ్యా.—అహో ఇతి — అహో చిత్రం, త, వేప్సిత ఆప్త మిష్టో, యువా కోఽపి, స్థిరః కఠినః - వర్తత ఇతి శేషః, కుతః-యో యువా, చిరాయ చిరాత్ ప్రభృతి, కర్ణోత్పలశూన్యతాం, గతే ప్రాప్తే, కపోలదేశే గణ్డస్థలే, శ్లథాః శిథిలబన్ధనా - అత ఏవ లమ్బినస్త్వాః శ్లథలమ్బినీః, కలమాః శాలివిశేషా - స్తేషా మగ్రాణి - తద్వత్పిఙ్గలా జటా, ఉపేక్షతే, య స్త్వా మీదృశీం దృష్ట్వా న వ్యథతే స నూనం వజ్రహృదయ ఇత్యర్థః

మునివ్రతై స్త్వా మతిమాత్రకర్శితాం
దివాకరాప్లుష్ట విభూషణాస్పదామ్
శశాఙ్కలేఖా మివ పశ్యతో దివా
సచేతసః కస్య మనో న దూయతే? 48

టీక.—మునివ్రతైః - ముని = మునులయొక్క (మును లాచరించెడి) - వ్రతైః = (చాంద్రాయణాది) నియమములచేత, అ. .తామ్ - అతిమాత్ర=మిక్కిలి - కర్శితాం = కృశించునట్లు చేయఁబడినదానవును, ది...దాం—దివాకర = సూర్యునిచేత - ఆప్లుష్ట= కమలింపఁబడిన - విభూషణ ఆస్పదాం = నగలయొక్క తావులు గలదానవును, (అయి), (అందువలననే), దివా = పగలు, శశాఙ్కరేఖామ్ ఇవ = చంద్రరేఖయుంబోలె (నున్న నిన్ను), పశ్యతః = చూచుచున్న, సచేతసః = చైతన్యముగలిగిన, కస్య = ఎవనికి, మనః = మనస్సు, న దూయతే = నొవ్వదు

తా.—మునులకు ఉచితమయిన కృచ్ఛ్రచాంద్రాయణాది వ్రతములచే మిక్కిలి కృశించినదానవై ఆభరణస్థానములు సూర్యునికాఁకకు నల్లగా కందఁగా పగలింటి చంద్రరేఖయుంబోలె నున్న నిన్నుఁ గనిన చేతనుని కెల్ల మనస్సులో దుఃఖము ఉప్పతిల్లును.

వ్యా.—మునివ్రతై రితి.— మునివ్రతైః కృచ్ఛ్రచాన్ద్రాయణాదిభి, రతిమాత్ర మత్యన్తం కర్శితాం కృశీకృతాం, దివాకరేణ సూర్యేణ - ఆప్లుష్టాని దగ్ధాని - వాతాతపసంస్పర్శాత్ మృదుత్వాచ్చ శ్యామీకృతాని - విభూషణాస్పదాని భూషణస్థానాని - యస్యాస్తాం తథోక్తామ్, అత ఏవ, దివా అహని, శశాఙ్కరేఖా మివ స్థితాం త్వాం, పశ్యతః,

సచేతసో జీవతః, కస్య పుంసో, మనో, న దూయతే న పరితప్యతే - అపి తు సర్వ స్యై వే త్యర్థః

అవైమి సౌభాగ్యమదేన వఞ్చితం
తవ ప్రియం, య శ్చతురావలోకినః
కరోతి లక్ష్యం చిర మస్య చక్షుషో
న వక్త్ర మాత్మీయ మరాలపక్ష్మణః 49

టీక.—యః = ఎవఁడు, చ .నః— చతుర = అందముగా - అవలోకినః = చూచునదియు, అ.. ణః—అరాళ = వంకరయైన - పక్ష్మణః = ఱెప్పలుగలదియు, (అగునట్టి), అస్య = ఈ (నీదైన), చక్షుషః = నేత్రమునకు, ఆత్మీయం = తనదైన, వక్త్రం = ముఖమును, చిరం = చాలసేపు, లక్ష్యం = విషయమునుగా, న కరోతి= చేయఁడో, (తం) తవ ప్రియం = (ఆ) నీ వల్లభుని, సౌ . న—సౌభాగ్య = చక్కఁదన ముయొక్క - మదేన = గర్వముచేత, వఞ్చితం = మోసపోయినవానినిగా, అవైమి= తలఁచుచున్నాను

తా.—సుందరదృష్టులతోను వంకరఱెప్పలతోను శోభించుచున్న నీకంటికి తన ముఖమును చూపక విలంబించుచున్న యానీప్రియుఁడు తనకు రానున్నభాగ్యమును తన సౌందర్యగర్వముచే తానే పోఁగొట్టుకొనుచున్న యధన్యుఁడని నాకు తోఁచుచున్నది

వ్యా —అవైమీతి — తవ, ప్రియం వల్లభం, సౌభాగ్యమదేన సౌన్దర్యగర్వేణ కర్త్రా, వఞ్చితం విప్రలబ్ధ, మవైమి వేద్మి, యః ప్రియః, శ్చతురం మధుర - మవలోకత ఇతి - చతురావలోకినో,ఽరాలపక్ష్మణః కుటిలరోమ్ణః - ని. 'అరాలం వృజినం జిహ్మమ్' ఇత్యమరః, అస్య త్వదీయస్య, చక్షుష ఆత్మీయం, వక్త్రం ముఖం, చిరం, లక్ష్యం విషయం, న కరోతి - దృష్టిపథం న గచ్ఛ తీ త్యర్థః, త దయం గర్వేణ హాసో నిష్ఫలాత్మ లాభో జాత ఇతి భావః

కియచ్చిరం శ్రామ్యసి గౌరి? విద్యతే
మ మాపి పూర్వాశ్రమసంచితం తపః,
తదర్ధభాగేన లభస్వ కాఙ్క్షితం
వరం, త మిచ్ఛామి చ నాధు వేదితుమ్ 50

టీక.—గౌరి = పార్వతీ, కియత్ = ఎంత, చిరం = దీర్ఘకాలము, శ్రామ్యసి= క్లేశపడెదవు, మమ అపి=నాకు ను, పూ...తం—పూర్వ = మొదటిదైన - ఆశ్రమ =

ఆశ్రమమందు – (బ్రహ్మచర్యాశ్రమమందు) – సంచితం = కూర్పఁబడిన, తపః = తపస్సు, విద్యతే = కలదు, త..న—తత్ = దానియొక్క – అర్ధభాగేన = సగపాలితో, కాఙ్క్షితం=కోరఁబడిన – వరం = వరుని, లభస్వ = పొందుము, తం = ఆవరుని, సాధు = చక్కఁగా, వేదితుమ్ = ఎఱుంగుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను.

తా.—పార్వతీ, నీ వెంతకాలము ఇట్లు క్లేశపడెదవు? నాకును బ్రహ్మచర్యాశ్రమమందు కూడఁబెట్టఁబడిన తపస్సు కలదు. అందులసగపాలిచేత నీకోరినవరుని పొందుదువుగాక, అతఁ డెవరో స్పష్టముగా నెఱుఁగఁ గోరుచున్నాను, కావున చెప్పుము

వ్యా.—కియ దితి —హే గౌరి, కియ త్కాలం ప్రమాణకమ్ – కిమవధిక మి త్యర్థః, చిరం, శ్రామ్యసి తపస్యసి – అత్య న్తసంయోగే ద్వితీయా, మ మాపి, పూర్వాశ్రమః ప్రథమాశ్రమో – బ్రహ్మచర్యాశ్రమ – స్తత్ర – సంచితం సంపాదితం, తపో, విద్యతే, అర్ధ శ్చాసౌ భాగ శ్చ తేన – తస్య తపసోఽర్ధభాగే నైకదేశేన, కాఙ్క్షిత మిష్టం, వర ముపయన్తారం, లభస్వ, తం వరం, సాధు సమ్య, గ్వేదితుం జ్ఞాతు, మిచ్ఛామి; యద్యసౌ యోగ్యో భవతి తదా మ మాపి సమ్మతి రితి భావః

ఇతి ప్రవి శ్యాభిహితా ద్విజన్మనా
మనోగతం సా న శశాక శంసితుమ్;
అథో వయస్యాం పరిపార్శ్వవ ర్తినీం
వివ ర్తితానఞ్జననేత్ర మైక్షత. 51

టీక.—ఇతి = ఇట్లు, ద్విజన్మనా = (ఆ) బ్రాహ్మణునిచేత, ప్రవిశ్య = చొచ్చి, అభిహితా = అడుగఁబడినదై, సా = పార్వతి, మనోగతం (వరం) = మనస్సులోని వరుని, శంసితుం న శశాక = చెప్పుటకు సమర్థురాలు గాదాయెను, అథో = అంతట, ప నీం—పరిపార్శ్వ = పార్శ్వమున – వర్తినీం = ఉన్నట్టి, వయస్యాం = సఖిని, వి . త్రం – వివర్తిత = త్రిప్పఁబడిన – అనఞ్జన = కాటుకలేని – నేత్రం = కన్నుగలుగునట్లుగా, ఐక్షత = చూచెను

తా.—ఈప్రకారము ఆబ్రాహ్మణుఁడు అప్పునివలె లోఁగుట్టును గూర్చి ప్రశ్నచేయఁగా, పార్వతి లజ్జచేత మనస్సులోనివరుని చెప్పఁ జాలదాయెను, మఱి తనచెంత నున్న చెలికత్తెను చెప్పు మని, కాటుక లేనిదైన తనకంటితో, సన్న చేసెను

వ్యా—ఇ తీతి —ఇ త్థం, ద్విజన్మనా ద్విజేన, ప్రవి శ్యాన్త ర్గత్వా – ఆ ప్తవద్రహస్య ముద్భా వ్యే త్యర్థః, అభిహి తోక్తా, సా పార్వతీ,మనోగతం హృదిస్థం, వరం, శంసితుం వక్తుం, న శశాక సమర్థా నాభూత్ – లజ్జ యేతి శేషః, అథోఽనన్తరం, పరిపార్శ్వవర్తినీం, వయస్యాం సఖీం, వివర్తితం విచాలిత – మనఞ్జనం వ్రతవశా ద్వర్జితకజ్జలం-

నేత్రం యస్మి౯ కర్మణి త త్త థైక్షత - నేత్రసంజ్ఞ యైవ ప్రత్యుత్తరం వాచయాంచకారే త్యర్థః.

సఖీ తదీయా త ముడాచ వర్ణినం.—
నిబోధ సాధో, తవ చేత్ కుతూహలమ్
యదర్థ మమ్భోజ మి వోష్ణవారణం
కృతం తపస్సాధన మేతయా వపుః. 52

టీక.—తదీయా = ఆపార్వతిదైన, సఖీ = చెలి, తం వర్ణినం = ఆబ్రహ్మచారిని, ఉవాచ = పలికెను, (ఏ మని యనఁగా), సాధో = ఓవిద్వాంసుఁడా, తవ కుతూహలం చేత్ = నీకు (విన) నిచ్ఛయేని, యదర్థం = ఎందుకై, ఏతయా = ఈమెచేత, అమ్భోజం = కమలము, ఉష్ణవారణమ్ ఇవ = గొడుగువోలె, వపుః = శరీరము, తపః, సాధనం = తపస్సునకు సాధనముగా, కృతం = చేయఁబడినదో, నిబోధ = ఎఱుంగుము.

తా.—అంతట పార్వతీదేవియొక్క యాసఖి యాబ్రహ్మచారితో నిట్లు వక్కాణించెను.—ఓవిద్వాంసుఁడా, నీకు వినఁ గుతూహల మేని వినుము, ఎండకు అడ్డముగా తామరను గొడుగుగాఁ బట్టినట్లు ఈ మె ఏకోరికచేత తనకోమలశరీరమును తపస్సునకు సాధనముగా చేసినదో చెప్పెదను.

వ్యా —స ఖీతి.—తస్యాః పార్వత్యా - ఇయం తదీయా, సఖీ వయస్యా, తం- 'వర్ణః ప్రశస్తిః' ఇతి క్షీరస్వామీ - సోఽస్యా స్తీతి వర్ణినం బ్రహ్మచారిణం * 'వర్ణాద్బ్రహ్మచారిణి' ఇ తీనిప్రత్యయః, ఉవాచ బ్రూతే స్మ, కి మితి - హే సాధో విద్వ౯, తవ కుతూహలం చేత్ - శ్రో తు మ స్తీతి శేషః - తర్హి నిబో ధావగచ్ఛ - ఆకర్ణ యే త్యర్థః * 'బుధ అవగమనే' ఇతి ధాతో ర్భ్వాదికా ల్లోట్, శ్రోతవ్యం కిం త దాహ- య దర్థం లాభా యేదం యదర్థమ్*'అర్థేన సహ నిత్యసమాసః సర్వలిఙ్గతా చేతి వక్తవ్యమ్' ఇతి వార్తికనియమా త్క్రియావిశేషణమ్, ఏతయా పార్వత్యా, అమ్భోజం పద్మ, ముష్ణవారణ మాతపత్ర, మివ, వపుః శరీరం, తపఃసాధనం కృతం - తపఃప్రవృత్తికారణ ముచ్యతే శ్రూయతా మి త్యర్థః

'దృఙ్మనఃసఙ్గసంకల్పా జాగరః కృశతాఽరతిః
హ్రీత్యాగోన్మాదమూర్ఛాన్తా ఇ త్యనఙ్గదశా దశ.'

ఇతి త త్రాస్యాః కాశ్చి ద్దశాః క్రమ మనాదృ త్యైవ యోజయతి 'ఇయమ్' ఇ త్యాదిభిః పఙ్భిః శ్లోకైః.

ఇయం మహేన్ద్రప్రభృతీ నధిశ్రియ
శ్చతుర్దిగీశా నవమత్య మానినీ
అరూపహార్యం మదనస్య నిగ్రహాత్
పినాకపాణిం పతి మాప్తు మిచ్ఛతి 53

టీక.— మానినీ = అభిమానవంతురాలైన, ఇయం = ఈమె (పార్వతి), అ .. యః - అధి = ఎక్కుడయిన - శ్రియః = ఐశ్వర్యముగలవారయిన, మ ..తీన్ - మహేన్ద్రి = దేవేంద్రుఁడు - ప్రభృతీన్ = లోనుగాఁగల, చతుర్దిగీశాన్ - చతుః = నాలుగు - దిక్ = దిక్కులయొక్క - ఈశాన్ = ఏలికలను, అవమత్య = సరకు సేయక, మదనస్య = మన్మథుని - నిగ్రహాత్ = అడంచినందువలన - (కాముకుఁడు కానందున అనుట), అ రూప హార్యం=సౌందర్యముచేత వలపింప శక్యుఁడు కానివానిని, పినాక పాణిం - పినాక = పినాకధనుస్సు - పాణిం = కేలం గలవానిని - (శివుని), పతిం = భర్తనుగా, ఆప్తుమ్ = పొందుటకు, ఇచ్ఛతి = కోరుచున్నది.

తా —శచీదేవి లోనగువారిని మించవలయు నని యభిమానము పూనినదై, ఈమె ఎక్కుడైశ్వర్యము గలవారిని దిక్పాలకులను ఇంద్ర వరుణ యమ కుబేరులను సయితము సరకుసేయనిదై, మదనుని రూపుమాపినవాఁడు(అకాముకుఁడు)అయినందున సౌందర్యముచే కైవసము సేసికొన శక్యుఁడు గానివానిని శూలిని పతిగాఁ గోరియున్నది

వ్యా.—ఇయ మితి —మానినీ ఇన్ద్రాణీప్రభృతీ రతిశయ్య వర్తితవ్య మి త్యభిమానవతీ, ఇయం పార్వ, త్యధిశ్రియోఽధికైశ్వర్యాన్, మహేన్ద్రప్రభృతీ నిన్ద్రాదీం, శ్చతస్రుణాం దిశా మీశా నిన్ద్రి వరుణ యమ కుబేరాన్ * 'తద్ధితార్థ-' ఇత్యాది నోత్తర పదసమాసః, అవమ త్యావధూయ, మదనస్య, నిగ్రహా న్నిబర్హణా ద్ధేతోః - అకాముకత్వా ది త్యర్థః, రూపేణ సౌన్దర్యేణ-హార్యో వశీకరణీయో - న భవ తీతి త మరూపహార్యం, పినాకః పాణౌ యస్య తం పినాకపాణిం హరం * 'ప్రహరణార్థేభ్యః పరే నిష్ఠాసప్తమ్యౌ భవ తః' ఇతి సాధు, పతిం భర్తార, మాప్తు మిచ్ఛతి, ఏతేన సంకల్పావస్థా సూచితా.

అసహ్యహుంకారనివర్తితః పురా
పురారి మప్రాప్తముఖః శిలీముఖః
ఇమాం హృది వ్యాయతపాత మక్షిణో
ద్విశీర్ణ మూర్తే రపి పుష్పధన్వనః 54

టీక —పురా = మునుపు, అ . తః – అసహ్య = ఓర్వరాని - హుంకార = (రుద్ర) హుంకారముచేత - నివర్తితః = తొలఁగింపఁబడినట్టిది, (అందువలననే), పురారిం = రుద్రునికి, అ. . ఖః—అప్రాప్త = తగులని - ముఖః = ములికిగలదై, వి . . పి - విశీర్ణ = నశించిన - మూర్తేః అపి = రూపుగలవాఁడయినను, పుష్పధన్వనః = పూవిల్తునియొక్క, శిలీముఖః = బాణము, ఇమాం = ఈమెను (పార్వతిని), హృది = ఎదలో, వ్యా...తం - వ్యాయత = లోఁతయిన - పాతమ్ = నాటుకొనుట కలుగునట్లుగా, అక్షిణోత్ = నొంచెను.

తా —పూర్వము కాముఁడు ఈశ్వరునిమీఁద గురిపెట్టి ప్రయోగించినయాయోర్వరానిబాణము రుద్రుని హుంకారముచే ములికియేనియు ఆతని సమీపింప నేరనట్లుగా తొలఁగినట్టిది, మన్మథుఁడు భస్మీభూతుఁ డయినను ఈమెహృదయములో మాత్రము లోఁతుగాఁ గ్రుచ్చుకొన్నది.—ఆమన్మథ ప్రేరణకు శివుఁడు లోఁబడకున్నను, ఈమె మాత్రము పట్టరాని మరులు వహించినదని భా

వ్యా.—అసహ్యేతి —పురా పూర్వ, మసహ్యేన సోఢు మశక్యేన - హుంకారేణ రౌద్రేణ - నివర్తితః, అత ఏవ, పురారిం హర, మప్రాప్తముఖో ఽప్రాప్తఫలో, విశీర్ణమూర్తే ర్నష్టశరీర, స్యాపి, పుష్పధన్వనః కామస్య, శిలీముఖో బాణ, ఇమాం పార్వతీం, హృది, వ్యాయతః సుదూరావగాఢ ఇతి యావత్ - తాదృ-క్పాతః ప్రహారో యస్మిన్ కర్మణి తత్తథా, ఽక్షిణో దకర్శత్, దగ్ధదేహ స్యాపి మన్మథో లగ్నః - వి 'మృదుః సర్వత్ర బాధ్యతే ఇతి భావః అనేన 'వివృణ్వతీ శైలసుతాఽపి భావమ్' ఇత్యత్రోక్తం చక్షుఃప్రీతిమనఃసఙ్గాఖ్య మవస్థాద్వయ మనన్తరావస్థోపయోగితయాఽనూద్య కార్శ్యావస్థా సూచితా

తదా ప్రభృత్యున్మదనా పితుర్గృహే
లలాటికా చన్దన ధూసరాలకా
న జాతు బాలా లభతే స్మ నిర్వృతిం
తుషార సంఘాత శిలాతలే ష్వపి. 55

టీక.—తదా ప్రభృతి = అప్పటి నుండి, పితుః గృహే = తండ్రియింట, ఉన్మదనా = మిక్కుటమయిన వలపుగలదై, ల ..కా - లలాటికా = బొట్టుయొక్క-చన్దన = గంధముచేత - ధూసర = బూడిదవర్ణమయిన - అలకా = ముంగురులుగలదై, బాలా = (ఈ) చిన్నది, జాతు = ఒకమాఱయినను, తు పి - తుషార = మంచుయొక్క - సంఘాత = గడ్డలనెడు - శిలా = ఱాలయొక్క - తలేషు అపి – ఉపరిభాగముల యందు సయితము, నిర్వృతిం = సుఖమును, న లభతే స్మ = పొందకుండినది.

తా.—అప్పటినుండి యీబాల వలపు మిక్కుట మగుడు కేశాది సంస్కారములు మాని, తండ్రియింట, మొగముపై గందపుబొట్టును తుడుచున వగుటచే ధూసర వర్ణములయిన ముంగురులు గలదై, మంచుగడ్డచాఁపఱాలపైని సయితము సుఖమును పొంద దాయెను

వ్యా.—త దేతి.—త దేతి చ్ఛేదః, తదా ప్రభృతి - తత ఆరభ్యే త్యర్థః,*సప్తమ్యర్థ స్యాపి దాప్రత్యయస్య పఞ్చమ్యర్థే లక్షణా-ప్రభృతియోగే పఞ్చమీనియమాత్, పితుర్గృహే, ఉన్మద మోత్కటమన్మథా, లలాట స్యాలంకారో లలాటికా తిలకః*'కర్ణ లలాటాత్ క నలంకారే' ఇతి కన్ప్రత్యయః - తస్యా - శ్చన్దనేన - ధూసరా ధూసర వర్ణా - అలకా శ్చూర్ణకున్తలా - యస్యాః సా తథోక్తా బాలా పార్వతీ, జాతు కదాచి, దపి, తుషారసంఘాతా స్తుషారఘనా - స్త ఏవ శిలా స్తాసాం - తలే షూపరిభాగే, ష్వపి, నిర్వృతిం సుఖం, న లభతే స్మ, ఏతే నారత్యపరసంజ్ఞా విషయ విద్వేషావస్థా, ద్వాదశావస్థాపక్షే సంజ్వరశ్చ వ్యజ్యతే

ఉపాత్తవర్ణే చరితే పినాకిన స్సబాష్పకణ్ఠస్ఖలితైః పదై రియమ్
అనేకశః కిన్నరరాజకన్యకా వనాన్తసంగీతసఖీ రరోదయత్. 56

టీక —పినాకినః = ఈశ్వరునియొక్క, చరితే = చరిత్రము, ఉ...ర్ణే - ఉపాత్త = ఆరంభింపఁబడిన - వర్ణే = గీతక్రమముకలది కాఁగా. ఇయం = ఈమె, స..తైః - సబాష్ప = గద్గదమయిన - కణ్ఠే = గొంతునందు - స్ఖలితైః = జాఱిన వయిన, పదైః = పలుకులచేత వ..ఖీః - వనాన్త = అడవిప్రదేశమునందలి - సంగీత = సంగీతముచేతనయిన - సఖీః = చెలికత్తెలయిన, కిన్నరరాజకన్యకాః = కిన్నరరాజు కొమారితలను, అనేకశః = పలుమాఱు, ఆరోదయత్ = ఏడ్చునట్లుచేసినది.

తా —ఈమె శివుని చరితమును పాడువేళలయందు ఈమెకంఠమున బాష్పనిరుద్ధములై తొట్రిలుచు జాఱినట్టిపదములను విని, ఈమెను అడవితావులందు సంగీతసఖులయిన కిన్నరరాజు కుమారితలు పలుమాఱు జాలిగొని యేడ్చిరి.

వ్యా.— ఉపాత్తేతి.— పినాకినః శంభోః, శ్చరితే త్రిపురవిజయాదిచేష్టిత, ఉపాత్తవర్ణే ప్రారబ్ధగీతక్రమే - ని 'గీతక్రమే స్తుతౌ వేదే వర్ణశబ్దః ప్రయుజ్యతే' ఇతి హలాయుధః, సబాష్పే గద్గదే - కణ్ఠే - స్ఖలితై ర్విశీర్ణైః, పదైః సుప్తిఙన్తరూపైః కరణైః, వనాన్తే - సంగీతేన నిమిత్తేన - సఖీ ర్వయస్యాః, కిన్నరరాజకన్యకా, అనేకశో బహుశో, ఽరోదయ దశ్రుమోక్ష మకారయత్, హరచరితగాన జనిత మదన వేదనా మేనాం వీక్ష్య కిన్నర్యోఽపి రురుదు రితి భావః.

అత్ర వర్ణస్ఖలన లక్షణ కార్యోక్త్యా పునఃపున స్తత్కారణీభూత మూర్ఛావస్థా

ప్రాదుర్భావో వ్యజ్యతే, ఽన్యథా సఖీరోదనానుపపత్తే రితి. ద్వాదశావస్థాపక్షే తు ప్రలాపావస్థా చ వ్యజ్యతే - ‘ప్రలాపో గుణకీర్తనమ్’ ఇ త్యాలంకారికాః.

త్రిభాగశేషాసు నిశాసు చ క్షణం
నిమీల్య నేత్రే సహసా వ్యబుధ్యత
‘క్వ నీలకణ్ఠ, వ్రజసీ?’ త్యలక్ష్యవా
గసత్యకణ్ఠార్పితబాహుబన్ధనా 57

టీక.—కించ = మఱియు, త్రి...సు - త్రిభాగ = మూడుపాళ్లకంటె - శేషాసు = మిగతలయిన, నిశాసు = రాత్రులయందు, (అనఁగా రాత్రి నాలవజాముల యందు), క్షణం=ఇంచుకసేపు, నేత్రే నిమీల్య=కన్నులు మూసికొని, సహసా=తటాలున, (హే) నీలకణ్ఠ = ఓనల్లకుత్తుకవాఁడా, క్వ వ్రజసి = ఎటు కేఁగెదవు, ఇతి = అని, అ..క్ - అలక్ష్య = విషయములేని - వాక్ = మాటగలదై, అ..నా - అసత్య = వాస్తవముగాని (అనఁగా లేనట్టి) - కణ్ఠ = మెడయందు - అర్పిత = ఉంపఁబడిన - బాహు = భుజముయొక్క - బంధనా = కట్టుగలదై, వ్యబుధ్యత = మేలుకొన్నది.

తా.—మఱియు నీమె రాత్రులలో మూడుజాములసేపు నిద్రలేక వేఁగుచుండి నాలవజామున క్షణము కన్ను మూసి తటాలున ‘ఓనీలకంఠుఁడా ఎటు కేఁగెదవు?’ అని లేనివానిని గూర్చి పలుకుచు, లేనికంఠమునే తన బాహులతతోఁ గవుఁగిలించుచు, మేలుకొన్నది.

వ్యా.—త్రిభాగేతి —కిం చేతి చార్థః, శిష్యత ఇతి శేషః * కర్మణి ఘఞ్- త్రిభ్యో భాగేభ్యః - శేషా స్వవశిష్టాసు - యద్వా రాత్రే స్త్రియామత్వేన ప్రసిద్ధత్వా త్తృతీయో భాగ స్త్రిభాగః * సంఖ్యాశబ్దస్య వృత్తివిషయే పూరణార్థత్వ మిష్యతే- యథా ‘శతాంశః’ ‘సహస్రాంశః’ ఇతి - త్రిభాగః శేషో యాసాం తాసు నిశాసు, క్షణం క్షణమాత్రం, నేత్రే, నిమీల్య మీలయిత్వా, సహసా సద్యః, హే నీలకణ్ఠ, క్వ వ్రజసి కుత్ర గచ్ఛ, సీత్యలక్ష్యా నిర్విషయా - వా గ్వచనం - యస్యాః సా తథోక్తా, తథా, ఽసత్యే మిథ్యాభూతే - కణ్ఠేఽర్పితం బాహుబన్ధనం యస్యాః సా, తథా సతీ, వ్యబుధ్యత విబుద్ధవతీ. ఏతేన జాగరోన్మాదౌ సూచితౌ.

స్వప్న సాదృశ్య ప్రతికృతి దర్శన తదఙ్గస్పృష్టస్పర్శాఖ్యా శ్చత్వారో విరహిణాం వినోదాః - తత్ర స్వప్నసందర్శన ముక్త్వా ప్రతికృతిదర్శన మాహ —

‘యదా బుధైః సర్వగత స్త్వ ముచ్యసే,
న వేత్సి భావస్థ మిమం కథం జనమ్?

ఇతి స్వహస్తోల్లిఖిత శ్చ ముగ్ధయా
రహ స్యుపాలభ్యత చన్ద్రశేఖరః 58

టీక —యదా = ఎందువలన, త్వం = నీవు, బుధైః = జ్ఞానులచేత, సర్వగతః- సర్వ = సర్వమును - గతః = పొందినవాఁడవుగా - (సర్వవ్యాపకుఁడవుగా), ఉచ్యసే= చెప్పఁబడుచున్నావో, (తతః = అందువలన), భావస్థం - భావ = రత్యాఖ్యమయిన భావమందు - స్థమ్ = ఉన్నట్టి - (నీయందు అనురక్తమయిన యనుట), ఇమం జనం= ఈప్రాణిని, కథం న వేత్సి=ఎట్లు ఎఱుంగకున్నావు, ఇతి = ఇట్లని, ముగ్ధయా = బేలయయిన యీమెచేత, చిత్రగతః = చిత్తరువునందున్నట్టి, చన్ద్రశేఖరః = శివుఁడు, రహసి = ఏకాంతమున, ఉపాలభ్యత = నిందింపఁబడెను

తా —ఈబేలతాను లిఖించినచంద్రశేఖర ప్రతిమను, అచేతనమయిన చిత్తరువు మొఱ ఆలింపనేర దని యెఱుంగక, ఏకాంతమున 'నీవు సర్వాంతర్యామి వని పెద్దలు వచింతురు కావున, నీయం దనురక్త నని నీ వెఱుంగ కుండుట యెట్లు?' అని తెగడు చుండెను

వ్యా·—య దేతి.—యదా యత ఇ త్యర్థః -య దేతి హేతా వి త్యుక్త్వా గణవ్యాఖ్యానేఽస్యోదాహృతత్వాత్, త్వం, బుధై ర్మనీషిభిః, సర్వగతః సర్వవ్యాపీ, త్యుచ్యసే, తత ఇ త్యధ్యాహారః, భావే రత్యాఖ్యే తిష్ఠ తీతి భావస్థం త్వ య్యనురాగిణ మి త్యర్థః, ఇమం జనమ్ ఇమ మి త్యాత్మనిర్దేశః, కథం, న వేత్సి న జానా, సీతి ముగ్ధయా మూఢయా - అకిఞ్చిత్కర శ్చిత్రగతోపాలమ్భ ఇత్యాజానాన యే త్యర్థః, తయా, స్వహస్తే, నోల్లిఖిత శ్చిత్రే లిఖిత శ్చన్ద్రశేఖరో, రహ స్యేకాన్తే - సఖీమాత్ర సమక్ష మి త్యర్థః, ఉపాలభ్యత- సాధిక్షేప ముక్త శ్చ, ఉక్తసముచ్చయార్థ శ్చకారః. య ద్యపి రహ సీ త్యుక్తం తథాఽపి సఖీసమక్షకరణా ల్లజ్జాత్యాగో వ్యజ్యత ఏవ.

యదా చ త స్యాధిగమే జగత్పతే
రపశ్య దన్యం న విధిం విచిన్వతీ,
తదా స. హోస్తాభి రనుజ్ఞయా గురో
రియం ప్రపన్నా తపసే తపోవనమ్. 59

టీక.—(కిం) చ = మఱియు, జగత్పతేః = లోకనాయకుఁడయిన, తస్య = ఈశ్వరునియొక్క, అధిగమే = ప్రాప్తికై, అన్యం విధిం = వేఱు ఉపాయమును, విచిన్వతీ = అరయుచున్నదై, యదా న అపశ్యత్ = ఎప్పుడు కానదాయెనో, తదా = అప్పుడు, ఇయం = ఈమె, గురోః = తండ్రియొక్క, అనుజ్ఞయా = సెలవుమీఁద,

అస్మాభిః సహా = మాతో(గూడ, తపసే = తపస్సుచేయుటకై, తపోవనం = తపోవనమును, ప్రపన్నా = ఆశ్రయించినది.

తా.—అంత నీమె లోకనాయకుని మహేశ్వరుని పొందుటకు వేఱు ఉపాయము గానక తండ్రి యనుమతిపై మాతో(గూడ తపస్సుచేయుటకై యీతపోవనము నాశ్రయించినది.

వ్యా.— య దేతి — జగత్పతే స్త స్యేశ్వర, స్యాధిగమే ప్రాప్తా, వన్యం, విధిముపాయం, విచిన్వతీ మృగయమాణా, యదా నాపశ్య త్త, దేయం పార్వతీ, గురోః పితు, రనుజ్ఞయాఽస్మాభిః సహా, తపసే తప శ్చరితుం, తపోవనం, ప్రపన్నా ప్రాప్తా.

ద్రుమేషు సఖ్యా కృతజన్మసు స్వయం
ఫలం తపస్సాక్షిషు దృష్ట మేష్వపి,
న చ ప్రరోహాభిముఖోఽపి దృశ్యతే
మనోరథోఽస్యా శ్శశిమౌలిసంశ్రయః 60

టీక —సఖ్యా = (మా) చెలి (యగునీపార్వతి) చేత, స్వయం = తనచేతనే, కృతజన్మసు - కృత = చేయఁబడిన - జన్మసు=పుట్టువుకలవయిన, త షు - తపః = తపస్సునకు - సాక్షిషు=సాక్షులయిన, ఏషు ద్రుమేషు అపి=ఈచెట్లయందు సయితము, ఫలం దృష్టం = ఫలము చూడఁబడినది, అస్యాః = ఈమెయొక్క, శ...యః - శశిమౌళి = చంద్రశేఖరుఁడు - సంశ్రయః = విషయముగాఁ గలిగినట్టి, మనోరథ స్తు = కోరికయన్నను, ప్ర ..ఖః అపి - ప్రరోహ=అంకురమునకు - అభిముఖః అపి = ఉన్ముఖముగా నయినను, న దృశ్యతే = అగపడదు.

తా.—ఈమాసఖి తాను స్వయముగా మొలపించి పెంపఁగా పెరిఁగి యీమె తపస్సును చూచుచున్నట్టి యీచెట్లు సయితము ఫలించినవి, గాని, చంద్రశేఖరునిమీఁది యీమె యభిలాష మన్నను మొలక యైనను ఎత్తనుంకింపలేదు, మఱి ఫలము మాట చెప్పవలయునా

వ్యా.— ద్రుమే ష్వితి.— సఖ్యా పార్వత్యా, స్వయం కృతం జన్మ యేషాం తేషు స్వయం రోపితే ష్వి త్యర్థః, తపసః - సాక్షిషు సాక్షా ద్ద్రష్టృ, ష్వేషు ద్రుమే ష్వపి ఫలం, దృష్టం లబ్ధం - జనిత మి త్యర్థః, అస్యాః పార్వత్యాః, శశిమౌలిసంశ్రయ శ్చన్ద్రశేఖరవిషయో, మనోరథ స్తు, ప్రరోహాభిముఖోఽఙ్కురోన్ముఖోఽపి న దృశ్యతే- ని 'ప్రరోహ స్త్వఙ్కురోఽఙ్కురః' ఇతి వైజయన్తీ, స్వయం రోపితవృక్షఫలకాలేఽప్యస్యా మనోరథస్య నాఙ్కురోదయోఽప్యస్తి - ఫలాశా తు దూరాపాస్తే త్యర్థః.

న వేద్మి స ప్రార్థితదుర్లభః కదా
సఖీభి రస్రోత్తర మీక్షితా మిమాం
తపఃకృశా మభ్యుపపత్స్యతే సఖీం
వృ షేవ సీతాం తదవగ్రహక్షతామ్. 61

టీక.—ప్రా...భః—ప్రార్థిత = వేఁడుకొనఁబడినవాఁడై - దుర్లభః = దొరకనట్టి, సః = ఆదేవుఁడు, తపః కృశాం = వ్రతములచేత క్షీణించినదై, సఖీభిః = చెలులచేత, అస్రోత్తరమ్ - అస్ర = బాష్పములు - ఉత్తరమ్ = ప్రధానమగునట్లుగా, ఈక్షితాం = చూడఁబడినట్టి, ఇమాం సఖీం = ఈ (మా) చెలిని, త...తాం—తత్ = ఆయింద్రునియొక్క - అవగ్రహ = అనావృష్టిచేత - క్షతాం = పీడింపఁబడిన, సీతాం= (నాఁగేటి) చాలును, వృషా ఇవ = ఇంద్రుఁడుం బోలె, కదా = ఎప్పుడు, అభ్యుపపత్స్యతే = అనుగ్రహించునో, న వేద్మి = ఎఱుంగను

తా.— వేఁడినను దొరకనట్టి యాదేవుఁడు, చెలుల మయిన మేము కంట నీళ్లు పెట్టుకొని చూచుచున్న తపఃక్షీణను ఈమాసఖిని, ఇంద్రుఁడు తనవఱపుచేత ససిచెడిన దున్నినభూమినింబోలె, ఎప్పుడు అనుగ్రహించునో ఎఱుంగఁజాలకున్నాను.

వ్యా.— నేతి.— ప్రార్థితః సన్ దుర్లభః ప్రార్థితదుర్లభః, స దేవ, స్తపః కృశాం తపసా - కృశాం క్షీణాం, మత ఏవ సఖీభి, రస్రోత్తర మశ్రుప్రధానం యథా భవతి త, థేక్షితా మిమాం నః సఖీం, త స్యేన్ద్రి స్యావగ్రహే ణానావృష్ట్యా- క్షతాం పీడితామ్ - ని. 'వృష్టి ర్వర్షం తద్విఘాతేఽవగ్రాహావగ్రహౌ సమౌ' ఇ త్యమరః, సీతాం కృష్టభువం - ని 'సీతా లాఙ్గలపద్ధతిః' ఇ త్యమరః, వృషా వాసవ, ఇవ - ని. 'వాసవో వృత్రహా వృషా' ఇ త్యమరః, కదాఽభ్యుపపత్స్యతే ఽనుగ్రహీష్యతి, న వేద్మి; అత్ర వాక్యార్థః కర్మ - తదవగ్రహక్షతా మి త్యత్రావగ్రహక్షతా మి త్యనేనైవ గతార్థత్వే తత్పదస్య వైయర్థ్యాపత్తే స్త దితి భిన్నం పదం వేద్మీ త్యస్య కర్త్రేతి యుక్త ముత్పశ్యామః

అగూఢసద్భావ మి తీఙ్గితజ్ఞయా
నివేదితో నైష్ఠికసున్దర స్తయా
అ యీద మేవం పరిహాస ఇ త్యుమా
మపృచ్ఛ దవ్యఞ్జితహర్షలక్షణః 62

టీక.—ఇఙ్గితజ్ఞయా - ఇఙ్గిత = పార్వతిమనస్సును - జ్ఞయా = ఎఱిఁగినదైన, తయా = ఆసఖిచేత, ఇతి = ఈతీరున, అ..వమ్—అగూఢ = దాఁపఁబడని (వెల్ల

డింపఁబడిన) - సద్భావం = మంచియభిప్రాయము గలయట్లుగా, నివేదితః = విన్నవింపఁబడినవాఁడై, నైష్ఠికసున్దరః=యావజ్జీవ బ్రహ్మచారి యయిన యాయందగాఁడు, అ . ణః—అవ్యక్షిత = వెల్లడింపఁబడని - హర్షలక్షణః = సంతోషచిహ్నములు గలవాఁడై, అయి = ఓపార్వతీ, ఇదమ్ = ఈసఖిచెప్పినమాట, ఏవం = సరియా, పరిహాసః = వేళాకోళమా, ఇతి = అని, ఉమామ్ = పార్వతిని, అపృచ్ఛత్ = అడిగెను

తా —పార్వతియొక్క మనోభావ మెఱిఁగిన దైనయాసఖి యీతీరున మంచియభిప్రాయమును వెల్లడించి విన్నవింపఁగా, సుందరుఁడైన యానైష్ఠికబ్రహ్మచారి తనమనస్సులోని సంతోషమును ముఖరాగాది చిహ్నములచేత తెలియనీయక అణఁచుకొని 'ఏమి పార్వతీ, ఈమె చెప్పినమాట సత్యమా? కాక, పరిహాసమా? అని పార్వతిని అడిగెను.

వ్యా —అగూ ఢేతి —ఇఙ్గితజ్ఞయా పార్వతీహృదయాభిజ్ఞయా - ని. 'ఇఙ్గితం హృద్గతో భావః' ఇతి సజ్జనః, తయా గౌరీసఖ్యా, ఇ త్యేవ, మగూఢసద్భావం ప్రకాశితసదభిప్రాయం యథా తథా, నివేదితో జ్ఞాపితో, నిష్ఠా మరణ మవధి ర్యస్య స నైష్ఠికో యావజ్జీవబ్రహ్మచారీ - సున్దరో విలాసీ - నైష్ఠిక శ్చాసౌ సున్దర శ్చేతి తథోక్తః * ద్వయో రన్యతరస్య విశేషణత్వవివక్షాయాం విశేషణ సమాసః - కిం తు నైష్ఠికత్వ విశేషణేన కామిత్వవిరోధః - అథవా దేవ స్యాలౌకికమహిమత్వా దుభయం తాత్త్వికమితి న విరోధః, అవ్యక్షితం - హర్షలక్షణం ముఖరాగాది హర్షలిఙ్గం - యస్య తథాభూతః సన్, అయి గౌరి - అ యీతి కోమలామన్త్రణే, ఇదం త్వత్సఖీభాషిత, మేవం సత్యం కి మి త్యర్థః, పరిహాసః కేలి ర్వా - ని 'ద్రవ కేలి పరీహాసాః' ఇ త్యమరః, ఇ త్యేవ ముమా మపృచ్ఛత్ పృష్టవాన్

అ థాగ్రహస్తే ముకులీకృతాఙ్గులౌ
సమర్పయన్తీ స్ఫటికాక్షమాలికామ్
కథఞ్చి దద్రే స్తనయా మితాక్షరం
చిరవ్యవస్థాపితవా గభాషత 63

టీక.—అథ = అంతట, అద్రేః = పర్వతముయొక్క - తనయా = కూఁతురు-(పార్వతి), ము—లౌ—ముకులీకృత = మొగ్గగాఁజేయఁబడిన - అఙ్గులౌ = వ్రేళ్లు గలదైన, అగ్రహస్తే = ముంజేతియందు, స్ఫ .కాం—స్ఫటిక = స్ఫటికముయొక్క - అక్ష = పూసలయొక్క - మాలికాం = తావళమును, అర్పయన్తీ = ఉంచుకొనుచు, కథంచిత్ = మహాకష్టముతో, చి క్—చిర = చాలసేపటికి - వ్యవస్థాపిత = స్వీకరింపఁబడిన - వాక్ = మాటగలది యై, మితాక్షరం - మిత = కొంచెమయిన - అక్షరమ్ = వర్ణములు గలుగునట్లుగా, అభాషత = పలికెను.

తా — అంత పార్వతి వ్రేళ్లు ముణిఁచి ముంజేత స్ఫటికజపమాలను పెట్టుకొని, బిడియముచేత ఎట్టకేలకు మాటలాడం దొడంగి పరిమితముగా నిట్లు ఉత్తరము చెప్పెను.

వ్యా — అథేతి — అథానన్తరం, మద్రేస్తనయా పార్వతీ, ముకులీకృతాఙ్గులా సంపుటీకృతాఙ్గులా, అగ్రశ్చాసౌ హస్తశ్చేతి సమానాధికరణసమాసః * 'హస్తాగ్రాగ్రహస్తయోర్గుణగుణినో ర్భేదాభేదాత్' ఇతి వామనః - తస్మిన్నగ్రహస్తే, స్ఫటికానాం - మణీనాం మాలికాం జపమాలికాం, మర్పయన్త్యాముఞ్చతీ, కథంచిత్ మహతా కష్టేన, చిరవ్యవస్థాపితవాక్ చిరేణ స్వీకృతవాక్ - ఏతేన లజ్జోపరోధో వ్యజ్యతే, మితాక్షరం పరిమితవర్ణం యథా తథా, ఽభాషత బభాషే

కిమువాచేత్యాహ.—

యథా శ్రుతం వేదవిదాం వర, త్వయా;
జనోఽయ ముచ్చైఃపదలఙ్ఘనోత్సుకః,
తపః కిలేదం తదవాప్తిసాధనం
మనోరథానా మగతి ర్న విద్యతే 64

టీక.—వేదవిదాం = వేదవేత్తలలో, వర = శ్రేష్ఠుఁడా, త్వయా = నీచేత, శ్రుతం = వినఁబడినది, యథా = సరియే, అయం జనః = ఈ ప్రాణి (నేను అనుట), ఉ ..కః—ఉచ్చైః = గొప్పదైన - పద = స్థానమును - లఙ్ఘన = అక్రమించుటకు-ఉత్సుకః = కోరియున్నది, ఇదం తపః = ఈ తపస్సు, త . నం కిల—తత్ = ఆయున్నతపదవిని - అవాప్తి = పొందుటకు - సాధనం కిల = ఉపాయమఁట, మనోరథానాం = కోరికలకు, అగతిః = విషయము కానిది, న విద్యతే = లేదు

తా.—ఓయి వేదజ్ఞవరేణ్యుఁడా, నాసఖివలన నీవు విన్నమాట వాస్తవమే, క్షుద్రురాలనయిన నేను శివలాభరూపమయినమహోన్నతపదవిని కోరి, అందులకు అతితుచ్ఛమగుటచేత అసాధకమైన యీతపస్సును సాధకముగా పూనియున్నదానను, మఱి అసాధ్యవిషయమును మానుదునా యనిన, కోరికలు ఎంతటివిషయముమీఁదనైనను ప్రసరించునుగాని శక్తిని ఆలోచింపవు గదా

వ్యా —యథేతి.— హే వేదవిదాం వర వైదికశ్రేష్ఠ, త్వయా, యథా శ్రుతం సమ్యక్ శ్రుతం, శ్రుతార్థ మేవాహ - అయం జనః స్వయమిత్యర్థః, ఉచ్చైః పదస్య శివలాభరూపోన్నతస్థానస్య - లఙ్ఘన ఆక్రమణ - ఉత్సుకః, కిమత్రాయుక్తమిత్యత్రాహ - ఇదం తప, స్తదవాప్తే - స్తస్యోచ్చైఃపద - స్యావాప్తేః ప్రాప్తేః-సాధనం కిల - కిలేత్యలీకే - అతితుచ్ఛత్వా దసాధకమేవేత్యర్థః, తర్హి త్యజ్యతామిత్యాశఙ్క్య దురాశా మాం న ముఞ్చతీత్యాశయే నాహ-మనోరథానాం

కామానా, మగతి రవిషయో, న విద్యతే, న హి స్వశక్తిపర్యాలోచనయా కామాః ప్రవర్తన్త ఇతి భావః.

అథాహ వర్ణీ విదితో మహేశ్వర,
స్తదర్థినీ త్వం పున రేవ వర్తసే,
అమఙ్గలాభ్యాసరతిం విచిన్త్య తం
తవానువృత్తిం న చ కర్తు ముత్సహే. 65

టీక.—అథ = అంతట, వర్ణీ = బ్రహ్మచారి, ఆహ = పలికెను, (ఏమనఁగా), మహేశ్వరః = మహాదేవుఁడు, విదితః = నాకు తెలియుచున్నాఁడు, పున రేవ = మఱి, త్వం = నీవు, తదర్థినీ = ఆయనను కోరుదానవుగా, వర్తసే = ఉన్నావు; అ. తిం—అమఙ్గళ = అశుభమయిన - అభ్యాస = ఆచారమందు - రతిం = ప్రీతిగల వాఁడైన, తమ్ ఈశ్వరం = ఆయీశ్వరుని, విచిన్త్య = తలంచి, తవ అనువృత్తిం = నీయనుసరణమును, కర్తుం = చేయుటకు, న ఉత్సహే=పూనను

తా.—అంతట బ్రహ్మచారి యిట్లు పలికెను; ఏ మనఁగా, - మహాదేవుని నే నెఱుంగుదును, ఆయన నిన్ను ఆవిధముగా మున్ను తిరస్కరించినను మఱల నీవు ఆయననే వలచుచున్నావు. ఆయీశ్వరుఁడు శ్మశానవాసాద్యమంగళాచారములందు ప్రీతిగలవాఁడగుటచేత ఆయనను గూర్చి నీయనుసరణమును నేను అంగీకరింపలే కున్నాను

వ్యా — అ థేతి — అథ, వర్ణీ బ్రహ్మచారీ - 'ని వర్ణినో బ్రహ్మచారిణః' ఇ త్యమరః, ఆహ - ఉవాచే త్యర్థః * 'ఆహేతి భూతార్థే లట్ప్రయోగో భ్రాన్తిమూలః' ఇ త్యాహ వామనః, కి మి త్యాహ - మహేశ్వరో మహాదేవో, విదితః మయా జ్ఞాయత ఇత్యర్థః * బుద్ధ్యర్థత్వా ద్వర్తమానే క్తప్రత్యయః * తద్యోగాత్ షష్ఠీ చ-యేన త్వం ప్రాగ్ భగ్నమనోరథా కృ తేతి భావః, పున రేవ త్వం, త మీశ్వర మర్థయసే తదర్థి న్యేవ తత్కామైవ ప్రవర్తసే - తత్ప్రిభావ మనుభూయా పీతి భావః, అనుసరణే కో దోష స్త త్రాహ - అమఙ్గలాభ్యాసేఽమఙ్గలాచారే - రతి ర్యస్య త థోక్తం, తం మీశ్వరం, విచిన్త్య విచార్య, త, వానువృత్తి మనుసరణం - కర్తుం నోత్సహే - నానుమన్తుం శక్నో మీ త్యర్థః

అవస్తునిర్బన్ధపరే, కథం ను తే
కరోఽయ మాముక్తవివాహకౌతుకః

కరేణ శమ్భో ర్వలయీకృతాహినా
సహిష్యతే తత్ప్రథమావలమ్బనమ్ ? 66

టీక —అ...రే—అవస్తు = తుచ్ఛవస్తువునందు - నిర్బన్ధ = పట్టుదల - పరే = ప్రధానముగాఁగల యోపార్వతీ, ఆ ..కః—ఆముక్త=తాల్పఁబడిన - వివాహ= పెండ్లియందైన - కౌతుకః = హస్తసూత్రముకలదైన, తే అయం కరః = నీయొక్క యీచెయి, వ . నా—వలయీకృత= కంకణముగాఁ జేయఁబడిన - అహినా = పాము గలదైన, శంభోః = శివునియొక్క, కరేణ = చేతిచేత, త.. నం— తత్ = అదే - ప్రథమ = మొదటిదైన - అవలమ్బనం = పట్టును, కథం ను=ఎట్లు గా, సహిష్యతే = ఓర్చును

తా.—ఓపార్వతీ, నీవు తుచ్ఛవస్తువు నాశించి పట్టుపట్టి యున్నావు. పెండిలి యయినతర్వాత ఏమి కాఁగలదో దానిమాట య టుండనీ, ఆదిలోనే అతఁడు తనకేల నీకేలు పట్టుటయే నీకు దుస్సహముగా నుండును, వివాహమున మంగళ మయిన హస్త సూత్రమును ధరించిన నీచేతిని, పాపకడియపుఁజేతితో ఆయనపట్టుకొనుటయే పరిచయము లేమిచే భయంకరముగా నుండును.

వ్యా.— అవ స్త్వితి — అవస్తుని తుచ్ఛవస్తుని - నిర్బన్ధోఽభినివేశః - పరం ప్రధానం - యస్యా స్తస్యాః సంబుద్ధి రవస్తునిర్బన్ధపరే పార్వతి, ఆముక్త మాసఞ్జితం- వివాహే - యత్ కౌతుకం హస్తసూత్రం - త ద్యస్య స, తేఽయం కరః - ని. 'కౌతుకం మఙ్గలే హర్షే హస్తసూత్రే కుతూహలే' ఇతి శాశ్వతః, వలయీకృతాహినా భూషణీకృతసర్పేణ, శంభో ర్మహాదేవస్య, కరేణ కరణభూతేన, త దేవ ప్రథమం త త్ప్రథమమ్ - అపరిచితత్వా దతిభయంకర మితి భావః - త చ్చ త - దవలమ్బనం గ్రహణం చేతి - కథం ను సహిష్యతే- న కథంచి దపి సహిష్యత ఇ త్యర్థః - అగ్రతో య ద్భావి త ద్దూరేఽవతిష్ఠతాం - ప్రథమం కరగ్రహ ఏవ దుస్సహ ఇతి భావః.

త్వ మేవ తావ త్పరిచి న్తయ స్వయం,
కదాచి దేతే యది యోగ మర్హతః -
వధూదుకూలం కలహంసలక్షణం,
గజాజినం శోణితబిన్దువర్షి చ. 67

టీక. —(ఓ గౌరీ), త్వమ్ ఏవ = నీవే, స్వయం = స్వయముగా, తావత్ = వలసినంతవట్టు, పరిచిన్తయ = ఆలోచింపుము, (ఏమని యనఁగా), క .ణం—కల హంస = రాయంచలు - లక్షణం = చిహ్నముగాఁగలయట్టి, వ ..లం—వధూ =

పెండ్లికూఁతురుయొక్క - దుకూలం = వలిపమును, శో...ర్షి—శోణిత = నెత్తుటి యొక్క - బిన్దు = బొట్లను - వర్షి = కురియుచున్న, గజ అజినం = ఏనుఁగు తోలు (శివుని యుత్తరీయము) ఏతే = ఈరెండును, కదాచిత్ = ఎప్పుడేని, యోగమ్=పరస్పర సంబంధమునకు, అర్హాతః యది = తగిన వేమో.

తా.—ఓ పార్వతీ, పెండ్లికొమారిలయొక్క రాయంచబుటాలవలిపంబును నెత్తురు బొట్లను గురియుచున్న పినాకియొక్క గజాజినోత్తరీయంబును ఒండొకటితో కూడి కను తగిన వేమో, నీవే స్వయముగా చక్కఁగా ఆలోచించుకొమ్ము

వ్యా—త్వ మే వేతి.—హే గౌరి, త్వ మేవ, స్వయ మాత్మనా, * తావ దితి మానార్థే - యావన్మాత్రం విచారణీయం తావన్మాత్ర మి త్యర్థః- ఇద మే వోదాహృతం చ గణవ్యాఖ్యానే - పరిచిన్తయ పర్యాలోచయ, కి మితి, కలహంసలక్షణం కలహంస చిహ్నం - ని 'చిహ్నం లక్ష్మ చ లక్షణమ్' ఇ త్యమరః, వధ్వా నవోఢాయా - దుకూలం వధూదుకూలం - ని 'వధూః స్నుషా నవోఢా స్త్రీ' ఇతి విశ్వః, తథా శోణిత బిన్దూ౯ వష౯ తీతి త థో క్తమ్ - ఆర్ద్రి మి త్యర్థ౯ః, గజాజినం చ కృత్తివాస శ్చ, త త్పినాకిన ఇత్యాశయః, ఏతే, కదాచి జ్జా త్వపి, యోగం సంగతి, మర్హ౯తో య ద్యర్హ౯తః కిమ్, ఏత త్త్వ మేవ చిన్త యేతి పూర్వే ణాన్వయః, పాణిగ్రహణకాలే వధూవరయో ర్వస్త్రాన్తగ్రన్థిః క్రియతే - కృత్తివాససా పాణిపీడనే తు దుకూలధారిణ్యా స్తవ కథం సంఘటిష్యతే? ఇతి భావః

చతుష్క పుష్పప్రక రావకీర్ణయోః
పరోఽపి కో నామ త వానుమన్యతే
అలక్తకాఙ్కాని పదాని పాదయోః
వికీర్ణ కేశాసు పరేతభూమిషు. 68

టీక.—చతుష్క = చవికయందు - పుష్ప = పూవులయొక్క - ప్రకర = మొత్తములమీఁద - అవకీర్ణయోః = ఉంపఁబడినట్టి, తవ పాదయోః = నీయడుగుల యొక్క, అ ని—అలక్తక = లత్తుక - అఙ్కాని = అలంకారముగలవైన - పదాని= పదచిహ్నములను, వి...సు—వికీర్ణ = చల్లఁబడియుండు - కేశాసు = వెండ్రుకలుగల వైన, పరేతభూమిషు = శ్మశానములయందు, పరః అపి = శత్రువయినను, కో నామ= ఎవఁడేఁటు, అనుమన్యతే = ఒప్పుకొనును.

తా.—దివ్యభవనములందు చల్లిన పూవుమొత్తములమీఁద నడువ నర్హము లయిన నీ లత్తుకపారాణితోడి పాదములయొక్క గుర్తులను, ఇసీ! శవకేశమయము లయిన వల్ల

కాళ్లలో (చూచుటకు) శత్రువున కయినను మనస్సు ఒప్పునా ? శ్మశానవాసిని పినాకిని పెండ్లియాడినం గలుగు భాగ్యము అదేగదా

వ్యా — చతు ష్కేతి — చతుష్కే గృహవిశేషే - యః పుష్పప్రకర స్త-త్రావకీర్ణయో స్తథోక్తయోః - కుసుమాస్తృత దివ్యభవన భూ సంచారోచితయో రి త్యర్థః, తవ పాదయో, రల క్తకాఙ్కాని లాక్షారఞ్జితాని, పదాని పాదాకారాణి పాదన్యాసచిహ్నాని - ని. 'పదం శబ్దే చ వాక్యే చ వ్యవసాయాపదేశయోః - పాద తచ్చిహ్నయోః' ఇతి విశ్వః, పకీర్ణా విక్షిప్తాః - కేశాః శవశిరోరుహా - యాసు తాసు వికీర్ణకేశాసు * 'అతత్స్థం తత్ర దృష్టం చ' ఇతి వచనాత్ * స్వాఙ్గా చ్చోపసర్జనా దసంయోగోపధాత్' ఇతి వికల్పా న్న జీష్, పరేతభూమిషు ప్రేతభూమిషు - శ్మశా నే ష్వి త్యర్థః, పరోఽపి శత్రు రపి, కో నా మానుమన్యతే న కోఽపీ త్యర్థః, నా మేతి కుత్సాయామ్, పినాకపాణి పాణిగ్రహణే తస్య పరేతభూసంచారిత్వేన సాహ చర్యా త్త వాపి తత్ర సంచారోఽవశ్యంభా వీతి భావః

అయు క్తరూపం కి మతః పరం వద
త్రినేత్రవక్షః సులభం త వాఽపి యత్
స్తనద్వయేఽస్మిన్ హరిచన్దనాస్పదే
పదం చితాభస్మరజః కరిష్యతి 69

టీక — త్రినేత్రవక్షః = ముక్కంటియాలింగనము, తవ = నీకు, సులభ మపి (భవతి) = సులువు (గా దొరకును), అతః పరం = ఇంత కన్న (ముక్కంటివక్షుస్సు దొరకుట కన్న) వేఱు, అయుక్తరూపం = అత్యంతాయుక్తము, కిం = ఏదో, వద = చెప్పుము; (ఏ లనఁగా), యత్ = ఏ (ఆ) కారణంబున, హ దే — హరిచన్దన = పసిమిగందము నకు - ఆస్పదే = తావలమయిన, అస్మిన్ స్తనద్వయే = ఈచనుఁగవయందు, చితా భస్మ రజః = సొద బూడిద ధూళి, పదం కరిష్యతి = అడు గిడును.

తా — ముక్కంటి యాలింగనంబు నీకు సులువుగానే దొరకును, దానంజేసి పసిమిచందనంపుఁ బూఁతకు తావల మయిన యీ నీ చనుంగవయందు ఆశివుని వక్షుంబు నందలి సొదబూడిదపొడి నెలకొనును గదా, అంతకన్న వేఱే అత్యంతాయుక్తము ఉండునా చెప్పుము

వ్యా — అయు క్తేతి — త్రినేత్రవక్షః - త్ర్యమ్బకాలిఙ్గన మి త్యర్థః, తవ తత్సంబన్ధితయా, సులభ మపి సుప్రాపం చ - భవ తీతి శేషః * త వేతి శేషే షష్ఠీ * 'న లోకావ్యయ -' ఇత్యాదినా కృద్యోగలక్షణషష్ఠ్యా నిషేధాత్, అతఃపర మస్మా

త్రినేత్రవక్షోలాభా - దన్య, దయు క్తరూప మత్యన్తాయు క్తం- కిం వద - న కిఞ్చి ది త్యర్థః * 'ప్రశంసాయాం రూపప్' ఇతి రూపప్ప్రత్యయః, కుతః, య ద్యస్మాత్ కారణా, ద్ధరిచన్దనాస్పదే హరిచన్దన - స్యాస్పదే స్థానభూతే, ఽస్మి౯ స్తనద్వయే, చితాభస్మ శ్మశానభస్మ - త దేవ - రజ శ్చూర్ణం - క ర్తృ, పదం కరిష్యతి పదం నిధాస్యతి - భ ర్తు ర్భవస్య భస్మాఙ్గరాగా దితి భావః

ఇయం చ తేఽన్యా పురతో విడమ్బనా
య దూఢయా వారణరాజహార్యయా
విలోక్య వృద్ధోక్ష మధిష్ఠితం త్వయా
మహాజనః స్మేరముఖో భవిష్యతి 70

టీక.—ఇయం చ=ఇదియు ను, తే=నీకు, పురతః=ఆదిలోనే, అన్యా విడమ్బనా= ఇంకొక నగుఁబాటు, యత్=ఏదనఁగా, వా ..యా - వారణరాజ = గజేంద్రముచేత-హార్యయా = మోవఁబడఁదగినదానవైన, త్వయా=నీచేత, అధిష్ఠితం = ఎక్కఁబడిన, వృద్ధోక్షం=ముదియెద్దును, విలోక్య=చూచి, మహాజనః=ఎల్లజనమును, స్మే ..ఖః- స్మేర= మందస్మితముగల - ముఖః=మొగముగలది, భవిష్యతి=అగును.

తా.— ఇదియును నీకు ఆదిలోనే ఊరేఁగింపులోనే మఱియొక నగుఁబాటు, ఏ దనఁగా, గజేంద్రము నెక్కవలసిన భాగ్యశాలినివి నీవు ముదియెద్దు నెక్కినం గాంచి ఎల్లవారును ఎగతాళిగా నవ్వుకొందురు.

వ్యా.— ఇయ మితి — ఇయం చ, తే తవ, పురత ఆదా వే, వాన్యా, విడమ్బనా - పరిహాస ఇ త్యర్థః, కా పే త్య త్రాహ - ఊఢయా పరిణీతయా * వహేః కర్మణి క్తః, వారణరాజహార్యయా త్వయా, ఽధిష్ఠిత మారూఢం, వృద్ధ ముక్షాణం వృద్ధోక్షమ్ * 'అచతుర -' ఇ త్యాదినా నిపాతః, విలోక్య, మహాజనః సాధుజనః, స్మేరముఖః స్మితముఖో భవిష్య త్యుపహసిష్యతి, యత్ ఇయ మితి పూర్వేణ సంబన్ధః; స్మే రే తి * 'నమి కమ్పి స్మ్యజస -' ఇత్యాదినా రప్రత్యయః.

ద్వయం గతం సంప్రతి శోచనీయతాం
సమాగమప్రార్థనయా పినాకినః—
కలా చ సా కాన్తిమతీ కలావత,
స్త్వ మస్య లోకస్య చ నేత్రకౌముదీ 71

టీక — పినాకినః = ఈశ్వరునియొక్క, స..యా - సమాగమ = ప్రాప్తియొక్క (ప్రాప్తిని) - ప్రార్థనయా = కోరుటచేత, సంప్రతి = ఇప్పుడు, ద్వయం = రెండు, శోచనీయతాం = శోచ్యత్వమును, గతం = పొందినవి, (ఏవనఁగా), సా = ఆ (ప్రసిద్ధమయిన), కాన్తిమతీ = సదా వెలుఁగుగలదైన, కలావతః = చంద్రునియొక్క, కళా చ = రేఖయును, అస్య లోకస్య = ఈలోకమునకు, నేత్ర కౌముదీ = కంటికి వెన్నెల వయిన, త్వం చ = నీవు ను.

తా — ఈశ్వరుని ఆశ్రయింపఁగోరినందున ఈ రెండును శోచనీయులు అయినవి; ఏ రెండనఁగా.— సదా కాంతిగలదై లోకుల కన్నులకు వెన్నెలయై శివశిరమం దున్నయాచంద్రరేఖయు, సదా కాంతిగలదానవై లోకులకంటికి వెన్నెలవయిన నీవును.— ఇంతవఱకు చంద్రరేఖ యొకటియే శోచనీయ, ఇప్పుడు నీతో రెండు శోచనీయులు.

వ్యా.— ద్వయ మితి — పినాకిన ఈశ్వరస్య, సమాగమ ప్రార్థనయా ప్రాప్తికామనయా - క్రియమాణ యేతి శేషః, సంప్రతి, ద్వయం, శోచనీయతాం శోచ్యత్వం, గతం; కిం తదాహ - సా ప్రాగేవ హరశిరోగతా - అత్ర సేతి ప్రసిద్ధార్థత్వాన్న యచ్ఛబ్దాపేక్షా - త దుక్తం కావ్యప్రకాశే - వి. 'ప్రక్రాన్తప్రసిద్ధానుభూతార్థవిషయ స్తచ్ఛబ్దో యదుపదానం నాపేక్షతే' ఇతి, కాన్తిమతీ * నిత్యయోగే మతుప్, కలావత శ్చన్ద్రస్య, కలా షోడశో భాగ, శ్చాస్య లోకస్య, నేత్రకౌముదీ - నేత్రానన్ది నీత్యర్థః, త్వం చ, కాన్తిమతీత్వ నేత్రకౌముదీత్వ విశేషణయో రుభయత్రా ప్యన్వయః, ప్రాగే కైవ శోచ్యా, సంప్రతి తు త్వ మప్యప రేతి ద్వయం శోచ్యమితి పిణ్డితార్థః, శోచ్యత్వం చ నికృష్టాశ్రయణా దితి భావః.

'కన్యా వరయతే రూపం, మాతా విత్తం, పితా శ్రుతమ్,
బాన్ధవాః కుల మిచ్ఛన్తి, మిష్టాన్న మితరే జనాః.'

ఇతి లోకానా మాభాషణమ్, తత్ర కిఞ్చి దపి నాస్తీ త్యాహ.—

వపు ర్విరూపాక్షు, మలక్ష్యజన్మతా,
దిగమ్బరత్వేన నివేదితం వసు,
వరేషు య ద్బాలమృగాక్షి, మృగ్యతే
తదస్తి కిం వ్యస్త మపి త్రిలోచనే? 72

టీక.— (ఈశ్వరునికి), వపుః = దేహము, వి...క్షుం - విరూప = వికృతస్వరూపములయిన - అక్షమ్ = కన్నులుగలది, అ లక్ష్య జన్మతా = తెలియరాని పుట్టుకగలవాఁడగుట; వసు = ధనము; దిగమ్బరత్వేన = దెసలే వస్త్రముగాఁ గలిగియుండుటచేతనే, నివేదితం = తెలుపఁబడినది, హే బాల మృగాక్షి = ఓ లేఁగ లేడి కన్నులదానా, వరేషు = పెండ్లికొమా

రులయందు, యత్ మృగ్యతే=ఏది కోరఁబడుచో, తత్=అది, వ్యస్తమ్ అపి = ఒకటి యైనను, త్రిలోచనే=ముక్కంటియందు, అస్తి కిమ్=కలదా.

తా — లేడికేఁగకన్నులవంటి కన్నులుగల యోపార్వతీ, వరునియందు కోరఁబడు గుణములలో ఈశ్వరునియందు అన్నియుఁ గావు గదా, ఒకటి యైనను కలదా? ఎట్లనిన —రూపమా - మూఁడుకన్ను లగుటచే ఘోరముగా నున్నది, కులమా-తల్లిదండ్రు లెవరో తెలియదు, ధనమా - దెసమొలతలముచేతనే యున్న యని స్పష్టపడి యున్నది

వ్యా — వపు రితి — వపు స్తావ దస్య, విరూపాణి వికృతరూపా ణ్యక్షీణి నేత్రాణి యస్య త ద్విరూపాక్షం * 'బహువ్రీహౌ సక్థ్యక్ష్ణోః స్వాఙ్గాత్ షచ్' ఇతి షచ్ప్రత్యయః - వైరూప్యం చ త్రినేత్రత్వా దితి క్షీరస్వామీ - అతో న సౌన్దర్య వార్తా పీ త్యర్థః, అలక్ష్య మజ్ఞాతం - జన్మ యస్య తస్య భావ స్తత్తా - కుల మపి న జ్ఞాయత ఇ త్యర్థః, 'అలక్షితా జనిః' ఇతి పాఠే జని రుత్పత్తి రలక్షితా న జ్ఞాతా-ని. 'జని రుత్పత్తి రుద్భవః' ఇ త్యమరః, వసు విత్తం, దిగమ్బరత్వే నైవ నివేదితం - నా స్తీతి జ్ఞాపిత మి త్యర్థః - యది విత్తం భవతి తదా కథం దిగమ్బరో భవతి - అతో జ్ఞేయం నిర్ధనోఽయ మితి, కిం బహునా, హే బాలమృగాక్షి పార్వతి, వరేషు వో ఢృషు - ని 'వరౌ జామాతృ వోఢారౌ' ఇతి విశ్వః, య ద్రూపవిత్తాదికం, మృగ్యతే కన్యాతద్బన్ధుభి రన్విష్యతే, త త్త్రిలోచనే త్ర్యమ్బకే, వ్యస్తమ్ ఏక, మపి సమస్తం మా భూదితి భావః, అస్తి కిమ్ నా స్త్యే వే త్యర్థః.

నివర్తయాస్మా దసదీప్సితా న్మనః,
క్వ తద్విధ? స్త్వం క్వ చ పుణ్యలక్షణా?
అపేక్ష్యతే సాధుజనేన వైదికీ
శ్మశానశూలస్య న యూపసత్క్రియా. 73

టీక —అస్మాత్ = ఈ, అసత్ ఈప్సితాత్=చెడుకోరికనుండి, మనః = మనస్సును, నివర్తయ=మరలింపుము, తద్విధః=ఆప్రకారమువాఁడు(అమంగళశీలుఁడు), క్వ=ఎక్కడ, పుణ్యలక్షణా=మంచి భాగ్యచిహ్నములు గలదానవు, త్వం క్వ=నీ వెక్కడ, సాధుజనేన=సజ్జనునిచేత, శ్మ. .స్య - శ్మశాన=వల్లకాటి - శూలస్య=కొఱ్ఱికి, వైదికీ=వేదోక్త యయిన, యూపసత్క్రియా=యూప(స్తంభ)ముయొక్క సత్క్రియ, న అపేక్ష్యతే=కోరఁబడదు

తా — ఈ చెడుకోరికను మానుము, అమంగళశీలుఁడైన యా యీశ్వరునికిని శుభలక్షణవు నీవును కూడిక తగదు సజ్జనులు ఎవరేని యజ్ఞమండలి యూపస్తంభము

నకు చేయవలసిన వైదికసత్క్రియను వల్లకాటికొఱ్ఱకి చేయుదురా.— యూపసత్క్రియకు వల్లకాటికొఱ్ఱు ఎట్లర్హము కాదో నీ కతఁడు అర్హుఁడు గాఁడు అని భా

వ్యా —నివర్తయేతి.—అస్మా, దసదీప్సితా దనిష్టమనోరథా, న్మనో, నివర్తయ నివారయ, సా పూర్వోక్తా విధా ప్రకారో యస్య తథోక్తః, అమఙ్గలశీల ఇత్యర్థః, క్వ, మహ దన్తర మిత్యర్థః, పుణ్యలక్షణా ప్రశస్తభాగ్యచిహ్నా, త్వం చ క్వ - అతో న త వాయ మర్హ ఇత్యర్థః, తథా హి - సాధుజనేన - ని 'సాధు ర్వార్ధుషికే చారౌ సజ్జనే చాభిధేయవత్' ఇతి విశ్వః - శ్మశానశూలస్య శ్మశానభూమినిఖాతస్య వధ్యశఙ్కోః, వైదికీ వేదోక్తా, యూపో నామ పశుబన్ధనసాధనభూతః సంస్కృతదారువిశేష - స్తస్య సత్క్రియా ప్రోక్షణాభ్యుక్షణాదిసంస్కారో యూపసత్క్రియా, నాపేక్ష్యతే నేష్యతే; యథా శ్మశానశూలే యూపసత్క్రియా న క్రియతే తథా త్వ మపి తస్మై న ఘటస ఇతి తాత్పర్యార్థః

ఇతి ద్విజాతౌ ప్రతికూలవాదిని,
ప్రవేపమానాధరలక్ష్యకోపయా
వికుఞ్చితభ్రూలత మాహితే తయా
విలోచనే తిర్యగుపాన్తలోహితే 74

టీక.—ఇతి=ఇట్లు, ద్విజాతౌ=బ్రాహ్మణుఁడు, ప్ర ..ని - ప్రతికూల = విరుద్ధముగా - వాదిని(సతి)=పలుకుచుండఁగా, ప్ర యా - ప్రవేపమాన = అదురుచున్న - అధర=పెదవిచేత - లక్ష్య=చూడనయిన - కోపయా=కినుకగలదైన, తయా = పార్వతిచేత, ఉ తే - ఉపాన్త=ప్రాంతములందు-లోహితే=ఎఱ్ఱనివైన, విలోచనే=కన్నులు, వి . తం - వికుఞ్చిత=వక్రముచేయఁబడిన - భ్రూలతం=బొమతీఁగలు గలుగునట్లుగా, తిర్యక్=అడ్డముగా, ఆహితే=ఉంపఁబడినవి

తా.—ఈవిధముగా బ్రాహ్మణుఁడు అప్రియము పల్కఁగా పార్వతీదేవి కోపముచేత క్రిందిపెదవి యదురుచుండ, నేత్రాంతములు కెంపెక్కఁగా, బొమముడి వైచి కన్నులను ఓరచూపుగా త్రిప్పివైచినది

వ్యా.— ఇతీతి.— ఇత్యేవంప్రకారేణ, ద్విజాతౌ ద్విజే, ప్రతికూలవాదిని సతి, ప్రవేపమానేన చఞ్చలేన - నాధరేణాధరోష్ఠేన - లక్ష్యోఽనుమేయః - కోపః క్రోధో యస్యా స్తథోక్తయా, తయా పార్వ, త్యోపాన్తలోహితే ప్రాన్తరక్తే, విలోచనే, వికుఞ్చితే కుటిలితే - భ్రూలతే యస్మిం స్త త్తథా - సభ్రూభఙ్గ మిత్యర్థః, తిర్యక్ సా, చ్యాహితే నిహితే, అనాదరా త్తిర్యగ్వైక్ష్యతే త్యర్థః.

ఉవాచ చైనమ్.— పరమార్థతో హరం
న వేత్సి నూనం యత ఏవ మాత్థ మామ్.
అలోకసామన్య మచిన్త్యహేతుకం
ద్విషన్తి మన్దా శ్చరితం మహాత్మనామ్ 75

టీక.—ఏనం=ఈబ్రహ్మచారినిగూర్చి, ఉవాచ చ=మఱి యిట్లు పలికినది, పరమార్థతః=వాస్తవరూపమున, హరం=ఈశ్వరుని, న వేత్సి=ఎఱుంగవు, నూనం=(అది) నిశ్చయము, యతః=ఏలయనఁగా, మాం=నాతో, ఏవమ్=ఇట్లు, ఆత్థ=పలికితివి, మన్దాః=మూఢులు, అలోకసామాన్యం = లోకులకు సాధారణముగానట్టియు, అచిన్త్యహేతుకం=ఊహింప శక్యమయినకారణము గలది కానట్టియు, మహాత్మనాం = గొప్పవారి యొక్క, చరితం=నడువడిని, ద్విషన్తి=రోయుదురు.

తా—పార్వతి యిట్లు ఆ బ్రాహ్మణునికి బదులు చెప్పెను, నీవు ఈశ్వరుని వాస్తవస్వరూపమును ఎఱుంగవు, అందువలననే నాతో ఇట్లు పలికితివి ఇట్లు మూఢులు తమకు అలవి గాని దగు మహాత్ములనడువడిని దానికారణ మెఱుంగ నేరక ద్వేషింతురు

వ్యా.— ఉవా చేతి.— అ, థైనం బ్రహ్మచారిణ, మువాచ చ, కి మితి.— పరమార్థత స్తత్త్వతో, హరం, న వేత్సి, న జానాసి, నూనం, కుతః - యతో, మా, మేవ ముక్తయా రీత్యా, ఽఽత్థ బ్రవీషి * 'బ్రువః పఞ్చానా మాదితః -' ఇతి రూప సిద్ధిః, అజ్ఞానాదే వాయం శివద్వేష స్తవే త్యాశయే నాహ - మన్దా మూఢాః - ని. 'మూఢాల్పాపటునిర్భాగ్యా మన్దా' ఇ త్యమరః, లోకసామాన్య మితరజనసాధారణం న భవ తీ త్యలోకసామాన్య, మచిన్త్యహేతుకం దుర్బోధకారణకం, మహాత్మనాం చరితం, ద్విషన్తి హేత్వపరిజ్ఞానా ద్దూషయన్తి - విద్వాంస స్తు కోఽప్యత్ర హేతు ర స్తీతి బహుమన్యన్త ఇ త్యర్థః

సంప్రతి 'అమఙ్గలాభ్యాసరతిమ్' ఇత్యా ద్యుక్తం దూషణజాతం 'విపద్' ఇత్యాదిభిః షడ్భిః శ్లోకైః పరిహర్తు మారభతే —

విపత్ప్రతీకారపరేణ మఙ్గలం నిషేవ్యతే భూతిసముత్సుకేన వా;
జగచ్ఛరణ్యాస్య నిరాశిషః సతః కి మేభి రాశోపహతాత్మవృత్తిభిః? 76

టీక. ..వి.. ణ—విపత్ = కీడునకు - ప్రతీకార = నివారణ-పరేణ = ముఖ్యముగాఁగలవానిచేతను, భూ...వా—భూతి = ఐశ్వర్యమందు - సముత్సుకేన వా= పూనికకలవానిచేతఁ గాని, మఙ్గళం = (గన్ధమాల్యాది) శుభవస్తువు, నిషేవ్యతే = ధరింపఁబడును, జ...స్య—జగత్ = లోకములకు - శరణ్యాస్య = రక్షణకుఁ దగినవానికి,

నిరాశిషః సతః = కోరికలులేనివాఁడైయున్న (శివునికి), ఆ. .భిః— ఆశా=కోరికలచేత - ఉపహత=చెడఁగొట్టఁబడిన - ఆత్మవృత్తిభిః = చిత్తవృత్తిగలవియగు, ఏభిః=ఈమంగళములచేత, కిమ్ = ఏమి ప్రయోజనము

తా. — కీడును తొలఁగించుకొనటకుఁగాని ఐశ్వర్యమును సంపాదించుకొనుటకుఁగాని లోకులు మంగళపదార్థములను సేవింతురు. కోరికల పుట్టించి మనస్సును చెఱుపునవైన యీమంగళములవలన లోకములకు రక్షకుఁడై కోరికలులేనివాఁడైన శివునికి ఏమి ప్రయోజనము ?

వ్యా.— విప దితి.— విపత్ప్రతీకారపరేణ అనర్థపరిహారార్థినే త్యర్థః * 'ఉపసర్గస్య ఘ ఞ్యమనుష్యే బహులమ్' ఇతి దీర్ఘః, భూతిసముత్సుకే నైశ్వర్యకామేన, వా, మఙ్గలం గన్ధమాల్యాదికం, నిషేవ్యతే, శరణే రక్షణే సాధుః శరణ్యః * 'తత్ర సాధుః' ఇతి యత్ప్రత్యయః - 'శరణం గృహరక్షిత్రోః' ఇ త్యమరః - జగతః శరణ్య స్తస్య జగచ్ఛరణ్యస్య, నిరాశిషో నిరభిలాషస్య - సతః శివస్య - ని 'ఆశీ రురగదంష్ట్రాయాం విప్రవాక్యాభిలాషయోః' ఇతి శాశ్వతః, ఆశయా తృష్ణ - యోపహతా దూషితాఽఽత్మవృత్తి రన్తఃకరణవృత్తి - ర్యేషాం తై రేభి ర్మఙ్గలైః కిం - వృథే త్యర్థః, పూర్వం మఙ్గల మి త్యేకవచనస్య జాత్యభిప్రాయత్వా దేభి రితి బహువచనేన పరామర్శో న విరుధ్యతే - ఇష్టావా ప్త్యనిష్టపరిహారార్థో హి మఙ్గలాచార నిర్బన్ధః - తదుభయాసంస్పృష్టస్య తు యథాకథఞ్చి దాస్తాం కో దోష ఇత్యర్థః, ఏతేన 'అమఙ్గలాభ్యాసరతిమ్' ఇత్యు క్తం ప్రత్యు క్తమ్

అకించనః సన్ ప్రభవ స్స సంపదాం,
త్రిలోకనాథః పితృసద్మగోచరః,
స భీమరూపః శివ ఇ త్యుదీర్యతే,
న స న్తి యాథార్థ్యవిదః పినాకినః. 77

టీక —సః = ఆయన (ఈశ్వరుఁడు), అకిఞ్చనః సన్ = దరిద్రుఁ డయ్యును, సంపదాం = ఐశ్వర్యములకు, ప్రభవః = కారణభూతుఁడు, పి...రః —పితృసద్మ - వల్లకాడు - గోచరః సన్ = ఆశ్రయముగాఁగలవాఁడు అయ్యును, త్రిలోకనాథః = మూఁడులోకములకును ప్రభువు, సః = ఆయన, భీమరూపః సన్ - భీమ = భయంకరమయిన - రూపః = స్వరూపముకలవాఁ డయ్యును, శివ ఇతి = సౌమ్యరూపుఁడు అని, ఉదీర్యతే = చెప్పఁబడుచున్నాఁడు; పినాకినః = ఈశ్వరునియొక్క, యా . దః—యాథార్థ్య = తత్త్వమును - విదః = ఎఱిఁగినవారు, న సన్తి = లేరు.

తా.—ఆయన దరిద్రుఁడయ్యును సంపద లిచ్చువాఁడు, ఇల్లు వాకిలి లేనట్లు వల్ల కాటిలో నివసించువాఁ డయినను మూఁడులోకములకును నాథుఁడు, భయంకరస్వరూపుఁ డయ్యును సౌమ్యరూపుఁ డని చెప్పఁబడుచున్నాఁడు, కావున ఆయీశ్వరుని వాస్తవస్వ రూపమును ఎఱింగినవారు లేరు అట్టి యీ లోకాతీతమహిమాస్పదునికి ఎట్లున్నను దోషము లేదు.

వ్యా — అకిఞ్చ నేతి.— స హరః - న విద్యతే కిఞ్చన ద్రవ్యం యస్య సో ఽకిఞ్చనో దరిద్రః సన్, సంపదాం, ప్రభవ త్యస్మా దితి ప్రభవః కారణం, పితృస ద్మగోచరః శ్మశానాశ్రయః సన్, త్రయాణాం లోకానాం నాథః * 'తద్ధితార్థ -' ఇత్యాది నోత్తరపదసమాసః, స దేవో, భీమరూపో భయంకరాకారః సన్, శివః సౌమ్య రూప, ఇ, త్యుదీర్యతే ఉచ్యత, అతః పినాకినో హరస్య, యథాభూతో ఽర్థో యథార్థ - స్తస్య భావో యాథార్థ్యం తత్త్వం - తస్య విదో, న సన్తి, లోకోత్తర మహిమ్నా నిర్లేపస్య యథాకథంచి దవస్థానం న దోషా యేతి భావః - ఏతేన 'అవస్తు నిర్బన్ధపరే' ఇతి పరిహృతం వేదితవ్యమ్

దేవస్య లౌకిక మలౌకికం చ ప్రసాధనం నాస్తీ త్యాశయే నాహ.—

విభూషణోద్భాసి పినద్ధభోగి వా,
గజాజినాలమ్బి దుకూలధారి వా
కపాలి వా స్యా, దథ వేన్దుశేఖరం,
న విశ్వమూర్తే రవధార్యతే వపుః 78.

టీక.—విశ్వమూర్తేః - విశ్వ = లోకమే - మూర్తేః = స్వరూపముగాఁగల వాఁడయిన (అష్టమూర్తియయిన) శివునియొక్క, వపుః దేహము, వి...సి—విభూషణ= నగలచె - ఉద్భాసి వా = వెలుఁగునది, స్యాత్ = అగును, పి . వా—పినద్ధ = కట్టుకొనఁబడిన (ధరింపఁబడిన) - భోగి వా = పాములుగల దేనియు, స్యాత్, గ. . మ్బి—గజ = ఏనుఁగుయొక్క - అజిన = తోలును - ఆలమ్బి = ధరించునది, స్యాత్, దు .రివా—దుకూల = వలిపమును - ధారి వా = ధరించునదేని, స్యాత్, కపాలి = పుఱుకకలది (బ్రహ్మకపాలము సిగదండగా ధరించునది), స్యాత్, అథవా= ఒండె, ఇన్దుశేఖరం వా - ఇన్దు = చంద్రుఁడు - శేఖరం వా = సిగదండగాఁగలదియేని, స్యాత్, న అవధార్యతే = నిశ్చయింపఁబడదు

తా —ప్రపంచస్వరూపుఁ డయిన యీపరమశివునిదేహము ఇట్టి దని నిశ్చయింప నొకరికిని అలవి గాదు,—అది నగలచేతనేనియు వెలుఁగును, పాముల నేనియు

తోల్చును, ఏనుఁగుతోలును ఉత్తరీయముగా వేసికొనును, పలిపము నేని ధరించును; సిగయందు బ్రహ్మకపాలము నేని పెట్టుకొనును, చంద్రు నైనను పెట్టుకొనును.

వ్యా — విభూషణేతి — విశ్వం మూర్తి ర్యస్యేతి విశ్వమూర్తే రష్టమూర్తేః శివస్య, వపుః శరీరం, భూషణై రుద్భాసత ఇతి భూషణోద్భాసి, స్యాత్, పినద్ధభోగ్యాముక్తభుజఙ్గమం వా స్యాత్ * పినద్ధేతి నహ్యతే రపిపూర్వాత్ కర్మణి క్తః * 'వష్టి భాగురి రల్లోప మవాప్యో రుపసర్గయోః' ఇత్యకారలోపః, గజాజినాలమ్బి స్యాత్, అథవా, దుకూలధారి స్యాత్, కపాల మస్యాస్తీతి కపాలి బ్రహ్మశిరఃకపాల శేఖరం వా స్యాత్, ఇన్దుశేఖరం వా స్యాత్, నావధార్యతే న నిర్ధార్యతే, సర్వం సంభవతీ త్యర్థః. ఏతేన 'త్వ మేవ తావత్' ఇతి శ్లోకోక్తం ప్రత్యుక్త మితి జ్ఞేయమ్.

'అయుక్తరూపం కి మతఃపరం వద' ఇతి శ్లోకోక్తం ప్రత్యాహ —

తదఙ్గసంసర్గ మవాప్య కల్పతే
ధ్రువం చితాభస్మరజో విశుద్ధయే,
తథా హి నృత్యాభినయక్రియాచ్యుతం
విలిప్యతే మౌలిభి రమ్బరౌకసామ్ 79.

టీక —త.. గ్గమ్—తత్ = ఆయనయొక్క - అఙ్గ = శరీరముయొక్క - సంసర్గమ్ = కూడికను, అవాప్య = పొందినదై, చి జః—చితా = సాదలయొక్క - భస్మ = బూడిదయగు - రజః = ధూళి, విశుద్ధయే = పవిత్రీకరించుటకు, కల్పతే = ఏర్పడును, ధ్రువం = నిశ్చయము, తథా హి = (ఇది) ప్రసిద్ధముగదా, నృ . తం— నృత్య = తాండవమందు - అభినయ = అర్థమును తెలుపుచేష్టయనెడు - క్రియా = చేఁతచేత - చ్యుతం = రాలినట్టిది, (ఆసాదబూడిదధూళి), అమ్బరౌకసాం = దేవతలయొక్క, మౌళిభిః = సిగలచేత, విలిప్యతే = పూసికొనఁబడుచున్నది

తా —ఆయీశ్వరుని యొడలితాఁకుడు పొందినంతట సాదబూడిదధూళి పవిత్రీకరణసమర్థ మగును, కాననే ఆయన తాండవమాడినప్పుడు అభినయవశంబున ఆయన యొడలినుండి రాలినయాదూళిని దేవతలు సిగలయందుఁ బాల్తురు.

వ్యా —త దితి — తస్య శివ - స్యాఙ్గం తస్య సంసర్గ, మవా ప్యాసాద్య, చితాభ స్మైవ రజో, విశుద్ధయే కల్పతే - అలం పర్యాప్నోతీ త్యర్థః * అలమర్థయోగాత్ 'నమఃస్వస్తిస్వాహా -' ఇత్యాదినా చతుర్థీ, ధ్రువం శోధకత్వం ప్రమాణసిద్ధ మి త్యర్థః, ప్రమాణ మే వాహ - తథా హి - ప్రసిద్ధ మే వేత్యర్థః, నృత్యే తాణ్డవే - యోఽభినయోఽర్థవ్యఞ్జకచేష్టావిశేషః - స ఏవ క్రియా - తయా నిమిత్తేన -

చ్యుతం పతితం - చితాభస్మరజ ఇతి శేషః, అమ్బరౌకసాం దేవానాం, మౌలిభి, ర్ధ్రియతే, అశుద్ధం చేత్ కథ మిన్ద్రాదిభి ర్ధ్రియే తే త్యర్థాపత్తి రనుమానం వా ప్రమాణ మి త్యర్థః.

య దుక్తం 'దిగమ్బరత్వేన నివేదితం వసు' 'ఇయం చ తే ఽన్యా పురతో విడమ్బనా' ఇ త్యాది చ, త త్రోత్తర మాహ.—

అసంపద స్తస్య వృషేణ గచ్ఛతః
ప్రభిన్నదిగ్వారణవాహనో వృషా
కరోతి పాదా వుపగమ్య మౌలినా
వినిద్ర మన్దార రజోఽరుణాఙ్గులీ 80.

టీక.—ప్ర...నః—ప్రభిన్న=మదము స్రవించుచున్న - దిగ్వారణ = దిగ్గజము (ఐరావతము) - వాహనః = వాహనముగాఁ గలవాఁ డయిన, వృషా = ఇంద్రుఁడు, అసంపదః = సంపదలేనివాఁడై (దరిద్రుఁడై), వృషేణ = ఎద్దుచేత (ఎద్దు నెక్కి), గచ్ఛతః = సంచరించునట్టి, తస్య = ఈశ్వరునియొక్క, పాదౌ = చరణములను, మౌలినా = సిగతో, ఉపగమ్య = తాఁకి, వి...లీ—వినిద్ర = వికసించిన - మన్దార= కల్పవృక్ష పుష్పములయొక్క - రజః = ధూళిచేత - అరుణ = ఎఱ్ఱని - అఙ్గులీ = వ్రేళ్లుకలవానినిగా, కరోతి = చేయుచున్నాఁడు.

తా.—మదము స్రవించు నైరావతదిగ్గజము నెక్కి చరించు నైశ్వర్యవంతుఁడైన దేవేంద్రుఁడు ఎద్దు నెక్కి చరించునట్టి పేదయైన యామహేశ్వరుని పాదములకు తనసిగ సోఁక మ్రొక్కి వానివ్రేళ్లను ఆసిగలోని మందారపుష్పముల ధూళిచే నెఱుపు గావించును. ఇట్లు దిగ్గజముల నెక్కునింద్రాదులు సయితము కొలుచువానికి సంపద లేల? ఎద్దు నెక్కిన నేమి దోషము?

వ్యా.— అసంపద ఇతి — ప్రభిన్నో మదస్రావీ - దిగ్వారణో దిగ్గజో - వాహనం యస్య సః - ఐరావతే నోఢ ఇ త్యర్థః, వృషా దేవేన్ద్రో, ఽసంపదో దరిద్రస్య, వృషేణ గచ్ఛతో వృషభారూఢస్య, త స్యేశ్వరస్య, పాదౌ, మౌలినా ముకుటే నోపగమ్య - ప్రణ మ్యే త్యర్థః, వినిద్రాణాం వికసితానాం - మన్దారాణాం కల్పతరుకుసుమానాం - రజోభిః పరాగై - రరుణా అఙ్గులయో యయో స్తౌ త థోక్తౌ, కరోతి; దిగ్గజారోహిణా మిన్ద్రాదీనా మపి వన్ద్య స్యేన్దుమౌలేః కిం సంపదా, వృషారోహణే వా కో దోష? ఇ త్యర్థః.

య దుక్తమ్ 'అలక్ష్యజన్మతా' ఇతి, త త్రోత్తర మాహ.—

వివక్షతా దోష మపి చ్యుతాత్మనా
త్వ యైక మీశం ప్రతి సాధు భాషితమ్,
య మామన న్త్యాత్మభువోఽపి కారణం
కథం స లక్ష్యప్రభవో భవిష్యతి? 81.

టీక.—చ్యుతాత్మనా - చ్యుత = నష్టమయిన (చెడిన) - ఆత్మనా = స్వభావముకలవాఁడవై, దోషం = దోసఁగును, వివక్షతా అపి = చెప్పఁగోరినవాఁడ వయినను, త్వయా = నీచేత, ఈశం ప్రతి = శివునిఁగూర్చి, ఏకం = ఒక్కమాట, (పుట్టువు తెలియనివాఁడు అనునది), సాధు = చక్కఁగా, భాషితం = చెప్పఁబడినది, (ఏల యన), యం = ఏయీశ్వరుని, ఆత్మభువః అపి = బ్రహ్మకు సయితము, కారణమ్ = కారణముగా, ఆమనన్తి = పెద్దలు ఉదాహరింతురో, సః = ఆతఁడు, కథం = ఎట్లు, లక్ష్యప్రభవః - లక్ష్య = ఎఱుకవడునట్టి - ప్రభవః = కారణముగలవాఁడు, భవిష్యతి = అగును

తా.—దుష్టస్వభావుఁడవు నీవు దూషింపఁ గడంగియు ఆయీశ్వరుని గుఱించి ఒకమాటమాత్రము వాస్తవముగానే చెప్పితివి. ఏ దనఁగా ఆతని పుట్టుక తెలియరాకున్న దనుట బ్రహ్మ తనవలనతానే పుట్టినవాఁడుగదా, ఎవనిని ఆబ్రహ్మకు సయితము కారణ మనిపెద్దలు వచింతురో ఆతనికారణము ఎట్లు ఎఱుకవడును?

వ్యా.—వివక్ష తేతి —చ్యుతాత్మనా నష్టస్వభావే నాత ఏవ దోషం దూషణం వివక్షతా వక్తు మిచ్ఛతా, ఽపి త్వ, యేశం ప్ర, త్యేకమ్ 'అలక్ష్యజన్మతా' ఇ త్యేత దేకమ్ - వచ ఇ త్యర్థః, సాధు భాషిత సమ్య గుక్తం, కుతః - య మీశ్వర, మాత్మభువో ఽపి బ్రహ్మణోఽపి - ని బ్రహ్మాత్మభూః సురజ్యేష్ఠః' ఇ త్యమరః, కారణ, మామన న్త్యుదాహర న్తి - విద్వాంస ఇతి శేషః * 'పా ఘ్రా ధ్మా స్థా మ్నా దాణ్-' ఇత్యాదినా మనాదేశః, స ఈశ్వరః, కథం, లక్ష్యప్రభవో లక్ష్యజన్మా, భవిష్యతి; అనాదినిధనస్య భగవతః కారణశఙ్కా కలఙ్క శ్చ నాస్త్యిష్యత ఇ త్యర్థః.

అలం వివాదేన, యథా శ్రుత స్త్వయా,
తథావిధ స్తావ దశేష మస్తు సః;
మ మాత్ర భావైకరసం మనః స్థితం;
న కామవృత్తి ర్వచనీయ మీక్షతే. 82

టీక.—వివాదేన అలం = వివాదము వలదు, త్వయా సః యథా శ్రుతః = నీచేత ఆయీశ్వరుఁడు ఎట్టివాఁడుగా వినఁబడినాఁడో, అశేషం = సంపూర్ణముగా,

తధావిధః తావత్ = అట్టివాఁడే, అస్తు = అగుఁగాక, మమ మనః = నాచిత్తము, అత్ర = ఈవిషయములో, భా . సం—భావ = శృంగారము - ఏక=ముఖ్యమయిన - రసం = భోగ్యముగాఁగలదై, స్థితం = ఉన్నది, కామవృత్తిః - కామ = స్వేచ్ఛ ప్రకారము - వృత్తిః = నడవడికలవాఁడు, వచనీయం = నిందను, న ఈక్షతే = తలంపఁడు

తా.—పోనీ, నీతోనాకు వాద మేల? నీవు ఎట్టివాఁ డని వింటివో ఈశ్వరుఁడు కేవలము అట్టివాఁడే అగుఁగాక, నామనస్సు శృంగారాస్వాదనాసక్త మయి ఆయన యందు లగ్న మయి యున్నది, కావున నన్నాక్షేపించుటవలన ప్రయోజనము లేదు, ఏలన స్వేచ్ఛచె సంచరించువారు నిందను లక్ష్యపెట్టరు.

వ్యా.—అల మితి— అథవా, వివాదేన కలహేం, నాలం, త్వయా, యథా యేన ప్రకారేణ, స ఈశ్వరః, శ్రుతోఽ, శేషం కార్త్స్న్యేన, తథావిధ స్తావత్ తత్ప్రకార ఏ వాస్తు, మమ మన, స్వ త్రేశ్వరే, భావః శృఙ్గార - ఏకోఽద్వితీయో రస ఆస్వాదోఽ్య - యస్య త త్తథా, స్థితం, తథా హి - కామవృత్తిః స్వేచ్ఛావ్యవహారీ, వచనీయ మస్థానసఙ్గాపవాదం, నేక్షతే న విచారయతి - న హి స్వేచ్ఛాసంచారిణో లోకాపవాదా ద్బిభ్య తీతి భావః

నివార్యతా మాలి, కి మ ప్యయం వటుః
పున ర్వివక్షుః స్ఫురితో త్తరాధరః,
న కేవలం యో మహతోఽ పభాష తే
శృణోతి తస్మా దపి య స్స పాపభాక్ 83

టీక.—హే ఆళి=ఓసిచెలీ, స్ఫు ..రః—స్ఫురిత = కదలికచేత - ఉత్తర= అధికమయిన - (అధికముగా కదలుచున్న) - అధరః = పెదవులుగలవాఁడు, అయం వటుః = ఈ బ్రహ్మచారి, పునః = వెండియు, కి మపి = ఏమో, వివక్షుః = చెప్పఁగోరి యున్నాఁడు, నివార్యతాం=మాన్పింపుము, (ఏల యనఁగా), యః=ఎవఁడు, మహతః= పెద్దలను, అపభాషతే=నిందించుచో, న కేవలం సః=వాఁడు మాత్రమే గాక, (మఱి), తస్మాత్ యః శృణోతి=వానివలన ఎవఁడు వినునో, సః అపి=వాఁడును, పాప భాక్= పాపము పొందువాఁడు, భవతి = అగును.

తా.—చెలీ, ఈబ్రహ్మచారి పెదవులు మిక్కిలి కదలించుచున్నాఁడు; కనుక, ఇతఁకను ఏమో మరల చెప్పఁబోవుచున్నాఁడు. ఇతనిమాటలు మాన్పుము ఏల యనఁగా పెద్దలను నిందించువారికి మాత్రమే కాక వారివలన ఆనిందను వినువారికి సయితము పాపము తగులును.

వ్యా —నివార్యతా మితి.— హే ఆలి సఖి - ని 'ఆళిః సఖీ వయస్యా చ' ఇ త్యమరః, స్ఫురితోత్తరాధరః స్ఫురణభూయిష్ఠోష్ఠో, ఽయం, వటు ర్మాణవకః, పునః కి మపి, వివక్షు ర్వక్తు మిచ్ఛుః * బ్రువః సన్నన్తా దప్రత్యయః, నివార్యతాం, తర్హి - వక్తు మేవ కథం న దదా సీ త్యాహ - తథా హి-యో మహతః పూజ్యా, నప భాషతేఽపవదతి, న కేవలం స పాపభాగ్ భవతి, కిం తు, తస్మా దపభాషమాణాత్ పురుషా ద్యః శృణోతి ; సోఽపి పాపభాగ్ భవ తీతి శేషః, అత్ర స్మృతిః -

'గురోః ప్రా ప్తః పరీవాదో న శ్రోతవ్యః కథంచన,
కర్ణౌ తత్ర పిధాతవ్యౌ, గన్తవ్యం వా తతోఽన్యతః.' ఇతి

సంప్రతి గన్తవ్యపక్ష మాశ్రయతే.—

ఇతో గమి ష్యా మ్యథ వేతి వాదినీ
చచాల బాలా స్తనభిన్నవల్కలా,
స్వరూప మాస్థాయ చ తాం కృతస్మితః
సమాలలమ్బే వృష-రాజ కేతనః 84.

టీక —అథవా = ఒండె, ఇతః గమిష్యామి = ఇటనుండిపోయెదను, ఇతి వాదినీ = అని పలుకుచు, స్త - లా - స్తన = కుచములనుండి - భిన్న = జాఱిన - వల్కలా = నారచీరకలదై, బాలా = పార్వతి, చచాల = తరలెను. వృష రాజ కేతన శ్చ = ఎద్దు దొర టెక్కెముగలవాఁడును (వృషభధ్వజుఁడును = శివుఁడును), స్వరూపమ్ = తనరూపమును (వా స్తవమయిన శివరూపమును), ఆస్థాయ = పొంది, కృతస్మితః = చేయఁబడిన చిఱునవ్వుకలవాఁడై, తాం = పార్వతీదేవిని, సమాలలమ్బే = చేపట్టెను.

తా —'పోనీ నేనే ఇటనుండి అవలికి పోయెదను' అని పలుకుచు పార్వతీదేవి వడిగా లేచి, కుచములమీఁది నారచీర జాఱుచుండ, అటనుండి తరలెను. అంతట పరమేశ్వరుఁడును తనవాస్తవ స్వరూపమును ధరించి చిఱునవ్వు నవ్వుచు ఆమెను చేపట్టెను

వ్యా.— ఇత ఇతి.— అథ, వేతోఽన్యత్ర, గమిష్యా మీతి, వాదినీ వద న్తీ, స్తనాభ్యాం భిన్నవల్కలా రయవశాత్ కుచస్ర స్త చీరా, బాలా పార్వతీ, చచాల; వృషరాజకేతనో వృషభధ్వజ శ్చ, స్వరూప మాస్థాయ నిజరూప మాశ్రిత్య, కృతస్మితః సన్, తాం పార్వతీం, సమాలలమ్బే జగ్రాహ.

తం వీక్ష్య వేపథుమతీ సరసాఙ్గయష్టి
ర్నిక్షేపణాయ పద ముద్ధృత ముద్వహన్తీ,
మార్గాచలవ్యతికరాకులి తేవ సిన్ధుః
శైలాధిరాజతనయా న యయౌ న తస్థౌ. 85

టీక.—తం వీక్ష్య = ఆయనను చూచి, వేపథుమతీ = కంపముకలదై, స... ష్టిః—సరస=చెమరుగూరిన - అఙ్గయష్టిః=చేతికఱ్ఱవంటి - దేహముకలదై, నిక్షేపణాయ= (ముందు) ఉంచుటకు, ఉద్ధృతం = ఎత్తఁబడిన, పదం = చరణమును, ఉద్వహన్తీ=ఎత్తియున్నదై, శైలాధిరాజతనయా = పార్వతి, మా...తా - మార్గ = దారిలో - అచల= కొండయొక్క - వ్యతికర = అడ్డంకిచేత - ఆకులితా = తిరుగుడువడిన, సిన్ధు రివ = ఏటి వలె, న యయౌ = పో దాయెను, న తస్థౌ = నిలువ దాయెను.

తా.—ఆయనను జూచి సన్నని యొడలెల్ల చెమర్పఁగా, ముం దిడుటకు ఎత్తిన యడుగును అట్లే ఎత్తియే యుంచుకొన్నదై, పార్వతీదేవి - దారిలో కొండ యడ్డపడఁగా కలగుండువడినయేటివలె - ముందటికి పోవనుం బోక నిలువను నిలువక లజ్జచేత ఏమియుం దోఁపక యుండెను.

వ్యా.— త మితి —. తం దేవం, వీక్ష్య, వేపథుమతీ కమ్పవతీ, సరసాఙ్గయష్టిః స్విన్నగాత్రీ, మహాదేవదర్శనేన దేవ్యాః సాత్త్వికభావోదయ ఉక్తః, నిక్షేపణా యాన్యత్ర విన్యాసా, యోద్ధృత ముత్క్షిప్తం, పద మఙ్ఘ్రి, ముద్వహన్తీ, శైలాధిరాజ తనయా పార్వతీ, మార్గేఽచల స్తస్య - వ్యతికరేణ సమాహత్యా - అవరోధనే నేతి యావత్ - ఆకులితా సంభ్రమితా, సిన్ధు ర్న, దీవ - ని. 'దేశే నదవిశేషేఽబ్ధౌ సిన్ధు ర్నా సరితి స్త్రియామ్' ఇ త్యమరః, న యయౌ న తస్థౌ - లజ్జ యేతి భావః.

వసన్తతిలకావృత్త మేతత్.

'అద్య ప్రభృ త్యవనతాఙ్గి, త వాస్మి దాసః
క్రీత స్తపోభి' రితి వాదిని చన్ద్రమౌళౌ,
అహ్నాయ సా నియమజం క్లమ ముత్ససర్జ
క్లేశః ఫలేన హి పున ర్నవతాం విధత్తే. 86

టీక.—చన్ద్రమౌళౌ = శివుఁడు, (హే) అవనతాఙ్గి = (ఓ) వంగినదేహము గలదానా (పార్వతీ), అద్యప్రభృతి= నేఁడుమొదలుగా, తవ తపోభిః=నీవ్రతములచేత, క్రీతః = విలువఁబడినట్టి, దాసః = దాసుఁడను, అస్మి = అయితిని, ఇతి వాదిని = అని పలుకుచుండఁగా, సా దేవీ=ఆ పార్వతీదేవి, నియమజం=తపస్సువలన కలిగిన, క్లమం = ·

క్లేశమును, అహ్నాయ = వెంట నే, ఉత్ససర్జ = వదలెను; తథాహి—అట్లేగదా, క్లేశః = శ్రమ, ఫలేన = ఫలప్రాప్తిచేత, పున ర్నవతాం = వెండియు క్రొత్తదనమును (క్లేశము లేమిని), విధత్తే = తాల్చును.

టీక.—అ న్నమ్— అతర్కిత = అవిచారితముగానే - ఉపపన్నం = సమకూడినట్టిది (తలఁపని తలంపుగా సంభవించినట్టిది), వః = మీయొక్క, దర్శనమ్ = అగపడుట (రాక), అపమేఘోదయం= మొగిలు పొడముట లేనట్టి, వర్షం = వానగాను, అదృష్ట కుసుమం = చూడఁబడిన పూవుగలది గాని (పూవు లేకయే ఫలించిన) ఫలం=పండుగాను, మే = నాకు, ప్రతిభాతి = తోఁచుచున్నది.

తా.—పూర్వసూచన యేమియు లేకయే తమరు ఇట్లు దర్శన మనుగ్రహించుట, మేఘము పొడమకయే వాన గురిసినట్లును, పూవు లేకయే ఫలము కలిగినట్లును, అతిదుర్లభ లాభమై యున్నది.

వ్యా.— అ పేతి.— అతర్కితోపపన్న మవిచారిత మేవోపగతం - అత్యన్తా

సంభావిత మి త్యర్థః, వో యుష్మాకం, దర్శన, మపమేఘోదయం వర్ష మనభ్రా వృష్టిః, స్తథాఽదృష్టం కుసుమం యస్య త త్త థోక్తం ఫలం చ, త స్తే ప్రతిభాతి అతిదుర్లభలాభః సంవృత్త ఇ త్యర్థః

అత్ర మేఘోదయ కుసుమ రూప కారణయో రభావేఽపి వర్ష ఫల రూప కార్యయో రుదయాభిధానా ద్విభావనా, మునిదర్శనస్య విశిష్టవృత్తిత్వేన చ రూపణా ద్రూపకాలంకార శ్చే త్యుభయోః సంసృష్టిః.

మూఢం బుద్ధ మివాత్మానం, హైమీభూత మి వాయసం,
భూమే ర్దివ మి వారూఢం, మన్యే భవదనుగ్రహాత్. 55

టీక.—భ...త్—భవత్ = మీయొక్క - అనుగ్రహాత్ = ప్రసాదముచేత, ఆత్మానం = నన్ను, బుద్ధం = జ్ఞానియయిన, మూఢ మివ= బుద్ధిహీనునిఁగాను, హైమీభూతమ్ = బంగారమయిన, ఆయసం = ఇనుపవస్తువునుగాను, భూమేః = భూలోకమునుండి, దివం = స్వర్గమునకు, ఆరూఢమ్ = ఎక్కినవానినిఁగాను, మన్యే = తలఁచుకొనుచున్నాను.

తా.—మూఢుఁడు జ్ఞానిగా మాఱిన ట్లో, ఇనుపవస్తువు బంగారముగా మాఱిన ట్లో, భూమినుండి స్వర్గమున కెక్కిన ట్లో, అట్లు మీయనుగ్రహమున నేను అత్యంతోత్కర్షను పొందినవాఁడ నయితి నని తలంచుకొనుచున్నాను.

వ్యా.— మూఢ మితి —భవదనుగ్రహాత్, దాత్మానం మాం, మూఢం బుద్ధిం వినా కృతం - బుద్ధ మివ మూఢో భూత్వా యో బుద్ధవాం స్త మివ * కర్తరి క్తః, ఆయస మయోవికారం - హైమీభూతమ్ - ఆయసత్వం విహాయ సౌవర్ణత్వం ప్రాప్త మి వే త్యర్థః, భూమే ర్భూలోకా ద్దివం స్వర్గం, మారూఢ మివ మన్యే, జ్ఞాన రూప స్థానా స్యదద్య మే పర ముత్కృష్య స్త ఇతి భావః

అద్యప్రభృతి భూతానా మధిగమ్యోఽస్మి శుద్ధయే,
య దధ్యాసిత మర్హద్భి స్త ద్ధి తీర్థం ప్రచక్షతే. 56

టీక.—అద్య ప్రభృతి=ఇది మొదలుగా, భూతానాం = ప్రాణులకు, శుద్ధయే = పవిత్రతకొఱకు, అధిగమ్యః = పొందవలసినవాఁడను, అస్మి = అగుదును. హి = ఏలయన, యత్ = ఏది, అర్హద్భిః = సాధువులచేత, అధ్యాసితం = అధివసింపఁబడినదో, తత్ = దానిని, తీర్థం = (పుణ్య) తీర్థ మని, ప్రచక్షతే = చెప్పుదురు.

తా.—మీరు మెట్టినందువలన ఇదిమొదలుగా నేను పవిత్రత కోరువారికి తీర్థభూతుఁడ నయితిని ; ఏల యనఁగా, దేనిని సాధువులు అధ్యాసింతురో దానిని పెద్దలు తీర్థ మని చెప్పుదురు.

వ్యా.— అ ద్యేతి.— అద్య ప్రభృ తీత ఆరభ్య, భూతానాం ప్రాణినాం, శుద్ధయేఽధిగమ్యోఽస్మి - శుద్ధ్యర్థినాం తీర్థభూతోఽస్మీ త్యర్థః - భవదాగమనా దితి శేషః, హి యస్మాత్, య, దర్హద్భిః సద్భి, రధ్యాసిత మధిష్ఠితం - జుష్ట మితి యావత్, త త్తీర్థం ప్రచక్షతే - ని. 'నిపానాగమయో స్తీర్థ మృషిజుష్టజలే గురౌ' ఇ త్యమరః

అవైమి పూత మాత్మానం ద్వయే నైవ ద్విజోత్తమాః
మూర్ధ్ని గఙ్గాప్రపాతేన ధౌతపాదామ్భసా చ వః. 57

టీక —(హే) ద్విజోత్తమాః = ఓబ్రాహ్మణశ్రేష్ఠులారా, ఆత్మానం = నన్ను, ద్వయేన ఏవ = రెంటిచేత నే, పూతం = పవిత్రునిఁగా, అవైమి=తలంచుచున్నాను, (ఏరెంటిచేత ననఁగా), మూర్ధ్ని = శిరస్సున, గ న—గఙ్గా = మిన్నేటియొక్క - ప్రపాతేన = పాటుచేతను, వః = మీయొక్క, ధా •సాచ—ధౌత = కడుగఁబడిన - పాద = చరణములయొక్క - అమ్భసా చ = నీటిచేతను

తా —ఓబ్రాహ్మణోత్తములారా, నేను రెండింటిచెత పవిత్రుఁ యితి నని తలంచుచున్నాను. ఆరెండు నే వనఁగా, మీపాదోదకము గంగాజలమును నాశిరమున పడుట — పాదోదకము గంగాంబుతుల్యముగా పావన మని భావము.

వ్యా — అవై మితి — హే ద్విజోత్తమాః, ఆత్మానం మాం, ద్వయే నైవ, పూతం శుద్ధ, మవై మ్యవగచ్ఛామి, కేన ద్వయేన, మూర్ధ్ని, గఙ్గాప్రపాతేన మన్దాకినీపాతేన, వో యుష్మాకం, ధౌతయోః క్షాలితయోః - పాదయో - రమ్భసా చ - గఙ్గాజలవత్ పాదామ్భసః పావనత్వ మి త్యౌపమ్యం గమ్యతే, త చ్చ 'ప్రస్తుతాప్రస్తుతయోః' ఇతి దీపకాలంకారః, 'ప్రేయః ప్రియతరాఖ్యానమ్' ఇతి లక్షణా త్ప్రేయోఽలంకార ఇతి కేచిత్.

జఙ్గమం ప్రైష్యభావే వః స్థావరం చరణాఙ్కితం
విభక్తానుగ్రహం మన్యే ద్విరూప మపి మే వపుః. 58

టీక —(ఓ మునులారా), ద్విరూపం = రెండురూపములుగలదగు, మే వపుః = నాదేహమును, వి ..హం—విభక్త = వేఱువేఱుగాఁ జేయఁబడిన - అనుగ్రహం =

ప్రసాదముకలదానినిగా, మన్యే = తలంచుచున్నాను; (ఎట్లనఁగా), జఙ్గమం (వపుః)= సంచరించునదైన నాదేహము, వః = మీకు ప్రేష్యభావేన = భృత్యత్వములో నున్నది, స్థావరం (వపుః) = శైలరూప మయినదేహము, చ ..మ్— చరణ = మీపాదముల చేత - ఆఙ్కితమ్ = గుర్తింపఁబడినది

తా — పనిగొనుటయు శిరమున పాదముంచుటయు నే దాసజనునిమీఁద మహానుగ్రహము గావున, ఆ మీయనుగ్రహము నా రెండురూపములయందు విభజింపఁబడిన దని తలంచుచున్నాను , విభాగ మె ట్లన, సంచరించునదైన నాదేహమును పనిగొనుటయు, శైలరూపమయిన నాదేహమున (శిరమున) పాదము నుంచుటయు.

వ్యా.— జఙ్గమ మితి.— హే మునయః, ద్విరూపం జఙ్గమస్థావరాత్మకత్వాత్ ద్విప్రకారక, మపి మే వపుః, విభక్తానుగ్రహం విభజ్య కృతప్రసాదం, మన్యే, కుతః జఙ్గమం వపు, ర్వో యుష్మాకం, ప్రేష్యభావే కైఙ్కర్యే - స్థిత మితి శేషః * ప్రాదూహోఢోఢ్యేషైష్యేషు వృద్ధి ర్వక్తవ్యా' ఇతి వృద్ధిః - ని. 'నియోజ్య కిఙ్కర ప్రైష్య భుజిష్య పరిచారకాః' ఇ త్యమరః, స్థావరం వపు, శ్చరణాఙ్కితమ్ - అయ మేవ హి మహా ననుగ్రహో దాసజనస్య యత్ కర్మసు నియోజనం మూర్ధని పాదన్యాస శ్చేతి తాత్పర్యార్థః

భవత్సంభావనోత్థాయ పరితోషాయ మూర్ఛతే
అపి వ్యాప్తదిగన్తాని నాఙ్గాని ప్రభవన్తి మే. 59

టీక.— వ్యా. .పి — వ్యాప్త = ఆక్రమింపఁబడిన - దిక్ = దిశలయొక్క - అన్తాని అపి= తుదలుగలవి అయినను, మే అఙ్గాని= నా యవయవములు, భ...య— భవత్ = మీయొక్క - సంభావన = అనుగ్రహమువలన - ఉత్థాయ= నెగడినదై, మూర్ఛతే = వ్యాపించుచున్న, పరితోషాయ = సంతోషమునకు, న ప్రభవన్తి = చాలకున్నవి.

తా.— నా యవయవములు దిక్కుల తుదలవఱకును పర్విననైనను మీయీ యనుగ్రహమువలన జనించి వ్యాపించుచున్న నాసంతోషమును ఇముడ్చుకొనుటకు చాలక యున్నవి

వ్యా — భవ దితి — వ్యాప్తా దిగన్తా యై స్తాని వ్యాప్తదిగన్తాని - మహాన్త్యపీ త్యర్థః, మే మ, మాఙ్గాని, భవత్సంభావనోత్థాయ యుష్మదనుగ్రహజన్యాయ, మూర్ఛతే వ్యాప్నువతే, పరితోషాయ, న ప్రభవన్తి న పర్యాప్నువన్తి * అలమర్థయోగాచ్చతుర్థీ * యథా మహా న్త్వపి మస్త్రాత్రేషు న మాతి తథా మే హర్షో వర్ధత ఇత్యర్థః.

న కేవలం దరీసంస్థం భాస్వతాం దర్శనేన వః
అన్తర్గత మపాస్తం మే రజసోఽపి పరం తమః. 60

టీక.—భాస్వతాం = తేజస్సుకలవారలగు (సూర్యులగు-అగ్నియు), వః = మీ యొక్క, దర్శనేన = చూపుచేత, దరీసంస్థం = గుహాలలోనున్నట్టి, తమః కేవలం న అపాస్తం = చీఁకటి మాత్రము పోఁగొట్టఁబడుటయే గాక, మే = నాయొక్క, అన్తర్గతమ్-అన్తః = మనస్సును - గతం = పొందియున్నయట్టిది, రజసః = రజోగుణముకంటె, పరం = అవలిదైన, తమః అపి = అజ్ఞానము సయితము, అపాస్తమ్ = పోఁగొట్టఁబడినది.

తా.— తేజస్సుగలవారలు (సూర్యులు) మీరు గావించిన యీదర్శనముచేత నాగుహాలలో అంధకారరూపమున నున్నతమస్సుమాత్రమే గాక నామనస్సులో అజ్ఞానరూపమున నున్నతమస్సుసయితము పోఁగొట్టఁబడినది. మఱి రజోగుణముమాట చెప్ప నేల!

వ్యా — నేతి — భాస్వతాం తేజస్వినాం వివస్వతాం చ, వో యుష్మాకం దర్శనేన, కేవలం దరీసంస్థం గుహాగతం, తమో ధ్వాన్తరూప మేవ, నాపాస్తమ్, కిం తు మే, ఽన్తర్గత మన్తరాత్మగతం, రజసో రజోగుణాత్, పర మనన్తరం, తమోఽజ్ఞానరూప మప్యపాస్తమ్ - రజ స్తు పాదన్యాసై రే వాపాస్త మితి భావః ప్రసిద్ధై ర్భాస్వద్భి ర్బాహ్యం తమోఽపాస్యత - ఏభి స్త్వాన్తర మ పీతి వ్యతిరేకో వ్యజ్యతే

కర్తవ్యం వో న పశ్యామి, స్యా చ్చేత్ కిం నోపపద్యతే,
మన్యే మత్పావనా యైవ ప్రస్థానం భవతా మిహ 61

టీక — కర్తవ్యం = చేయవలసినపనిని, వః = మీకు, న పశ్యామి = చూడను, స్యాత్ చేత్ = ఉండు నేని, కిం = ఏది, న ఉపపద్యతే = సిద్ధింపదు. మ...వ— మత్ = నన్ను - పావనా యైవ = పవిత్రీకరించుటకొఱకే, ఇహ = ఇటకు, భవతాం = మీ యొక్క - ప్రస్థానమ్ = పయనము

తా —మీరు నిస్పృహులరు కావున మీకుఁ గావలసినపని యేదియు నా కగపడదు. అట్టిదే యుండునెడల మీకు అది సులభమే. కావున మీరు మీకార్యమును దేని నేని ఉద్దేశించి వచ్చినవారుగారు, నన్ను పవిత్రునిఁ జేయుటకే వచ్చితి రని తలంచుచున్నాను.

వ్యా — కర్తవ్య మితి.— కర్తవ్యం కార్యం, వో యుష్మాకం, న పశ్యామి - నిస్స్పృహత్వా దితి భావః, అథ, స్యా చ్చే ద్విద్యేత యది, కిం నోపపద్యతే కిం నామ న సంభవతి - సర్వం సులభ మే వే త్యర్థః, అథవా కి మత్ర ప్రయోజనచిన్త యే

త్యాహ - మత్పావనాయ మచ్ఛోభనా, య్యైవ భవతా, మిహ విషయే ప్రస్థానమ్ - ఇమం దేశ ముద్ది శ్యేదం ప్రయాణ మి త్యర్థః, మన్యే తర్కయామి

తథాఽపి తావత్ కస్మింశ్చి దాజ్ఞాం మే దాతు మర్హథ,
వినియోగప్రసాదా హి కింకరాః ప్రభవిష్ణుషు. 62

టీక —తథా అపి = అటు లయినను, కస్మింశ్చిత్ =ఏదేనొకపనినిగూర్చి, ఆజ్ఞాం = ఆనతిని, మే = నాకు, దాతుమ్ = ఇచ్చుటకు, అర్హథ = తగుదురు, హి = ఏలయనఁగా, కింకరాః = భృత్యులు, ప్రభవిష్ణుషు = దొరలయెడల, వి...దాః —వినియోగ = పనిపెట్టుటయే - ప్రసాదాః = అనుగ్రహముగాఁ గలవారు

తా —మీరు నిస్పృహులరు అయినను, నాకు ఏదే నొక పనిచేయ నాజ్ఞ యిడుదురుగాక యని వేఁడుచున్నాను , ఏల యన ప్రభువులు కింకరులను పనిగొనుటయే గదా అనుగ్రహించుట.

వ్యా —తథా పీతి.— తథాఽపి భవతాం నిస్స్పృహత్వేఽపి, కస్మింశ్చిత్ - కర్మణీతి శేషః, ఆజ్ఞా మిదం కుర్వి త్యాదేశం, తావ దిదానీం, మే మహ్యం, దాతు, మర్హథ - మదనుగ్రహబుద్ధ్యేతి భావః, హి యస్మాత్, కింకరా భృత్యాః, ప్రభవన్తీతి ప్రభవిష్ణవః-తేషు ప్రభవిష్ణుషు ప్రభుషు విషయే *'భువ శ్చ' ఇ తీష్ణు చ్ప్రత్యయః, విశేషేణ నియోగో వినియోగః ప్రేషణ మేవ ప్రసాదోఽనుగ్రహో యేషాం తే తథోక్తాః - అన్యథా స్వస్వామిభావో నిష్ఫల ఇతి భావః.

ఏతే వయ, మమీ దారాః, క న్యేయం కులజీవితమ్,
బ్రూత యే నాత్ర వః కార్య, మనాస్థా బాహ్యవస్తుషు 63

టీక.—ఏతే వయమ్=ఈ నేనును, అమీ దారాః=ఈ నాభార్యయు, కుల జీవితమ్ ఇయం కన్యా = (మా) వంశమునకు ప్రాణమయిన యీకన్నియు, అత్ర = ఈ మాలో, యేన = ఎవరిచేత, వః = మీకు, కార్యం = ప్రయోజనముకలదో, వారిని బ్రూత=చెప్పుఁడు, బాహ్య వస్తుషు = బయటి వస్తువులయందు, అనాస్థా = (నాకు) ఆస్థ లేదు.

తా. —పెక్కుమాట లేల! నేనును నాభార్యయు మాకులమునకు ప్రాణప్రియయగు నీకన్యయుం గలము , ఇందు మీ కెవరివలన పని గలదో చెప్పుఁడు వారి నైనను మీ కిచ్చివై చెదను. మఱి బంగారము రత్నములు లోనగు బయటివస్తువులలో ఏమి కావలసియున్నను ఇచ్చెద నని వేఱే చెప్పవలయునా!

వ్యా.—ఏత ఇతి —కిం బహునా, ఏతే వయ, మమీ దారా, ఇయం, కులస్య-జీవితం ప్రాణభూతా - పరమప్రేమాస్పద మిత్యర్థః, కన్యా, అత్రైషాం మధ్యే, యేన జనేన, వః, కార్యం ప్రయోజనం, బ్రూత - త మితి శేషః - యేన సోఽపి దీయత ఇతి భావః, రత్నహిరణ్యాదికం తు న మే గణ్య మి త్యాహ - బాహ్యవస్తుషు కనక రత్నాది, ష్వనాస్థాఽనాదరః * ప్రసజ్యప్రతిషేధేఽపి నఞ్సమాస ఇష్యతే - అదేయం న కిఞ్చి ద స్తీ తి భావః.

ఇత్యూచివాం స్త మేవార్థం గుహాముఖవిసర్పిణా
ద్వి రివ ప్రతిశబ్దేన వ్యాజహార హిమాలయః. 64

టీక.—ఇతి = ఇట్లని, ఊచివాన్ = పలికినవాఁడై, హిమాలయః = హిమవంతుఁడు, గు...ణా —గహా = గుహలయొక్క - ముఖ = బిలములయందు - విసర్పిణా = వ్యాపించుచున్న, ప్రతిశబ్దేన = ప్రతిధ్వనిచేత, తమ్ అర్థమ్ ఏవ = ఆ విషయమునే ద్విః = రెండుమాఱులు, వ్యాజహార ఇవ = పలికెనో యనునట్లుండెను

తా —ఇట్లని పలికినవాఁడై హిమవంతుఁడు గుహలయొక్క బిలములలో వ్యాపించిన ప్రతి ధ్వనిరూపమున ఆమాటనే మరల చెప్పినవాఁ డాయెను.—మనోనిశ్చయముతో పలికిన యామాట స్ఫుటముగా గుహలలో ప్రతిధ్వనించిన దనియు, ఆప్రతిధ్వని నిస్సందేహార్థము మరల చెప్పుటయో యనునట్లుండె ననియు భా

వ్యా —ఇ తీతి.—ఇత్యూచివా నుక్తవాన్ * వచేః క్వసుప్రత్యయః, హిమాలయో హిమవాన్, గుహానాం - ముఖేషు వివరేషు - విసర్ప తీతి తథోక్తేన, ప్రతిశబ్దేన, త మేవ పూర్వోక్త మే, వార్థం, ద్వి ర్ద్వివారమ్ * 'ద్విత్రిచతుర్భ్యః సుచ్' ఇతి సుచ్ప్రత్యయః, వ్యాజహార బభాషే ఇవ.

అ థాఙ్గిరస మగ్రణ్య ముదాహరణవస్తుషు
ఋషయో నోదయామాసుః, ప్రత్యువాచ స భూధరమ్. 65

టీక.—అథ = అనంతరము, ఋషయః = ఆమునీశ్వరులు, ఉ...షు—ఉదాహరణ = కథాప్రసంగములనెడి - వస్తుషు = విషయములయందు, అగ్రణ్యమ్ = మొనగాఁడయిన, అఙ్గిరసం = అంగిరసుని, నోదయామాసుః = ప్రేరించిరి, సః = ఆయన, భూధరం = హిమవంతునికి, ప్రత్యువాచ = బదులుపల్కెను

తా —. అంతట ఆమునులు కథాప్రసంగములయందు నేర్పరి యగువానిని అంగిరసుని హిమవంతునిమాటకు ఉత్తరము చెప్పుమని హెచ్చరించిరి ఆయన యిట్లు ఉత్తరము వచించెను.

వ్యా. — అథేతి. — అథానన్తరం, మృషయః, ఉదాహరణాని కథాప్రసఙ్గా-స్త ఏవ వస్తూ న్యర్థా - స్తే, ష్వగ్రం నయ తీ త్యగ్రణీ స్త - మగ్రణ్యం ప్రగల్భమ్ * 'సత్సూద్విష -' ఇ త్యాదినా క్విప్. * 'అగ్రగ్రామాభ్యాం నయతే రితి వక్తవ్యమ్' ఇతి ణత్వమ్ - అఙ్గిరసం నామ షిఞం, చోదయామాసుః ప్రతివక్తుం ప్రేరయామాసుః, సోఽఙ్గిరా, భూధరం హిమవన్తం, ప్రత్యువాచ

ఉపపన్న మిదం సర్వ, మతః పర మపి త్వయి,
మనసః శిఖరాణాం చ సదృశీ తే సమున్నతిః 66

టీక — ఇదం = నీవు చెప్పిన యీవిషయము, సర్వమ్=సమస్తమును, అతః పరమ్ అపి = ఇంతకన్న ఎక్కువ సయితము, త్వయి = నీయందు, ఉపపన్నం = యుక్తమే, తే = నీయొక్క, మనసః = చిత్తమునకును, శిఖరాణాం చ = శృంగములకును, సమున్నతిః = పొడవు, సదృశీ = సమానమైనది

తా — నీవు 'మాలో ఎవరినేని ఇచ్ఛవైచెదన' ని చెప్పినదంతయు నీయందు సిద్ధమే, నీవు ఇంత కెక్కువసయితము చేయఁగలవాఁడవే నీశృంగములు ఎట్లు అత్యంతోన్నతములుగా నున్నవో అట్లే నీమనస్సుకూడ అత్యంతోన్నతమయి యున్నది

వ్యా. — ఉపపన్న మితి — ఇదమ్ 'ఏతే వయ మమీ దారాః' ఇ త్యాద్యుక్తం, సర్వ, మతః పర మతోఽధిక, మపి, త్వ, య్యుపపన్నం యుజ్యతే, తథా హి, తే మనసః శిఖరాణాం చ సమున్నతిః సదృశీ-శిఖరా ణీవ మనో మహోన్నత మి త్యర్థః-కిం నామ దుష్కర మున్నతచిత్తా నా మితి భావః

ప్రస్తుతాప్రస్తుతయో ర్మనఃశిఖరయో రౌపమ్యస్య గమ్యత్వా ద్దీపకాలంకారః.

స్థానే త్వాం స్థావరాత్మానం విష్ణు మాహు, స్తథా హి తే
చరాచరాణాం భూతానాం కుక్షి రాధారతాం గతః 67

టీక. — త్వాం = నిన్ను, స్థా .నం — స్థావర = కదలని - ఆత్మానం = స్వరూపముగల, విష్ణుం = హరినిగా, మనీషిణః = విద్వాంసులు, ఆహుః = చెప్పుదురు; స్థానే=(అది) యుక్తమే, తథాహి = అట్లే, తే కుక్షిః=నీ కడుపు; చ...ణాం — చర= జంగమములును - అచరాణాం = స్థావరములును అగు, భూతానామ్=(పృథివ్యాది)భూతములకు, ఆధారతాం = తావల మగుటను, గతః = పొందియున్నది.

తా. — పెద్దలు నిన్ను స్థావరరూపుఁడయిన విష్ణుమూర్తి వనిచెప్పుదురు, అందుల కనుగుణముగానే నీకడుపులోను (విష్ణుమూర్తి కడుపులోనుంబోలె) జంగమరూపములు స్థావరరూపములును అగు పంచభూతములు నెలకొనియున్నవి.

వ్యా — స్థాన ఇతి — త్వాం, స్థావరాత్మానం స్థావరరూపిణం, విష్ణు మాహుః - వి. 'స్థావరాణాం హిమాలయః' ఇతి గీతావచనాత్, స్థానే యుక్తం * యుక్తార్థేఽ వ్యయ మేతత్ - ని. 'యుక్తే ద్వే సాంప్రతం స్థానే' ఇత్యమరః, తథా హి - తే తవ, కుక్షు, శ్చరాచరాణాం జఙ్గమ స్థావరరూపిణాం, భూతానాం పృథివ్యాదీనా, మాధార తాం గతః - త వేవ విష్ణోః కుక్షి రేవంభూత ఇతి భావః

గాం మధాస్యత్ కథం నాగో మృణాలమృదుభిః ఫణైః,
ఆ రసాతలమూలాత్ త్వ మవాలమ్బిష్యథా న చేత్ ? 68

టీక — త్వమ్=నీవు, ఆరసాతల మూలాత్ =పాతాళ మూలము వఱకు న అవాల మ్బిష్యథాః చేత్ = మోవ వేని, నాగః=పాము (అనంతుఁడు), మృ ..భిః—మృణా ళ = తామరతూండ్లవలె - మృదుభిః = కోమలములయిన, ఫణైః = పడగలతో, గాం = భూమిని, కథమ్ అధాస్యత్ = ఎట్లు ధరించును

తా.—భూమిని పాతాళమూలముపఱకు నీవు మోచి తద్భారము శేషునికి తగు లకుండఁ జేసినందున శేషుఁడు తామరతూండ్లవలె కోమలములయిన పడగలతో భూమిని మోవఁగలిగినాఁడు

వ్యా — గా మితి.— నాగః శేషాహి, ర్మృణాల మృదుభి ర్బిస కోమలైః, ఫణైః, గాం భువం, కథ, మధాస్య ద్ధారయేత్, త్వ, మా రసాతలమూలాత్ పాతాల పర్యన్తమ్ * వికల్పా దసమాసః, నావాలమ్బిష్యథా శ్చేత్ పాదై ర్నావలమ్బేథా యది; త్వదవలమ్బనా దేవ భుజగరాజోఽపి భువం బిభ ర్తీ త్యర్థః * అత్ర క్రియాతి పత్త్యభావాత్ ల్పట్ప్రయోగ శ్చిన్త్యః.

అచ్ఛిన్నామలసంతానాః సముద్రోర్మ్యనివారితాః
పునన్తి లోకాన్ పుణ్యత్వాత్ కీర్తయః సరిత శ్చ తే. 69

టీక.—అ . నాః—అచ్ఛిన్న = తెంపులేనివియు - అమల = శుద్ధములును - (అగు) - సంతానాః = ప్రబంధములుకలవియు - ప్రవాహములుకలవియు, స . తాః — సముద్ర = కడలియొక్క - ఊర్మి = అలలచేత - అనివారితాః = అడ్డగింపఁబడనివియు (అగు), తే = నీయొక్క, కీర్తయః=యశస్సులును, సరిత శ్చ=నదులును, పుణ్యత్వాత్ = (తాము) పవిత్రములయినందున, లోకాన్ = లోకములను, పునన్తి = పవిత్రము చేయు చున్నవి

తా — తెంపులేనివై శుద్ధములయి కొనియాడఁబడుచున్న నీకీర్తులును, తెంపులేక స్వచ్ఛములయి ప్రవహించు నీనదులును, మొదటివి సముద్రముయొక్క యలలను దాఁటుకొని అవలిగట్టునకు వ్యాపించియు, రెండవవి సముద్రముయొక్క యలలను నెట్టుకొని అందుం జొచ్చినవియు, నై, తాము పవిత్రములు గావున, లోకములను పవిత్రీకరించుచున్నవి.

వ్యా.— అచ్ఛి న్నేతి — అచ్ఛిన్నా అవిచ్ఛిన్నా - అమలా శ్చ - సంతానాః ప్రబన్ధాః ప్రవాహా శ్చ - యాసాం తా స్తథోక్తాః సముద్రోర్మిభి రనివారితాః - పార గమనా దన్తఃప్రవేశా చ్చేతి భావః, తే తవ, కీర్తయః, సరిత శ్చ గఙ్గాదయః, పుణ్య త్వాత్ పవిత్రత్వా, ల్లోకాన్, పున న్తి పావయ న్తి - లోకపావనాః ఖలు పుణ్యశ్లోకా ఇతి భావః కేవల ప్రకృతవిషయ స్తుల్యయోగితాలంకారః.

యథైవ శ్లాఘ్యతే గఙ్గా పాదేన పరమేష్ఠినః
ప్రభవేణ ద్వితీయేన తథైవోచ్ఛిరసా త్వయా 70

టీక.— గఙ్గా=మిన్నేఱు, ప్రభవేణ=(తన) కారణమయిన, పరమేష్ఠినః=విష్ణువుయొక్క, పాదేన = చరణముచేత, యథైవ = ఎట్లో అట్లే, ద్వితీయేన = రెండవదైన, ప్రభవేణ = కారణమయిన, ఉచ్ఛిరసా = ఉన్నత శిరస్సుకలిగినట్టి, త్వయా=నీచేత, శ్లాఘ్యతే = కొనియాడఁబడుచున్నది

తా — మిన్నేటిని, (మొదట) విష్ణు పాదమునుండి ఉద్భవించినందులకు పెద్దలు ఎంత పొగడుదురో, అట్లే ఉన్నతశిరస్కుఁడవగు నీవలననుండి అనంతరము ఉద్భవించినందులకును అంతపొగడుదురు.

వ్యా.— యథేతి — గఙ్గా భాగీరథీ, ప్రభవ త్యస్మా దితి ప్రభవ స్తేన కారణేన, పరమే తిష్ఠ తీతి పరమేష్ఠీ విష్ణుః * పరమే కిత్ప్రత్యయః * 'తత్పురుషే కృతి బహులమ్' ఇ త్యలుక్ * '- పరమే బర్హి ర్దివ్యగ్నిభ్యః స్థః' ఇతి షత్వం, పాదేన చరణేన, యథైవ, శ్లాఘ్యతే ప్రశస్యతే, తథైవ, ద్వితీయేన ప్రభవే, ణోచ్ఛిరసా త్వయా శ్లాఘ్యతే, హరిచరణవ త్తీర్థ స్యాపి తీర్థభూత స్త్వ మితి భావః.

తిర్య గూర్ధ్వ మధస్తా చ్చ వ్యాపకో మహిమా హరేః
త్రివిక్రమోద్యత స్యాసీత్, స తు స్వాభావిక స్తవ 71

టీక.— తిర్యక్ = అడ్డముగాను, ఊర్ధ్వమ్ = మీఁదికిని, అధస్తాత్ చ = క్రిందికిని, వ్యాపకః = పర్వునదైన, మహిమా = మహత్త్వము, హరేః = విష్ణుమూర్తికి, త్రి...స్య—త్రి = మూఁడు - విక్రమ = అంజ లిడుటయందు - ఉద్యతస్య = పూను

కొన్నవానికి, ఆసీత్ = కలిగెను, తవ తు = నీకనినచో, సః = ఆమహిమ, స్వాభావికః = సహజముగానున్నది.

తా — వామనావతారమందు మూఁడడుగులు పెట్టుటకు పూనుకొన్నప్పుడు శ్రీహరికి అడ్డముగాను మీఁదికిని క్రిందికిని వ్యాపించునట్టి గొప్పతనము కలిగెను; నీకన్నచో స్వభావముచేతనే సిద్ధించియున్నది

వ్యా.— తిర్యగితి — తిర్యగూర్ధ్వ మధస్తాచ్చ వ్యాపకః - సర్వవ్యాపీ త్యర్థః, మహిమా మహత్త్వం, హరే ర్విష్ణో స్త్రిషు విక్రమే షూద్యతస్య సత ఆసీత్ త్రివిక్రమోద్యత స్యాస్తి కదాచి దేవ - న తు సర్వ దే త్యర్థః, తవ తు, వ్యాపకో మహిమా, స్వాభావికః నిత్యసిద్ధ ఇ త్యర్థః

యజ్ఞభాగభుజాం మధ్యే పద మాతస్థుషా త్వయా
ఉచ్చైర్హిరణ్మయం శృఙ్గం సుమేరో ర్వితథీకృతమ్ 72

టీక.—య . జాం—యజ్ఞ = జన్నములయొక్క - భాగ = హవిర్భాగములను - భుజాం = భుజించువారియొక్క, మధ్యే = నడుమను, పదమ్ = అడుగును, ఆతస్థుషా = ఉంచినట్టి, త్వయా = నీచేత, సుమేరోః = హేమాద్రియొక్క, ఉచ్చైః = ఉన్నతమును, హిరణ్మయం = బంగారపుదియు, (అయిన),శృఙ్గ = శిఖరము (ప్రాధాన్య మనియు ధ్వని), వితథీకృతమ్ = వ్యర్థము చేయఁబడినది.

తా .—యజ్ఞమందు హవిర్భాగముకు ఇంద్రాదిదేవతలతోఁ గూడ భుజించునధికారము నీకు లభించినది. ఉన్నత మయినబంగారుశిఖరముచె ఎంతప్రాధాన్య మున్నను హేమాద్రికి ఈగౌరవము రా దాయెను.

. వ్యా.—య జ్ఞేతి — యజ్ఞభాగభుజా మిన్ద్రాదీనాం, మధ్యే పద, మాతస్థుషా నిహితవతా, త్వ యోచ్చై రున్నతం, హిరణ్యస్య వికారో హిరణ్మయం * 'దాణ్డినాయన హాస్తినాయన -' ఇత్యాదినిపాతనాత్ సాధు, సుమేరోః, శృఙ్గం శిఖరం - ప్రాధాన్యం చ ధ్వన్యతే - ని 'శృఙ్గం ప్రాధాన్యసాన్వో శ్చ' ఇ త్యమరః, వితథీకృతం వ్యర్థీకృతం - తస్య యజ్ఞభాగాభావా దితి భావః - అస్య తు తత్సద్భావే ప్రమాణం- 'హిమవతో హస్తీ' ఇతి శ్రుతిః

కారిన్యం స్థావరే కాయే భవతా సర్వ మర్పితం,
ఇదం తు తే భక్తినమ్రం సతా మారాధనం వపుః 73

టీక — భవతా = నీచేత, కాఠిన్యం సర్వం = కఠినత్వము (వంగమి) అంతయు, స్థావరే కాయే = కదలని శరీరమందు (శిలామయమగు దనుట), అర్పితం=ఉంపఁబడినది, సతామ్ = పెద్దలను, ఆరాధనం=పూజించుటకు సాధనమయిన, తే ఇదం వపుస్తు= నీయొక్క యీ (జంగమ) దేహ మన్ననో, భక్తినమ్రమ్—భక్తి = పూజ్యులయందలి యనురాగముచేత - నమ్రమ్ = వంగి యున్నది

తా.— నీవు నీ వంగమి నెల్ల శిలారూప మయిన నీ దేహమునందే పెట్టుకొనియున్నావు, పెద్దలను పూజించుటకు సాధన మయిన యీ నీ జంగమరూప మన్ననో పూజ్యులయందలి యనురక్తిచేత అడఁకువగలదై యున్నది.

వ్యా — కాఠిన్య మితి.— భవతా సర్వం, కాఠిన్యమ్, అనమ్రత్వ మిత్యర్థః, స్థావరే స్థిరే - కాయే - శిలామయ ఇత్యర్థః, అర్పితం న్యస్తం, సతా మహతాం, మారాధనం పూజాసాధనం, త ఇదం వపుస్తు - జఙ్గమ మిత్యర్థః, భక్తినమ్రం - కాఠిన్యలేశోఽప్యత్ర నాస్త్యన్యథా నమ్రత్వాసంభవా దిత్యర్థః - తథా చాసాధారణ్యం ధ్వన్యతే.

తదాగమనకార్యం నః శృణు కార్యం తవైవ తత్
శ్రేయసా ముపదేశా త్తు వయ మత్రాంశభాగినః. 74

టీక.— తత్ = కావున, నః = మాయొక్క, ఆ...ర్యం—ఆగమన = రాకయొక్క - కార్యం = ప్రయోజనమును, శృణు = వినుము, తత్ = ఆప్రయోజనము, తవ ఏవ=నీదే, వయం తు=మేమో, శ్రేయసామ్=కల్యాణములను, ఉపదేశాత్=బోధించుటచేత, అత్ర = ఈప్రయోజనవిషయమున, అంశభాగినః - అంశ = పాలును - భాగినః = పొందువారము

తా — కావున మే మేల వచ్చితిమో ఆకార్యమును వినుము. అది నీకార్యమే, మాకార్యము కాదు, మఱి అందుల ఫల మేమో నీ వంతే, అందులకైన యుపదేశము మాత్రమే మావంతు

వ్యా.— త త్తస్మా, న్నోఽస్మాక, మాగమనస్య - కార్యం ప్రయోజనం, శృణు - తత్ కార్యం చ, తవైవ - న త్వస్మాక మిత్యవధారణార్థ ఏవకారః, వయం తు, శ్రేయసా ముపదేశా, దత్ర కార్యే, ఽంశభాగినః - త్వ మేవాత్ర ఫలభాగ్వయ ముపదేష్టార ఇతి భావః

కార్య మేవాహ —

అణిమాదిగుణోపేత మస్పృష్టపురుషాన్తరం
శబ్ద మీశ్వర ఇత్యుచ్చైః సార్ధచన్ద్రం బిభర్తి యః 75

టీక.—యః = ఏదేవుఁడు, అ .తమ్—అణిమ = అణిమయనునది - ఆది = మొదలుగాఁగల - గుణ = గుణములతో - ఉపేతమ్ = కూడుకొన్నదియు, అ...రమ్—అస్పృష్ట = తాఁకఁబడని - పురుషాన్తరం = అన్యపురుషుఁడు కలదియు, ఉచ్చైః = సర్వోన్నతమును, (అగు), ఈశ్వరః ఇతి శబ్దం= ఈశ్వరుఁడు అను పదమును, సార్ధచన్ద్రం= కొఱనెలతోఁగూడుకొన్నదానిని, బిభర్తి = వహించియున్నాఁడో

తా —ఏదేవుఁడు అణిమాద్యష్టైశ్వర్యములు కలవాఁడై, మఱి యేపురుషునికిని పేరుగానట్టినియు ఉపపదము లేనిదియు నగు నీశ్వరశబ్దము తనకు పేరుగాఁ గలవాఁడై, అట్లే మఱి యెవ్వనికిని తగులనట్టి చంద్రరేఖను ధరించియున్నాఁడో.—

వ్యా — అణి మేతి.— యః శంభు రణిమాదిగుణోపేత మణిమాదిభి రష్టభి ర్గుణై ర్వాచ్యభూతై రుపేతమ్ - అష్టైశ్వర్యవాచక మిత్యర్థః, అత ఏ వాస్పృష్టం పురుషాన్తరం యేన తం తథోక్తం పురుషాన్తరస్యానభిధాయకమ్ - తస్యైవైవంగుణత్వా దిత్యర్థః, ఉచ్చైః పరమ, మీశ్వర ఇతి శబ్దం నిరుపపదేశ్వరశబ్ద మిత్యర్థః, సార్ధచన్ద్ర మర్ధచన్ద్రయుక్తమ్ - అర్ధచన్ద్రం చే త్యర్థః, బిభర్తి.

కలితాన్యోన్యసామర్థ్యైః పృథివ్యాద్యభి రాత్మభిః
యేనేదం ధ్రియతే విశ్వం ధుర్యై ర్యాన మివాధ్వని 76

టీక —యేన=ఏదేవునిచేత, క.. ర్థ్యైః—కలిత= సమకూడిన - అన్యోన్య= ఒండొకటియొక్క - సామర్థ్యైః = శక్తికలవైన, పృథివ్యాదిభిః - పృథివీ=భూమి - ఆద్యభిః = లోనుగాఁగల, ఆత్మభిః= తనమూర్తులచేత, ఇదం విశ్వం= ఈవ్యక్తప్రపంచము, ధుర్యైః = గుఱ్ఱములచేత, అధ్వని = దారిలో, యానమ్ ఇవ = బండియుం బోలె, ధ్రియతే = వహింపఁబడియున్నదో.

తా —ఏదేవుఁడు, ఒండొకటికి తోడ్పడునట్టివైన పృథివ్యాదులనెడు తన యెనిమిది మూర్తులచేత, ఈవిశ్వమును, గుఱ్ఱములు దారిలో బండినింబోలె, వహించుచున్నాఁడో

వ్యా.— కలి తేతి —యేన శంభునా కలితం ధృతి సంగ్రహాది స్వగుణ సంపాదిత - మన్యోన్యసామర్థ్యం పరస్పరసహకారరూపం - యై స్తథోక్తైః - స్వస్వరూపసామర్థ్య మన్యోన్యాధేయమే వేతి భావః, పృథివ్యాదిభి రాత్మభిః అష్టాభి మూర్తిభి

రి త్యర్థః, ఇదం వ్యక్తం విశ్వం, ధురం వహన్తీతి ధుర్యాః తైః ధుర్యై రశ్వైః - 'ధురో యడ్ఢకౌ' ఇతి యత్ప్రత్యయః, అధ్వని, యానం రథ, ఇవ ధ్రియతే.

యోగినో యం విచిన్వన్తి క్షేత్రాభ్యన్తరవర్తినమ్
అనావృత్తిభయం యస్య పద మాహు ర్మనీషిణః 77

టీక.—యోగినః = అధ్యాత్మవేదులు, క్షే సం.— క్షేత్ర = శరీరముయొక్క - అభ్యన్తర = లోపల - వర్తినం = ఉన్నట్టి, యం = ఎవనిని, విచిన్వన్తి = వెదకుదురో; మనీషిణః = విద్వాంసులు, యస్య = ఏశంభునియొక్క, పదమ్ = స్థానమును, అ... యం = మరల సంసారమునం బడుటవలని భయము లేనిదానినిగా, ఆహుః = చెప్పుదురో

తా.—సర్వ శరీరాంతర్యామి యగు నేపరమాత్మను యోగులు సమాధియందు వెదకుదురో, ఏదేవుని స్థానమును పొందినవారు మగల సంసారమునం బడరని విద్వాంసులు చెప్పుదురో —

వ్యా.— యోగిన ఇతి — యోగినోఽధ్యాత్మవేదినః, క్షేత్రాభ్యన్తరవర్తినం శరీరాన్తశ్చరం సర్వభూతాన్తర్యామినం పరమాత్మస్వరూపిణ మి త్యర్థః - ని. 'క్షేత్రం పత్నీశరీరయోః' ఇత్యమరః, యం శంభుం, విచిన్వన్తి, మృగయన్తే, మనీషిణో విద్వాంసో, యశ్య శంభోః, పదం స్థాన, మవిద్యమాన మావృత్తేః పునః సంసారాపత్తే, ర్భయం యత్ర త త్తథాభూత, మాహుః

స తే దుహితరం సాక్షాత్ సాక్షీ విశ్వస్య కర్మణాం
వృణుతే వరదః శమ్భు రస్మత్సంక్రామితైః పదైః. 78

టీక.—విశ్వస్య = ప్రపంచముయొక్క, కర్మణాం = పనులయొక్క, సాక్షీ = చూచువాఁడును, వరదః - వరం = కోరినవానిని - దః = ఇచ్చువాఁడును, (అగు), సః శంభుః = ఆశివుఁడు, అ త్తై—అస్మత్ = మాయందు - సంక్రామితైః = చేర్పఁబడిన, పదైః = మాటలతో, తే దుహితరం = నీ కొమారితను, సాక్షాత్ = స్వయముగా, వృణుతే = యాచించుచున్నాఁడు

తా.— ఈ ప్రపంచముయొక్క కర్మలకు సాక్షిభూతుఁడై, భక్తులకు కోరినవరము లొసంగెడి యాశంభుఁడు, మాచేత నంచిన తనమాటలచేత నిన్ను నీకన్య నిమ్మని యాచించుచున్నాఁడు.

వ్యా.— స ఇతి— విశ్వస్య జగతః, కర్మణాం, సాక్షీ ద్రష్టా 'సాక్షాద్ద్రష్టరి సంజ్ఞాయామ్' ఇతీనిప్రత్యయః, వరా నిష్టా న్దదాతీతి వరదః 'ఆతోఽనుపసర్గే కః'

ఇతి కప్రత్యయః, స పూర్వోక్తః శంభు, రస్మత్సంక్రామితైః పదై రస్మాసు నివేశితై ర్వా క్యై, స్తే దుహితరం, సాక్షాత్ వృణుతే - అస్మన్ముఖేన స్వయ మేవ యాచత ఇ త్యర్థః.

త మర్థ మివ భారత్యా సుతయా యోక్తు మర్హసి
అశోచ్యా హి పితుః కన్యా సద్భర్తృప్రతిపాదితా 79

టీక.—తం = ఆదేవుని, భారత్యా=వాక్కుతో, అర్థమ్ ఇవ = అర్థమును బోలె, సుతయా = కొమారితతో, యోక్తుమ్ = కూర్చుటకు, అర్హసి = తగుదువు, హి = ఏలయనఁగా, సద్భర్త్రే = మంచిభర్తకు, ప్రతిపాదితా = ఈఁబడిన, కన్యా = కూఁతురు, పితుః = తండ్రికి, అశోచ్యా = శోకము కలిగింపదు.

తా.—వాక్కుతో అర్థమును బోలె నిత్యసంబంధముకై నీకూఁతును ఆదేవునితో కూర్చుట మంచిపని, ఏలయనఁగా మంచివరునికి ఇచ్చినకన్యకై తర్వాత వగవవలసియుండదు.

వ్యా — త మితి — తం శంభుం, భారత్యా వాచాఽర్థ మభిధేయ, మివ, సుతయా దుహిత్రా, యోక్తుం సంఘటయితు, మర్హసి - అత్ర వాగర్థయో రుపమానత్వ సామర్థ్యా చ్ఛివయో ర్నిత్యయోగో వివక్షిత ఇ త్యుక్తం 'వాగర్థా వివ సంపృక్తౌ' ఇ త్యత్రాపి, తథాహి - సద్భర్త్రే - ప్రతిపాదితా దత్తా, కన్యా పితు రశోచ్యా

గుణాన్తర మప్యాహ —

యావ న్త్యేతాని భూతాని స్థావరాణి చరాణి చ
మాతరం కల్పయ న్త్వేనా మీశో హి జగతః పితా. 80

టీక.— స్థావరాణి = కదలనివియును, చరాణి చ = జంగమములును, (అగు), ఏతాని భూతాని = ఈభూతములు, యావన్తి = అన్నియు, ఏనాం= ఈనీకొమారితను, మాతరం = తల్లినిగా, కల్పయన్తు = చెసికొనునుగాక, హి = ఏహేతువుచేతననఁగా, ఈశః = శివుఁడు, జగతః = లోకమునకు, పితా = తండ్రి

తా —శివుఁడు జగత్తునకెల్ల తండ్రిగావున, శివునికి ఇచ్చుటచేత నీకొమారిత స్థావరజంగమాత్మకము లయినసర్వభూతములకును తల్లి యగునట్టి మహాభాగ్యమును పొందును.

వ్యా — యావ న్తీతి — స్థావరాణి చరాణి చ యావ న్త్యేతాని భూతాని - స న్తీతి శేషః - సర్వాణి భూతా నీత్యర్థః, ఏనాం తే దుహితరం, మాతరం కల్పయన్తు, హి యస్మా, దీశో జగతః పితా - పితృదారేషు మాతృభావో న్యాయ్య ఇతి భావః.

ప్రణమ్య శితికణ్ఠాయ విబుధా స్తదన న్తరం
చరణౌ రఞ్జయన్త్వస్యా శ్చూడామణిమరీచిభిః 81

టీక.—విబుధాః = దేవతలు, శితికణ్ఠాయ = శివునికి, ప్రణమ్య = మ్రొక్కి, తదనన్తరమ్ = ఆవెంబడిని, అస్యాః= ఈమెయొక్క, చరణౌ = పాదములకు, చూ. భిః - చూడా మణి = శిఖా రత్నములయొక్క - మరీచిభిః = కిరణములచేత, రఞ్జయన్తు=వన్నె పెట్టుదురు గాక.

తా.—దేవతలు శివునికి ప్రణమిల్లి, వెంటనే తత్క్షత్ర మగు నీమె పాదములకు తమ శిరోమాణిక్యముల కిరణములచే వన్నె కలుగునట్లుగా ప్రణమిల్లుదురు గాక.

వ్యా.— ప్రణ మ్యేతి — విబుధా దేవాః, శితికణ్ఠాయ శివాయ, ప్రణమ్య, తదనన్తరం నీలకణ్ఠప్రణామానన్తర, మస్యాశ్చరణౌ చూడామణిమరీచిభీ రఞ్జయన్తు - ఈశ్వరపరిగ్రహా దఖిలదేవతావన్ద్యా భవిత్రీ త్యర్థః

ఉమా వధూ, ర్భవాన్ దాతా, యాచితార ఇమే వయమ్,
వర శ్శంభు, రలం హ్యేష త్వత్కులోద్భూతయే విధిః 82

టీక.—ఉమా = పార్వతి, వధూః = పెండ్లికూతురు, భవాన్=నీవు, దాతా= ఇచ్చువాఁడవు, ఇమే వయం = ఈ మేము, యాచితారః = వేఁడువారము, శంభుః = శివుఁడు, వరః = పెండ్లికొడుకు, ఏషః విధిః = ఈ సామగ్రి, త్వ యే— త్వత్= నీయొక్క - కుల = వంశముయొక్క - ఉద్భూతయే = ఉచ్ఛ్రియమునకు, అలం హి= చాలును గదా.

తా.—పార్వతి పెండ్లికూఁతురు, నీవు ఇచ్చువాఁడవు, మేము వేఁడువారము, శివుఁడు వరుఁడు, నీ కులము ఉచ్ఛ్రియము నొందుటకు ఈ సామగ్రి చాలును.

వ్యా.— ఉ మేతి —ఉమా వధూః, భవాన్ దాతా, ఇమే వయం, యాచితారః ప్రార్థకాః, శంభు, ర్వరో వోఢా, ఏష విధి రేషా సామగ్రీ, త్వత్కుల, స్యోద్భూతయ ఉచ్ఛ్రియా, యాలం పర్యాప్తం హి * 'నమః స్వస్తి స్వాహా స్వధా'—ఇత్యాదినా చతుర్థీ.'

అస్తోతుః స్తూయమానస్య వన్ద్య స్యానన్యవన్దినః
సుతాసంబన్ధవిధినా భవ విశ్వగురో ర్గురుః 83

టీక.— అస్తోతుః = స్తుతింపనివాఁడై, స్తూయమానస్య = స్తుతింపఁబడుచున్నవాఁడును, వన్ద్యస్య = మ్రొక్కఁబడువాఁడయి, అనన్యవన్దినః = తాను ఒరులను

మ్రొక్కనివాఁడును, విశ్వగురోః — విశ్వ = జగత్తుయొక్క - గురోః = తండ్రియునగు నాదేవునికి, సు...నా - సుతా = కూఁతుతోడి సంబన్ధ = బంధుత్వముయొక్క - విధినా = చేఁతచేత, గురుః = గురువవు, భవ — కమ్ము

తా — స్వయము ఎవ్వరిని స్తుతింపనివాఁడై ఎల్లవారిచేత స్తుతింపఁబడువాఁడును, తాను ఎవరికిని మ్రొక్కనివాఁడై ఎల్లవారిచేతను మ్రొక్కులు గొనువాఁడును, అగు నా లోకగురువునకు నీ కూఁతు నిచ్చి వివాహము చేసి గురువవు కమ్ము. ఎవరిని గాని పొగడక నమస్కరింపక యుండువానివలన పొగడ్తలను నమస్కారములను పొందుట ఆహా! నీకెంతభాగ్యము! — అనుట

వ్యా — అస్తోతు రితి.— స్వయ మన్యస్తోతా న భవతీ త్యస్తోతుః, కిం తు, స్తూయమానస్య సర్వస్తుత్యస్య, వన్ద్యస్య జగద్వన్ద్యస్య, స్వయ మన్యం న వన్దత ఇ త్యవన్ద్యవన్దినో, విశ్వగురో ర్దేవస్య, సుతా సంబన్ధ విధినా యాన సంబన్ధాచరణేన, గురు ర్భవ, యో నాన్యం స్తౌతి న వన్దతే త స్యాపి త్వం స్తుత్యో వన్ద్య శ్చే త్యహో తవ భాగ్యవ త్తే త్యర్థః

ఏవంవాదిని దేవర్షౌ పార్శ్వే పితు రధోముఖీ
లీలాకమలపత్త్రాణి గణయామాస పార్వతీ 84

టీక.— దేవర్షౌ = వేల్పు జడదారి, ఏవం = ఇట్లు, వాదిని (సతి) = పలుకుచుండఁగా, పార్వతీ = ఉమ, పితుః = తండ్రియొక్క, పార్శ్వే = ప్రక్కను, అధోముఖీ (సతీ)= మొగమువాంచినదై, లీ...ణి - లీలా = క్రీడార్థమయిన - కమల= తామరయొక్క - పత్త్రాణి = రేకులను, గణయామాస = లెక్కించుచుండెను.

తా — ఈ ప్రకారము ఆయంగిరోమహర్షి చెప్పుచుండఁగా పార్వతీదేవి తండ్రిప్రక్కను లజ్జచేత మొగము వాంచి తనచేతిలోని కేళీతామరసదళములను లెక్కించు నెపంబున తన సంతోషమును డాఁగురించిన దాయెను.

వ్యా — ఏవ మితి.— దేవర్షా వఙ్గిర, స్యేవంవాదిని సతి, పార్వతీ పితుః పార్శ్వే, ఽధోముఖీ సతీ - లజ్జ యేతి శేషః, లీలాకమలపత్త్రాణి, గణయామాస సంచఖ్యౌ - లజ్జావశాత్ కమలదల గణనా వ్యాజేన హర్షం జుగో పే త్యర్థః; అనేనావహిత్థాఖ్యః సంచారీ భావ ఉక్తః - తదుక్తమ్ - అవహిత్థా తు లజ్జాదే ర్హర్షా ద్యాకారగోపనమ్' ఇతి.

శైలః సంపూర్ణకామోఽపి మేనాముఖ ముదైక్షత,
ప్రాయేణ గృహిణీనేత్రాః కన్యార్థేషు కుటుమ్బినః. 85

టీక — శైలః = హిమవంతుఁడు, పూ - మః - పూర్ణ=సిద్ధమయిన - కామః= ఇచ్ఛకలవాఁడు, అపి = అయినను, మేనాముఖం = మేనకాదేవియొక్క వదనమును, ఉదైక్షత = చూచెను, ప్రాయేణ=ప్రాయికముగా, కుటుమ్బినః = గృహస్థులు, కన్యార్థేషు = కూఁతుల ప్రయోజనములందు, గృ ..త్రాః - గృహిణీ= ఇల్లాలే - నేత్రాః= కన్నుగాఁగలవారు

తా.—హిమవంతుఁడు శివునికి కన్య నిచ్చుటకు పూర్ణమయినయిచ్ఛ కలవాఁడయ్యును, 'ఈ విషయమందు తగిన యుత్తర మేమి చెప్పవచ్చును?' అను నర్థముగా మేనకాదేవిముఖమును గాంచెను అది యుచితమే ఏల యన, తఱచుగా గృహస్థులు కన్యకల ప్రయోజనములను ఇల్లాలివలన తెలిసికొందురు

వ్యా — శైల ఇతి — శైలో హిమవాన్, సంపూర్ణకామోఽపి - దాతుం కృతనిశ్చయోఽపీత్యర్థః, మేనాముఖ ముదైక్షత - ఉచితోత్తరజిజ్ఞాస యేతి భావః, తథా హి, ప్రాయేణ, కుటుమ్బినో గృహస్థాః, కన్యార్థేషు కన్యాప్రయోజనేషు, గృహిణ్యేవ - నేత్రం కార్యజ్ఞానకారణం - యేషాం తే తథోక్తాః - కలత్రప్రధానవృత్తయ ఇత్యర్థః

మేనే మేనాఽపి తత్ సర్వం పత్యుః కార్య మభీప్సితమ్,
భవ న్త్యవ్యభిచారిణ్యో భర్తు రిష్టే పతివ్రతాః. 86

టీక — మేనా అపి = మేనకాదేవియు, పత్యుః = పెనిమిటికి, అభీప్సితం=ఇష్టమయిన, తత్ కార్యం సర్వం = ఆ కార్యము నంతయు, మేనే = అంగీకరించెను; పతివ్రతాః = పతియే వ్రతముగాఁ గల స్త్రీలు, భర్తుః= పెనిమిటియొక్క, ఇష్టే=కోరికయందు, అవ్యభిచారిణ్యః = తప్పనివారు, భవన్తి = అగుదురు

తా.—మేనకాదేవియు భర్త కోరిన యాప్రయోజనము నంతయు నంగీకరించెను. అది యుక్తమే పతివ్రతలు ఎప్పుడు భర్తల యభిప్రాయమును అతిక్రమింపరు.

వ్యా — మేన ఇతి.—మేనాఽపి, పత్యు ర్హిమాలయస్య, తత్సర్వ మభీప్సితం కార్యం, మేనేఽఙ్గీచకార, తథా హి, పతి రేవ వ్రతం యాసాం తాః, భర్తుః, రిష్టేఽభీప్సితే, న విద్యతే వ్యభిచారో యాసాం తా అవ్యభిచారిణ్యో భవన్తి - భర్తృచిత్తాభిప్రాయజ్ఞా భవ న్తీతి భావః

ఇదమ త్రోత్తరం న్యాయ్య మితి బుద్ధ్యా విమృశ్య సః
ఆదదే వచసా మస్తే మఙ్గలాలంకృతాం సుతామ్. 87

టీక — సః = ఆ హిమవంతుఁడు, వచసామ్ = మునిమాటలయొక్క, అన్తే = కడపట, అత్ర = ఈవిషయమందు, ఇదం = ఇది, న్యాయ్యమ్ = న్యాయమయిన, ఉత్తరమ్ = ఉత్తరము, ఇతి = అని, బుద్ధ్వా = మనస్సులో, విమృశ్య= ఆలోచించుకొని, మ.. తాం - మఙ్గళే = శుభముగా - అలంకృతాం = కైసేయఁబడిన, సుతాం = కొమారితను, ఆదదే = చేతులతో కొనియెను

తా — ఆ యఙ్గిరోమహాముని పలికినమాటల కడపట, హిమవంతుఁడు 'ఇది యిందులకు తగిన యుత్తరము' అని మనస్సులో నిశ్చయించుకొన్నవాఁడయి మంగళముగా అలంకరింపఁబడియున్న కొమారితను చేతులతో పట్టుకొనియెను.

వ్యా.— ఇద మితి — స హిమవాన్, వచసా మన్తే మునివాక్యావసానే, ఽత్ర మునివాక్య, ఇద ముత్తరశ్లోకే వక్ష్యమాణం దాన మేవ, న్యాయ్యం న్యాయా దనపేత, ముత్తర మితి, బుద్ధ్వా చిత్తేన, విమృశ్య విచిన్త్య, మఙ్గలం యథా తథా ఽలంకృతాం మఙ్గలాలంకృతాం, సుతా, మాదదే హస్తాభ్యాం జగ్రాహ

ఏహి, విశ్వాత్మనే వత్సే, భిక్షాఽసి పరికల్పితా;
అర్థినో మునయః; ప్రాప్తం గృహమేధిఫలం మయా 88

టీక — వత్సే=ఓ పిల్లా! ఏహి = రమ్ము, త్వం=నీవు, విశ్వాత్మనే = ప్రపంచముయొక్క యాత్మయయిన శివునికి, భిక్షా = బిచ్చముగా, పరికల్పితా = నిశ్చయింపఁబడినదానవు, అసి=అయియున్నావు, అర్థినః=యాచించువారు, మునయః= ఋషులు, మయా=నాచేత, గృ ..లం - గృహమేధి= గృహస్థునియొక్క - ఫలం=ప్రయోజనము, ప్రాప్తమ్ = పొందఁబడినది

తా.— ఓ పిల్లా! రా రమ్ము; నిన్ను ప్రపంచముయొక్క యాత్మయగు శివునికి బిచ్చ మియ్య నిశ్చయించుకొన్నాను, నన్ను వేఁడువారు మహామునులు, నాకు గార్హస్థ్య ఫలము లభించినది

వ్యా — ఏహీతి — హే వత్సే పుత్రి, ఏ హ్యాగచ్ఛ, త్వం, విశ్వాత్మనే శివాయ, భిక్షా, పరికల్పితాఽసి నిశ్చితాఽసి - వి. 'రత్నాదిస్తమ్బపర్యన్తం సర్వం భిక్షా తపస్వినః' ఇతి వచనా దితి భావః, అర్థినో యాచితారో, మునయః, మయా, గృహమేధినో గృహస్థస్య, ఫలం ప్రాప్తమ్ - ఇహ పరత్ర చ తారకత్వాత్ సాత్తే కన్యాదానం గార్హస్థ్యస్య ఫల మి త్యర్థః

ఏతావ దుక్త్వా తనయా, మృషీ నాహ మహీధరః
'ఇయం' నమతి వః సర్వాన్ త్రిలోచనవధూ రితి. 89

టీక.—మహీధరః = హిమవంతుఁడు, తనయాం = కొమారితను, ఏతావత్ = ఇంతమాత్రము, ఉక్త్వా = పలికినవాఁడై, ఇయం త్రిలోచనవధూః = ఇదే ముక్కంటి భార్య, వః సర్వాన్ = మిమ్ము నెల్ల, నమతి=మ్రొక్కుచున్నది, ఇతి=అని, ఋషీన్= మునులతో, ఆహ = పలుకుచున్నాఁడు.

తా.—హిమవంతుఁడు కొమారితతో ఇట్లు చెప్పినవాఁడై ఆమునులతో 'అయ్యా ఇదిగో ముక్కంటి యిల్లాలు మీకు మ్రొక్కుచున్నది' అని పలికెను.

వ్యా.— ఏతావ దితి.— మహీధరో హిమవాం, స్తనయా, మేతావత్ పూర్వోక్త, ముక్త్వా ఋషీ నాహ, కి మితి, ఇయం, త్రిలోచనవధూ స్త్ర్యమ్బకపత్నీ, వః సర్వా న్నమ తీతి - త్రిలోచనవధూ రితి సిద్ధవ దభిధానే నావిప్రతిపన్నం దాన మితి సూచయతి.

ఈప్సితార్థక్రియోదారం తేఽభినన్ద్య గిరే ర్వచః,
ఆశీర్భి రేధయామాసుః పురఃపాకాభి రమ్బికామ్. 90

టీక.— తే = ఆమునులు, ఈ కం— ఈప్సిత = కోరఁబడిన - అర్థ = ప్రయోజనముయొక్క - క్రియా = చేఁతచేత - ఉదారం = గొప్పదయిన, గిరేః = హిమవంతునియొక్క, వచః = మాటను, అభినన్ద్య = అనుమోదించి, అమ్బికాం = పార్వతిని, పురఃపాకాభిః = వెంటనే ఫలించునవైన, ఆశీర్భిః = దీవెనలచేత, ఏధయామాసుః = వర్ధిల్లఁజేసిరి.

తా.—ఈవిధముగా తమరు కోరిన కార్యమును నెఱవేర్చుచుం బలికిన యాహిమవంతుని గొప్పతనమునకు ఆమహామునులు ఆతనిం బొగడ్తలతో సంతోషపెట్టి, పార్వతీదేవిని వెంటనే ఫలించునట్టి దీవెన లొసంగి సంతుష్టురాలిని జేసిరి.

వ్యా.—ఈప్సితార్థేతి —తే మునయః, ఈప్సితార్థక్రియ యేష్టార్థకరణేనోదారం మహత్ - ని. 'ఉదారో దాతృమహతోః' ఇ త్యమరః, గిరే ర్హిమవతో, వచో వచన, మభినన్ద్య సా ధ్వితి సంస్తు, త్యామ్బికా మమ్బాం, పచ్యత ఇతి పాకః ఫలం - పురఃపాకాభిః పురస్కృతఫలాభి, రాశీర్భి రాశీర్వాదై, రేధయామాసుః సంవర్ధయామాసుః

తాం ప్రణామాదరస్రస్తజామ్బూనదవతంసకాం
అఙ్కమారోపయామాస లజ్జమానా మరున్ధతీ. 91

టీక —ప్ర ..కాం.—ప్రణామ = మ్రొక్కుయొక్క - ఆదర = తమకముచేత - స్రస్త = జాఱిన - జామ్బూనద = బంగారపు - వతంసకాం = కమ్మలుగలదైన, తాం=

ఆపార్వతీదేవిని, లజ్జమానాం = సిగ్గుపడుచున్న దానిని, అరున్ధతీ = ఆరంజోతమ్మ, అఙ్కమ్ = ఒడిని, ఆరోపయామాస = ఎక్కించుకొనెను

తా.—నమస్కరించెడు తమకములో కమ్మలు జాటిపోయిన పార్వతిని సిగ్గువడు చున్నదానిని అరుంధతీదేవి ఎత్తితనయొడిలో కూర్చుండఁ బెట్టుకొనెను.

వ్యా — తా మితి — ప్రణామాదరేణ నమస్కారాసక్త్యా - స్రస్తే - జామ్బూనదే సువర్ణవికారౌ • వతంసకే కనకకుణ్డలే - యస్యా స్తాం, లజ్జమానాం తా మమ్బికా, మరున్ధ త్యఙ్క మారోపయామాస * 'రుహః పోఽన్యతరస్యామ్' ఇతి పకారః.

తన్మాతరం చాశ్రుముఖీం దుహితృస్నేహవిక్లబాం
వర స్యానన్యపూర్వస్య విశోకా మకరో ద్గుణైః. 92

టీక.—దు. బామ్ - దుహితృ = కొమారితయందు - స్నేహ = అనురాగము చేత - విక్లబామ్ = దిగులుపడినదై, అశ్రు ముఖీం= మొగంబునం గన్నీళ్లుగలదైన, తన్మాతరం చ = ఆపార్వతీదేవి తల్లిని (మేనకాదేవిని), అనన్యపూర్వస్య = ఇంతకు పూర్వము ఇంకొకతె (భార్య) లేనట్టి, వరస్య = పెండ్లికొమారునియొక్క, గుణైః = ప్రభావముల చేత, విశోకామ్ = దుఃఖము తీఱిన దానినిగా, అకరోత్ = చేసెను.

తా.— కూఁతురు తన్ను ఎడఁబాయునుగదా యని బెంగవెట్టుకొని యున్న పార్వతీమాతను మేనకాదేవిని కూడ, ఆయరుంధతీదేవి 'నీకూఁతునకు సవతిపోరు లేని కాఁపురము కలిగినది, నీయల్లుఁడు, దేవదేవుఁడు మృత్యువును జయించినవాఁడు,' అని యీతీరున వరునిప్రభావములను ప్రశంసించి ఓదార్చెను.

వ్యా — త దితి.— దుహితృ స్నేహేన పుత్త్రికా ప్రేమ్ణా - విక్లబాం వియోక్ష్యత ఇతి భీతామ్, అత ఏ, వాశ్రూణి ముఖే యస్యా స్తా మశ్రుముఖీం, తస్యా అమ్బికాయా - మాతరం తన్మాతరం మేనాం చ, అన్యా పూర్వం య స్యాస్తి సోఽన్యపూర్వః * 'సర్వనామ్నో వృత్తివిషయే పుంవద్భావః' ఇతి పూర్వపదస్య పుంవద్భావః - స న భవ తీ త్యనన్యపూర్వ- స్త స్యానన్యపూర్వస్య - సాపత్న్యదుఃఖ మకుర్వత ఇ త్యర్థః, వరస్య వోఢు, గుణై ర్మృత్యుఞ్జయత్వాదిభి, ర్విశోకాం విదుఃఖా మకరోత్.

వైవాహికీం తిథిం పృష్టా స్తత్క్షణం హరబన్ధునా
తే త్ర్యహా దూర్ధ్వ మాఖ్యాయ చేరు శ్చీరపరిగ్రహాః. 93

టీక.—చీ . హాః—చీర = వల్కలము (మాత్రమే) - పరిగ్రహాః = వస్త్రముగాఁగలవారై న, తే = ఆమునులు, తత్ క్షణం = ఆ నిముసమందే, హర బన్ధునా = శివుని చుట్టముచేత (హిమవంతునిచేత), వైవాహికీం = పెండ్లికనుకూలమయిన, తిథిం= తిథిని, పృష్టాః = అడుగఁబడినవారై, త్ర్యహాత్ = మూఁడుదినములకు, ఊర్ధ్వమ్ = అనంతరము అని, ఆఖ్యాయ = చెప్పి, చేరుః = తరలిరి.

తా — పెండ్లిదినముం జెప్పుఁడనిహిమవంతుఁ డడుగఁగా, నేఁటికి నాలవనాఁడు అని చెప్పి, ఆమహామునులు చనిరి

వ్యా — వైవాహికీ మితి — చీరపరిగ్రహా వల్కలమాత్రవసనా, స్తే తపస్విన, స్తత్క్షణం తస్మిన్నేవ క్షణే, హరబన్ధునా హిమవతా, వైవాహికీం వివాహయోగ్యాం, తిథిం, పృష్టాః కే త్యనుయుక్తాః సన్తః, త్రయాణా మహ్నాం సమాహార స్త్ర్యహః * 'తద్ధితార్థోత్తరపదసమాహారే చ' ఇతి సమాసః * 'రాజాహఃసఖిభ్య ష్టచ్' ఇతి టచ్ప్రత్యయః - ద్విగుత్వా దేకవచనమ్ * 'రాత్రాహ్నాహాః పుంసి' ఇతి పుంలిఙ్గతా - తస్మా త్త్ర్యహా - దూర్ధ్వ ముప - ర్యాఖ్యాయ చతుర్థేఽహని వివాహ ఇత్యుక్త్వా, చేరు శ్చలితాః

తే హిమాలయ మామన్త్ర్య. పునః ప్రాప్య చ శూలినం,
సిద్ధం చాస్మై నివేద్యార్థం, తద్విసృష్టాః ఖ ముద్యయుః 94

టీక.— తే = ఆమహామునులు, హిమాలయమ్ = హిమవంతుని, ఆమన్త్ర్య = వీడ్కొని, పున శ్చ = వెండియు, శూలినం = శివుని, ప్రాప్య = కలసికొని, సిద్ధమ్ = చేకూరిన, అర్థమ్ = ప్రయోజనమును, అస్మై = శివునికి, నివేద్య = తెలిపినవారై, త . ష్టాః—తత్ = ఆ శివునిచేత - విసృష్టాః = వీడ్కొనఁబడినవారై, ఖమ్ = మింటికి, ఉద్యయుః = ఎగసిపోయిరి.

తా.— ఆమహామునులు హిమాలయుని వీడ్కొని, శివుని మరల అపూర్వసంకేతస్థానమందు కలసికొని, కార్యసిద్ధిని ఆయనకు నివేదించి, ఆయనవలన సెలవు పొంది, మింటి కెగసి తమతమ తావులకుం బోయిరి

వ్యా — త ఇతి — తే మునయో, హిమాలయ, మామన్త్ర్య సాధు యామే త్యాపృచ్ఛ్య, పునః, శూలినం హరం సంకేతస్థానస్థం, ప్రాప్య, సిద్ధం నిష్పన్న, మర్థం ప్రయోజన, మస్మై, నివేద్య చ జ్ఞాపయిత్వా చ, తద్విసృష్టా స్తేన శూలినా విసృష్టాః, ఖ మాకాశం ప్రత్యుద్యయు రుత్పేతుః

అత్ర సంక్షిప్తార్థాభిధానాత్ సంక్షేపో నామ గుణ ఉక్తః - త దుక్తమ్ -
'సంక్షిప్తార్థాభిధానం యత్ సంక్షేపః పరికీర్తితః' ఇతి

భగవాన్ పశుపతి స్త్రియహమాత్రవిలమ్బ మపి సోఢుం న శశాక త దౌత్సుక్యా
ది త్యాహ —

పశుపతి రపి తా న్యహాని కృచ్ఛ్రా
దగమయ దద్రిసుతాసమాగమోత్కః.
క మపర మవశం న విప్రకుర్యుః?
ర్విభు మపి తం య దమీ స్పృశన్తి భావాః 95

టీక —ఉత్కః . అద్రిసుతా = పార్వతితోడి - సమాగమ=కూటమికై -
ఉత్కః = ఉవ్విళ్లూరుచున్నవాఁడై, పశుపతిః అపి = శివుఁడును, తాని అహాని =
ఆదినములను, కృచ్ఛ్రాత్ = ఎట్టకేలకు, అగమయత్ = గడపెను, అమీ భావాః=
(ఔత్సుక్యము లోనగునట్టి) యీచిత్తవికారములు, అపరం = ఇతరుని, కం = ఎవనిని,
న విప్రకుర్యుః = కలంపవు, యత్ = ఎందుచేతననఁగా, విభుం = సమర్థుఁడయిన,
తమ్ అపి = ఆశివునిఁగూడ, స్పృశన్తి = తాఁకుచున్నవి

తా.—పరమశివుఁడు సయితము పార్వతితోడి వివాహమునకు ఉవ్విళ్లూరుచున్న
వాఁడై ఆమూఁడుదినముల వి ంబమును ఎంతయుం గష్టముతోఁ గడపెను. స్మరుని సంహ
రించిన యాజితేంద్రియునిసయితము ఈ యౌత్సుక్యాదిభావములు కలఁత పెట్టినవి గదా,
సామాన్యుల నితరులను ఇవి తలక్రిందుచేయుట ఆశ్చర్యమా!

వ్యా — పశుపతి రితి —ఉత్కం మనో యస్య స ఉత్కః * 'ఉత్క ఉ
న్మనాః' ఇతి నిపాతః - అద్రిసుతా సమాగ మోత్కః పార్వతీ పరిణ యోత్సుకః, పశు
పతి రపి, తాని - త్రీ ణీతి శేషః, అహాని, కృచ్ఛ్రాత్, దగమయ దయాపయత్, కవి
రాహ— అమీ, భావా ఔత్సుక్యాదయః సంచారిణో, ఽవశ మిన్ద్రియపరత న్త్రం,
మపరం పృథగ్జనం, కం న విప్రకుర్యు ర్న వికారం నయేయుః, య ద్యస్మా, ద్విభుం సమ
ర్థం - జితేన్ద్రియ మితి యావత్, తం స్మరహర, మపి, స్పృశన్తి - విశన్తీ త్యర్థః.

అత్ర విభువికారసమర్థనా దర్థా దితరజనవికారః కైముతికన్యాయా దాపత
తీ త్యర్థాపత్తి రలంకారః - తథా చ సూత్రమ్ - 'దణ్డాపూపికయాఽర్థాన్తరపతన
మర్థాపత్తిః' ఇతి, అర్థాన్తరన్యాస ఇతి కేచిత్, త దుపేక్షణీయమ్ - యుక్తి స్తు
విస్తరభయా న్నోచ్యతే - పుష్పితాగ్రావృత్తమ్ -

'అయుజి న యుగరేఫతో యకారో
యుజి చ నజౌ జరగా శ్చ పుష్పితాగ్రా' ఇతి లక్షణాత్.

ఇతి శ్రీ మన్మహామహోపాధ్యాయ కోలాచల మల్లినాథసూరి విరచితయా
సంజీవనీసమాఖ్యయా వ్యాఖ్యయా సమేతః శ్రీకాళిదాసకృతౌ
కుమారసంభవే మహాకావ్యే ఉమాప్రదానో నామ
షష్ఠ స్సర్గః.

కుమారసంభవశ్లోకసూచిక.

శ్రీ

కుమారసంభవ టీకానుబంధము.

⟵ ० ⟶

పదప్రయోజనాది దిక్ప్రదర్శనము.

ప్రథమః సర్గః.

1 'ఉత్తరస్యామ్'— కవియుండు చోటికి ఉత్తరము 'అధిరాజః'— రాజు కావున క్షత్రియుఁడు, కావననే పార్వతి 'శరః క్షత్రియయా గ్రాహ్యః' అను మనువచనము ప్రకారము వివాహ సంస్కారమందు శరమును కేలఁగొని యుండినదని సప్తమసర్గలో చెప్పఁబడినది. 'పూర్వాపరౌ' - కవి యుండుతావునుబట్టి. 'విగాహ్య' - రెండు తుదలను అంటి యున్నయెడలఁ గదా కొల సరిపోవును 'పృథివ్యాః' - సముద్రములు నేలకు నాలుగు దిక్కులందును హద్దులు గావున, భూమియొక్క వైశాల్యమున కంతటికిని చాలినట్టిది

3 ఇందలి యర్థాంతరమును గూర్చి యొకానొకకవి చమత్కరించిన విధము —

'ఏకోఽపి దోషో గుణసన్నిపాతే నిమజ్జతీన్దో రితి యో బభాషే,
నూనం న దృష్టం కవినాఽపి తేన దారిద్ర్యదోషో గుణరాశినాశీ'

5. 'సిద్ధాః' — కామగమనము గలవారు అని సూచన

6. 'ఫలైః' — గుండ్రముగా స్ఫుటముగా కనఁబడిన వనుట. 'కిరాతాః' — వేటకాండ్రు గావున నిత్య పరిచయముచేత అవి యేనుఁగుముత్తెము లని తెలిసికొందురు. 'నఖ' — పంజాతో ఏనుఁగు కుంభస్థలమును పగులఁగొట్టిర వని ధ్వనితము.

7. 'ధాతురసేన'— ఎఱ్ఱ సిరా. 'భూర్జత్వచః' - 'శోణాః' — మిక్కిలి [illegible]మయిన కాగితములు. విలాసినులు విలాసులకు మదనలేఖ వ్రాయుటకు ఉచితములైనట్టివి. ఎఱ్ఱసిరాయు, గొజ్జఁగయెఱుపుఁగాగితమును శృంగారరసోచితములు. 'కుఞ్జరబిన్దు'— ఎక్కువ ఎఱుపు గాదనుట కావుననే వానియందు ధాతురసముతో వ్రాసిన యక్షరములు చక్కఁగానే అగపడును. 'సున్దరీణామ్'—

'లభేత వా ప్రార్థయితా న వా శ్రియం
శ్రియా దురాపః కథ మీప్సితో భవేత్?'

అని శాకుంతలములో చెప్పినప్రకారము, సుందరి వలచినదై రమ్మని జాబు వ్రాసినయెడల రాని వాఁడుండఁడు గావున సుందరియే వ్రాసిన దనుటచే శృంగారము పుష్టి చెందుచున్నది.

13. 'మరీచి'— కళంకి గాన చంద్రునిఁ జెప్పక, నిష్కళంకములు గావునను తనుత్వ దీర్ఘత్వములం బట్టియు కిరణములను ఉపమానముగాఁ జెప్పినాఁడు. 'చమర్యః'- పోతును జెప్పక పెంటిని జెప్పుట యేల యనఁగా రాజులకు వింజామరలు స్త్రీలే వేయుదురు గావున — 'కిరాతీ చామరధరా యవనీ శస్త్రధారిణీ' అని శబ్దార్ణవము. భోజ ప్రబంధమునందలి యీ క్రిందిశ్లోకమును కూడ అనుసంధింపవచ్చును —

'రాజ న్నభ్యుదయోఽస్తు. శంకరకవే, కిం పత్త్రికాయాం మిదమ్?
పద్యం కస్య? తవైవ భోజనృపతే తత్ పఠ్యతామ్? పఠ్యతే,
ఏతాసా మరవిన్ద సున్దరదృశాం ద్రాక్చామరాన్దోళనా
దుద్వేల్ల ద్భుజవల్లి కఙ్కణ ఝణత్కారః క్షణం వార్యతామ్'

14 'తిరస్కరిణ్యః'— బయటి వారికి తాము అగపడకుండునట్లు

16 'ఊర్ధ్వముఖైః'— ముఖ్యముగా ఏటవాలుగా పైకి ప్రసరించు కిరణములచే తను వాని వెలుతురు మొత్తములచేతను

17. 'ధరిత్రి' బ్రహ్మసృష్టి గావున దాని 'ధరణ' మున కైనకృతజ్ఞతచేత బ్రహ్మ హిమగిరికి 'ఆధిపత్య' మిచ్చినాఁడు, 'యజ్ఞాంగయోని' గావున యజ్ఞభాగమును కల్పించినాఁడు. 'స్వయమ్'— అతని ప్రార్థన లేకయే

18 'మునీనా మపి మాననీయామ్' —కావుననే సతి (21-వ శ్లో.) 'తాం జన్మనే శైల వధూం ప్రపేదే.' ఆమెకడుపునం బుట్టుటకు కోరినది. 'విధినా'— విధిప్రకారము పెండ్లి యాడుట సత్సంతానావాప్త్యర్థము

19 'యౌవనమ్'— యౌవనమందుఁ గలిగిన సంతానము బలతేజస్సౌందర్యాది గుణాన్వితముగా నుండును, ముదిమిలో జనించినది తద్విపరీతముగా నుండును.

20 విశేషణములకు మంచి యోగజాతకము కలవాఁ డని భా.

23 'సుఖాయ'— ఈతీరున ఆజన్మగినమందు లోకమునకెల్ల సుఖము కల్గుట ముందు ఆమెవలన పుత్త్రినిద్వారమున త్రైలోక్యమునకుం గలుగు క్షేమమునకు సూచకమని కవిహృదయము

24. 'ఉద్భిన్నయా'— తటాలున పొటమరించిన, దుహితయును తటాలున పొడమిన్ద దని సుఖప్రసూతి సూచితము

26 'అభిజనేన'— ఈవిశేషణముచేత 'పర్వతః అభిజనః అస్యాః ఇతి పార్వతీ' అను వ్యుత్పత్తి కవిచే సూచిత మయినది

27. 'ద్విరేఫమాలా'— తేంట్లకును పురుషుని దృష్టులకును సామ్యము వసుచరిత్రయందును చెపఁబడి యున్నది:—

'వనతరు వల్లికా కుసుమ వాసన లొల్లక శైలకన్యకా
ఘనతరవేణికాభరము కమ్మనితావికిఁ జిక్కి మోఁగుచున్,
వెను చనియెన్ ద్విరేఫములు, వేమఱు భావి వియోగచింతచే
వనరుచు వెంటఁ బోవు మహివల్లభు చూపుల ప్రోవు లో యనన్'

28 'శిఖయా' — శిఖయే దీపము, శిఖ లే దేని దీపమే లేద, శిఖచేత నే అగ్నిత్వము, అగ్నిత్వముచేత పూతత్వము కాంచన పద్మాదులచేతను, హంస చక్రవాకాదుల చేతను మందాకినికి 'విభూషణత్వము' 'గిరా'—సంస్కృత వాక్యనకు పవిత్రత్వము-

'ఏకః శబ్దః సమ్యగ్ జ్ఞాతః సుష్ఠుప్రయుక్తః స్వర్గే లోకే కామధుగ్భవతి.'
మహాభాష్యము

'కామాన్ దుగ్ధే, విప్రకర్ష త్యలక్ష్మీం,
కీర్తిం సూతే దుష్కృతం యా హినస్తి,
తాం చా ప్యేతాం మాతరం మఙ్గళానాం
ధేనుం ధీరాః సూనృతాం వాచ మాహుః.'

29 'సైకత'—ఇసుకగావున అరఁగులుగా కట్టుట సులువు. 'కన్దుకైః'— బంతితో ఒకొరి నొకరు కొట్టుకొనుట గాదు, అట్టిది బాలురక్రీడ, బంతిని నానాగతివిశేషముల తాటించుచు నాడుట. 'పుత్రకైః' — బొమ్మలకు పూర్వోక్తవేదికలే వివాహవేదిక లగును

30. హంసశ్రేణులకు గతగ్రీష్మర్తువు, ఓషధీదీప్తులకు గతరాత్రి, ఆమెవిద్యలకు గతజన్మమును, ఇత్యాదిక మరయునది.

31 'ఆఖ్యా' — ఆసవ మను పేరే లేదు గాని దానియంతపని చేయునదియే యని భా, ఇట్లే ఇతరత్ర గ్రహించునది 'మదస్య'—మదము తనకే గాక చూపఱకును. వ్యతిరిక్తమ్' — మించినట్టి దనియు, పూములికికి లొంగనివాఁడు ఈయెలజవ్వనంపు సొంపునకు లొంగు ననియు భా 'బాల్యాత్ పరమ్'— ఈమాటచే వయస్సంధి చెప్పఁ ఎడినది వయస్సంధి అత్యంతమనోహరం బగుటచే మహాకవులు దానిని మిక్కిలి హెచ్చరికతో మహాప్రయత్నముతో వర్ణింతురు.—

'అప్రాప్తే బాల్యే, తరుణిమని చాగన్తుమనసి,
ప్రయాతే ముగ్ధత్వే, చతురిమణి చాశ్లేషరసికే'
న కే నాపి స్పృష్టం య దిహ వయసా మర్త్య పరమం
త దేతత్ పఙ్క్త్యేషో ర్జయతి వపు రిన్దీవరదృశః' జయదేవః.

32. 'విభక్తమ్' — ఆయభివ్యంజనమును ఇతరకవులు విస్తరించిన విధమును పరికింపుఁడు.—

'శ్రోణీబద్ధ స్త్యజతి తనుతాం, సేవతే మధ్యభాగః,
పద్భ్యాం ముక్తా స్తరలగతయః, సంశ్రితా లోచనాభ్యామ్,
ధత్తే వక్షః కుచసచివతాం, మద్వితీయం తు వక్త్రమ్,
తద్గాత్రాణాం గుణవినిమయః కల్పితో యౌవనేన.'
'మధ్యస్య ప్రథిమాన మేతి జఘనం, వక్షోజయో ర్మన్దతాం
దూరం యా త్యుదరం చ, రోమలతికా నేత్రార్జవం ధావతి,
కందర్పం పరివీక్ష్య నూతనమనో రాజ్యాభిషిక్తం క్షణా
దఙ్గానీవ పరస్పరం విదధతే నిర్లుణ్ఠనం సుభ్రువః,

33 'అభ్యున్నత' — ఈవిశేషణము తామరరేకులతోడి సామ్యమునకౌను.

34 'లీలాఞ్చితవిక్రమేషు' — పద్మినీజాతిస్త్రీలు అంచయాన లనుటకు -

'వ్రజతి మృదు సలీలం రాజహంసీవ తన్వీ,
త్రివళిలలితమధ్యా హంసవాణీ సువేషా,
మృదు శుచి లఘు భుఙ్క్తే మానినీ గాఢలజ్జా
ధవళకుసుమవాసా వల్లభా పద్మినీ స్యాత్'

'ఆదిత్సుభి ర్నూపురశిఞ్జితాని' — హంసరుతము నూపురరణనమును బోలును

'పతత్త్రిణా తద్రుచిరేణ వఞ్చితం శ్రియః ప్రయాన్త్యాః ప్రవిహాయ పల్వలం
చలత్పదామ్భోరుహనూపురోపమా చుకూజ కూలే కలహంసమణ్డలీ'

నైష. (I-127.)

36 'నాగేన్ద్ర'— ఇందలివర్ణనను రామరాజభూషణకవి వసుచరిత్రలో విస్తరించినాఁడు —

'సతియూరుద్యుతిఁ జెందఁ బూని నిజదుశ్చర్మాపనోదక్రియా
రతిఁ బాధోలవపూరితోదరము లై రంభాభవస్తంబము లు
న్నతటిన్ వీడె మరుద్విభూతిఁ గదళుల్ ద్వద్గోష మాచందలో
ద్ధతశుండాతతిఁ బాయ దయ్యె నదె వో తద్వైరమూలం బిలన్.'

38 'తన్వీ' — సన్నఁదనము 'నవ'ము గావున. స్ఫుటముగా ఏర్పడుట గర్భధారణాదికారములచేత

40 'మృణాళసూత్రాన్తరమ ప్యలభ్యమ్'— ఇట్లే రత్నావళియందును—

'పరిచ్యుత స్తత్కుచకుమ్భమధ్యాత్
కిం శోష మాయాసి మృణాళహార?
న సూక్ష్మతన్తో రపి తావకస్య
తత్రావకాశో భవతః కథం స్యాత్.'

42 'స్తన' — స్తనములును నిస్తలము లని యభిప్రాయము

46 'ప్రవాత'— దీనిచే అధిరతాప్రయుక్త మయిన చాంచల్యము సూచితము, 'అధీర'త మృగాంగనలయందు స్వాభావికము

47 'అనఙ్గః'— సామాన్యచాపమును చెప్పక అనంగచాపమును చెప్పుటచేత - అత్యంతమదనోద్దీపకముగా నుండె నని భావము 'లీలాచతురామ్'- ఈవిశేషణముచేత సౌందర్యములో నిర్వ్యాపారదశలోని యనంగచాపము ననఁగా నెంత, సవ్యాపారదశలోని యనంగచాపమునే మించె నని భావము, అనంగుఁడు విలాసిశేఖరుఁడు గాన ఆతఁడు తనవింటికి లోకములో మఱియెవరివింటికిని లేనిసొంపును సమకూర్చుకొనును, కావున అట్టి యుత్కృష్టతమచాపమును సయితము మించె నని ప్రకృతములయిన కనుబొమలయొక్క యుత్కర్ష సూచితము

51 'ప్రగల్భేఽపి వయసి' — బ్రాహ్మణకన్య కానందునను క్షత్త్రియకన్య గావునను వయఃప్రగల్భత చెప్పఁబడినది వివాహదీక్షయందు క్షత్త్రియోచితముగా కేల అమ్మును దాల్చినట్లు సప్తమసర్గలో తెలుపఁబడియున్నది

54. ఇందలి ప్రస్థవిశేషణములచే చిత్తవిక్షేపనివారకములును ఏకాగ్రతకు అత్యంతానుకూలములును అగునట్టివి పరిమళము కించిత్కూణనము చలువ - అనుమూఁడును తెలుపఁబడినవి

తృతీయః సర్గః.

78 'కృతోపకారేవ'— రఘువంశమునందలి సీతామూర్ఛా వర్ణనము ఇందుతో సంవదించు చున్నది

'సా లుప్తసంజ్ఞా న వివేద దుఃఖం। ప్రత్యాగతాసుః సమతప్యతాన్తః ;
తస్యాః సుమిత్రాత్మజ యత్నలబ్ధః । మోహాదభూత్ కష్టతరః ప్రబోధః '

చతుర్థః సర్గః.

7 'మమ' అనుటకు బదులుగా 'రతయే' అనుటచే నీప్రాణప్రియనైన నాకు రత్యాఖ్యకు అను భావవిశేషము సూచితము

24 'సుహృద్గతామ్'— సుహృత్త్వమే దండనకు కారణ మని ధ్వని

26 'స్వజనస్య హి' ఈ శ్లోకమందే పునఃప్రథనకారణ ముపన్యస్తము

'సంతానవాహీ న్యపి మానుషాణాం । దుఃఖాని సద్బన్ధు వియోగజాని
దృష్టే జనే ప్రేయసి దుస్సహాని। స్రోతస్సహస్రైరివ సంప్లవన్తే.'

ఉత్తరరామ.

పఞ్చమః సర్గః.

5. 'క ఈప్సితార్థ'—

'జానే తపసో వీర్యం। సా బాలా పరవతీతి మే విదితమ్;
న చ నిమ్నాదివ సలిలం। నివర్తతే మే తతో హృదయమ్. శాకున్త

45, 46. 'న రత్న మన్విష్యతి &c'—

'అయం స తే తిష్ఠతి సంగమోత్సుకో
విశఙ్కసే భీరు, యతోఽవధీరణామ్;
లభేత వా ప్రార్థయితా న వా శ్రియం,
శ్రియా దురాపః కథ మీప్సితో భవేత్.' శాకున్త.

64 'మనోరథానామ్ &c' —

'స్వప్నో ను? మాయా ను? మతిభ్రమో ను?
క్లృప్తం ను తావత్ఫల మేవ పుణ్యమ్?
అసన్నివృత్త్యై త దతీత మేవ;
మనోరథానా మతటాః ప్రవాహాః' శాకున్త.

కుమారసంభవశోధనము.

పుట.	శ్లోకము.	తప్పు.	ఒప్పు
1		కొలఁత	కొలత
25	32	ఉన్మాలితం	ఉన్మీలితం
53	10	మాతన్యేవ	మాత్మన్యేవ
58	18	నధీకారా	నధీకారాః
6[illegible]	36	వఃపట్ట	వస్త
72	46	యజ్వభి	యజ్వభిః
82	63	నిశిత్య	నిశ్చిత్య
101	25	ప్రవత్తే	ప్రవృత్తే
106	21	మదోద్ధత్రాః	మదోద్ధతాః
155	32	ప్రాయ	ప్రాపయ
161	43	హావధి	పావధి
168	5	మసుశాస	మనుశాస
172	11	కుశాఞ్కుర	కుశాఙ్కుర
175	15	స్తధా	స్తధా
176	16	దర్మ	ధర్మ
178	19	కాంచన	కాఞ్చన
204	52	కుతూహాలమ్	కుతూహలమ్,

శ్రీ.

వేదము వేంకటరాయశాస్త్రి,

జ్యోతిష్మతీ ముద్రాక్షరశాలయందు

4, మల్లికేశ్వరవీథి, ముత్యాలపేట, మదరాసు

సంస్కృత గ్రంథములు

కుమారసంభవము —సం వ్యాఖ్య, తె పూర్ణటీక. 2 రు

అమరుకావ్యము—సం. వ్యాఖ్య, తె పూర్ణటీక. 1 రు

పంచతంత్రము. రు. 1-4అ హితోపదేశము 12అ దశకుమారచరిత్రము. 1 రు

మేఘసందేశము—సం వ్యాఖ్య తె పూర్ణటీక. 264 పు. 2 రు.

విక్రమార్కచరిత్ర తె. విపులటిప్పణము. 12 అ. బిల్హణచరిత్ర. తె. పూర్ణటీక. 6అ.

భోజచరిత్ర— తె. టిప్పణము. 8 అ. ☞ ఇదే టిప్పణము విపులతరము. 12 అ.

పుష్పబాణవిలాసము— సం వ్యాఖ్య, తె, పూర్ణటీక. 8 అ.

రసమంజరి—భానుకృతి. శృంగార విస్తరము. తె పూర్ణటీక. 12 అ.

ప్రియదర్శికానాటిక— శ్రీహర్షకృతి సం టిప్పణము. తె. పూర్ణటీక. పద్యములును గద్యములునుం గా ఆంధ్రీకరణము సయితము. 1 రు.

శబ్దమంజరీ సమాసకుసుమావళీ తిజంతమంజరులు—తెనుఁగున వివరణము సయితము. 4అ.

భర్తృహరిసుభాషితము—సం వ్యాఖ్య, తె సంపూర్ణటీక, పద్యములును. 2 రు.

ఆంధ్రగ్రంథములు.

విజయవిలాసము.—సవ్యాఖ్యానము. రు. 1-8 అ.

సారంగధరచరిత్రము—పద్యకావ్యము, సవ్యాఖ్యానము. రు 1-4 అ.

ప్రియదర్శికానాటిక —వత్సరాజాంతఃపుర రసవత్తర చరిత్రము, సతాత్పర్యము. 6 అ.

ప్రతాపరుద్రీయనాటకము—సటిప్పణము. 1 రు. ఉషానాటకము.— 8 అ.

శాకుంతలనాటకము—కాళిదాస కృతికి సరియైన తెనుఁగు. 12 అ.

నాగానందనాటకము—శ్రీహర్షకృతికి సరియైన తెనుఁగు. సటిప్పణము. 8 అ.

(నాటక) గ్రామ్యభాషాప్రయోగనిబంధనము.— 8 అ.

కావ్యాలంకారచూడామణి—అలంకారము విన్నకోట పెద్దనకృతి. 1 రు.

ఆంధ్రప్రసన్నరాఘవనాటక విమర్శ. 2 రు.

పారిజాతాపహరణము— అ 4 ఇదే ☞ పెద్దయక్షరములది. 8 అ.

కథాసరిత్సాగరము—అత్యద్భుత నీతి వ్యవహార కథలు. 10 పు. 4 రు.

☞ ఇదే పూర్వభాగము రు 2-2 అ ఉత్తరభాగము రు. 2-2 అ.

జ్ఞానవాసిష్ఠరామాయణము. పద్యకావ్యము. 1 రు.